# క్రాంతి

సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., తెలంగాణ, ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి: 46 సంచిక: 4 అక్టోబరు-డిసెంబర్ 2022 వెల: పది రూపాయలు

లోపలి పేజీల్లో...

| | |
|---|---|
| యుక్రేన్ యుద్ధం | ......... 4 |
| మహ్సా అమినీ కి సలాం | ......... 11 |
| సిసాన్ ఇంటర్వ్యూ | ......... 16 |
| మన ప్రధాన కార్యదర్శి ఇంటర్వ్యూ | ......... 18 |
| పీ.ఎఫ్.ఐ. పై నిషేధం | ......... 24 |
| మునుగోడు ఉప ఎన్నిక | ......... 26 |
| భూ పరిశోధనా ఉద్యమం-మావో | ......... 30 |
| ఐ.సీ.ఎస్. పి.డబ్ల్యు.ఐ. రిపోర్టు | ......... 42 |
| సీ.సీ. ప్రకటనలు | ......... 50 |

## కార్మికవర్గ ఉత్తమ పుత్రుడు ప్రజల విశ్వాసనీయ నాయకుడు సాంస్కృతిక యోధుడు కామ్రేడ్ శంకరరావు చిరస్మరణీయుడు

దండకారణ్య విప్లవోద్యమంలో నాలుగు దశాబ్దాలు అలుపెరుగని, మడిమ తిప్పని గొప్ప విప్లవకారుడు, ప్రజల ముద్దుబిడ్డ కామ్రేడ్ శంకరన్న. ఆయన 1960లలో సిరొంచ తాలూకాలోని అంకీస-ఆసరెల్లిలకు సమీపంలో కల సాతాన్ పల్లిలో నిరుపేద ఆదివాసీ వాసం వారి కుటుంబంలో పుట్టాడు. ఆయనకు తల్లి తండ్రులు శివా అని పేరు పెట్టుకున్నారు. ఆయన వాసం శివా గానే పెరిగాడు. అందరాదివాసీ పిల్లలలాగే ఆయనా చదువు సంధ్యలకు నోచుకోలేదు. చదువుకోవాలనే తహతహ ఎంతున్నా పేదరికం అనుమతించలేదు. ఆయన నవయవ్వన ప్రాయంలోనే విప్లవ రాజకీయాల ప్రభావంలోకి వచ్చి అనతి కాలంలోనే పూర్తికాలం విప్లవకారుడిగా విప్లవోద్యమంలో చేరిపోయాడు. గడ్చిరోలీ జిల్లా ఉద్యమంలో చేరిన తొలి పూర్తికాలం విప్లవకారుడు ఆయనే. ఆదిలాబాదు నుండి విప్లవోద్యమ విస్తరణలో గోదావరి దాటి మహారాష్ట్రలో అడుగుపెట్టిన రెండవ రోజే పెద్ది శంకరన్న అమరుడైన తరువాత ప్రజలలో పోలీసులు నెలకొల్పిన భయానక వాతావరణంలో నిర్భయంగా, త్యాగనిరతితో 1982 ఫిబ్రవరిలో విప్లవోద్యమంలో చేరి తన పేరును శంకరన్నగా నిలుపుకున్నాడు. అప్పటి నుండి ఆయన ఒక ద్రోహి చేతిలో 28 అక్టోబర్ నాడు తుది శ్వాస విడిచే వరకు ఒక గెరిల్లాగా, విప్లవ పార్టీ నాయకుడుగా, ఉద్యమాల ప్రజా నాయకుడిగా, గాయకుడిగా, రచయితగా, కళాకారుడిగా స్థానిక ప్రజల గుండెలలో నిలిచి పోయాడు. నాలుగు దశాబ్దాలు శంకర్నగా విప్లవ సేవలు అందించిన వాసం శివాకు క్రాంతి వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లర్పిస్తోంది.




పేద కుటుంబంలో పుట్టిన కామ్రేడ్ శంకరన్న అలుపెరుగని శ్రమజీవి. ఆయన చిన్నతనం నుండి కూలీ పనులకు ప్రధానంగా అటవీ శాఖ వారి పనులకు వెళ్లేవాడు. పసుల గాచి, వ్యవసాయ పనులు చేసి ఇంటి వాళ్లకు ఆర్థికంగా తోడయ్యేవాడు. ఆయన పేదరికంతో పాటు సమాజంలోని దోపిడీ, పీడనలను అనుభవించాడు. తమ ప్రాంతంలో పేరుమోసిన భూస్వాములు వుండేవారు. వారి వద్ద కూలీలు, జీతగాళ్లు అనుభవించే నరకయాతన ఆయనకు తెలుసు. అలాంటి సామాజిక పరిస్థితులలో గోదావరి దాటి విప్లవోద్యమం తమ ప్రాంతానికి చేరడంతో సహజంగానే యువతరంలో ఉత్సాహం కట్టలు తెంచుకుంది. అయితే, ప్రారంభ దినాలలోనే పెద్ది శంకర్‌ను కాల్చి చంపిన పోలీసులు విప్లవకారుల గురించి ప్రజలలో హంతకులనీ, దొంగలనీ, ఆడ పిల్లలను అపహరించుకుపోతారనీ రకరకాలుగా భయం గొలిపే కథనాలను ప్రచారం చేయడంతో వాస్తవాలు తెలియని జనాలు ఆందోళనగానే వుండేవారు.

కామ్రేడ్ శంకరన్న వాళ్లకు గోదావరి, ఇంద్రావతి నదుల తీరం వెంట,

కరీంనగర్ జిల్లాలో, బస్తర్ ప్రాంతంలో బంధువులు వుండడంతో, 1970లలో అక్కడ జరిగిన విప్లవ పోరాటాల గురించి ప్రజలకు వాస్తవమేంటో తెలుసు, కాబట్టి వారు పోలీసుల దుష్ప్రచారానికి భయపడకుండా విప్లవకారులకు రహస్యంగా సహాయపడేవారు. గోదావరికి ఇరువైపుల విప్లవకారుల రాకపోకలలో ఎంతగానో తోడ్పడేవారు. ఆ క్రమంలో విప్లవకారులతో పెరిగిన పరిచయాలు, సాన్నిహిత్యం తో శివా ప్రజలను సంఘటితం చేసే పనులలో చురుగ్గా పాల్గొనసాగాడు. ఆ రోజులలో అటవీ శాఖవారంటేనే జనాలు విపరీతంగా జడుసుకునే వారు. వారిపైనే పార్టీ నాయకత్వంలో శివా పోరాటాలు మొదలయ్యాయి. మరోవైపు ఆ ప్రాంతంలోని దుష్ట భూస్వామ్య శక్తుల దోపిడీ అణచివేతలను వ్యతిరేస్తూ ప్రజలను సంఘటితం చేస్తున్న విప్లవ పార్టీ కార్యక్రమాలతో ఆయన చాలా ప్రభావితుడయ్యాడు.

వాసం శివా కదలికలు అర్థమైన పోలీసులు ఆయనపై నిఘా పెట్టి ఆయన్ని 1981లో అరెస్టు చేశారు. కొద్ది రోజులు జైలు జీవితం గడిపి బయటకు వచ్చేసరికి వాతావరణం అంతా కమలాపూర్ రైతు కూలీ మహాసభలతో ఎర్రబారింది. పోలీసులు, అటవీశాఖ వారు అనేక కుట్రలకు పాల్పడి ఆ మహాసభ జరుగకుండా చేశారు. కానీ, ఆ వాతావరణంతో మరింత ఉత్తేజితుడైన వాసం శివాను విప్లవోద్యమంలో చేరకుండా ఏ శక్తి ఆపలేకపోయింది. విప్లవోద్యమంలో చేరిన శివా అమరుడు పెద్ద శంకర్ స్మృతిలో శంకరన్నగా మారి అమరుల సాక్షిగా, వారి ఆశయాల సాధనకై తుదివరకూ అలుపెరుగని కృషి చేసి మృత్యుంజయుడయ్యాడు.

గడ్చిరోలీ జిల్లాలోని అన్ని ఏరియాలు, వందలాది గ్రామలు, వేలాది జనాలకు ఆయన సుపరిచితుడు. ఆయన పిల్లలకు, పెద్దలకు, మహిళలకు, పురుషులకు ఆప్తుడు. స్నేహశీలి. పార్టీ కార్యకర్తలకు పెద్ద దిక్కు. జిల్లాలో జరిగిన ప్రజా పోరాటాలను, విజయాలను, ప్రజల బతుకులను, వారి కష్టాలను, కన్నీళ్లను, చరిత్రను, సంస్కృతిని నూతన తరాలకు అందించే సజీవ ఎన్‌సైక్లోపీడియా ఆయన. అలాంటి శంకరన్న భౌతికంగా ఇక లేడు. కానీ, ఆయన చేసిన కృషి, నిలిపిన ఆదర్శాలు, నడిపిన ఉద్యమం భవిష్యత్తుకు హామీగా వున్నాయి. పార్టీలోనే వుంటూ విశ్వసనీయంగా పనిచేస్తూ విశ్వాసఘాతుకానికి పాల్పడిన ఒక ద్రోహి శంకరన్న దేహాన్ని తుపాకీ గుళ్లకు బలిగొన్నాడు. కానీ, శంకరన్న ఆశయాలకు మరణం లేదు. అవి భౌతిక శక్తిగా ప్రజలకు నిత్యం కొత్త శక్తిని ఇస్తాయి.

శంకరన్న తొలుత దళ సభ్యుడిగానే విప్లవ కార్యక్రమాలలో పాల్గొన్నాడు. తన ఏరియాలోనే పని చేశాడు. కానీ, ఉద్యమ అవసరాలకు అనుగుణంగా ఆయన జిల్లాలోని అన్ని ప్రాంతాలలో పెరిమిలి, చాముర్షి, చాత్‌గాం మున్నగు ప్రాంతాలలో వివిధ స్థాయిలలో పని చేశాడు. ఆయన రాజకీయ, సైనిక శిక్షణా శిబిరాలలో పాల్గొంటూ అన్ని విద్యలు అభ్యసిస్తుండగానే దండకారణ్య విప్లవాభివృద్ధి క్రమంలో సాంస్కృతిక రంగ అభివృద్ధి మొగ్గతొడిగింది. ఆదివాసీ ప్రజలను పోరాటాలలోకి దింపడంలో కానీ, వారిని విప్లవ ప్రజా సంఘాలలో సంఘటితం చేయడంలో కానీ తొలి గెరిల్లా దళాలు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు (ఆటు-పాటలు) విప్లవ రాజకీయాలతో విడదీయలేనివి. గెరిల్లాలు తమ రాజకీయాలను విప్లవ సాంస్కృతిక ప్రదర్శనల ద్వార ప్రజలకు గుండెలను తాకేలా, సునాయసంగా వివరించగలిగేవారు. ఆ పాటలలో ప్రజల కష్టాలు, కన్నీళ్లు, వారిపై జరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యాలు, పీడన అన్నీ వుండేవి. ఆ పాటలలో వాటి మూలాలుండేవి. ఆ పాటలలో బతుకు బాగుపడే బాటుండేది. అందుకే పాటలను ప్రజలు ప్రేమించేవారు. ఆ జన సముదాయం నుండి వచ్చిన శంకరన్నకు పాటలంటే ప్రాణం. ఆయుధం అంటే అంతకన్నా ప్రాణం. ఆ ఆయుధానికే ఆయన తన రచనలను అంకితం చేశాడు.

విప్లవ రాజకీయాలు శంకరన్నకు పాటలు రాయడం నేర్పాయి. పాటలలో ప్రజల బతుకులను రంగరించి ప్రజల వద్దకు తీసుకెళ్లడం నేర్పాయి. సోదర సాంస్కృతిక సంస్థ జన నాట్య మండలి కళాకారులతో కలిసి శంకరన్న పాడడం, పాటలకు నృత్యం చేయడం, హావభావాల వ్యక్తీకరణను, ఆహార్య ప్రాధాన్యతను, వాయిద్యకళను అభ్యసించాడు. వారు దండకారణ్య కళాకారుల కోసం నిర్వహించిన అన్ని శిక్షణా కార్యక్రమాలలో పాల్గొని ఎరుపుతో పాటు నిపుణ కళాకారుడిగా ఎదిగి ఉద్యమానికి వన్నె తెచ్చాడు. ఆయన కోయలో, తెలుగుతో, హిందీలో, మరాఠీలో పదుల కొద్ది పాటలు రాశాడు. ఆయన అన్ని భాషలలో పాడేవాడు. ఆయన పాటలు సంకలనం చేసి ఉద్యమం పాఠకులకు అందించింది. దండకారణ్యం ముఖ్యంగా గడ్చిరోలీ జిల్లా ఉద్యమ ప్రజల నాలుకలపై ఆడే పాటలలో ఆయన పాటలే అధికం అనడం అతిశయోక్తి కాదు.

దండకారణ్య విప్లవోద్యమ అభివృద్ధిలో భాగంగా ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీ.ఎల్.జీ.ఏ), చేతనా న్యాట మంచ్ (సీ.ఎన్.ఎం) రెండూ దాదాపు ఏకకాలంలోనే ఆవిర్భవించాయనుకోవచ్చు. ఒకటి సాయుధ సైన్యంగా ఆవిర్భవిస్తే మరోటి ఆ సైన్యానికి పూరకంగా ప్రజాయుద్ధాన్ని ముందుకు తీసుకెళ్లే సాంస్కృతిక సైన్యంగా ఆవిర్భవించింది. దండకారణ్యంలోని పీ.ఎల్.జీ.ఏ వర్గ సంపుటిని చూస్తే అది ప్రధానంగా పేద వర్గాల వారితోనే నిండివుండడం ఎంత వాస్తవమో, వారిలో అధిక భాగం గ్రామాలలో సీ.ఎన్.ఎంలో వుండి పని చేసి తమ కళా ప్రతిభను చాటుకొని సాయుధమైనవారే ననడం వాస్తవాన్ని తెలుసుకోవడమే తప్పమరేం కాదు. వారు జనతన సర్కార్‌ల పటిష్టతకు, విస్తరణకు శక్తి వంచన లేకుండా కృషి చేసి ప్రజలలో ప్రజా ప్రభుత్వాల ఆవశ్యకతను తెలియచేసి తదనంతర కాలంలో దాని రక్షణకై సాయుధమైన వారేననడం వారి ఎదుగుదలను, వారి కర్తవ్యాల నిర్వహణను తెలుసుకోవడం అవుతుంది. వాటి మధ్య గల కార్యకారణ సంబంధాన్ని అర్థం చేసుకోవడానికి తోడ్పడుతుంది. చేతనా నాట్య మంచ్‌ను సైతం ఛత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వం ఎందుకు నిషేధించిందో తెలుస్తుంది. ఆ యావత్ కృషిలో శంకరన్న భాగం, ఆయన పాట భాగం, ఆయన ఆట భాగం. ఆయన జీవితమే అందుకు అంకితం.

2002లో ఆయన అఖిల భారత విప్లవ సాంస్కృతిక కార్యశాలలో పాల్గొని తన వంతు భూమికను నిర్వహించాడు. అక్కడి నుండి ఆయన చేతనా నాట్య మంచ్‌ను ఒక విప్లవ ప్రజాసంఘం గా తీర్చిదిద్దాలనే స్పష్టతతో వచ్చి ఆచరణలోకి దిగాడు. పీఎల్‌జీఏ విప్లవ పార్టీ గొంతుగా వుంటుందని తెలుసుకున్నాడు.

2004తో దండకారణ్యంలో ఏర్పడిన *దండకారణ్య సాంస్కృతిక సబ్ కమిటీ* లో ఆయన తొలి నుండి సభ్యుడు. దాదాపు గడచిన 18 సంవత్సరాల సాంస్కృతిక సబ్ కమిటీ కృషిలో ఆయన పాత్ర విడదీయరానిది. ఆయన పని విభజన ప్రకారం గడ్‌చిరోలీకే బాధ్యత వహించినప్పటికీ వివిధ అవసరాల నేపథ్యంలో ఆయన దండకారణ్య వ్యాప్తంగా పర్యటించి విప్లవ సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చాడు. వివిధ సందర్భాలలో జరిగిన సభలు, సమావేశాలు, శిక్షణా శిబిరాలకు హాజరయ్యాడు. దండకారణ్యంలో కొనసాగిస్తున్న కళా గజవ్, కళా ధూకా లాంటి ప్రజా సాంస్కృతిక కళా వేడుకల పరంపరలలో ఆయన లేకుండా దాదాపు ఏవీ జరగలేదేమో! దండకారణ్యంలో నిర్వహించిన సాహితీ కార్యశాలలో కానీ, కళా, వాయిద్య ప్రశిక్షణా శిబిరాలలో కానీ శంకరన్న లేకుండా ఏవీ జరుగలేదు. మరి ఇపుడో! ఔను. ఇప్పుడూ జరుగవు. ఆయన దగ్గర సుశిక్షితులైన వందలాది ఆదివాసీ కళాకారులున్నారు.

కామ్రేడ్ శంకరన్న తన నాలుగు దశాబ్దాల విప్లవ జీవితంలో నిర్బంధాలు అనేకం చూశాడు. 1984లో గడ్‌చిరోలీ ప్రజలపై విరుచుకుపడిన నిర్బంధ, అణచివేత నుండి మొదలుకొని వర్తమాన ప్రహార్ దాడుల వరకు ఆయన శాంతియాత్ర, సల్వాజుడుం, ఆపరేషన్ గ్రీన్ హంట్, సమాధాన్‌లను ఎదుర్కొన్నాడు. ఆయన వాటి ఓటమిని, అంతిమంగా ప్రజల గెలుపును తన రచనలలో శాశ్వతం చేశాడు. బూటకపు ఎన్ కౌంటర్లలో ప్రాణాలు కోల్పోతున్న వారి జీవితాలను తన పాటలలో సజీవం చేశాడు. వారి తల్లి-తండ్రులకు తమ బిడ్డల చెదిరిపోని జ్ఞాపకాలను అందించి పాటతో ఓదార్చి కన్నీరు తుడిచాడు. పోలీసుల సామూహిక అత్యాచారాలకు. పితృస్వామ్య సామాజిక దురాచారాలకు బలవుతున్న ఆడపడచులను ఓదారుస్తూ పాటలతో వారిలో కసిని, వర్గకసిని నింపాడు. కార్పొరేటు వర్గాల కోసం అడవిని సైన్యకరణ చేస్తూ ప్రజలను విస్తాపితులు చేయడానికి జరుగుతున్న కుట్రలను తన కలం శక్తితో జనం ముందుంచాడు. గడ్‌చిరోలీ జిల్లాలోని సుర్జాగఢ్ కొండలను, బాబులాయ్, దంకొడివాహి, ఆగ్రా మసేలీ మున్నగు వాటిని కాపాడుకుందాం రండి అంటూ ప్రజలను పోరాట మైదానంలోకి దింపడానికి ఆయన అహర్నిషలు కృషి చేసిండు.

వర్తమానంలో ఒక వెల్లువలా సాగుతున్న ప్రజా పోరాటాలను ఆయన తన పాటలలో ఎత్తి పట్టాడు. ఆయన పాటల విశిష్టత్వం ఏమంటే అవన్నీ ఆదివాసీ జన జీవితాలలో నుండి రూపొందినవి. ఆయన రాగం, ఆయన దరువు, ఆయన గాత్రం అన్నీ ప్రజల స్వంతం. అటువంటి శంకరన్నను మనం మళ్లీ పొందాలంటే నిజంగా చాలా శ్రమ పడాలి. కానీ, ప్రజలలో కోటానుకోట్ల శంకరన్నలను సృష్టించగల వనరుంది, శక్తి వుంది.

శంకరన్న అమరవీరుల పాటలను చాలా శక్తిమంతంగా అల్లేవాడు. ఆ శక్తి ఆయనకు వారితో గల కామ్రేడ్లీ ఆత్మీయబంధం నుండి పుట్టుకొచ్చేది. వారితో గల అనుబంధాన్ని తన పాటలలో విప్లవోద్యమ చరిత్రతో మేళవించి రూపొందించేవాడు. ఉద్యమంలో ముందుకు వచ్చే ప్రతి ప్రజా సమస్యపై ఆయన పాటలు రూపొందించడంలో మంచి దిట్ట. గడ్‌చిరోలీలో పెసా గ్రామసభలపై రూపొందించిన పాటలు 'రేల' సాంస్కృతిక బృందాలకు, కోల టీంలకు ఎరువునిచ్చాయి. దేశంలో విరుచుకుపడుతున్న హిందుత్వ శక్తుల ఆగడాలను ఎదుర్కోవాలనీ ఆయన ఆదివాసీ ప్రజలను జాగరూకులను చేయడంలో తన కలాన్ని అద్భుతంగా ప్రయోగించాడు. ఆయన సాంస్కృతిక కృషి అంతటికి జీవనాడి ఆయన్న విశ్వసించిన విప్లవ రాజకీయలే.

ఆయన చాలా లోతైన అధ్యయనం చేసేవాడు. ప్రజల జీవితాలలో చోటుచేసుకుంటున్న అనేక మార్పులను అధ్యయనం చేసి సోదర కామ్రేడ్స్‌తో షేర్ చేసుకునేవాడు. దండకారణ్య సాంస్కృతిక పత్రిక చేతనా నాట్య మంచ్ అధికార పత్రిక ఝుంకార్‌కు అరుదుగానే అయినప్పటికీ ఆయన తన క్షేత్ర నివేదికలను, అధ్యయన అంశాలను అందించాడు. ఆయన ఒక కళాకారుడిగా, దండకారణ్య విప్లవోద్యమ సాంస్కృతిక కృషిలో అపార అనుభవం వున్నవాడిగా, దండకారణ్య సాంస్కృతిక రచనలో భాగమైనవాడుగా జననాట్య మండలి 50 వసంతాల రచనలో ఆయన తన తోడ్పాటును అందించాడు. శంకరన్న ఉద్యమంలో భాగమై, భాగంగా వున్న గెరిల్లా యోధను తన జీవన సహచరిగా ఎంచుకొని వివాహమాడాడు. కామ్రేడ్ శంకరన్న అమరత్వం ఆయన సహచరి యమునకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది. కానీ, ఆయన ఆశయాలలో, ఆలోచనలలో ఆచరణలో భాగమైన ఆమె త్వరలోనే దుఃఖాన్ని అధిగమిస్తుందని ఆశిద్దాం.

కామ్రేడ్ శంకరన్న అమరత్వం దండకారణ్య వుద్యమానికి ముఖ్యంగా వర్తమాన పరిస్థితులలో గడ్‌చిరోలీ ఉద్యమానికి పెద్ద లోటే. కానీ, ఆ ఉద్యమం ఒక ఫినెక్స్ లాంటిది. అది అక్కడి ప్రజల పూర్తి అండదండలతో తప్పకుండా పురోగమించి తీరుతుంది. కామ్రేడ్ శంకరన్న అమరత్వం డీ.సీ.ఎస్.సీ.కి వెంటనే పూడ్చుకోలేని లోటే. కానీ, ఆయన నాయకత్వంలో ఎదిగివస్తున్న కొత్త తరం త్వరలోనే తమ నాయకుడి బాటలో సాంస్కృతిక ఉద్యమాన్ని మరింత శక్తిమంతం చేసి తీరుతారనీ నిశ్చయంగా చెప్పవచ్చు. కామ్రేడ్ శంకరన్న అమరత్వం ఉద్యమ సహచరులకు పూడ్చుకోలేని లోటే. కానీ, ఆయన పాట, ఆయన ఆట, ఆయన మాట రోజూ ఇంధనంలా వారిలో నూతన శక్తిని నింపుతుంది. అమరుల గొప్పతనం వారి త్యాగాల ద్వార ప్రపంచం తెలుసుకుంటుంది. వారిని వినూత్నంగా ఆవిష్కరించుకుంటుంది. దండకారణ్య ఉద్యమ పొత్తిళ్లలో ఎదిగి వచ్చిన తొలి భూమి పుత్రుడు మనకిక భౌతికంగా లేడు. కానీ మన శంకరన్న కొత్త జీవితం అమర జీవిగా ప్రారంభమైంది. ఆ అమర జీవికి మరోమారు విప్లవ నివాళులు అర్పిద్దాం. **కామ్రేడ్ శంకరన్న అమర్ రహే.**

# సామ్రాజ్యవాద యుద్ధ విధ్వంసకర పర్యవసానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను పదునెక్కిద్దాం

ఫిబ్రవరి 24 ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధానికి దిగిన రోజుగా చరిత్ర నమోదు చేసింది. ఆ యుద్ధం ఫలితంగా ప్రపంచం రెండు కూటములుగా విడిపోయి వివిధ సందర్భాలలో ఆయా దేశాలు యుద్ధం పట్ల తమతమ వైఖరులను ముందుకుతెస్తున్నాయి. ఆ వైఖరులలో ప్రధానంగా ప్రపంచ ప్రజల నంబర్ వన్ శత్రువు అమెరికా, దాని నాటో కూటమి దేశాలు ఒక వైఖరికి ప్రాతినిధ్యం వహిస్తూ యుద్ధోన్మాద చర్యలతో ఉక్రెయిన్‌ను పావుగా మలచుకొని దానిని సామ్రాజ్యవాద రష్యాతో యుద్ధానికి దింపింది. ఈ వైఖరికి ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాల అధినేతలు తమ ప్రజల అనేక ఇక్కట్లను లెక్కచేయకుండా యుద్ధాన్ని నిలిపివేయడానికి ఎంత మాత్రం సుముఖంగా లేరు. సరికదా, యుద్ధాన్ని మరింత వినాశకర, విధ్వంసకర పర్యవసానాల వైపు నెడుతున్నారు. మరో వైఖరికి ప్రాతినిధ్యం వహిస్తున్న దేశాలు అమెరికా రెచ్చగొట్టు చర్యలను తప్పు పడుతూ తక్షణం యుద్ధాన్ని నిలిపివేయాలనీ, యుద్ధం ద్వారా వినాశకర ఫలితాలు ప్రజలకు ఎదురవుతున్నాయనీ వివిధ రూపాలలో, అనేక వేదికల నుండి జపిస్తున్నారు. నిజానికి వీరు యుద్ధ వ్యతిరేక క్రియాశీల చర్యలకు ఎక్కడా పూనుకోవడం లేదు. సరికదా, ఇండియా లాంటి దేశాలు శాంతి వచనాలు వల్లిస్తూనే ఈ కాలంలో సరసమైన ధరలకు ఇంధన దిగుమతి చేసుకుంటూ అపార లాభాలు దండుకుంటున్నాయి. స్థూలంగా చెప్పాలంటే రెండు పక్షాల వైఖరులు అంతిమంగా యుద్ధాన్ని మరెంత కాలమైనా పొడిగించే దిశలోనే వ్యవహరిస్తున్నాయి.

పైన పేర్కొన్న రెండు వైఖరులు ప్రధానంగా ఆయా దేశాల ప్రభుత్వాల వైఖరులుగా చెప్పుకోవచ్చు. కాగా, మూడో వైఖరి వామపక్షాలు, నిజమైన శాంతి కాముకుల నుండి వస్తున్నది. ఈ వైఖరి యుద్ధంతో తలెత్తుతున్న వినాశకర ఫలితాలను నిశితంగా ముందుకు తెస్తున్నవి. పర్యావరణానికి, మానవ సమాజానికి వాటిల్లుతున్న నష్టాలతో ఆందోళన చెందుతున్నవి. రెండు పక్షాలు పరస్పరం విధించుకున్న ఆంక్షలతో, ప్రధానంగా అమెరికా విధించిన ఆంక్షలతో కునారిల్లుతున్న అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు, తీవ్రమవుతున్న సంక్షోభం, మాంద్యంతో తల్లడిల్లిపోతున్న ప్రజల జీవితాలు, స్టాగ్‌ఫ్లేషన్ పరిస్థితులను వేగంగా ముందుకు తెస్తూ సగటు జీవులను అంధకారమయం అవుతున్న భవిష్యత్తు గురించి భయభ్రాంతులకు గురిచేస్తున్నవి. ఫలితంగా యుద్ధానికి వ్యతిరేకంగా తాము చేయగలిగినంతా చేస్తున్నారు.

ప్రపంచవ్యాపితంగా వున్న వామపక్షాలు, మావోయిస్టు శక్తులు, శాంతికాముకులు యుద్ధం సామ్రాజ్యవాదంతో ముడిపడి వుందనీ, సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం అనీ, దాని అంతానికి పోరాడాలనీ, యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడంలో భాగంగా తమ తమ దేశాలలోని నిర్దిష్ట పరిస్థితులకు తగిన నిర్దిష్ట కార్యచరణతో యుద్ధ వ్యతిరేక శాంతి చర్యలకు కృషి చేస్తున్నారు. ఇదే సరైంది. ఇదే నిజమైన విముక్తికి బాటలు సుగమం చేసి నిజమైన శాంతికి దారులు వేస్తుంది.

యుద్ధంలో రష్యా మొదట చాలా దూకుడుగా దాడులు నిర్వహించి ఉక్రెయిన్‌కు తీవ్రమైన నష్టాలను కలిగించి కొన్ని పట్టణాలను వశపరచుకుంది. నాలుగు ప్రాంతాలు లుహాన్స్, ఖేర్సన్, డొనెట్స్క్, జపోరిజ్జియాలు తమవేనని రష్యా ప్రకటించి అక్కడ ఎన్నికలు నిర్వహించింది. ఆ సందర్భంగా 'ఈ యుద్ధాన్ని ఆపేందుకు ఉక్రెయిన్ చర్చలకు రావాలి. మేం ఆక్రమించుకున్న ప్రాంతాలు ఇక మావే. వాటిని మా భూభాగంలాగే కాపాడుకుంటాం. తిరిగి అప్పగించే ప్రసక్తే లేదు. వాటి మీద దాడికి వస్తే రష్యా మీద దాడికి వచ్చినట్లే' అని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించాడు. ఇలాంటి నేపథ్యంలో ఉక్రెయిన్ వేసిన మిస్సైల్‌తో రష్యా–క్రిమియాలను కలిపే ఒక రైలు వంతెన కూలిపోయింది. దీనితో పుతిన్ బదులు తీర్చుకుంటామనీ గడచిన 8 నెలల కాలంలో ఎన్నడూ ప్రయోగించని విధంగా ఏకంగా 80 క్షిపణులను రాజధాని కీవ్ పట్టణంపై వేసి అత్యంత తీవ్రమైన విధ్వంసాన్ని సృష్టించాడు.

'శత్రువు తన వైఫల్యాల కారణంగా మన సంకల్పానికి ప్రతీకారంగా మరింతగా రెచ్చిపోతున్నాడు. రష్యా పూర్తిగా ఒక ఉగ్రదేశం. రక్తదాహంతో వున్న ఒక దుర్మార్గ దేశం. కేవలం ఉగ్రవాదులు మాత్రమే ఇలాంటి ఘోరాలకు పాల్పడుతారు' అంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ బదులిచ్చాడు. వెంటనే అమెరికా ముందుకు వచ్చి రష్యాకు చెందిన మరో 1,000 మందిపై నూతనంగా ఆంక్షలు విధించింది. వీరిలో సెంట్రల్ బ్యాంకు గవర్నర్లు, భద్రతా మండలి సభ్యులు వారి కుటుంబాలున్నాయి. దేశ ఆర్థిక సైనిక మౌలిక వసతుల విషయంలో కీలకంగా వ్యవహరించే 57 సంస్థలు ఈ నిషేధిత జాబితాలోకి వచ్చాయి. వీటికి తోడు మరో విడుత ఆర్థిక సహాయాన్ని అందించ తలపెట్టిన బిల్లు చట్ట సభల ఆమోదం కోసం ఎదురు చూస్తుందనీ చెప్పాడు.

రష్యా ఎదుర్కొంటున్న ఎదురుదెబ్బల నేపథ్యంలో ఉక్రెయిన్‌కు 3 లక్షల రిజర్వు సేనలను పంపుతున్నట్టు రష్యా తెలిపింది. అవసరమైతే అన్ని రకాల ఆయుధాలూ ఉపయోగిస్తాం, మొత్తం పాశ్చాత్య దేశాల సంఘటిత యుద్ధ వ్యవస్థతో తాము పోరాడుతున్నామనీ పోరు బాగా విస్తరించిందనీ పుతిన్ తెలిపాడు. రష్యా బలవంతంగా సైన్యంలో చేర్చుకుంటుందనీ, అక్కడి నుండి యువత దేశం విడిచి పారిపోతున్నారనీ, విమాన టిక్కెట్ల ధరలకు రెక్కలు వచ్చాయనీ పత్రికలు సంచలన వార్తలు రాస్తున్నాయి. ఈ పరిస్థితుల మధ్య రష్యాలో బలవంతపు సైనిక సమీకరణలకు

వ్యతిరేకంగా పదుల కొద్ది పట్టణాలలో ప్రజలు ప్రదర్శనలు జరుపుతున్నారు. 'యుద్ధం వద్దు, మా పిల్లలకు జీవితం ప్రసాదించండి' అంటూ నినదిస్తున్నారు. అయితే వారిని అణచివేయడానికి నియో జారు రష్యా సైనికులు నిరంకుశ చర్యలకు పాల్పడుతున్నారు.

తాజాగా ఖేర్సాన్ ప్రాంతంలో ఉక్రెయిన్ బలగాలు 5 ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకున్నాయనీ, రష్యా బలగాలు భారీ నష్టాలతో జడుసుకొని పారిపోతున్నాయనీ అక్టోబర్ రెండవ వారంలో వార్తలు వెలువడ్డాయి. రష్యా స్వాధీనపర్చుకున్న 4 ప్రాంతాలలో ఖేర్సాన్ ఒకటి. దానిని తమ భూభాగంగానే పరిగణిస్తామని పుతిన్ ప్రకటించిన ప్రాంతాలలో అదొకటి. జాపోరిఝియా అణు రియాక్టర్ ప్లాంట్‌ను రష్యా సైన్యాలు చుట్టుముట్టి వున్నాయనీ, బయటినుండి ఎలాంటి విద్యుత్తు సరఫరా అందకుండా పోయి దాని రక్షణ వ్యవస్థ ప్రమాదాల్లో చిక్కుకుందనీ, ప్రపంచ ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారనీ ఐక్యరాజ్యసమితి అణు రక్షకులు ప్రకటించారు.

మరోవైపు ఐక్యరాజ్య సమితి ప్రతినిధి ప్రమీలా పామెట్ ఉక్రెయిన్‌లో రష్యా సైనికులు లైంగిక దాడులకు పాల్పడడం, వేధింపులకు గురిచేయడం, 82 యేళ్ల వృద్ధులపై లైంగిక దాడులకు పాల్పడడం, పురుషులపై కూడ అఘాయిత్యాలకు పాల్పడడం, వయగ్రాతో కూడిన రష్యా సైనిక లైంగిక దాడులను ఉక్రెయిన్ మహిళల ద్వార వింటున్నపుడు రష్యా సైనిక వ్యూహంలో భాగమేనని అర్థమవుతోందనీ ఆవిడ ప్రకటించింది. సెప్టెంబర్‌లో జరిగిన సమర్‌కండ్ సమావేశాల వద్ద మోదీ పుతిన్‌ను విడిగా కలసి ఈ యుగం యుద్ధాలది కాదనీ చెప్పినట్టు దానిని అనేక అతిశయోక్తులతో ప్రచారంలో పెట్టడం చూశాం.

అనేక ఆఫ్రికా దేశాలు రష్యా, ఉక్రెయిన్‌ల నుండి దిగుమతయ్యే గోధుమలపైనే అధికంగా ఆధారపడుతాయి. రష్యా నుండి దిగుమతి చేసుకునే ఎరువులపైన ముఖ్యంగా బ్రెజిల్, చైనా, ఇండియా సహ అనేక దేశాలు ఆధారపడుతాయి. ఇవి అందని పక్షంలో ఆ దేశాలలో వ్యవసాయ ఉత్పత్తులు చాలా వరకు దెబ్బతింటాయి. ఈ యుద్ధం ప్రత్యక్షంగా అందులో భాగమైన రెండు దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుండగా మొత్తం యూరప్‌ను కూడ గంభీరంగానే దెబ్బతీస్తున్నది. అగస్టు 2022లో యూరప్‌లో ఆహార ధాన్యాల ద్రవ్యోల్బనం ఇటీవలి సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా 14 శాతాన్ని దాటడం అక్కడి ప్రజల దుర్భర జీవితాలకు అద్దం పడుతోంది. ఆహార ఇంధన వనరులను ఎగుమతి చేసేది. అక్కడి నుండి యూరప్ ఇంధనం, గ్యాసును దిగుమతి చేసుకునేవి. కానీ ఆంక్షల ఫలితంగా ఈ శీతాకాలంలో యూరోపియన్‌లకు ఎదురుకానున్న చలి తీవ్రతను తట్టుకోవడం ఎలా అని కొద్ది మాసాలుగా అక్కడి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కానీ, వీరి ఇబ్బందులతో, సమస్యలతో ఆయుధాల బేహారులకు పనేముంది? అందుకే వారు అక్టోబర్ మధ్యలో జరిగిన అమెరికా లేమ్‌డక్ కాంగ్రెస్‌లో ఉక్రెయిన్‌కు మరో 50 బిలియన్ డాలర్ల సహాయాన్ని అందించాలనీ నిర్ణయించారు. ఇవన్నీ ఆయుధాలు, మిలిటరీ శిక్షణ, గూఢచర్య సేవలకే వినియోగిస్తారనీ, ఫలితంగా యుద్ధాన్ని మరింత క్రూరంగా పొడగించడానికే పూనుకున్నారనీ వారు వినాశనాన్ని, విధ్వంసాన్ని ఆపే ప్రసక్తే వుండదనీ అది ప్రజా పోరాటాల ద్వారానే జరుగాల్సిందనీ అర్థం చేసుకోవాలి. ఉక్రెయిన్ సాధిస్తున్న ప్రతి రణరంగ విజయం రష్యా యావత్ యూరప్‌కు వ్యతిరేకంగా మరింత తీవ్రంగా నిర్ణయాలు తీసుకోవడానికి లేద రెండు భారీ అణు ఆయుధాలను కలిగివున్న సామ్రాజ్యవాద దేశాల మధ్య యుద్ధంగా పరిణమించి ప్రపంచ యుద్ధానికి రెచ్చగొట్టడానికే తోడ్పడుతుంది. యుద్ధాన్ని ఎవరు ప్రారంభించినా, ఎవరు రెచ్చగొడుతున్నా పర్యవసానాలు అనుభవిస్తున్నది మాత్రం ప్రపంచ ప్రజలే.

ఇప్పటికే అమెరికాలో 10 కోట్ల మంది అమెరికా ప్రజలకు అంటే మూడవ వంతు అమెరికా వాసులు వైద్యానికి చేసిన అప్పులు చెల్లించలేక సతమతమవుతున్నారు. 3 కోట్ల మందికి ఆహార భద్రత కరువైంది. యుద్ధ పర్యవసానాల ఫలితంగా గ్యాసు, ఆహార దినుసుల ధరలు చుక్కలంటాయి. యూరప్‌లో పెరిగిన ఆహార సంక్షోభంతో రోమ్, పారిస్, ప్రేగ్‌లలో ప్రజలు అధిక ధరలకు వ్యతిరేకంగా నాటో విస్తరణను వద్దంటూ నిరసన ర్యాలీలు కొనసాగిస్తున్నారు. వారు శీతాకాలానికి ముందే రష్యా నుండి సహజ వాయువుల దిగుమతి ఆంక్షలను రద్దు చేయాలనీ డిమాండ్ చేస్తున్నారు. అమెరికాలో ప్రజలు తమ ప్రభుత్వం ఉక్రెయిన్‌కు యుద్ధ సహాయాన్ని నిలిపివేయాలనీ నినదిస్తున్నారు. అక్కడ శాంతి యోధులు, డీఎస్ఏ – ఇంటర్‌నేషనల్, యుద్ధాలు లేని ప్రపంచం, శాంతి స్వేచ్ఛ కోసం పోరాడే అమెరికా మహిళల అంతర్జాతీయ వేదిక కలసి సంయుక్తంగా ఉక్రెయిన్‌లో *'శాంతి కోసం మైత్రి'* అనే వేదికను ఏర్పర్చి యుద్ధ వ్యతిరేక కార్యకర్తలు, వెటరన్స్, పర్యావరణవాదులు, యూనియన్ కార్మికులు, విశ్రాంత జీవులను కలుపుకొని యుద్ధ విరామానికి పిలుపునిచ్చి శాంతి చర్చలు ప్రారంభించాలనీ ఆయుధాల రవాణా చర్చలకు ప్రతిబంధకమనీ ప్రకటించారు. వాళ్లు ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని నిలువరించడానికి ఒక 7 చర్యలను ప్రతిపాదించారు. 1. ప్రభుత్వాలు, కార్పొరేట్ మీడియా చెప్పేది నమ్మకండి. 2. ప్రజలు గుమిగూడే చోట వారంతపు రోజులలో "వెంటనే సీజ్‌ఫైర్ చెప్పండి" అనే జాగరూక కేంపెయిన్ నడపాలి. 3. ఘరానా మీడియా సంస్థలు 'అంతిమ ఉక్రెయినియన్ ఉన్నంతవరకు పోరాడాలి' అనే రెచ్చగొట్టు ప్రచారానికి భిన్నంగా యుద్ధాన్ని విరమించాలనీ స్థానిక పత్రికలకు లేఖలు రాయండి. 4. పుస్తక పర్యటనకు ఆతిథ్యమివ్వండి. "ఉక్రెయిన్ యుద్ధం: అనుచిత యుద్ధం గురించి తెలుసుకోండి" పుస్తకంపై విస్తృతంగా చర్చలు జరపండి. లేద వీడియోలు ప్రదర్శించండి. 5. మీ సమీప సెనెటర్ కార్యాలయానికి వెళ్లి సీజ్‌ఫైర్ కోసం, శాంతి కోసం నడుం బిగించాలనీ వత్తిడి చేయండి. 6. వాషింగ్‌టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్, లా టైమ్స్, యూఎస్ఏ టుడే, సీఎన్ఎన్, ఎంఎస్ఎన్‌బీసీ మున్నగు ఘరానా పత్రికల యాజమాన్యాలను కలిసి

ఉక్రెయిన్ వార్తలను కవర్ చేయడంపై నిలదీయండి 7. రాజకీయ క్లబ్, యూనియన్‌లు, ధార్మిక సంస్థలు, సేవా సంస్థలలో చర్చించడానికి "సీజ్‌ఫైర్-అందించిన ఆయుధాలు చాలు" అంశంపై తీర్మానం చేసి చర్చకు పెట్టండి.

ఇలా ఎక్కడికక్కడే అమెరికా సహ నాటో కూటమి దేశాలతో పాటు ప్రపంచ వ్యాపితంగా తీవ్రమవుతున్న నిరసనలు, యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలతో అమెరికా పాలకులు వారికి అలవాటైన ప్రజలను మోసగించే విధానాలకు, ఎత్తుగడలకు పూనుకుంటున్నారు. అమెరికాలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో గెలుపు కోసం యుద్ధ పిపాసి బైడెన్ తన ప్రభుత్వం మీద స్వపక్ష, ప్రతిపక్ష సభ్యుల నుండి యుద్ధాన్ని అంతం చేయడానికి చిత్తశుద్ధితో కృషి చేయడం లేదనే విమర్శలను దృష్టిలో పెట్టుకొని ఆ తప్పంతా జెలెన్‌స్కీదేనన్న చందంగా వ్యవహరిస్తున్నాడు. ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి సలహాదారు జాక్ సుల్లివన్ నవంబర్ మొదటివారంలో జరిపిన ఉక్రెయిన్ పర్యటన స్పష్టం చేస్తున్నది. అమెరికా ఏదో యుద్ధ విరమణకు క్రెమ్లిన్‌తో చర్చలకు సిద్ధంగా వున్నట్టు, దానికి జెలెన్‌స్కీ సహకరించడం లేదన్నట్టు ప్రజలపై కుప్పలు తెప్పలుగా సమాచారాన్ని గుప్పిస్తున్నారు. కానీ మనం వాస్తవాలు చూస్తే యుద్ధాన్ని సుదీర్ఘకాలం పొడగించడానికే అమెరికా పాలకులు అన్ని సన్నాహాలు చేస్తున్నారనీ వారి చర్యలే తెలుపుతున్నాయి.

నవంబర్ మొదటివారంలో అమెరికా సైనిక హెడ్‌క్వార్టర్స్‌లో గుప్పుమన్న వార్తలు సుస్పష్టం చేస్తున్నాయి. మూడు నక్షత్రాల సైనిక జనరల్ అంటోనియో అగటో జూనియర్ జర్మనీలో ఉక్రెయిన్ భద్రత సహాయక గ్రూపు (సెక్యూరిటీ అసిస్టెన్స్ గ్రూపు ఉక్రెయిన్-ఎస్ఏజీయూ) ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌కు నాయకత్వం వహించనున్నట్టు వార్తలు వెల్లడయ్యాయి. అందులో 300 మంది అమెరికా సైనికాధికారులు వుంటూ ఉక్రెయిన్ భద్రతా వ్యవహారాలను సమన్వయిస్తారు. దీనిని తర్వాత పెంటాగన్ ప్రెస్ సెక్రటరి సాబ్రినా సింగ్ మీడియాతో మాట్లాడుతూ 'మేం దానికి దీర్ఘకాలం మద్దతును అందిస్తామనీ, ఆ యుద్ధం కొనసాగినంత కాలం దానికి మా మద్దతు వుంటుందనీ' ధృవపరిచింది. దీనితో అమెరికా ఇక ప్రపంచాన్ని తాను ఏం చెప్పినా ప్రజలు నమ్మరనేది గుర్తించాలి. కానీ, సామ్రాజ్యవాదులు ఎవరు నమ్మినా, నమ్మకపోయినా తన చేతిలోని మీడియాతో అబద్ధాలను నిజాలనుకునేంతగా పదే పదే వినిపిస్తుంటారు.

ఖేర్సాన్‌ను ఉక్రెయిన్ బలగాలు తిరిగి స్వాధీనపర్చుకోవడం అనేది క్రిమియాతో పాటు నల్ల సముద్రంలోని ఎజోవ్ రేవును నిలిపి వుంచుకోవడానికి నిర్ణయాత్మక సమరంగా నిలిచింది. దానితో పాటు రష్యాను చుట్టుముట్టడానికి అమెరికా, నాటో కూటమికి ఆ విజయం చాలా కీలకమైనది. ఆ విజయం ఉక్రెయిన్ నాజీ బలగాలను ఉరకలు వేయిస్తున్నది. ఆ విజయోన్మాదంతో జెలెన్‌స్కీ పుతిన్ అధ్యక్షుడిగా వున్నంత వరకు చర్చల ప్రసక్తే లేదనీ తేల్చిపారేయడమే కాకుండా, 'ఉక్రెయిన్‌ను నిస్సైనికీకరణ' చేస్తామన్న యుద్ధం తొలినాళ్ల మాస్కో సవాళ్లను ఎద్దేవా చేస్తూ ఎదురు సవాళ్లు వినిపిస్తున్నాడు. ఈ విజయం తరువాత శాంతి చర్చలకు జెలెన్‌స్కీ ముందుకు తెచ్చిన షరతులు: 1. ఉక్రెయిన్ భౌగోళిక సమగ్రతను పునరుద్ధరించాలి 2. సార్వభౌమత్వం, భౌగోళిక సమగ్రతలపై ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను రష్యా గౌరవించాలి. 3. రష్యా సమస్త యుద్ధ నష్టాలను భరించాలి 4. యుద్ధ నేరస్థులందరినీ శిక్షించాలి 5. తిరిగి ఎన్నడూ ఇలాంటి దుస్సాహసానికి పూనుకోమని హామీ ఇవ్వాలి.

పై షరతులు విధిస్తున్న వేళ జెలెన్‌స్కీ శాంతి చర్చలకు ముందు షరతుగా పుతిన్ రాజీనామా చేయాలనే కండీషన్‌ను ఉపసంహరించుకున్నాడు. నిజానికి జెలెన్‌స్కీ పొగరు వెనుక బలం అమెరికా, నాటో కూటమిదేనని తెలియనంతవరకు ఆ నియో నాజీకి నిజం అర్థం కాదు. ఈ విజయం బైడెన్‌కు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థులు మెజార్టీగా వున్న అమెరికా ప్రతినిధుల సభలో పరువు కాపాడుకోవడానికి కూడ పనికొస్తుంది.

ఖేర్సాన్ ఓటమిని రష్యా చాలా సీరియస్‌గానే తీసుకోకతప్పడం లేదు. తాను దాదాపు క్రితం స్వాధీనపరుచుకున్న క్రిమియా రక్షణ రష్యాకు తీవ్ర సమస్యగా ముందుకు రావడంతో ఉక్రెయిన్‌తో గల దాని సరిహద్దులను భారీ బలగాలతో మోహరిస్తున్నారు. సైనిక విశ్లేషకులు రష్యా బలగాల ఓటమికి అది అనుసరిస్తున్న కాలం చెల్లిన రెండవ ప్రపంచ యుద్ధం నాటి ఎత్తుగడలను, ఆయుధాలనే కారణంగా చూపుతున్నారు. జెలెన్‌స్కీకి ఆధునిక యుద్ధతంత్రంతో పాటు ఆయుధాలు అందుతుండడంతో విజయగర్వం పెరిగిందనీ భావిస్తున్నారు.

ఖేర్సాన్ విజయం తరువాత జెలెన్‌స్కీ యుద్ధ విస్తరణ చర్యలను చేపట్టాడు. పోలండ్‌పై మిస్సైల్ దాడికి పాల్పడి ఆ నేరాన్ని రష్యాపైకి సునాయసంగా నెట్టాడు. నాటోలో భాగమైన పోలండ్‌పై రష్యా దాడికి పాల్పడిందనీ యుద్ధంలోకి నాటోను ప్రత్యక్షంగా లాగడానికి కుట్రలు పన్నాడు. కానీ రష్యా దానిని తిప్పికొడుతూ ఎస్-300 ఏయిర్ డిఫెన్స్ వ్యవస్థకు సంబంధించిన శిథిలాలు ఆ స్థలంలో లభించాయనీ, ఇది ఉక్రెయిన్‌కు సంబంధించిందేనని జవాబిచ్చింది. పశ్చిమ దేశాలు తమను నిందించడం రష్యాఫోబిక్ ప్రతిక్రియే తప్ప వాస్తవాలతో సంబంధం లేనిదనీ తీవ్రంగా ఖండించింది. దానితో జెలెన్‌స్కీ డొంకతిరుగుడు తర్కానికి దిగాడు. తమ వారిని పరిశీలనకు అనుమతించాలనీ, అక్కడ లభించిన డాటా తమతో పంచుకోవాలనీ కోరాడు. అయితే ఈ విషయంలో నాటో, అమెరికా, పోలండ్‌లు మిస్సైల్ దాడిలో రష్యా పాత్ర లేదనీ స్పష్టం చేశాయి. పోలండ్ అధ్యక్షుడు అంద్రెజ్ దూడా ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థకు సంబంధించిన శిథిలాలే లభ్యమయ్యాయనీ అనడంతో నాటో జనరల్ సెక్రటరీ జెన్స్ స్టోలెన్‌బర్గ్, అమెరికా రక్షణ కార్యదర్శి లాయిడ్ ఆస్టిన్‌లు దానిని సమర్థించారు.

గత 9 మాసాలకు పైగా కొనసాగుతున్న యుద్ధ బీభత్సానికి విరామం పెడుతారనే నమ్మకాలు సాధారణ ఆలోచనాపరులకు సైతం కలగడం లేదు. ఒకవైపు ఉక్రెయిన్‌తో యుద్ధం ప్రజ్వరిల్లు

# ‘యుద్ధాన్ని తక్షణం ఆపండి’

# ప్రపంచవ్యాపితంగా వెల్లువెత్తుతున్న ప్రజా నిరసనలు

# ఉక్రెయిన్ సంక్షోభంపై ఒక వెటరన్ అమెరికన్ అధికారి రాసిన ఉత్తరం

అమెరికా కేంద్రంగా ప్రపంచ వ్యాపితంగా 140 దేశాలలో కాకలుతీరిన (వెటరన్స్) సైనిక యోధులు సహ అనేక శక్తులు సమైక్యంగా యుద్ధాలను అంతం చేసి శాంతిపూర్ణ సంస్కృతిని నిర్మించడానికి కలెక్టివ్‌గా పని చేస్తున్న ‘ప్రముఖ శాంతి కాముకుల సంస్థ’ (వెటరన్స్ ఫర్ పీస్) మాజీ అధ్యక్షుడు గెర్రి కాండన్ ఇటీవలే అమెరికా అధ్యక్షుడు బైడెన్‌కు దీర్ఘకాలంగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి వ్యతిరేకంగా కలత చెందుతూ చిత్తశుద్ధితో యుద్ధాల అంతాన్ని కోరుకుంటూ శాంతికోసం పరితపిస్తు రాసిన లేఖ విశ్వ వ్యాపితంగా చాలా ప్రాధాన్యతను సంతరించుకొంది.

ఈ ఉత్తరానికి గల ప్రాధాన్యత ఏమంటే, దీర్ఘకాలంగా అమెరికా సామ్రాజ్యవాదుల వ్యూహాత్మక పథకాలను, చర్యలను సమగ్రంగా అర్థం చేసుకొని యుద్ధం, శాంతి పట్ల ఒక స్పష్టమైన అవగాహనతో వున్న ఆరితేరిన వ్యక్తిగా గెర్రి కాండన్ ఉక్రెయిన్‌లో జరుగుతున్న వినాశకర పరిణామాలను విస్తృత అనుభవంతో బైడెన్‌కు రాసిన వుత్తరం ప్రపంచం ముందుంది.

కాండన్ బైడెన్‌కు రాసిన వుత్తరంలో ఇలా రాస్తున్నాడు. వెటరన్స్ ఫర్ పీస్ సభ్యుడుగా, దాని పూర్వ అధ్యక్షుడుగా మీకు ఈ ఉత్తరం రాయడానికి గర్వపడుతున్నాను. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని మేం ఈ సంవత్సరం ఫిబ్రవరి 24న జరిపిన రష్యా దురాక్రమణకు ముందునుండే సన్నిహితంగా పరిశీలిస్తున్నాం. 2014లో ఉక్రెయిన్‌లో తమకు తామే నాజీలుగా అభివర్ణించుకునే వారు అధికార మార్పిడి కుట్రకు పూనుకున్నపుడు అమెరికా ప్రభుత్వానికి చెందిన విక్టోరియా నూలేండ్ దానిని బహిరంగంగా ప్రోత్సహించడం, మీరు, అధ్యక్షుడు ఒబామా సమర్థించడం పట్ల మేం మిమ్మల్ని జాగరూకులను చేశాం.

“రష్యాతో సుదీర్ఘకాల సంబంధాలను కలిగివుండి, రష్యా భాషను మాట్లాడే లక్షలాది మంది ప్రజలు నివసిస్తున్న ఉక్రెయిన్‌లో, అధికార భాషగా వున్న రష్యన్ భాషను నిషేధిస్తూ నూతన చట్టాన్ని ఉనికిలోకి తేవడాన్ని నిరసిస్తూ **“కిక్కిరిసిన జనాలతోనున్న ఒడెస్సా యూనియన్ భవనాన్ని స్వ-ఘోషిత నాజీలుగా చెప్పుకునే కొంతమంది తగుల బెట్టడాన్ని మేం భీతావహులమై చూశాం”.** ఆ మంటలలో సజీవంగా దహనమై లేద తీవ్ర గాయాలతో 50 మంది మరణించారు”. ఇలాంటి నేపథ్యాలను ప్రజలు క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం ఎంతగానో వుంది. కానీ, అమెరికా మీడియా సాధారణంగానే ఇలాంటివన్నీ పక్కనపెట్టి కేవలం రష్యా దురాక్రమణను మాత్రమే ప్రధానం చేసి ప్రచారం చేస్తున్నది.

కాండన్ తన ఉత్తరాన్ని ఇలా కొనసాగిస్తూ, “ **పైన పేర్కొన్నటువంటి అమానుషమైన భీతావహ చర్యలు**

---

తుండగానే యుద్ధ పిపాసి అమెరికా ప్రపంచవ్యాపితంగా ప్రజలను ఉద్రిక్తతలకు లోను చేస్తూ అనేక రంగాలలో యుద్ధ చర్యలకు ఊతం ఇస్తూ వచ్చింది. అందులో తైవాన్ ఒకటి. అమెరికా ప్రపంచ వ్యాపితంగా దాదాపు 750 సైనిక అడ్డాలను కలిగి వుంది. ప్రపంచంలోనే అతి భారీగా సైన్యాలను కోటికి పైగా సంఖ్యలో కలిగివుంది. రష్యా తరువాత అమెరికా 7,400 వార్ హెడ్స్‌ను కలిగి రెండవ నంబర్‌లో వుంది. అది ప్రపంచంలోనే అత్యధిక సైనిక బడ్జెట్‌ను కెటాయించే దేశం. 9/11 దాడుల తరువాత అది దాదాపు 7.6 ట్రిలియన్‌ల డాలర్లను మిలటరీ, హెూంలాండ్ భద్రతపై వెచ్చించింది. అది ఇరాక్ యుద్ధంలో 40 లక్షలకు పైగా ప్రాణాలను బలిగొంది. అమెరికా తన పౌరుల ప్రాణాలకు, భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తున్నది. అది ప్రపంచంలోనే అత్యంత అధిక సంఖ్యలో ఖైదీలను కలిగి వుంది. అక్కడ జైలు పాలైన 23 లక్షల ఖైదీలలో 10 లక్షల మంది ఆఫ్రికా సంతతికి చెందినవారే! అది యుద్ధ పిపాసి. యుద్ధాలు లేకుండా దాని మనుగడ లేదు. అది దాని ప్రయోజనాల కోసం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుంది. అది ఎక్కడైనా దాడులు చేస్తుంది. ఆ దాడి ప్రజాస్వామ్య పరిరక్షణకంటూ బుకాయిస్తుంది. గతంలో బ్రిటన్ ఇలాగే చేసింది. ఏ సామ్రాజ్యవాద దేశమైనా ఇలాగే చేస్తుంది. కాబట్టి మనం ఈ భూమ్మీద సామ్రాజ్యవాదానికి మనుగడ లేకుండా చేయగలిగినపుడే నిజమైన శాంతి, దోపిడీ నుండి ప్రజలకు విముక్తి, జైళ్లలోని నిరపరాధులకు విముక్తి లభిస్తుంది. ఆ దిశలోనే అనేక దేశాలలో ప్రజలు పోరాడుతున్నారు. ప్రపంచ వ్యాపితంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న శక్తులను, సంస్థలను సమైక్యం చేయడానికి మావోయిస్టు శక్తులు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్లు తప్ప అన్న విప్లవ స్ఫూర్తితో ప్రపంచ కార్మికవర్గం మరింత సమైక్యంగా, సమన్వయంతో పోరాడాల్సిన సమయం ఇది. ఆ దిశలో అన్ని దేశాలలోని విప్లవ ప్రజానీకం పోరాడాలి. ఆ పోరాటాలకు విప్లవ కార్మికవర్గం నాయకత్వం వహించాలి. ☆

**చోటుచేసుకున్నప్పటికీ, తూర్పు ఉక్రెయిన్‌లోని దాన్‌బాస్ ప్రాంతంలో రష్యా భాషను మాట్లాడే ప్రజలు ఉక్రెయిన్ నుండి తమ స్వతంత్ర్యాన్ని ప్రకటించుకోవడంతో వెంటనే నాజీ మిలీషియా వారిపై దాడి చేసింది.** దానితో ఈ స్వ-ఘోషిత నాజీ మిలీషియాను ఉక్రెయిన్ సైన్యంలో విలీనం చేసుకున్నారు, దాడులు కొనసాగుతునే వచ్చాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దురాక్రమణ జరిపేనాటికే అక్కడ కొనసాగుతున్న భీకర అంతర్యుద్ధంలో 14వేల మంది ఉక్రెయిన్ పౌరులు (వారంతా రష్యా భాష మాట్లాడేవారే - అను) చనిపోయారు.

"రష్యా సరిహద్దులలోకి మరింతగా మీ శతృపూరిత సైనిక బలగాలను నెట్టకురావద్దని, ఉక్రెయిన్‌ను నాటోలోకి చేర్చుకోవడమనే చర్య "లక్ష్మణరేఖ" ను అతిక్రమించడమే అవుతుందని **రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికాను, నాటోను పదే పదే హెచ్చరించడమే కాదు మొర పెట్టుకున్నాడు.** అటువంటి పరిస్థితుల్లో రష్యన్ బలగాలు ఉక్రెయిన్ సరిహద్దులలో నింపేసి స్పష్టంగా బల ప్రదర్శనకు దిగారు".

**అమెరికా ప్రజలకు గాని చాలా వరకు ప్రపంచ ప్రజలకు గానీ జరిగిన ఈ వాస్తవ ఘటనల పర్యవసానాలు తెలుపలేదు. క్లుప్తంగా చెప్పాలనే దానితో కాండన్, తన విశ్లేషణను మరింత సరైనదిగా రూఢీపరిచే, తన వాదనలకు బలం చేకూర్చే 2014కు ముందు జరిగిన కొన్ని ముఖ్యమైన విషయాలలోకి వెళ్ళలేదు.**

**ఈ నేపథ్యాన్ని సంక్షిప్తంగా వివరించిన తర్వాత కాండన్ బైడెన్‌కు ఈ ఉత్తరం రాయడానికి కారణమైన వాస్తవాంశాన్ని తీసుకున్నాడు. తాను ఏం రాశాడంటే, అధ్యక్షా! ఉక్రెయిన్ నాటోలో భాగం కాబోదు** అని మీరు ప్రకటించి వుంటే అది ఉక్రెయిన్ సైన్యకరణకు స్వస్తి పలికేది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రతిపాదించిన యూరప్‌తో కొత్త భద్రతా ఒప్పందాన్ని మీరు అంగీకరించి వుండాల్సింది. హేతుబద్ధమైన రష్యా ఆందోళనను మీరు విశ్వసించలేదనడం కన్నా అహంకారం తోనే పక్కనపెట్టారని మేం భావిస్తున్నాం. మీరు అంటుంటారే "సరే, కానీయండి, చూద్దాం అని!" అన్నట్టుగానే **రష్యా ఆ పని చేయనే చేసింది. రష్యా దురాక్రమణతో పాటు దాని పట్ల మీ ప్రతిక్రియకు మేం భీతిల్లిపోయాం.** మీరు ముందే ఉక్రెయిన్‌కు ఆయుధాలు అందించి యుద్ధ జ్వాలలను ఎగదోశారు". వాస్తవంగా జరిగిందిది. అమెరికా తీవ్రమైన రెచ్చగొట్టె చర్యలకు పూనుకున్న ఫలితమే రష్యా దురాక్రమణ. అంతిమ క్షణాలలోనైనా అమెరికా యుద్ధాన్ని ఆపగలిగేదే కానీ అది అందుకు సిద్ధంగా లేదు.

ఫలితం ఏమైంది? ఇపుడేం జరుగుతోంది? కాండన్ ఇలా రాస్తున్నాడు,"ఉక్రెయిన్ (యూరప్‌లోని చీకటి బజార్) ఇప్పుడు హై-టెక్ అమెరికా ఆయుధాలతో నిండిపోయింది. పూర్తి స్థాయిలో జరుగుతున్న యుద్ధం అనేక వేల మంది పౌరులను హతమారుస్తున్నది, లక్షలాది మంది నిర్వాసితులవుతున్నారు, యావత్ప్రపంచం అస్తవ్యస్తమవుతోంది. మనమంతా ఆర్థిక విపత్తును ఎదుర్కొంటున్నాం. వాస్తవంగా అణ్వాయుధ యుద్ధం జరగవచ్చని సర్వత్రా భయాలు నెలకొన్నాయి".

**కాబట్టి చాలా పెద్ద పొరపాట్లే జరిగిపోయాయి. ఇక ఇప్పుడు ఆలోచించాల్సింది ఏంటి? ఈ తప్పులు ఇలాగే కొనసాగుతూ మరింత భారీ నష్టాలకు దారితీస్తాయా? లేక రష్యా తన దురాక్రమణను అంతం చేయడానికి అవసరమైన దిశలో అమెరికా ప్రభుత్వం తన తప్పుడు విధానాలను పునరాలోచించే చర్యలు చేపడుతుందా? అనే విషయంలో కాండన్ సహా వెటరన్ శాంతి కాముకులంతా అమెరికా తన తప్పుడు విధానాలను సరిదిద్దుకోవాలనే ఆకాంక్షిస్తున్నారు.**

**ఆయన ఇంకేం రాస్తున్నాడంటే, " యుద్ధం సృష్టించే మారణహోమం గురించి తెలిసిన తల నెరసిన పెద్దలుగా మేమంతా రెండు వైపులా** కుప్పకూలుతున్న, క్షతగాత్రులవుతున్న పదుల వేల యువ సైనికుల గురించే ఆందోళన చెందుతున్నాం. రణరంగం నుండి బయటపడిన వారంతా జీవితాంతం తీవ్రమైన మనో వ్యాకులతతో, యుద్ధ గాయాలతో పడి వుంటారనీ మాకు బాగా తెలుసు. ఉక్రెయిన్ యుద్ధానికి వెంటనే స్వస్తి చెప్పాలనడానికి ఇవి అదనపు కారణాలు.

**"తలపండిన వాళ్లంతా "జరిగిపోయిందేదో జరిగిపోయింది. యుద్ధం సమాధానం కాదు" అని చెబుతున్న మాట వినమని మిమ్మల్ని కోరుతున్నాం".** ఉక్రెయిన్ యుద్ధాన్ని అంతం చేయడానికి అంతులేని యుద్ధానికి అవసరమయ్యే మరిన్ని ఆయుధాలు, సలహాకారులు కాదనీ తక్షణం పూర్తి విశ్వసనీయమైన దౌత్యం అమెరికా నెరపాలనీ మేం కోరుతున్నాం. "మనందరికి తెలిసిన, అక్షరాలా మానవ నాగరికతను విధ్వంసం చేయనున్న మూడో ప్రపంచ యుద్ధ ప్రమాదం నుండి ప్రపంచాన్ని కాపాడే ధైర్యాన్ని మీరు ప్రదర్శించండి. మీకు తగని సలహాలనిస్తున్న నూతన మితవాదుల, ఆయుధ నిర్మాతల నుండి మీరు దూరంగా ఉండండి. నడుస్తున్న క్రమాన్ని ఇప్పుడు మీరు తిరిగి మార్చండి. ఉక్రెయిన్ కోసం మీరు ఆయుధాలందించడాన్ని ఆపి దౌత్యానికి సిద్ధం కండి. రష్యా, యూరప్, అమెరికాల కోసం, విశ్వ ప్రజానీకం కోసం **మీరు యుద్ధాన్ని తీవ్రం చేయడం కాదు, సంప్రదింపులకు పూనుకోండి".**

ఎవరైతే పూర్తి నిబద్ధతతో, ఎటువంటి అనుమానం లేకుండా తమ దేశం కోసం పోరాడారో అటు వంటి సాయుధ బలగాలకు చెందిన వెటరన్స్ రాస్తున్న ఈ ఉత్తరానికి అత్యధికమైన ప్రధాన్యత ఉంది వారు యుద్ధ బీభత్సాలను చూసిన వారు. అదే సమయంలో వారికి శాంతి పట్ల పూర్తి నిబద్ధత ఉంది. చిన్న చిన్న మాటలతో నిజాన్ని చెప్పడం పూర్తిగా గౌరవప్రదమైన ఉన్నత ధర్మం. శాంతి స్థాపన లక్ష్యంగా, ఉక్రెయిన్ సంక్షోభాన్ని అర్థం చేసుకుని, మార్గాన్ని కనుగొనడంలో భాగంగా ఈ ఉత్తరాన్ని చదవడం, విస్తృతంగా ప్రచారం చేయడం అవుసరాన్ని శాంతి స్థాపన లక్ష్యంతో మరోసారి అర్థం చేసుకుందాం. ★

ప్రపంచ శాంతి సాధనకు కార్మికవర్గ నాయకత్వంలో సామ్రాజ్యవాదన్ని ఓడిద్దాం

# 100కు పైగా అమెరికా లోని శాంతి సంఘాలు తమ ప్రభుత్వం రష్యాతో ఉద్రిక్తతలు తీవ్రతరం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి.

వందకుపైగా అమెరికాలోని శాంతి సంఘాలు ప్రెసిడెంట్ బైడెన్‌ను ఉద్దేశించి **"ఉక్రెయిన్ విషయంలో రష్యాతో అత్యంత ప్రమాదకర స్థాయిలో ఉద్రిక్తతలు రెచ్చగొట్టడంలో అమెరికా తన పాత్రకు స్వస్తి చెప్పాలని"** అక్టోబర్ 4న ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి.

ఆ ప్రకటన చాలా స్పష్టంగా చెప్పిందేమంటే **"ప్రపంచంలో 90 శాతం అణ్వాయుధాలున్న రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితిని సృష్టించడంలో పాలుపంచుకోవడం అధ్యక్షుడుగా అతి బాధ్యతారాహిత్యమైనది"**

ఉపేక్షించతగని వారి ప్రకటనలో వర్తమాన సంక్షభ పరిస్థితుల గురించి హెచ్చరిస్తూ **"పూర్తిగా పట్టు కోల్పోయి సులువుగానే సుడిగుండంలాంటి యుద్ధపు అంచుల్లోకి ప్రపంచాన్ని నెడుతున్నారు"**.

వర్తమాన యుద్ధానికి గల నేపథ్యాన్ని వివరిస్తూ ఆ సంఘాలు తమ ప్రకటనలో పేర్కొన్నదేమంటే ప్రస్తుత సంక్షోభానికి రెండు పక్షాలూ కారణమే, అయితే దాని మూలాలు 1990లో అమెరికా ప్రభుత్వంలో విదేశాంగ శాఖ కార్యదర్శిగా ఉన్న జేమ్స్‌బేకర్ "నాటో ఎట్టి పరిస్థితుల్లోను తూర్పు వైపుకు ఒక్క అంగుళం కూడా విస్తరించదు" అని ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో విఫలం చెంది చిక్కుల్లో పడవేయడంలో వున్నవి. కానీ, 1999 నుండి నాటో కొన్ని రష్యా సరిహద్దు దేశాలతో సహా అనేక దేశాలను కలుపుకొని విస్తరించింది అని ఆప్రకటన వివరించింది.

శాంతి సంస్థలు తమ ప్రకటనలో నాటో విస్తరణపై అమెరికా ప్రభుత్వం దీర్ఘకాలిక విరామానికి అంగీకరించాలని సిఫార్సు చేశాయి. ఆ ప్రకటన అమెరికా, రష్యా రెండు దేశాలు కూడా అనుసరించాల్సిన ఏకైక వివేకవంతమైన చర్యగా ఇపుడు నిబద్ధతతో కూడిన చర్చలతో కపటం లేని దౌత్యాన్ని నెరపాలనీ కోరాయి.

శాంతి, నిరాయుధీకరణల పట్ల పూర్తి నిబద్ధతగల అనేక ప్రముఖ సంస్థలు కూడా ఈ ప్రకటనపై సంతకం చేసిన వాటిలో ఉన్నాయి. కోడ్ పింక్, పీస్ ఏక్షన్, రూట్స్ ఏక్షన్, జస్ట్ ఫారిన్ పాలసీ, సామాజిక బాధ్యతగల వైద్యులు అలాగే వెటరన్స్ ఫర్ పీస్ వాటిలో కొన్ని.

అక్టోబర్ 14న అణుయుద్ధ వ్యతిరేక, అణ్వాయుధ వ్యతిరేక ప్రచారకులు అమెరికాలో అమెరికా అధికారులను కలసి అణ్వాయుధాలు కలిగి ఉన్న ఇతర శక్తులతో ఉద్రిక్తతలను తగ్గించాలని చెప్పారు. గతంలో శాంతి ప్రకటనను విడుదల చేసిన అనేక సంస్థలు, గ్రూపులు వీటిలో ఉన్నాయి. 20 రాష్ట్రాలలోని 40 నగరాలలో అనేక మంది సెనెటర్లు, ప్రతినిధుల కార్యాలయాల ముందు ఈ శాంతి ప్రదర్శనలు జరిగాయి.

ఉక్రెయిన్‌లో త్వరగా యుద్ధ విరమణ జరగాలని, అణ్వాయుధ ఒప్పందం నుండి వైదొలగిన అమెరికా తిరిగి దానిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశాయి. 2002లో అమెరికా వైదొలగిన యాంటీ బాలిస్టిక్ మిస్సైల్స్ (ఏ.బీ.ఎమ్) ఒప్పందం, 2019లో అమెరికా తప్పుకున్న మధ్యంతర అణ్వాయుధ శక్తి (ఐ.ఎన్.ఎఫ్) ఒప్పందం వీటిలో వున్నాయి. అలాగే అణ్వాయుధాలను మొదట వినియోగించకూడదన్న సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలనీ, అణ్వాయుధాలను దాడి చేసే ఆయుధాలుగా కాకుండా నిరోధించే ఆయుధాలుగా మాత్రమే చూడాలనీ, అణ్వాయుధాలు లేని ప్రపంచం వైపుకు పయనించాలనీ, ఆయుధాల వనరులను ఆహారం, గృహవసతి, ఆరోగ్యం లాంటి రంగాలకు బదిలీ చేయాలని వారు శాంతి ప్రదర్శనల్లో పిలుపునిచ్చారు. ప్రమాదవశాత్తు గాని, భయం పెట్టడానికి కానీ, అపోహల కారణంగా కాని అణ్వాయుధాలను ప్రయోగించడానికి వాటిని ఎప్పుడు సర్వ సన్నద్ధంగా వుంచకూడదు అని విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరిలో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత అణ్వాయుధాల ప్రమాదం ఎక్కువగా పెరుగుతోందనీ అమెరికా ప్రజలలో ఆందోళనలు చోటుచేసుకోవడంతో అణ్వాయుధ వ్యతిరేక నిరసన ప్రదర్శనలు జరిగాయి. అణ్వాయుధాలను వాస్తవంగా వినియోగిస్తే ఎదుర్కోబోయే ప్రమాదాల గురించి అనుభవజ్ఞులైన పరిశీలకులు ఇంతకుముందు దీర్ఘకాలంగా ఇలాంటి భయాందోళనలను చూడలేదనీ చెబుతున్నారు.

అక్టోబర్ 10న రైటర్స్ సంస్థ వెలువరించిన పోల్ రిజల్ట్స్ ప్రకారం అమెరికాలో 58 శాతం ప్రజలు అమెరికా అణ్వాయుధ యుద్ధానికి సిద్దమవుతోందని భయపడుతున్నట్టు వెల్లడించింది.

ఇటీవలి కాలంలోని అమెరికా ప్రభుత్వ చర్యలు వాస్తవంగా ప్రపంచ శాంతికి భంగం కలిగించే విధంగా ఉన్నాయనేది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయం. ప్రపంచ శాంతికి ఇటీవలి కాలంలో అమెరికా, రష్యా కల్గించిన నష్టాలను పూడ్చడానికి రెండూ దృఢంగా పని చేయాలి. ప్రధానంగా ఈ రెండు దేశాలు, వీటితో పాటు మిగిలిన దేశాలు మొదట తాము అణ్వాయుధాలను వినియోగించం అనే సిద్ధాంతం పట్ల తమ గట్టి నిబద్ధతను ప్రకటించాలి.

# యూ.ఎన్ సర్వసభ్య సమావేశంలో 66 దేశాలు యుద్ధం వద్దన్నాయి

ప్రతి యేటా సెప్టెంబర్ మూడవవారంలో ఐక్య రాజ్య సమితి సర్వసభ్య సమావేశం జరుగుతున్నట్లే ఈయేడు కూడ సెప్టెంబర్ 20-26 మధ్య జరిగింది. ఈ దేశాలన్నీ దక్షిణ ధృవానికి చెందినవే. ఈ దేశాల నాయకులు తక్షణం దౌత్య వ్యవహారాలు చేపట్టి శాంతి చర్చల ద్వారా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలనీ కోరారు. ప్రపంచ దేశాలలో ఈ దేశాలు మూడవ వంతుకు పైగా వుంటాయి. చైనా, భారతదేశం, ఇండోనేషియా, బంగ్లాదేశ్, బ్రెజిల్, మెక్సికో మున్నగు దేశాలను కలుపుకొని వున్న ఈ దేశాల జనాభానే ప్రపంచ జనాభాలో అధికంగా వుంటుంది. కానీ, నాటో, ఈయూ దేశాలు, అమెరికా, బ్రిటన్ మొరటుగా శాంతి చర్చలను తృణీకరించి యుద్ధం వద్దన్న దేశాలను కించపరిచాయి. కానీ, ఐరోపాకు చెందిన ఐదు దేశాలు హంగరీ, మాల్టా, పోర్చుగల్, సాన్ మారినో, వాటికన్ దేశాలు మాత్రం శాంతి చర్చల పక్షం వహించాయి. ఇటీవలి కాలంలో ఉక్రెయిన్, విశాల మధ్య ప్రాచ్య యుద్ధాలలో శాంతిని నెలకొల్పడంలో ఐరాస ఘోరంగా విఫలమైన దేశాలు కూడ శాంతిని కాంక్షించిన దేశాలలో వున్నాయి.

ముందుగా ప్రసంగించిన ఆఫ్రికా నాయకులలో సెనిగల్ అధ్యక్షుడు మాకీ సాల్, ఆయనే ప్రస్తుతం ఆఫ్రికా దేశాల సంస్థకు అధ్యక్ష పదవిలోనూ వుండి అదే హోదాలో మాట్లాడుతూ " **ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలను పెంచగల వినాశకర ప్రమాదాలకు తావిచ్చే ఉక్రెయిన్‌లో శతృత్వాలను కట్టిపెట్టి చర్చల ద్వార పరిష్కారానికి పూనుకోవాలి**"

కరేబియన్ దీవులలోని ఒక చిన్న దీపం సెయింట్ లూషియా ప్రధాన మంత్రి ఫిలిప్ పిర్రె తన ప్రసంగంలో: **"యూ.ఎన్ చార్టర్‌లోని ఆర్టికల్ 2, 33ల ప్రకారం సభ్యదేశాలు నిస్సందేహంగా ఒక దేశ రాజకీయ స్వాతంత్ర్యానికి భంగం కలిగే విధంగా దాని భౌగోళిక సరిహద్దులలో సైన్యాలను మొహరించకూడదు. అంతర్జాతీయ వివాదాలన్నీ చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలి. కాబట్టి ఉక్రెయిన్ యుద్ధంలో భాగస్వాములైన అన్ని పక్షాలు శాంతియుతంగానే చర్చల ద్వార సమస్యలను పరిష్కారించుకోవాలనీ, ఐరా సూత్రాలకు లోబడి తమ సమస్యలను శాశ్వతంగా పరిష్కారించుకోవాలనీ పిలుపునిస్తున్నాం".**

కేవలం ఉక్రెయిన్ యుద్ధంలోనే అని కాకుండా దశాబ్దాలుగా ఐక్య రాజ్య సమితి యుద్ధాలను నివారించడంలో, అమెరికా, దాని మిత్రదేశాలు అనుసరిస్తున్న ఆర్థిక వత్తిళ్లను అరికట్టడంలో ఘోరంగా విఫలమైందనీ దక్షిణార్థ గోళ దేశాలు విచారాన్ని వ్యక్తం చేశాయి. తైమూర్-లెస్టె అధ్యక్షుడు జోసే రామోస్-హొర్టా సూటిగానే పశ్చిమ దేశాల ద్వంద్వ ప్రమాణాలను సవాలు చేశాడు. ఆయన పశ్చిమ దేశాల విషయంలో:

**"వాళ్లు ఒక్క క్షణం ఆగి ఆలోచిస్తే ఎక్కడ జరుగుతున్న యుద్ధాలలోనైనా అక్కడ యుద్ధాల వల్ల వేల సంఖ్యలో సంభవిస్తున్న స్త్రీలు, పిల్లల మరణాల పట్ల ప్రదర్శిస్తున్న తారతమ్యత స్పష్టంగా తెలుస్తుంది. వారు అలాంటి సమయాలలో అవసరమైన సహాయం కోసం చేస్తున్న ఆక్రందనల పట్ల మన ప్రియమైన సెక్రటరి-జనరల్ గారి స్పందన కూడ సమానస్థాయిలో వుండడం లేదు. దక్షిణ దేశాలకు ఆ ద్వంద్వ ప్రమాణాలు తెలుస్తున్నయి. ఉత్తరార్థ గోళ దేశాలు చూసినట్లే ఉక్రెయిన్ విషయంలో మాత్రం మా ప్రజలు చూడడం లేదు".**

అనేక మంది నాయకులు ఉక్రెయిన్ యుద్ధం అణు యుద్ధంగా మారి వందల కోట్ల మందినీ, మానవ నాగరికతనూ అంతమొందించకముందే దానిని నిలిపివేయాలనీ కోరారు. వాటికన్ విదేశాంగ కార్యదర్శి కార్డినల్ పిట్రో పారోలిన్, హెచ్చరిస్తూ:

**"ఉక్రెయిన్ యుద్ధం అణ్వస్త్ర నిరోధక నియమావళిని ఖాతర చేయడక పోవడమే కాదు అణ్వాయుధ విధ్వంసకర ప్రమాదాన్ని యుద్ధ చర్యల ద్వార లేద ప్రమాదవశాత్తుగానైనా మన ముందుకు తెస్తున్నారు......అణ్వాయుధ విధ్వంసాన్ని నివారించడానికి, యుద్ధానికి శాంతియుత పరిష్కారాలను కనుగొనడానికి సిద్ధం కావడం అత్యంత అవశ్యకమైనది"**

చాలా మంది మాట్లాడుతూ ఇప్పటికే యుద్ధ ప్రభావంతో తమ ఆర్థిక వ్యవస్థలు అస్తవ్యస్తమవుతూ ప్రజలు ఆహార పదార్థాలు, ఇతర ప్రాథమిక అవసరాల నుండి వంచించబడు తున్నారనీ, ఉ

---

ప్రమదవశాత్తు లేదా ఉద్దేశ్యపూర్వకంగానే అయినప్పటికీ అణ్వాయుధాలను ప్రయోయోగిస్తే ఆ ప్రమాదాన్ని కనీస స్థాయికి తగ్గించడానికి మిగితావారంతా గరిష్టంగా కృషి చేయడానికి కట్టుబడి ఉండాలి.

21వ శతాబ్దంలో గతం కన్నా సాపేక్షికంగా ఎక్కువగా అణ్వాయుధాల వినియోగ అవకాశాలు, 3వ ప్రపంచ యుద్ధ సంభావ్యత గురించి నేపథ్యంలో ప్రపంచ శాంతికి భంగం వాటిల్లనున్నదనే ఆందోళనలు ఇటీవలి మాసాలలో పెరగడంతో అమెరికాలో అనేక శాంతి ప్రదర్శనలు జరగడం నిజంగా ఎంతో ఊరటగా, ఒక ఆశాకిరణంలా వుంది. శాంతి ఉద్యమం బలంగా, మరింత బలంగా పురోగమిస్తుందన్న విశ్వాసాన్ని ప్రతి ఒక్కరం కలిగి ఉందాం. ☆

# మహ్సా అమినీకి సలాం

## హిజాబ్‌కు వ్యతిరేకంగా పితృస్వామ్యంపై కదం తొక్కుతున్న

## ఇరాన్ మహిళకు అండగా నిలబడుదాం, మతోన్మాదాన్ని ఖండిద్దాం

ఇరాన్‌లోని టెహరాన్‌లో సెప్టెంబర్ 13న 'సన్మార్గ' పోలీసులు (ఘస్తే ఇర్షాద్-మొరాలిటీ పోలీసు) 22 ఏళ్ళ మహ్సా అమినీని అరెస్టు చేశారు. తల మీద హిజాబ్ (బురఖా)ను సరిగా ధరించలేదని ఆమె తలపై కొట్టారు. సెప్టెంబర్ 16న ఆస్పత్రిలో ఆమె మరణించిది. ధార్మిక పోలీసులు (సన్మార్గ పోలీసులు) ఆ దేశంలో చేసిన ఈ హత్య మొదటిది కాదు. కానీ, ఈ సందర్భంగా మొదలయిన వ్యతిరేక నిరసనలు ఇరాన్ మతపెద్దలను కుదిపేస్తున్నాయి. ఇరాన్‌లో మహిళల ప్రజాస్వామిక హక్కుల పోరాటానికి హిజాబ్ తొలగింపు ఈరోజు ఒక ప్రతీకగా నిలిచింది. దానిని తగులపెట్టడం వారి నిరసనకు చిహ్నం. ఆ సందర్భంగా జుట్టు కత్తిరించు కోవడం మరో ముందడుగు. మతోన్మాదానికి మనిషిని బలిచేయకూడదు.

ఇరాన్ మహిళలు తమ హిజాబ్‌ను తగులబెట్టడం, జుట్టు కత్తిరించుకోవడంతో పాటు సన్మార్గ పోలీసులను వ్యతిరేకరించడంతో పాటు ఇరానియన్ విప్లవంతో స్థాపించబడిన ఇస్లామిక్ రిపబ్లిక్ క్రమంగా దాని స్వభావాన్ని మార్చుకొని మత ఛాందసవాద పాలనగా తయారవడంతో దానికి మూల స్థంభాలలాగా పని చేస్తున్న గార్డియన్ కౌన్సిల్‌ను (12 మంది మత పెద్దలతో ఏర్పడిన పురుషాధికార సంస్థ), రిపబ్లికన్ గార్డుల వ్యవస్థను (మతాచారాలను పాటింపచేసే బలగం) నిలదీయడం అక్కడి ఇస్లామిక్ విప్లవాన్ని పక్కదార్లు పట్టించి మత రాజ్యంగా మార్చిన ఫలితమే! అందుకే వర్తమాన ప్రజా ఉద్యమంలో ముల్లాల పాలన అంతం కావాలి', 'నియంత నశించాలి' అనే నినాదాలు పిక్కటిల్లుతున్నాయి.

---

క్రెయిన్‌ను సమర్థిస్తున్న పశ్చిమ దేశాలు సహ అందరినీ యుద్ధానికి ముగింపు చెప్పి చర్చలకు దిగాలనీ, యుద్ధ చర్యలు పెరుగడం ద్వార అన్ని విధాలా మానవ సంక్షేమం మట్టి కలుస్తుందనీ కోరారు. బంగ్లాదేశ్ ప్రధాన మంత్రి మాట్లాడుతూ:

**"రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి స్వస్తి చెప్పాలని మేం కోరుతున్నాం. ఆంక్షలు, ప్రతి ఆంక్షల ద్వారా..... స్త్రీలు, పిల్లలు సహ సమస్త మానవ సమాజం శిక్ష అనుభవిస్తున్నారు. వాటి ప్రభావం ఏదో ఒక్క దేశానికి పరిమితమై లేదు, అంతకన్నా అన్ని దేశాల ప్రజల జీవితాలను, జీవికను తీవ్రమైన చిక్కుల్లో పడేస్తోంది, వారి మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నవి. ప్రజలు ప్రత్యేకించి పిల్లలు ఆహారం, ఆశ్రయం, ఆరోగ్యం, విద్య నుండి వంచింపబడుతున్నారు. భవిష్యత్తు అంధకారంలో మునిగిపోతుంది. ప్రపంచ ప్రజలకు నా విజ్ఞప్తి ఏమంటే, ఆయుధాల పరుగుకు స్వస్తి చెప్పండి. యుద్ధాన్ని ఆపండి, ఆంక్షలను ఎత్తివేయండి, ఆహారానికి, ఆరోగ్యానికి, విద్యకు, రక్షణకు హామీ ఇవ్వండి. శాంతిని నెలకొల్పండి"**

టర్కీ, మెక్సికో, థాయ్‌లాండ్, ఖతార్, ఇండియా మున్నగు అనేక దేశాలు తమ తమ వైఖరులను స్పష్టంగా తెలిపాయి. భారత విదేశాంగ మంత్రి సుబ్రమణియం జయశంకర్ మాట్లాడుతూ:

**"ఉక్రెయిన్ యుద్ధం తీవ్రమవుతున్నా కొద్ది మమ్మల్ని తరచుగా మీరు ఏ పక్షమని అడిగేవారు. మేం వాళ్లకు ప్రతిసారి సూటిగా, చిత్తశుద్ధితో ఒకే జవాబు ఇచ్చేవాళ్లం. భారతదేశం శాంతి పక్షం వుందనీ, దృఢంగా దానికే కట్టుబడి వుంటుందనీ చెపుతున్నాం. ఐరా చార్టర్‌ను, దాని సంస్థాపక సూత్రాలను మేం గౌరవిస్తాం. చర్చలను, దౌత్యాన్ని కోరుకునే వారి పక్షమే, అదే సరైన దారి అని మేం భావిస్తు, అటు వైపే వుంటున్నాం. దీని కోసం పోరాడుతున్నవాళు ఆహార పదార్థాలు, ఇంధనం, ఎరువుల ధరలు పెంచుతున్ననప్పటికీ మేం వారి పక్షమే వుంటాం"**

కాంగో విదేశాంగ మంత్రి జీన్-క్లాడ్ గకొస్సో తన ముందు ప్రసంగించినవారి అభిప్రాయాలను క్రోడీకరిస్తూ చాలా ఉద్వేగంతో, మంచి వాక్పటిమతో యుద్ధాన్ని ఆపాలనీ, వెంటనే శాంతి చర్చలకు ఉపక్రమించాలనీ, అణ్వాయుధాల విధ్వంసం విశ్వమంతటిని కబలిస్తుందనీ ఉక్రెయిన్ – రష్యాలకు అప్పీలు చేశాడు. **"మీ రెండు దేశాల యువత భవిష్యత్తును ఆలోచించండనీ, భావి తరాల గురించి ఆలోచించండనీ కోరాడు. శాంతి కోసం, వాళ్ల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైంది. ఈరోజే, అది ఇంకా విషమించకముందే శాంతి కోసం ఒక అవకాశాన్ని ఇవ్వండి. నేను సవినయంగా మిమ్మల్ని అడుతున్నాను అంటూ ముగించాడు"**.

చివరన సెప్టెంబర్ 26 నాడు సభాధ్యక్షుడు క్సాబ కొరోసో మాట్లాడుతూ అందరి అభిప్రాయాలను కొనియాడుతూ ముగించాడు. "హాలంతా శాంతి కోసం మారుమోగింది".

ఇవాళ ప్రపంచం శాంతి కోరుకుంటుంది. యుద్ధాలు లేని ప్రపంచాన్ని కోరుకుంటున్నది. దాని కోసం మనమంతా పోరాడక తప్పదు.

☆

1979లో వివిధ రకాల ఇస్లామిస్టులు, రకరకాల వామపక్షాలు, స్త్రీవాదులు, ప్రజాస్వామిక వాదులు ఒక కూటమిగా ఏర్పడి ఇస్లామిక్ రిపబ్లిక్‌ను ఏర్పాటు చేసుకున్నారు. కార్యక్రమంలో ఇస్లామిక్ రిపబ్లిక్‌పై మతాధిపతుల ఆధిపత్యం పెరిగి క్రమంగా పితృస్వామిక నిరంకుశ రాజ్య ధోరణులు ప్రబలిపోయాయి. దీనినే ఒక రకంగా ముల్లాల పాలనగానే ప్రజలు భావిస్తున్నారు. వీటికి ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ ఇస్లామిక్ పాలనే టార్గెట్. ఇటీవలే ఆయన ఇరాన్ ప్రజలకు నచ్చని తన కుమార రత్నం మస్తబా ఖమేనీని గద్దెనెక్కించాడు.

1979 నాటి షా వ్యతిరేక పోరాటంలో తమకు తాముగా స్వేచ్ఛగా స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను ఆహ్వానించారు. కానీ అదే రిపబ్లిక్ మహిళలు హిజాబ్ ధరించాలని, లూజు బట్టలు ధరించాలని ఆంక్షలు విధించింది. డ్రెస్ కోడ్‌ను అమలు చేయడానికి సన్మార్గ పోలీసు వ్యవస్థను నెలకొల్పింది. ప్రభుత్వ వ్యతిరేకతను కఠినంగా నియంత్రించడానికి రిపబ్లిక్ గార్డ్‌ల వ్యవస్థను ఏర్పరచి, గత 40 యేళ్ళలో అనేక మందిని జైళ్ళలో బందించి హింసించి, హత్య చేయించింది.



1979 విప్లవం తర్వాత ఏర్పడిన రిపబ్లిక్‌లో అన్నింటి కన్నా శక్తిమంతమైనది గార్డియన్ కౌన్సిల్ అందులో ఉన్న 12 మంది కూడా మత గురువులే. వారే ఇరాన్ ఉన్నత న్యాయస్థానానికి న్యాయమూర్తులను నిర్ణయిస్తారు. అంతే కాదు అధ్యక్ష పదవికి అభ్యర్థులను ఎంపిక చేస్తారు. రాజ్యం నిర్వహించే అన్ని అధికారాలను, ఎన్నికలనూ నియంత్రించడం, మత పరమైన నియమాలను అమలు చేయడంతో ప్రజలలో క్రమంగా రిపబ్లిక్ పట్ల వ్యతిరేకత పెరుగుతూ వచ్చింది.

ఇస్లామిక్ విప్లవ ఫలాలను కొందరే అనుభవిస్తున్నారని, నిరంకుశ పాలన ద్వారా తమ హక్కులను ప్రభుత్వం లాక్కుంటుందని, ఈ విధానాన్ని తాము అంగీకరించమని ఇరాన్‌లోని స్త్రీలు, పురుషులు ఈ నిరసనలలో పాల్గొంటున్నారు. వారు ఇరాన్‌లోని నిరంకుశ వ్యవస్థను వ్యతిరేకిస్తున్నారు. హిజాబ్ వివాదం కేంద్ర బిందువుగా నేడు ఇరాన్‌లో కొనసాగుతున్న బలమైన నిరసన పాలకులకు మింగుడుపడడం లేదు. రిపబ్లికన్ మూల సూత్రాలైన అమెరికా సామ్రాజ్యవాద వ్యతిరేకత, ఇజ్రాయిల్ వ్యతిరేకత అత్యధిక శాతం ప్రజల్లో ఉన్నప్పటికీ ప్రస్తుత పాలకులు ఇరాన్‌లో మత పాలన పట్ల ఆగ్రహంతో ప్రజలు ఉన్నారు.

2017 నుండి పాలనా వ్యవస్థలోని అధికారుల అవినీతికి వ్యతిరేకంగా నిరసనలు జరుగుతూనే ఉన్నాయి. కొత్తగా అధికారంలోకి (2021) వచ్చిన అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ ఆహారం, పెట్రోల్ ధరలను కంట్రోల్ చేయడం లేదని, ఇతర లోటు పాటులను సరిచేయకుండా, తానేదో చేస్తున్నానని చెప్పుకోవడానికన్నట్లు హిజాబ్ నియమాలను సన్మార్గ పోలీసుల చేత కట్టడి చేయిస్తానని ప్రకటించాడు.

నేటి హిజాబ్ వ్యతిరేక నిరసన ప్రదర్శనలలో ఈ వ్యవస్థ పట్ల ఉన్న వ్యతిరేకత, ప్రభుత్వ పని తీరుపట్ల వారికున్న అసంతృప్తి, పెరుగుతున్న ధరలు, అవినీతి పట్ల వ్యతిరేకత, సేచ్ఛకు భంగం కలిగే విధంగా ఉన్న నియంత్రణ అన్ని కలగలసి ఉన్నాయి. ఫలితంగా, అన్ని సెక్షన్లకు ఈ ఉద్యమం సమీకరణ కేంద్రమైంది. అందుకే అంత బలంగా సుదీర్ఘంగా ఇప్పటికీ కొనసాగుతోంది. జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో నిరసన వ్యక్తం అవుతున్నది.

వాస్తవంగా షా పాలనలో ఇరాన్‌లో పశ్చిమ దేశాల సంస్కృతిని వ్యాపింపచేయడానికి ప్రయత్నాలు జరిగాయి. ఆ తరువాత 1979లో ఆయుతుల్లా ఖోమేనీ ఇస్లామిక్ ప్రతిఘటనా ఉద్యమం ద్వారా ఇరాన్‌పై పట్టు సాధించిన తర్వాతి నుండి క్రమంగా దేశంలో మహిళల వస్త్రధారణపై ఆంక్షలు పెరగడం మొదలైంది. మహిళలు, విద్యార్థినిలు, న్యాయవాదులు, వివిధ సెక్షన్ల ప్రజలు ఈ విధానాలను తిరోగామి విధానాలుగా భావించి తమ నిరసనను తెలియజేసారు. హసన్ రాహానీ పాలనలో, 2006లో, 2014లలో చేసిన ప్రజాభిప్రాయ సేకరణ సందర్భాలలో సగం మంది హిజాబ్‌ను వ్యతిరేకించినట్లు సర్వే రిపోర్టులున్నాయి.

1983లో హిజాబ్ ధరించడం చట్టమైంది. దానిని ఉల్లంఘిస్తే 2 నెలలు జైలు, జుల్మానాతో పాటు 74 కొరడా దెబ్బలు శిక్షగా నిర్ణయమైంది. 2021లో 31 సంవత్సరాలు మహిళ టెహ్రాన్‌లోని

ఎంఘెలాబ్ (విప్లవం) వీధిలో తన హిజాబ్‌ను తీసి కర్రకు తగిలించి ఊపుతూ నిరసనను తెలియజేసింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన ఆమెను సన్మార్గ పోలీసులు అరెస్టు చేశారు. 2022 జనవరిలో నర్గిస్ హుస్సేనీ కూడా ఇదే తరహాలో నిరసన తెలిపి అరెస్టయ్యింది. ఇలాంటి ఘటనలు పెరుగుతున్నాయి. హిజాబ్ నిబంధనలను కఠినతరం చేస్తూ ఆగస్టు 15న అధ్యక్షుడు ఇబ్రహీంరైసీ ఒక డిక్రీ జారీ చేశాడు. దానితో ఈ డిక్రీపై ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్న సమయంలో సన్మార్గ పోలీసులు మహ్సా అమినీని లాకప్‌లో హత్య చేయడంతో పరిస్థితి అగ్నికి ఆజ్యం పోసినట్లైంది.

అమినీ మరణ వార్తను వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు నిలూఫర్ మమేదీని పోలీసులు అరెస్టు చేశారు. ఆమె ట్విట్టర్ ఖాతాను స్తంభింపజేశారు. పెద్దఎత్తున రాజకీయ కార్యకర్తలను, అనేక మంది పాత్రికేయులను అరెస్టు చేస్తున్నారు. ప్రజా ఉద్యమ వార్తలు మరింతగా విస్తరించకుండా వుండడానికి ఇంటర్నెట్ పరిధిని, వేగాన్ని తగ్గించారు. వాట్సప్, ఇంస్టాగ్రాంలను నియంత్రిస్తున్నారు. ఉద్యమకారులపై టియర్ గాస్, వాటర్ కానన్‌ల ప్రయోగం, లాఠీ చార్జీ సాధారణమైంది. ప్రజలు కూడ ప్రతిఘటిస్తున్నారు. బస్జీ బలగాల (సివిల్ పోలీసులు) వాహనాలు తగులపెట్టారు. 26 సెప్టెంబర్ నాటికే అంటే ఉద్యమం మొదలైన 10 రోజులలోనే 40 మందిని పోలీసులు హత్య చేశారు.

ఇరాన్‌లో ఆర్థిక సంక్షోభం చాలా కాలంగా కొనసాగుతోంది అధిక ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ ఆంక్షల కారణంగా ప్రజలు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారు. 2019 నవంబర్ కిరోసిన్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాట ప్రదర్శనలలో 1,500 మంది మరణించారు. వర్తమాన ప్రదర్శనలు అంతకన్నా పెద్దఎత్తున జరుగుతున్నాయి. అవి అక్కడ తీవ్రమవుతున్న సంక్షోభ పరిస్థితులను తెలియచేస్తున్నాయి. అధిక ధరలు, అప్రజా స్వామిక విధానాలు, ప్రభుత్వ వ్యతిరేక నిరసనకు అందరినీ ఐక్యం చేస్తున్నాయి.

ఇరాన్ లోని కుర్దుల ప్రాంతాలలో పెద్ద ఎత్తున ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. హక్కుల కార్యకర్తల ప్రకటనలను బట్టి అక్టోబర్ 10 నాటికే 185 మంది ప్రదర్శనకారులు చనిపోయారు. వారిలో 19 మంది పిల్లలు కూడా వున్నారు. ఈ సంఖ్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి హిజాబ్ తప్పనిసరి అనే సుగ్రీవాజ్ఞను తొలగించే వరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని ఆందోళనకారులు ప్రకటిస్తున్నారు. కుర్దుల 'కోమలా' గెరిల్లాలను నియంత్రించడానికి కుర్దుల నగరాలలో పెద్ద సంఖ్యలో ఇరాన్ పోలీసులను మోహరించారు.

ప్రపంచంలోని కొన్ని దేశాలలో హిజాబ్‌ను, శరీరాన్ని పూర్తిగా కప్పుకునే తరహా వస్త్రధారణను తిరోగామి ధోరణిగా భావించి నిషేధం విధించాయి. కొన్ని ముస్లిం దేశాల్లో సైతం ముఖాన్ని పూర్తిగా కప్పి ఉంచే ముసుగులపై నిషేధం ఉంది. అల్జీరియా, బోస్నియా, హెర్జిగోవ్నియా, కజకిస్తాన్, సిరియా, తజకిస్తాన్, ట్యూనీషియా దేశాల్లో నిషేధం ఉంది. ఆఫ్రికాలో కామెరూన్, చాద్, కాంగోలు బురఖాపై నిషేధం విధించాయి. ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాల్లో మాత్రం బుర్ఖా, హిజబ్ తప్పనిసరి. అమెరికా, కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్‌లు తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాయి. ఇప్పుడు హిజాబ్ సంక్షోభంకు కారణమైన లాకప్ హత్యకు గురైన మహిళ మహ్సా అమినీ ఇరానియన్ కుర్దు మహిళ కావడంతో ఇరాన్‌లో ఉన్న కుర్దు జాతి ప్రజల నుండి తీవ్ర నిరసన ప్రారంభమైంది. ఇరాన్‌లో పాటు ఇరాక్, టర్కీ, సిరియాలలో ఉన్న 1 కోటి మందికిపైగా కుర్దు జాతి ప్రజలు జాతి పోరాటం చేస్తున్నారు. కుర్దుల జాతి పోరాటాన్ని చూపి ఈ ఆందోళనపై క్రూర నిర్బంధాన్ని అమలు చేయడానికి ఇరాన్ పాలక వర్గాలు పూనుకుంటు న్నాయి.

మరోవైపు అమెరికా, పశ్చిమ దేశాలు హిజాబ్ ఆందోళనలను సొమ్ము చేసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నాయి. వారి మీడియా ఇరాన్ వార్తలను వక్రీకరించడానికి చేయకూడనిదంతా చేస్తున్నది. లీడర్‌లెస్ ఉద్యమంగా అభివర్ణిస్తోంది. ఇరాన్ ప్రభుత్వం అక్కడి అంతర్జాలంపై ఆంక్షలు విధిస్తే అమెరికా సౌలభ్యాన్ని కల్పిస్తోంది. దీనిని ఇరాన్ పాలకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వర్తమాన ఆందోళనలను షాంగై సహకార సంస్థలో ఇరాన్ గుర్తింపు పెరగడం, అమెరికా ఇరాన్‌పై విధించిన ఆంక్షల ప్రభావం తగ్గడంతో అమెరికా నిరసనలను రెచ్చగొడుతున్నదని, సంస్కరణ వాదులతో, సెలబ్రిటీలతో, ప్రపంచవ్యాపితంగా ఖమేనీ వ్యతిరేక అమెరికా అనుకూల శక్తులు పూనుకుంటున్నాయనీ ఇరాన్ ప్రభుత్వం అసలు సమస్యను మసిపూసి మారెడుకాయ చేయడానికి ప్రయత్నిస్తున్నది. ఇరాన్‌ను దెబ్బతీయడానికి అమెరికా చాలా కాలంగా కుట్రలు పన్నడం జగమెరిగినదే!

హిజాబ్ వ్యతిరేక ఆందోళన 2 నెలలు పూర్తయినప్పటికీ కొనసాగుతునే ఉన్నది. ప్రపంచ వ్యాపితంగా మతోన్మాద వ్యతిరేక మహిళల ఆత్మగౌరవ ఆందోళనకు మద్దతు పెరుగుతున్నది. మత దురాచారాలకు, పితృస్వామ్యానికి, నిరంకుశ పాలనకు, వ్యతిరేకంగా నడుస్తున్న విస్తృత ప్రజల ఆందోళనల చైతన్యం భవిష్యత్‌లో ప్రపంచ ఆర్థిక సంక్షోభం సృష్టిస్తున్న ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగం లాంటి ఆర్థిక సమస్యలకు, సామ్రాజ్యవాదుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా తెస్తున్న యుద్ధాలకు వ్యతిరేకంగా జరిగే విస్తృత ఆందోళనలతో ముందుకు సాగినపుడే ఇరాన్ ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి బాట సుగమమవుతుంది.

## భారత దేశంలో ఆరని హిజాబ్ వివాదం

2022 జనవరిలో కర్నాటక రాష్ట్రం ఉడిపిలో మొదలైన హిజాబ్ వివాదంతో కర్నాటక రాష్ట్రం అట్టుడికి పోయింది. హిజాబ్ ధరించిన కారణంగా ముస్లిం అమ్మాయిలు డ్రెస్ కోడ్‌ను పాటించడం లేదనీ వారిని కాలేజిలోకి రాకుండా ఆంక్షలు విధించడంతో ఘర్షణ మొదలైంది. ఈ ఆందోళనలతో కొన్నాళ్ళు విద్యా సంస్థలు బందయ్యాయి. దీనిపై విద్యార్థినులు హై కోర్టును ఆశ్రయించారు.

మిగతాది 39వ పేజీలో

# ఇరాన్‌లో పీడిత ప్రజల విప్లవ వెల్లువ

(నోటు: ఇరాన్‌లో కుర్దిష్ మహిళ మహ్‌షా అమినీని ధార్మిక పోలీసులు హత్య చేసిన పిదప వెల్లువెత్తిన ప్రజా సమీకరణలపై ఇరాన్‌లోని రెడ్ రోజ్ (మావోయిస్టు గ్రూపు) విడుదల చేసిన నివేదికను క్రాంతి పాఠకుల కోసం అందిస్తున్నాం - సం)

ఇరాన్ మరోసారి పెద్ద సమర రంగంగా మారింది. ప్రజలకు, ప్రజా వ్యతిరేకులకు మధ్య సమరం, పీడన నియంతృత్వాలపై స్వేచ్ఛ సమరం, అజ్ఞాన పాలనపై విజ్ఞాన పోరు సాగుతోంది.

### ప్రభుత్వ పోలీసుల చేత మహ్‌సా అమినీ హత్య

సెప్టెంబర్ 23, బుధవారం నాడు 22 సంవత్సరాల కుర్దిష్ మహిళ మహ్‌షా అమినీని 'జుట్టు కనబడడం', ముఖం (హిజాబ్) కప్పుకోకపోవడం, 'సంస్కార హీనం' అనే సాకుతో అరెస్టు చేసి కొద్ది గంటలలోనే ఆమె శరీరాన్ని తెహరాన్‌లోని కాస్రీ ఆస్పత్రికి తరలించగా ఆమె ముఖ్యమైన అవయవాలపై ఎలాంటి బలమైన గాయాల గుర్తులు లేనప్పటికీ 2 రోజులు ఆమె కోమాలోకి ఉండి చనిపోయింది. అమినీని హత్య చేసిన ఇర్షాద్ పోలీసులను ఇపుడు మహిళలు, ప్రజారాసులు హంతక దళం అంటూ సరిగ్గానే సంబోధిస్తున్నారు.

జీనా (కుర్దులో మహ్‌సా, అంటే జీవితం) కుర్దిస్థాన్‌కు చెందిన మహిళ. ఇస్లామిక్ రిపబ్లిక్‌కు, ఖొమైనీ, ఖమేనీల నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ప్రజల ప్రతిఘటనకు ప్రతీక వారు.

### సాఖ్కెజ్‌లో మహ్‌సా సంస్మరణ సభ పెద్ద ఉద్యమంగా మారింది.

మహ్‌సా నివసించిన ఇరాన్‌లోని కుర్దిస్తాన్‌కు చెందిన నగరం సాఖ్కెజ్‌లో సంస్మరణ సభ జరిగింది. ప్రభుత్వం జరిపిన హత్యకు నిరసనగా ప్రజలు జమగూడి, సంస్మరణ సభలో పాల్గొన్న మహిళలు తమ తలలకు చుట్టుకున్న వస్త్రాన్ని తీసివేసి నగరంలో ప్రదర్శనను నిర్వహించారు.

### ఇరాన్ అంతటికి ఉద్యమం విస్తరించింది.

సఖ్కెజ్ నగర ప్రజల పోరాటానికి మద్దతుగా వెంటనే ఇరాన్‌లోని అన్ని నగరాలలో స్త్రీలు, పురుషులు ఉప్పెనలా వెల్లువెత్తారు. కుర్దిస్తాన్ నుండి బలూచిస్థాన్ వరకు, అజర్‌బైజాన్ నుండి బందర్ అబ్బాస్ వరకు ఆ వెల్లువ విస్తరించింది.

ఇరాన్ ప్రజలలోని అన్ని వర్గాలకు చెందిన ముఖ్యంగా కార్మికులు, రైతులు, ఇరాన్‌లోని శ్రామిక వర్గాలు జన్యయన్స్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, సంపదలు కూడ బెట్టుకున్న అవినీతి పరులు, దొంగలు, మోసగాళ్లు, దగాకోరులు, కుట్ర దారులకు వ్యతిరేకంగా సాగిన భీకర పోరాటం ఇది. ఈ ఉద్యమం పీడక ప్రభుత్వ యంత్రంగాన్ని, దాని నాయకత్వ స్థానంలో ఉన్న హంతక ఖొమైనీనీ వణికించింది.

### నాలుగు దశాబ్దాల పోరాటం

ఈ గొప్ప ప్రజా ఉద్యమం 1957 విప్లవం నాటి సుదీర్ఘ చరిత్రను గుర్తుకు తెస్తుంది. అప్పుడు ఆనాటి నిరంకుశపాలన ఆ ఉద్యమంపై యుద్ధాన్ని ప్రకటించి అణచివేసి గత 41 సంవత్సరాలుగా పరిపాలిస్తున్నారు. స్వేచ్ఛ కోసం పోరాడడం, ప్రజాస్వామిక, స్వతంత్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం నేటి పోరాటానికి ప్రధానాంశంగా వుంది.

### కార్మిక వర్గాల పిల్లలు ఈ ఉద్యమానికి ప్రధాన భాగం

ఈ వ్యవస్థకు, ఖొమైని నియంతృత్వానికి వ్యతిరేకంగా వీధుల్లో నినదిస్తున్న వారు పీడిత ప్రజల మహిళలు పురుషులు, బాలికలు, బాలురు. వారికి నాయకత్వ స్థానంలో కార్మిక వర్గం, రైతులు, మరియు క్రింది మధ్య స్థాయికి చెందిన మధ్య తరగతి ప్రజలున్నారు. వీరే దేశంలో ప్రధాన జనాభా. ఇప్పటి వరకు సంపన్న వర్గాలు ఇంకా ఇందులో పెద్దగా కనబడడం లేదు, ఇందులో కలవాల్సిన సంపన్న వర్గాల దొంతరలు ఇప్పటికయితే కలవలేదు.

### విశ్వ విద్యాలయాల విద్యార్థులు

వివిధ కారణాల రీత్యా విద్యార్థి ఉద్యమం దెబ్బతిన్న చాలా కాలం తర్వాత, సమర రంగంలోకి విద్యార్థుల ప్రవేశం ప్రస్తుత స్వేచ్ఛ ఉద్యమానికి కొత్త రంగును ఇచ్చింది. ఇరాన్‌లోని అనేక విశ్వ విద్యాలయాలలో విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు. బసిజ్ పోలీసు బలగాలతో తలపడ్డారు.

### పోరాట రూపం

ఇప్పటి వరకు ఈ పోరాటం సాపేక్షికంగా శాంతియుతంగా, కొంత వరకు ఆత్మరక్షణ పద్ధతిలో ఉన్నప్పటికీ ఇక్కడ చోటుచేసుకుంటున్న ప్రతీది హింసాత్మకంగా, దౌర్జన్యపూరితంగా మారిపోతున్నది. ఘర్షణలు చోటుచేసుకుంటున్న అనేక చోట్ల ప్రజల నోళ్ల నుండి "దుర్మార్గులను తన్నండి" అనే సామెత వినపడుతున్నది అని.

ఒకప్పుడు ఇరాన్‌కు చెందిన స్త్రీ, పురుషులు ఈ ప్రభుత్వ కిరాయి సైనికులను, ప్రజా శతృవులను ఒకప్పుడు శిక్షించారు.

### ఉద్యమ రూపాలు

ఈ ఉద్యమ ప్రధాన రూపాలు జమకావడం, ప్రదర్శన జరపడం, నినాదాలివ్వడం. మొదటి నుండి ఇర్షాద్ పెట్రోల్, పోలీసు బలగాలకు, బసిజ్, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదిస్తున్నారు. "మకుంద్ నశించాలి", 'నిరంకుశత్వం నశించాలి', "ఖొమైని చావాలి". 'వేలాయత్ అల్ –ఫకిహ్ నియమం నశించాలి'. లాంటివి అగ్రభాగాన నిలుస్తున్నాయి.

ప్రత్యేక బలగాలు, పోలీసు బలగాలు, విప్లవ గార్డ్‌లు లేదా అంతకన్నా ఎక్కువగా హంతక దళాలు జోక్యం చేసుకుంటూ

రాజకీయ, మిలటరీ, ఆర్థిక నాడులను తమ చేతుల్లో తీసుకోవడంతో కిరాయి మూకల మీద ప్రజలు ప్రతి-దాడులకు తలపడుతున్నారు. మూర్ఖపు బలగాలు దాడులను తీవ్రం చేస్తున్నాయి. అణచివేత బలగాల యంత్రాలను, గైడెన్స్ పెట్రోల్ కార్లను అగ్నికి ఆహుతి చేస్తున్నారు. స్వయంగా పిడికిళ్లతో గుద్దుతున్నారు, కాళ్లతో తంతున్నారు.

### ఉద్యమం పట్ల ప్రపంచ ప్రతిక్రియ

ఉద్యమం పట్ల ప్రపంచ వ్యాపితంగా ఇరాన్ ప్రజలతో కలసి, ప్రపంచంలోని అన్ని దేశాలకు వలస వెళ్లిన ఇరానీయులను సమీకరించి ప్రతిక్రియ వ్యక్తమవుతోంది. చాల మంది కళాకారులు క్రీడాకారులు మహ్సా అమినీ హత్యకు ఖండించడంతో పాటు ప్రజా ఉద్యమపక్షం వహించారు.

### ఖమేనీ అతని గార్డ్లు హడలెత్తారు.

ఖమేనీ కార్మిక వర్గానికి, ప్రజా ఉద్యమానికి భయపడిపోయాడు. కార్మికవర్గం, ఇరాన్ ప్రజలు ఐక్యమై, ఒకేసారి ఉద్యమం అంతటికి వ్యాపించి సార్వజనీనమై కొనసాగడమనేది ముఖ్యమైన దవుతుంది. వీళ్లే ఖమేనీకి ఆయన గార్డ్సకు ముఖ్యమైన శతృవులు.

### సమైక్య ప్రజలు, అన్ని సామాజిక వర్గాల సార్వజనీన ఉద్యమం, ఉద్యమ కొనసాగింపు

ఒకవేళ ప్రజలంతా సమైక్యమై సార్వజనీన వుద్యమం ఓ మేరకు ఆగకుండా కొనసాగితే, ఇక దానిని నియంత్రించలేమనీ, ఫలితంగా తమలో అంతర్గత విచ్ఛిన్నతలు తలెత్తకుండా నివారించలేమనీ వారికి బాగా తెలుసు. ఉద్యమం నిరంతరం కొనసాగడం అంటే చివరకు నిరంకుశ పాలన సడలడం, బలగాల హత్యలలో అసమర్థత వ్యక్తం కావడం, ప్రభుత్వ ముఠాల విచ్ఛిన్నత, ఇంకా కొనసాగితే ప్రభుత్వంలోనే విచ్ఛిన్నత అనివార్యం. ఇవన్నీ నాణానికి రెండు పక్కలు. అందుకని అతడు సమైక్యంగా ఉన్నట్లు, శక్తిమంతంగా అజేయంగా వున్నామని చూపాలనుకుంటున్నాడు. దానితో ప్రజలు వారిపట్ల భయంతో వుంటున్నారు. నిరంకుశపాలనను కూలదోస్తామని వారు భావించడం లేదు. ఫలితంగా, లోబడి వుండడం, బందీలుగా వుండడం, బానిసల్లా బతుకడం తప్పడం లేదు. అందుకే వారు తొందరగా దాడులు చేసి, ఆలస్యం చేయకుండా కొంత మంది ప్రజలను కాల్చి చంపుతున్నారు.

### ప్రభుత్వ పురోగమనం మరియు తిరోగమనం

ఖమేనీ ముఠా, అతని గ్యాంగ్, అధికారంలో గట్టిపిండాలుగా చెప్పుకునేవాళ్లంతా వెనక్కి తగ్గని మూర్ఖులు. వాళ్ళు ఆశ్చర్యానికి గురవడం, సంసిద్ధంగా లేకపోవడంతో పాటు సాధారణంగానే అలాంటి ఉద్యమాల విషయంలో వెంటనే ప్రతిక్రియ ప్రదర్శిస్తే దానితో వుండే పర్యవసానాలకు జడుసుకొని ఆ ఉద్యమాన్ని అలాగే కొంతకాలం నడువనిస్తే అదే చతికిలబడు తుందనే సాధారణ విధానాన్ని అనుసరిస్తున్నారు. మెల్లగానే అయినప్పటికీ వారి అవగాహన మేరకు ఉద్యమం బలహీనపడుతున్నపుడు తమ బలగాలను సమీకరించి పథకం ప్రకారం సర్వం నాశనం చేసే ప్రతిఘాత దాడిని ప్రారంభించి గరిష్టంగా నిర్బంధాన్ని అమలు చేస్తారు.

### నరకప్రాయమైన గడసబారిన నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటం

కుళ్ళిన వ్యవస్థకు చెందిన మాతృసమాన నాయకులు, కొద్ది మంది దాని సమర్ధకులు ఇరాన్‌లో ఒక పెద్ద నరకాన్ని సృష్టించారు. అదో అజ్ఞానపు, స్వేచ్ఛను ఖూనీ చేసి, ప్రజలకు వాగ్దానం చేసిన 'స్వర్గానికి' తీసుకువెళ్లుతున్న నరకం అది. వర్తమాన ఇరాన్ ప్రజల ఉద్యమం ఆ నరకానికి వ్యతిరేకంగా స్వేచ్ఛ కోసం, దానిని సాధించేంత వరకు అది కొనసాగుతుంది.

ఈ గొప్ప వెల్లువకు సంబంధించిన ప్రగతి, పరిణామాలు నిస్సందేహంగా ఈ ప్రాంతంలోని, ప్రపంచంలోని దేశాల ప్రజలను ప్రభావితం చేసి నూతన మార్పులకు దారి చూపుతుంది.

- ☆ స్వేచ్ఛ, ప్రజాస్వామ్య మహిళా ఉద్యమం వర్ధిల్లాలి.
- ☆ సేచ్ఛా, ప్రజాస్వామిక ప్రజల ఉద్యమం వర్ధిల్లాలి.
- ☆ ఇస్లామిక్ రిపబ్లిక్ నశించాలి.
- ☆ ఇరాన్ కార్మికవర్గ రెడ్ రోడ్ (మావోయిస్టు గ్రూపు) నాయకత్వంలో ప్రజల ప్రజాస్వామిక రిపబ్లిక్ ఏర్పడుగాక!

సెప్టెంబర్ 26, 2022

---

4-1వ పేజీ తరువాయి

*సాయిబాబాను ముంబాయి హైకోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నది. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యవాదులపై నిరాధారమైన కేసులు పెట్టి రాజకీయంగా వేదింపులకు గురిచేసి పౌరహక్కులను కాలరాచి వేస్తున్నది'.* ప్రధాన కార్యదర్శి వీ. శ్రీనివాసరావు.

*"ఈరోజే ముంబాయి హైకోర్టు సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. ఆయన 90 శాతం వైకల్యం కలిగివున్నారు. కదలలేని స్థితిలో వున్నప్పటికీ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు మావోయిస్టులతో సంబంధాలున్నాయని అంటగట్టి ఏళ్ల తరబడి జైల్లో పెట్టారు. మోదీ ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తే అర్బన్ నక్సలైట్, ఉగ్రవాది, దేశద్రోహి అని ముద్ర వేస్తున్నారు"* – డీ. రాజా సీపీఐ ప్రధాన కార్యదర్శి.

*"వీల్‌చైర్ ప్రొఫెసర్ జీ.ఎన్. సాయిబాబా ఐదేళ్ల జైలు జీవితం గడిపిన తరువాత నిర్దోషిగా విడుదలయ్యారు. ఆయనపై ప్రధాని మోదీ బ్రిగేడ్ ముద్రించిన అర్బన్ నక్సల్ ట్యాగ్ పూర్తిగా బోగస్. ఇంకెంతో మంది అమాయకులు, నిర్దోషులు కస్టడీలో వున్నారు. ఇటువంటి ప్రభుత్వ చర్యలను కచ్చితంగా ఖండించాలి. ప్రధాని నరేంద్ర మోదీ నన్ను కూడ అర్బన్ నక్సల్ అని పిలిచినా ఆశ్చర్యానికి గురి కాను"* – జైరాం రమేశ్, ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ.

ఫిలిప్పీన్స్:

# ప్రజా సాయుధ విప్లవం ఎన్నటికన్నా బలపడుతుంది.

**నోటు: ఫిలిప్పీన్స్‌లో మే 9న అధ్యక్ష ఎన్నికలు జరిగిన తరువాత అక్కడ జరిగిన ఎన్నికల తీరు, నెలకొన్న పరిస్థితులపై మొట్ట మొదటగా జులై లో ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ సంస్థాపక నేత కామ్రేడ్ జోస్ మారియా సిసాన్‌తో ప్రొ. నరాహ్ రేముండో జరిపిన ఇంటర్వ్యూలోని కొన్ని భాగాలను క్రాంతి పాఠకుల కోసం అందిస్తున్నాం.**

**1. 2022 ఎన్నికలను మీరు ఏ విధంగా వివరిస్తారు?**

డుటెర్టే పాలనలో 2022 ఎన్నికలు పూర్తిగా రిగ్గింగ్ చేయబడ్డాయి. 'కాంట్రాడయా' వాళ్ళు ఇప్పటి వరకు పరిశీలించిన ఎన్నికలలో ఇవే అత్యంత అవినీతితో కూడిన ఎన్నికలు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. వారి కాంట్రాడయా బులెటిన్‌లలో సీరియల్‌గా వచ్చిన రిపోర్ట్‌లు ప్రత్యేకించి 2022 మే 11న "యంత్రాల లోపాలు, సర్వత్రా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు, ఓట్లు లెక్కించే యంత్రాలు (వీ.సీ.ఎమ్.) స్థంబించిపోవడం, ఏ.ఈ.ఎస్.ల వైఫల్యాన్ని నిరూపించినవి" శీర్షికతో వచ్చిన రిపోర్టు చదవండి.

ఫిలిప్పీన్స్‌లో నేను స్వయంగా సహచరులు, బంధువులు, స్నేహితుల నుండి తెలుసుకున్నాను. ఓట్లు కొనడం నుండి స్థానిక అధికారులు పాల్గొని పెద్ద ఎత్తున ఓట్లను కాజేయడం వరకు ఎన్నో రకాలుగా ఎన్నికల అవకతవకలు (అవినీతి) జరిగాయి. సోషల్ మిడియాలో తప్పుడు సమాచారం ఇవ్వడం, ఎర్ర ప్రాంతాలంటూ, ఎర్ర ప్రాంతాలలోని ఓటర్లను బెదరించడం, వీ.సీ.ఎమ్.లు పని చేయడం లేదనీ ఇంకా ఏవేవో తొంపులు పెట్టి ఆ ప్రాంతాలలోని లక్షలాది ప్రజలను ఓట్లు వేయకుండా అడ్డుకున్నారు.

ఓట్లు లెక్కించిన తీరు కూడ "దాపరికం లేకుండా"నే జరిగింది. 2016 ఎన్నికలలో ఓట్లు లెక్కించడానికి 10 రోజులు పడితే, ఈసారి రెండు రోజులలోపే 97 శాతం ఓట్ల లెక్కింపు జరిగిపోయింది. ఎన్నికలలో గెలిచిన అధ్యక్ష అభ్యర్థికి కోటి 20 లక్షల నుండి కోటి 60 లక్షల వరకు ఓట్లు లభించి సమీప అభ్యర్థిని 2 నుండి 5 లక్షల తేడాతో ఓడించేది. కానీ ఈసారి అంతా నమ్మశక్యం కాకుండానే వున్నాయి. ఈ సారి ఫాసిస్ట్ డిక్టేటర్ మార్కోస్ కుమారుడు జూనియర్ మార్కోస్‌కు అనూహ్యమైన ఘన విజయం లభించింది. మూడు కోట్లకు పైగా ఓట్లు సంపాదించాడు. సమీప అభ్యర్థి రోబ్రెడోపై కోటి ఏబై లక్షల మెజారిటీని సంపాదించాడు. డ్యూటెర్టె ప్రభుత్వం, ఎన్నికల యంత్రాంగం కలిసి 18 మిలియన్ల (1 కోటి 80 లక్షల) ఓట్లు మాయ చేసి సృష్టించడాన్ని (మ్యాజిక్ క్రియేషన్) చిన్నది చేసి చూడలేం. ఇది ఎలక్షన్ కమీషన్ అవినీతిని నిరూపిస్తున్నది.

కాంట్రాడయా తనకు అందిన రిపోర్టులలో152 చట్ట వ్యతిరేక ప్రచారానికి సంబంధించినవి కాగా, 109 ఓట్లు కొనుగోలు చేసిన రిపోర్టులు, 66 ఎర్ర ప్రాంతాలు అంటూ ఉదహరిస్తూ ఎన్నికలలో అక్రమాలు జరిగాయని స్పష్టం చేసింది. వారి పరిశీలనలు, నిర్ధారణలతో నాకు అంగీకారమే. ఏవో కొన్ని పరిమితులున్నప్పటికీ వారు హేతుబద్ధమైన, నిజాయితీతో కూడిన నిర్ధారణలు చేశారు. వారు దేశం అంతటి నుండి 4వేల రిపోర్ట్‌లను సేకరించి వాటిలో1,370 రిపోర్ట్‌లను వాలంటీర్లు అందచేసిన వాటితో సరి చూసుకున్నారు. లూజాన్ నుండి మిండనోవా వరకు మొత్తం మెషిన్ రిపేర్ రిపోర్టులు 577 అయ్యాయి. అంటే అవి మిషన్ చెడిపోయిన వాటిలో 42 శాతం వున్నవి. (ఈ ప్రాంతం బలమైన విప్లవోద్యమ ప్రాంతం-అను). ఫలితంగా మెషిన్లు ఓట్లను తీసుకోవడం గాని, తీసుకున్నట్టు రసీదులను రిలీజు చేయడం గాని చేయలేదు. ఫలితంగా జనం పెద్ద పెద్ద క్యూలల్లో అనేక గంటల పాటు ఓట్లు వేయకుండా నిలబడిపోయారు. కొన్ని చోట్ల ఓట్లే వేయలేదు.

**2. మార్కోస్ అధ్యక్షత ఎటువంటి పెద్ద సవాల్‌ను ఎదుర్కోబోతుంది?**

సిసాన్: ప్రజా వ్యతిరేక జూనియర్ మార్కోస్ లాంటి హీనమైన ప్రభుత్వానికి శీఘ్రంగా క్షీణించిపోతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సంక్షోభమే పెద్ద సవాల్! ఈ పాలన సంకోభాన్ని పరిష్కరించదు సరికదా, దానిని మరింతగా తీవ్రం చేస్తుంది. ప్రజలు మరింత నిరుద్యోగం, తక్కువ ఆదాయాలు, నిత్యావసర వస్తువుల, సేవల ధరలు పెరగడం, అధిక పన్నులు ప్రభుత్వ రుణభారంతో అధికంగా బాధపడుతారు. న్యాయమైన డిమాండ్లపై ప్రజల నిరసనలను అడ్డుకోవడానికి రాజ్యం హింస, మోసంతో కూడిన దాడులను తీవ్రం చేస్తుంది.

రెండు లేదా మూడేళ్లలో మార్కోస్ పరిస్థితులను చక్కదిద్దడంలో విఫలమైతే, ఆయన ప్రభుత్వంలోనే ముఠా కుమ్ములాటలు పెరుగుతాయి. ఎందుకంటే ఆ ప్రభుత్వమే హంతకులతో, మోసగాళ్లతో కూడిన కూటమి. అలాగే మార్కోస్, డుటెర్టేల మధ్య కూడ ఆధిపత్యం కోసం ఒకరు మరొకరిని తొలగించుకునే ఘర్షణలు జరుగవచ్చు. ఇవన్నీ చట్టబద్ధ ప్రతిపక్షాలకు, విప్లవ శక్తులకు బలం పెరగడానికి, విజయం సాధించడానికి అనుకూలతలను కల్పిస్తాయి. ఫలితంగా పాలక వ్యవస్థలో అస్తవ్యస్తత చోటుచేసుకొని ప్రజలపైన పాశవికమైన సైనిక కేంపెయిన్‌లు తీవ్రమవుతాయి. ప్రజా సాయుధ విప్లవం ఎన్నటికన్నా బలపడుతుంది. అమెరికా, అమెరికా అనుకూల కీలుబొమ్మ అధికారులు మార్కోస్‌కు వ్యతిరేకంగా సైనిక తిరుగుబాటుకు థాయిలాండ్‌లో లాగా కుట్ర పన్నుతారు.

**3. ప్రతిపక్షాలకు అతి పెద్ద సవాలు ఏంకానుంది?**

సిసాన్: మార్కోస్‌కు అమెరికా సామ్రాజ్యవాదం అప్పగించిన వ్యూహాత్మక పథకాన్నీ లక్ష్యాన్నీ అమలుచేయడానికి అతడు డుటెర్టే పాలనలో అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన సాయుధ విప్లవోద్యమాన్ని తుదకంటా నిర్మూలించడానికి అనుసరించిన బహిరంగ హింసా విధానాలను, రాజ్య హింసను

లేద ఫాసిజాన్ని ఎదుర్కోవడం, ఓడించడమే సాధారణంగా ప్రతిపక్షాలకు అతి పెద్ద సవాలు అవుతుంది.

మార్కోస్ తన అధికారాన్ని నిలుపుకోవడానికి తన ప్రభుత్వానికి చట్టబద్ధ ప్రతిపక్షం లేకుండా చేయడం అదే విధంగా కమ్యూనిస్టు వ్యతిరేక ఉగ్రవాద వ్యతిరేక విధానాల పేరుతో అవే కమ్యూనిస్టు వ్యతిరేక వ్యూహం, ఎత్తుగడలు అంటే ఎర్ర ప్రాంతాలనే పేరు మీద అపహరణలు, చిత్రహింసలు, సామూహిక హత్యలు కొనసాగిస్తాడు.

అదే సమయంలో, విశాల ప్రజారాసులు తమ విప్లవ శక్తులను అంటే ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీని, నూతన ప్రజాసైన్యాన్ని, ప్రజా సంఘాలను, ఫిలిప్పీన్స్ జాతీయ ప్రజాస్వామిక ఫ్రంటును,ప్రజల ప్రజాస్వామిక అధికారాన్ని నెలకొల్పే రాజకీయ అధికార అంగాలను మరింతగా ఏర్పర్చుకొని బలోపేతం చేసుకోవాలి. వాళ్ళు దేశ వ్యాప్తంగా విస్తృతంగా, ముమ్మరంగా గెరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తూ శత్రు సైనిక చర్యలను, వాయు దాడులను నిలువరించాలి

**4. ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలు జరిపిన అనేక పెద్ద ప్రజా ప్రదర్శనలను ఎలా చూస్తున్నారు? అవి తర్వాతి కాలంలో ఎలా కొనసాగగలుగుతాయి?**

చట్టబద్ధ దేశ భక్త, ప్రజాస్వామిక శక్తులు, క్రిష్టియన్లు, ఇతర మత సంస్థలు న్యాయం కోసం, స్వేచ్ఛ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసాయి. మార్కోస్, డ్యూటెర్టే ముఠాకు వ్యతిరేకంగా చట్టబద్ధంగా వారు ప్రజలను కదిలించడంలో, సంఘటితం చేయడంలో, సమీకరించడంలో చేయగలిగింది చేయాలి. ఎందుకంటే, అవినీతి ప్రభుత్వం చాలా పాశవికంగానే తలపడుతుంది, దానితో గతంలో మార్కోస్ ప్రజల మీద ఫాసిస్టు నియంతృత్వాన్ని అమలు చేసినపుడు వచ్చినట్టే అధిక సంఖ్యలో విప్లవంలోకి వచ్చి కలుస్తారు.

**5. శాంతి, సాయుధ విప్లవానికి ఉన్న అవకాశాలు ఏమిటి?**

సిసాన్: జూనియర్ ఫెర్డినాండ్ మార్కోస్, సారా–డ్యుటెర్టేలు కమ్యూనిస్టు వ్యతిరేక, ఫాసిస్టు పాలనను కొనసాగించడంలో వారు అచ్చం తమ తల్లి తండ్రుల వారసత్వాన్ని కొనసాగిస్తారు. వారు శాంతి చర్చల పునరుద్దరణకు వ్యతిరేకంగా ఉన్నారు. కమ్యూనిస్టు వ్యతిరేక సైనిక అణచివేతను తీవ్రతరం చేస్తారు. అయితే తీవ్రమవుతున్న దోపిడీ, అణచివేత పరిస్థితులు ఎక్కువ సంఖ్యలో ప్రజలను సాయుధ విప్లవంలోకి చేరేలా చేస్తాయి. ఫిలిప్పినో ప్రజలు మార్కోస్ సీనియర్‌కు పట్టిన గతే మార్కోస్ జూనియర్‌కు పట్టేలా పోరాడి ఓడించడానికి సిద్ధంగా ఉన్నారు.

**6. ఇప్పుడు మార్కొస్ అమెరికా, చైనాలతో ఎటువంటి సంబంధాలు కలిగి ఉంటాడు?**

సిసాన్: జూనియర్ మార్కోస్ ఇప్పటికే "తనకు స్వతంత్ర విదేశీ విధానం" వుంటుందనీ ప్రకటించుకున్నాడు. దానికి తగినట్టుగానే చైనాతో చాలా లోతైన సంబంధాలు కొనసాగించనున్నాడు. కానీ అతడు వాస్తవాల పట్ల నిర్లక్ష్యంగా వున్నట్టువుంది. దారి, తెన్నూ లేకుండా పెరుగుతున్న ఫిలిప్పీన్స్ ప్రభుత్వ రుణ భారం ఏ సమయంలోనైనా వికటించి అమెరికా లేదా చైనాలలో ఏదో ఒక దేశం పిలిప్పీన్ ప్రజలను బలిగొంటాయి.

మార్కోస్ పట్ల కొంతమంది పైపై అంచనాలతో అతడు తన అధికారానికి అనుగుణంగా అమెరికా, చైనా రెండింటిని ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని నిలబెట్టి లబ్ది పొందుతాడని విశ్లేషిస్తున్నారు, కానీ పిలిప్పీన్స్‌లో దిగజారిపోతున్న ఆర్థిక, ద్రవ్య సంక్షోభ పరిస్థితులకు తోడు అమెరికాతో ఆయనకున్న నేరపూరిత, ఆర్థిక జవాబుదారితనం మూలంగా అతడు అలా చేయలేడు. సీనియర్ మార్కొస్‌లలాగానే దీర్ఘ కాలం పాటు కీలుబొమ్మలాగా అమెరికా సేవ చేయాల్సిందే.

మార్కోస్‌ను కంట్రోల్ చేస్తూ చైనాకు వ్యతిరేకంగా ఆడించడానికి అవసరమైన లీవర్స్ (కీలు) అమెరికా దగ్గర ఉన్నాయి. సామ్రాజ్యవాదుల మధ్య నున్న పోటీ, శతృత్వ సంబంధంలో చైనా అమెరికా వత్తిడిని ఎదుర్కొంటున్నది. బైడెన్ సహ మొత్తం అమెరికా ప్రభుత్వం ఎన్నికలలో డ్యుటెర్టే ఎంతటి అవినీతికి పాల్పడినప్పటికీ రోబ్రెడోకన్నా మార్కోస్‌కే అనుకూలంగా వున్నారు. ఫిలిప్పీన్స్‌లో ప్రభుత్వ ఉగ్రవాద విధానాన్ని అమలు చేసిన కూటమిలోని డ్యుటర్టే, అతని అనుకూల సైనికాధికారులు అమెరికాకు నమ్మినబంట్లుగా వుండడంతో రెబ్రోడో కన్నా మార్కోస్‌నే ఉండేలా అమెరికాను ఒప్పించడంలో కృతకృత్యులయ్యారు.

**7. మార్కొస్, డ్యుటెర్టేల మధ్య ఎటువంటి వైరుధ్యాలు రావచ్చు? వారి కూటమి నిలబడుతుందా?**

సిసాన్: బందిపోట్ల మధ్య గౌరవాలు ఉండవు. మార్కోస్, డ్యుటెర్టే లాంటి రాజకీయ పాలక వంశీయులు మధ్య పొత్తు అనేది స్వార్థపూరితమైన, దురాశతోకూడిన నిరంకుశ దోపిడీ, అధికారాల మూలంగా తాత్కాలికం, అనిశ్చితంగానే వుంటుంది. వారికి అర్రోస్, ఈస్ట్రాడ్ లాంటి ఇతర రాజవంశీకులతో విస్తృత సంబంధాలున్నాయి. వారు కూడా అమితమైన దోపిడీ, అధికారం కోసం అర్రులు చాస్తున్నారు. వారి మధ్య అధికార కుమ్ములాటలు బయటపడవచ్చు. విదేశీగుత్త సంస్థల ప్రయోజనాలకు అనుగుణంగా దేశ సంపదను, సహజ వనరులను, భూములను కాజేయడంలో అంతా సిద్ధహస్తులే.

**8. విప్లవోద్యమవు ప్రస్తుత బలం ఏమిటి? రాబోయే కాలంలో పెరిగే దాడులను అది ఎలా తట్టుకుంటుంది?**

సిసాన్: పిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీకి ఒక లక్ష 50వేల మందికిపైగా కార్యకర్తలు, సభ్యులున్నారని, ఎన్.పి.ఏ.లో వేల సంఖ్యలో రెడ్‌కమాండర్లు, ఫైటర్లు ఉన్నరని, ఇంకా అభివృద్ధి చేసుకునేందుకు పదుల వేల సంఖ్యల్లో ప్రజా మిలీషియా సభ్యులు ఉన్నారని ప్రకటించింది. ప్రజా సంఘాలలో, ఆత్మరక్షణా యూనిట్లలో సభ్యులున్నారు. లక్షల సంఖ్యలో ప్రజాసంఘాల సభ్యులున్నారు. ప్రజల ప్రజాస్వామిక ప్రభుత్వాలున్న చోట జాతీయ ప్రజాస్వామిక

# సీపీఐ(మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజుతో అల్ఫ్ బ్రెనన్ ఇంటర్వ్యూ

*(నోట్: సీపీఐ (మావోయిస్టు) ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు విదేశీ పాత్రికేయుడికి ఇచ్చిన తొలి ఇంటర్వ్యూను క్రాంతి పాఠకులకు పరిచయం చేస్తున్నాం. జర్నలిస్టు అల్ఫ్ బ్రెనన్ అడిగిన ప్రశ్నలకు కామ్రేడ్ బసవరాజు చాలా సవివరమైన సమాధానాలు ఇచ్చాడు. వాటిని సంక్షిప్తీకరించి అందిస్తున్నాం. పూర్తి పాఠాన్ని చదవడం ద్వారా పార్టీ అవగాహనను సమగ్రంగా అర్థం చేసుకోగలుగుతారు. సం. )*

**1. ప్ర. భారతదేశంలో ఏ ఉత్పత్తి విధానం ఉందని మీ పార్టీ నిర్ధారిస్తుంది? అర్ధభూస్వామ్యమా, లేదా పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానమా?**

**కామ్రేడ్ బసవరాజు:** నక్సల్బరీ సాయుధ రైతాంగ విప్లవ వెల్లువకు తొలిసంజలోనే కామ్రేడ్ సీఎం, కామ్రేడ్ కేసీల నాయకత్వంలో విప్లవ కమ్యూనిస్టులు ఎంఎల్ఎం సిద్ధాంత వెలుగులో భారతదేశంలోని ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి ఉనికిలో ఉన్న వర్గ వైరుధ్యాలను నిర్దిష్టంగా విశ్లేషించారు. భారతదేశం ఒక అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ అనీ, ఇక్కడ విప్లవ మార్గం దీర్ఘకాల ప్రజాయుద్ధంగా వుంటుందని, ముందుగా నూతన ప్రజాస్వామిక విప్లవ దశను పూర్తి చేసి సోషలిస్టు దశకు పురోగమిస్తుందని నిర్ధారించారు. మా ఐక్య పార్టీ సీపీఐ (మావోయిస్టు) ఈ రాజకీయ, మిలిటరీ పంథాను కొనసాగిస్తున్నది.

మా దేశం పెట్టుబడిదారీ సమాజమా? లేక అర్ధవలస-అర్ధభూస్వామ్య సమాజమా? అనే విషయంపై మార్క్సిస్టుల్లో, రివిజనిస్టులు, నయా రివిజనిస్టులలో, బూర్జువా మేధావులలో, ఎన్‌జీఓలలో పెద్ద ఎత్తున చర్చలు, వివాదం నడుస్తున్న నేపథ్యంలో 2011 నుండి వివిధ రాష్ట్రాల్లో మా పార్టీ చేపట్టి నిర్వహించిన ఉత్పత్తి సంబంధాల అధ్యయనాల రిపోర్టులను విశ్లేషించి, సంశ్లేషించి డిసెంబర్ 2020లో జరిగిన మా కేంద్రకమిటీ 6వ కొనసాగింపు సమావేశం "భారతదేశ ఉత్పత్తి సంబంధాలలో మార్పులు, మన రాజకీయ కార్యక్రమం" పేరుతో ఒక వివరమైన దస్తావేజును జారీచేసింది. ఈ దస్తావేజులో మా దేశం ఇప్పటికీ అర్ధవలస-అర్ధభూస్వామ్య సమాజంగానే కొనసాగుతున్నదని నిర్ధారించాం. అయితే సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల వికృత పెట్టుబడిదారీ మార్పులు గణనీయంగానే జరిగాయని చెప్పాం. అందుకనుగుణంగా ఎత్తుగడలను రూపొందించుకునేలా మా రాజకీయ కార్యక్రమాన్ని పొందుపరిచాం. బహుశా ఈ దస్తావేజును మీరు చూసే వుంటారు.

1947 తర్వాత మా దేశ ఆర్థిక, రాజకీయ నియంత్రణ ప్రధానంగా మొదట బ్రిటన్, అమెరికా చేతిలోకి, తర్వాత సోవియట్ సామ్రాజ్యవాదం చేతిలోకి తిరిగి మళ్ళీ అమెరికా చేతిలోకి మారింది. మా దేశంపై ఆర్థికంగా, రాజకీయంగా వివిధ స్థాయిల్లో, వివిధ సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యం కొనసాగుతున్న ఫలితంగా భారత సమాజం అనేక సామ్రాజ్యవాద శక్తుల పరోక్ష పాలనా, దోపిడీ, ఆజమాయిషీలో వున్న అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థగా మార్పు చెందింది.

1947 నుండి గత 75 సంవత్సరాలుగా సామ్రాజ్యవాదుల,

---

వేదికల్లో అనేక లక్షల మంది ప్రజలున్నారు.

ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ ప్రచురణల ప్రకారం డుటెర్టే విప్లవోద్యమాన్ని ఓడించలేకపోయాడు, దానితో అమెరికా ఆయనకు నచ్చజెప్పి, ఎన్నికలలో రిగ్గింగ్ చేయడం ద్వారా తమ వారసులను మార్కోస్ జూనియర్, సారాలను అధికారంలోకి కూచుండబెట్టి రాజ్య ఉగ్రవాదాన్ని (స్టేట్ టెర్రరిజం) కమ్యూనిస్టు వ్యతిరేకత, సైనిక అణచివేతను కొనసాగిస్తున్నాడు. 53 సంవత్సరాల సుదీర్ఘ ప్రజాయుద్ధ అనుభవం కల విప్లవోద్యమం అమెరికా సామ్రాజ్యవాదం, దాని స్థానిక కీలుబొమ్మలు తీవ్రతరం చేసే దాడులను ఎదుర్కోగలుగుతుంది.

**9. ప్రపంచ పెట్టుబడి దారీ వ్యవస్థలోని సంక్షోభం కారణంగా ప్రపంచ దేశాలలో మారుతున్న పరిస్థితులు ఫిలిప్పీన్స్ పరిస్థితిపై ఎటువంటి ప్రభావాన్ని కలుగజేస్తాయి?**

సిసాన్: ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలోని ప్రముఖ సంక్షోభాలన్నీ మరింత వికటిస్తున్నాయి. అన్ని ప్రముఖ వైరుధ్యాలు తీవ్రమవుతున్నాయి. గుత్త పెట్టుబడికి శ్రమకు మధ్య నున్న వైరుధ్యంతో సహా సామ్రాజ్యవాద శక్తులకు పీడిత ప్రజలకు, జాతులకు మధ్య; సామ్రాజ్యవాద శక్తులకు జాతుల స్వాతంత్ర్యాన్ని కలగి సోషలిస్టు కార్యక్రమాలు, ఆకాంక్షలు వున్న దేశాలకు మధ్య; సామ్రాజ్యవాదుల మధ్య అంతర్గత వైరుధ్యాలు మున్నగు ప్రముఖ వైరుధ్యాలు తీవ్రతరమవు తున్నాయి.

తీవ్రమవుతున్న వైరుధ్యాలు సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాస్వామిక ప్రజా ఉద్యమాల పెరుగుదలకు అనుకూల పరిస్థితులను ఏర్పరుస్తూ ప్రపంచ కార్మిక వర్గ విప్లవాల పునరుద్ధరణకు తోడ్పడుతాయి. ఫిలిప్పీన్స్‌లో దీర్ఘకాల ప్రజాయుద్ధం ద్వార సాగుతున్న ప్రజల ప్రజాస్వామిక విప్లవం స్వయం ఆధారితం, విదేశాలలోని సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాస్వామిక ప్రజా ఉద్యమాల పురోగమనానికి మద్దతు అందిస్తూ తత్సమయంలో వాటి నుండి ప్రేరణను, మద్దతును పొందుతోంది. ☆

దోపిడీ పాలకవర్గాల ప్రయోజనాలకు అనుగుణంగానే అనేక వ్యవసాయ, పారిశ్రామిక, సేవారంగ విధానాలు, బూటకపు భూసంస్కరణలు, పంచవర్ష ప్రణాళికలు, హరిత విప్లవం తదితరాలన్నీ అమలు చేయబడ్డాయి. ఆ తర్వాత ఎల్‌పీజీ విధానాల అమలులోకి వచ్చాయి. డిస్‌ఇన్వెస్ట్‌మెంట్, డిఇండస్ట్రియలైజేషన్, డిరెగ్యులేషన్‌లు అమలులోకి వచ్చాయి. పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో పబ్లిక్ రంగ సంస్థలను కారుచౌకగా సామ్రాజ్య వాదులకు, దళారీ పెట్టుబడిదారులకు అప్పగిస్తున్నారు. దీనితో అసంఘటిత రంగం, ప్రైవేట్ రంగం ప్రధాన రంగాలుగా మారాయి. కార్మికుల శ్రమ దోపిడీ మరింత తీవ్రమైంది. వారు పోరాడి సాధించుకున్న హక్కులు కాలరాచివేయబడుతున్నాయి. కార్మికుల క్యాజువల్ కాంట్రాక్ట్ పద్ధతులు ప్రధానమైపోయాయి. నేటికి కొనసాగుతున్న అర్ధవలస సంబంధాలే ఈ కష్టాలు, కడగండ్లకు కారణం.

ఎల్‌పీజీ పాలసీల అమలుకు ముందు 1960ల చివర నుండి సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదం సహాయం పేరుతో భారత ప్రభుత్వరంగ ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం సాగించింది. 1980ల నుండి ఈ క్రమం తగ్గుముఖం పట్టింది. 1970లలో ప్రభుత్వరంగ పెరుగుదలతో పాటే దాన్ని ఉపయోగించుకుంటూ దళారీ నిరంకుశ బూర్జువావర్గం కూడా పెరిగింది.

సామ్రాజ్యవాద ప్రయోజనాలను అందులో భాగంగా భారత దళారీ పాలకవర్గాల ప్రయోజనాలను ఈడేర్చుకోవడానికి 1985 నుంచి 1991 వరకు సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాల మొదటి దశ కొనసాగింది. 1991 నుంచి రెండవ దశ కొనసాగుతున్నది.

సామ్రాజ్యవాద పథకాలకు అనుగుణంగా ప్రపంచీకరణ మొదటి దశలో కాంట్రాక్టు వ్యవసాయం ద్వారా వ్యవసాయాన్ని వాణిజ్యీకరించడంతో మొదలై పలు ప్రాంతాలలో విస్తరిస్తూ వచ్చింది. కార్పొరేట్ కంపెనీలు కాంట్రాక్టు భూముల్లో వ్యవసాయంపై పూర్తి నియంత్రణ సాధిస్తూ వచ్చాయి.

ఇక భారత అర్ధవలస-అర్ధభూస్వామ్య వ్యవస్థపై ప్రపంచీకరణ దాడి రెండవ దశను చూద్దాం. ఈ కాలంలో అర్ధభూస్వామ్యంలో చోటు చేసుకున్న గణనీయమైన మార్పుల కారణంగా భూస్వామ్య ఆధిపత్యపు గత రూపాల స్థానంలో నూతనంగా ప్రభుత్వ, ప్రభుత్వేతర 'పార్టీ-సహకార సంస్థ-పంచాయితీ-పోలీసు' వ్యవస్థలు కుమ్మక్కైన విస్తృత సమిష్టి రూపం వచ్చింది. అలాగే నిరంకుశ పెట్టుబడిదారీ విధానం, అర్ధభూస్వామ్యం కలిసిన ఒక ముఖ్యమైన సంస్థాగత రూపమే సహకార బ్యాంక్ కాగా సామ్రాజ్యవాదుల, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల మదుపులు, స్థానిక అర్ధభూస్వామ్య మిగులుల మిశ్రమమే ఈ సహకార బ్యాంకుల సహకార పెట్టుబడి. వీటి ద్వారా ప్రభుత్వ ఆస్తులు/నిధుల పునాదిగా స్థానిక ఆధిపత్యం, దోపిడీల నూతన విధానం రూపొందింది.

నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే "దున్నేవారికే భూమి" ఆధారంగా భూస్వాములకు యెలాంటి నష్టపరిహారం లేకుండా భూమిని స్వాధీనం చేసుకోవడం, భూస్వాముల భూములను వ్యవసాయ కూలీలకు, నిరుపేద రైతులకు, కింది మధ్యతరగతి రైతులకు తిరిగి భూపంపకం చేయడం, సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల, పెట్టుబడిదారీ భూస్వాముల, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల, ప్రభుత్వ సంస్థల వ్యవసాయ క్షేత్రాలను, ప్లాంటేషన్లను ఆక్రమించుకొని సహకార వ్యవసాయాన్ని చేయడం, విప్లవ ప్రజా ప్రభుత్వాలు జాతీయం చేయడం, "వ్యవసాయాన్ని పునాదిగా తీసుకొని, పరిశ్రమలను నాయకత్వంలో ఉంచే" సూత్రంపై, "రెండు కాళ్ల మీద నడిచే" వరుస విధానాలపై ఆధారపడి దేశాన్ని పారిశ్రామికం చేయడం, సహకార వ్యవసాయ ఉద్యమాన్ని, వ్యవసాయ సహకార సంఘాలను ప్రోత్సహించడం, పెంపొందించడం, సామ్రాజ్యవాద సంస్థల, కంపెనీల, దళారీ నిరంకుశ బూర్జువా వర్గ కంపెనీల, ప్రభుత్వ భూములను జాతీయం చేయడం, వారి ఆస్తులను, బ్యాంకులను స్వాధీనం చేసుకోవడం, దేశీయ, విదేశీ అప్పులను, అసమాన ఒప్పందాలను రద్దు చేయడం నిరుద్యోగాన్ని నిర్మూలించడం తదితర జాతీయ విముక్తి, ప్రజాస్వామిక విప్లవ కర్తవ్యాలను నెరవేర్చగలం.

**2. ప్ర. మీ పార్టీ, పీఎల్‌జీఏ పని చేసే అనేక ప్రాంతాలలో ఎంతో సమృద్ధమైన జీవవైవిధ్యం ఉంది, అరుదైన ముఖ్యమైన మొక్కలు, అటవీ జంతుజాలం ఉన్నాయి. ఈ ప్రాంతాల సంరక్షణ పట్ల, పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం పట్ల స్థూలంగా పార్టీ వైఖరి ఏమిటి?**

**కామ్రేడ్ బసవరాజు:** మా పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం కొనసాగుతున్న ప్రాంతాలు అత్యంత సమృద్ధమైన జీవవైవిధ్యంతో కూడినవి. పచ్చని అడవులు, జీవ నదులతో కూడిన ఈ ప్రాంతాల్లో లెక్కలేనంత వృక్ష సంపద, ఔషధీయ వనమూలికలు, వన్య ప్రాణులు, రంగు రంగుల పక్షి జాతులు, పాలిచ్చే జంతువులు, క్రిమి కీటకాలు, నదులు, కాలువలలో వుండే జలచరాలు, ఉభయచరాలు, వందలాది రకాల చేపలు, అడవులలో లభించే డజన్ల కొద్ది లఘు అటవీ ఉత్పత్తులు, వివిధ రకాల దుంపలు, పండ్లు, కాయలనిచ్చే పొదలు, వృక్షాలు, సాంప్రదాయ పద్ధతుల్లో సంరక్షింపబడిన వేలాది రకాల వరి వంగడాలు, పప్పు దినుసులు, నూనె దినుసులు, తృణ ధాన్యాలు అపారంగా వున్నాయి. అమూల్యమైన, అద్భుతమైన, అనుపమానమైన, సమతుల్యమైన, ప్రకృతి సహజ సిద్ధమైన జీవవైవిధ్యానికి సామ్రాజ్యవాదుల నుండి, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల నుండి చాలా కాలంగా ఎనలేని ముప్పు వాటిల్లుతూ వస్తున్నది. దోపిడీ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక, సామ్రాజ్యవాద ప్రాయోజిత విధానాల కారణంగా ఈ జీవవైవిధ్యం, పర్యావరణం విధ్వంసానికి గురవుతున్నాయి. పిడికెడు మంది దేశ, విదేశీ ఘరానా దోపిడీదారుల లాభాపేక్షకు ప్రకృతిని బలి కానివ్వరాదు. ప్రకృతి సమతుల్యతను కాపాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, ప్రకృతి సంపదలను, వనరులను మానవ జీవన పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి సమతుల్యంగా ఉపయోగించుకోవాలి.

అయితే పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సమతుల్యత మరోవైపు మానవ జీవన పరిస్థితులను మెరుగుపర్చుకోవడం యీ రెండు పరస్పర ఆధీనమైనటువంటివి. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం చేస్తున్న వనరుల విధ్వంసానికి వ్యతిరేకంగా నిరంతరం పోరాడాలి. నూతన ప్రజాస్వామిక విప్లవం ఈ సమస్య శ్వాశత పరిష్కారానికి మౌలికమైన ప్రాతిపదికను ఏర్పరుస్తుంది.

మా దేశ జీవవైవిధ్యాన్ని సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలు ఎలా ధ్వంసం చేస్తున్నాయో ఉదాహరణలు చూడండి! ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని వందలాది గ్రామాలలో వేలాది రైతుల నుండి వ్యవసాయ శాస్త్రవేత్త డా.రిఛారియా 22,000లకు పైగా వరి వంగాడాలను, 1,800లకు పైగా ఆకు కూరలను సేకరించి వాటి జర్మ్ ప్లాస్మ్‌ను ప్రస్తుత ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లోని ఇందిరా గాంధీ జాతీయ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 1950, 60లలో భద్రపరిచారు. ఇందులో తక్కువ నీటితో పండేవి, తక్కువ గడ్డినిచ్చేవి, ఎక్కువ గడ్డినిచ్చేవి, సువాసనలు వెదజల్లే, పొడవైన, పొట్టి, సంవత్సరంలోని ఏ కాలంలోనైనా పండే ఇలా అనేక రకాల వంగడాలు ఇందులో వున్నాయి. అయితే మా దేశ దళారీ పాలకుల కుమ్మక్కుతో ఈ వరి వంగడాల జర్మ్ ప్లాస్మ్‌ను అమెరికా తదితర దేశాల బహుళజాతి కంపెనీలు దొంగలించుకుపోయాయి. మనీలాలోని ఇంటర్నేషనల్ రైస్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఆర్‌ఆర్‌ఐ)లలో అభివృద్ధి చేశామని చెప్తూ ఇలా దొంగలించుకుపోయిన వంగడాలను వివిధ పేర్లతో (ఐఆర్-36, ఐఆర్-72 తదితర) బహుళజాతి కంపెనీలు భారత్ లాంటి అనేక దేశాల్లో అమ్ముకుని భారీగా లాభాలు గడిస్తున్నాయి. విత్తనాల కోసం ప్రతి సంవత్సరం బహుళజాతి కంపెనీలపై ఆధారపడేలా చేస్తున్నారు.

ఇన్ని వేల రకాల విత్తనాల అభివృద్ధి సంరక్షణ వెనుక వున్న గొప్ప చారిత్రాకానుభవాన్నిందించే అసలు కథనం చాలా ఆసక్తికరమైనది. అది ప్రపంచానికి తెలియాలి. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రైతాంగ ప్రజానీకం అక్తి అనే పండుగ జరుపుకుంటారు. ఆ రోజు యువకులంతా కోలాటం వేస్తూ ప్రతి ఇంటి నుండి ధాన్యం అడుక్కుంటారు. ఊరంతటి నుండి సేకరించిన ధాన్యాన్ని కలిపి ఊరుమ్మడి స్థలంలో పంట వేసేవారు. పంట పండే క్రమంలో సహజంగానే కొన్ని కొత్త రకం వంగడాలు పుట్టుకొస్తాయి. తిరిగి వాటిని విడిగా సేకరించి పంట వేసేవారు. అలా ప్రతి సంవత్సరం ప్రతి ఊరులోను కొత్త రకం లక్షణాలు కలిగిన వంగడాలు తయారయ్యేవి. అలా ప్రతి గ్రామం ఒక వ్యవసాయ పరిశోధనాశాలగా, ప్రతి రైతు ఒక వ్యవసాయ శాస్త్రవేత్తగా అన్ని వేల రకాల వరి వంగడాలు అభివృద్ధి అయ్యాయన్నమాట. ఈ దేశంలో అభివృద్ధి అయిన, ఇంతటి వైవిధ్యపూరితమైన వరి వంగడాలను బహుళజాతి కంపెనీలు దళారీ ప్రభుత్వాల మద్దతుతో దొంగలించుకుపోయి స్వంతం చేసుకొంటున్నాయి. ఇప్పటికీ లోతట్టు ఆదివాసీ ప్రాంతాల్లో వందల రకాల స్థానిక వరి వంగడాలు, తృణ ధాన్యాలు, దుంపలు, ఆకు కూరలు, కూరగాయలు, పండ్ల గింజలు, తదితరాలు ఇంకా అస్థిత్వంలో వున్నాయి. కార్పొరేట్ కంపెనీల కబంధహస్తాల్లోకి వెళ్లకుండా వాటిని కాపాడాల్సిన, సంరక్షించాల్సిన అవసరం వుంది.

సాధారణంగా కొండలు-గుట్టలు, అడవులు, ప్రత్యేకంగా ఎత్తయిన విశాలమైన పర్వత శ్రేణులు, విశాలమైన దట్టమైన అడవులు రుతు పవనాల కదలికలకు ఒక ముఖ్యమైన కారణంగా ఉంటాయి. ఉదాహరణకు, బస్తర్‌లోని రావ్‌ఘాట్ గుట్టలు ఋతుపవన వర్షాలకు అత్యంత అనుకూలమైనవి. ఈ గనుల తవ్వకాలతో ఋతుపవనాలు తీవ్రంగా నకారాత్మకంగా ప్రభావితమయ్యి బస్తర్‌లోనే కాక దక్షిణ్ ఛత్తీస్‌గఢ్‌లోనే వర్షాలు తగ్గిపోతాయనీ, ఈ గుట్టలు దేశంలోనే పర్యావరణ సమతుల్యంలో అత్యంత ప్రాధాన్యత కలిగినవని పర్యావరణ వేత్తలు చెప్తున్నారు. కాగా వీటిని ఎంత త్వరగా తవ్వి తరలించుకుపోదామా అని టాటా, అదానీ లాంటి దళారీ నిరంకుశ పెట్టుబడిదారులు తహతహలాడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందుకు అన్ని రకాలుగా రంగం సిద్ధం చేస్తున్నాయి.

పర్యావరణంలో గ్లోబల్ వార్మింగ్ పెరుగుతుండడంతో ఎక్కువ కాలం కొనసాగే విపరీతమైన ఎండలు, తద్వారా కరువులు, అకాల వర్షాలు తదితర ప్రకృతి వైపరీత్యాలు అనూహ్యంగా సంభవిస్తున్నాయి. ఇటీవలి ఒక అంచనా ప్రకారం గ్లోబల్ వార్మింగ్ కారణంగా త్వరలో సముద్ర జలాలు 27 సెం.మీ. ఎత్తు పెరగనున్నాయి.

అలాగే ఎలక్ట్రానిక్ వస్తువుల పరిశ్రమలు పెరుగుతూ, ఉత్పత్తులు పెరగడంతో వాతావరణంలో రేడియేషన్ ఆమోదనీయమైన మోతాదు కంటే మించిపోతున్నది. దీని ద్వారా అనూహ్యమైన రోగాలు సంభవిస్తున్నాయి. మొత్తంగా ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఈ పరిస్థితిని కూడా తమ లాభాల వేటకు వాడుకుంటూ ఆరోగ్యరంగాన్ని విస్తరిస్తూ బహుళజాతి కంపెనీలు సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్ళ ద్వారా ప్రజలను విపరీతంగా దోచుకుంటున్నాయి. దోపిడీ ప్రభుత్వాల మద్దతుతో వివిధ ప్రజారోగ్య పథకాల పేరుతో ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నాయి.

మా పార్టీ అడవులను, సకల జీవ వృక్ష జాతులతో కూడిన జీవవైవిధ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించే నిబద్ధతతో వుంది. మా పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ, ప్రజాసంఘాలు, ఆర్‌పీసీలు (విప్లవ ప్రజా ప్రభుత్వాలు) ప్రజలతో కలిసి ఇందుకోసం కృషి చేస్తున్నాయి. ప్రజలను చైతన్యపరుస్తున్నాయి. మా ప్రజా ప్రభుత్వాల అటవీ రక్షణ విభాగం దీనిపై ప్రత్యేకించి కేంద్రీకరిస్తున్నది. ప్రజలను నిర్వాసితులను గావించే, పర్యావరణానికి, జీవవైవిధ్యానికి నష్టం కలిగించే ఏ ప్రభుత్వ, ప్రైవేటు పథకాన్నైనా మేము అడ్డుకుంటాం. ఇందుకోసం మాతో కలిసి పని చేయాల్సిందిగా దేశంలోని పర్యావరణవాదులకు, జీవ శాస్త్రవేత్తలకు, మానవ విజ్ఞాన శాస్త్రవేత్తలకు, ప్రజాస్వామికవాదులకు, పౌరహక్కుల సంస్థలకు, సామాజిక సంస్థలకు, ఆదివాసీ సామాజిక సంఘాలకు

పిలుపునిస్తున్నాం. చివరగా మేము చెప్పేదేమంటే పర్యావరణ పరిరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ కోసం ఒకవైపు దేశవ్యాప్తంగా బలమైన ఉద్యమాలను నిర్మిస్తూ వివిధ డిమాండ్లను సాధించే దిశలో పోరాటాలను నిర్వహించాలి. మరోవైపు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ మార్గంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారా ఏర్పడబోయే నూతన ప్రజాస్వామిక భారతదేశంలోనే అటవీ, పర్యావరణ, జీవవైవిధ్య పరిరక్షణ గ్యారంటీకి ప్రాతిపదిక ఏర్పడుతుంది.

**3 ప్ర. అదే విధంగా, మీ పార్టీ, పీఎల్‌జీఏ క్రియాశీలంగా పనిచేసే అనేక ప్రాంతాలలో బొగ్గు, బాక్సైట్ వంటి సహజ వనరులు సమృద్ధంగా ఉన్నాయి. ఈ వనరులు భారీ బహుళజాతి పెట్టుబడిదారీ కార్పొరేషన్లకు కావాలి. ఈ వనరులను అప్పగించేందుకు ఫాసిస్టు భారత రాజ్యం ఆహ్వానిస్తున్నది. ఈ వనరులను ఈ కార్పొరేషన్లకు అప్పగించేందుకు అనేక మంది ప్రజలను తమ నివాస ప్రాంతాల నుంచి బలవంతంగా నిరాశ్రయులను చేస్తున్నది. భారతదేశంలో సామ్రాజ్యవాదం అనుసరిస్తున్న విధానాల గురించి మీరు మరింత వివరంగా ఏమైనా చెప్పగలరా? ఈ సామ్రాజ్యవాదాన్ని సీపీఐ (మావోయిస్టు), పీఎల్‌జీఏ ఎలా ప్రతిఘటిస్తాయి?**

**కామ్రేడ్ బసవరాజు:** మా దేశం పేద దేశం కాదు. కాని పేద ప్రజలున్న దేశమనేది నూటికి నూరు పాళ్ళు నిజం. మా దేశంలో హరితారణ్యాలున్నాయి. సంవత్సరం పొడవునా పారే జీవనదులున్నాయి. సారవంతమైన వ్యవసాయ భూములున్నాయి. అమూల్యమైన, అపారమైన ఖనిజ వనరులున్నాయి. వీటికి తోడు పదుల కోట్ల కష్టజీవులైన కార్మికులు, రైతులున్నారు. కోట్లాది మంది ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, లక్షలాది మంది ఉన్నత విద్యావంతులు, మేధో శ్రమజీవులతో పాటు పదుల కోట్ల యువత వుంది. దేశ జన సంఖ్యలో 8.5 శాతంగా వున్న 700 లకు పైగా మూలవాసీ, ఆదివాసీ తెగల ప్రజలున్నారు. ఐనప్పటికీ మా దేశంలోని మెజారిటీ ప్రజలు ఆకలి, అవిద్య, అంధవిశ్వాసాలు, అనారోగ్యం, నిరుద్యోగం, దారిద్ర్యం మొదలయిన సమస్యలతో అల్లాడుతున్నారు. మౌలిక జీవన సమస్యల పరిష్కారం కోసం, ప్రజాస్వామిక హక్కుల కోసం వివిధ రూపాలలో సంఘర్షిస్తున్నారు. దీనికంతటికీ కారణం ప్రకృతి సంపదలు, వనరులు, అపార శ్రమశక్తి, స్థానిక టెక్నాలజీ దేశ ప్రజలందరి ప్రయోజనాల కోసం కాకుండా దేశంలోని అశేష ప్రజారాసుల చొరవ, శక్తిసమర్థతలను వెలికి తీయకుండా, వీరికి ప్రజాస్వామిక హక్కులు లేకుండా అణచిపెడుతూ పిడికెడు మంది దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల, భూస్వాముల, సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థల ప్రయోజనాల కోసమే ఇవన్నీ వినియోగించబడుతున్నాయి.

మరింత నిర్దిష్టంగా చెప్పాలంటే భారతదేశంలో మూలవాసీ, ఆదివాసీ, గైరాదివాసీ ప్రజలు నివసించే అటవీ, అర్ధ అటవీ ప్రాంతాలలోనే కాకుండా దేశంలోని పలు రాష్ట్రాల మైదాన ప్రాంతాలలో ముఖ్యంగా మా పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమం కొనసాగుతున్న అంటే పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజా సంఘాలు, కొన్ని ప్రాంతాలలో విప్లవ ప్రజా ప్రభుత్వాలు పనిచేస్తున్న పశ్చిమ్ బంగ్, ఒడిశా, బిహార్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కేరళ, తమిళనాడు, కర్నాటక (పశ్చిమ కనుమలు) రాష్ట్రాల్లోని అడవుల్లో అపారమైన ప్రకృతి సంపదలు, ఖనిజ వనరులు పుష్కలంగా వున్నాయి. ఇనుము, బొగ్గు, బాక్సైట్, అభ్రకం, మాంగనీస్, తగరం, వెండి, బంగారం, సున్నపురాయి, గ్రానైట్, అల్యూమినియం, రాగి, సిమెంట్ తదితర 90 రకాల ఖనిజాలను భారతదేశం ఉత్పత్తి చేస్తున్నది. వజ్రాల సేకరణ పెద్ద వ్యాపారంగా కొనసాగుతున్నది. ముఖ్యమైన ఖనిజాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోని 5 పెద్ద ఉత్పత్తిదారుల్లో ఒకటి. భారతదేశ ఖనిజ వనరుల్లో 25% ఝార్ఖండ్‌లో వున్నాయి. దేశ బాక్సైట్ వనరుల్లో 70 శాతం, 28 శాతం ఇనుప ఖనిజపు వనరులు ఒడిశాలో వున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో బొగ్గు, బాక్సైట్ గనులున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, సర్గుజా ప్రాంతాలలో ఇనుము, తగరము, బంగారం, వజ్రాలు, బొగ్గు, యురేనియం, బాక్సైట్, కోరండం, డోలమైట్, క్యాసిటరైట్‌లు పుష్కలంగా వున్నాయి. మహారాష్ట్రలోని సూర్జాగఢ్ గుట్టల్లో 9 కోట్ల టన్నుల ఇనుప ఖనిజం వుంది. ఇలా దాదాపు అన్ని రాష్ట్రాల్లోని అటవీ ప్రాంతాల్లో లేదా మైదాన ప్రాంతాల్లో లేదా రెండు రకాల ప్రాంతాలలో అనేక ఖనిజ వనరులు పుష్కలంగా వున్నాయి.

అభివృద్ధి పేరుతో దోపిడీ పాలకవర్గాలు చేస్తున్నదంతా వారి తీవ్ర దోపిడీయే తప్ప ప్రజల అభివృద్ధి ఎంతమాత్రం కాదు. అది ప్రజల పాలిట వినాశకరమైన, వనరులను వారి లాభాల కోసం విచ్చలవిడిగా కొల్లగొట్టే, పర్యావరణాన్ని ధ్వంసం చేసే, దేశాన్ని తాకట్టు పెట్టే అభివృద్ధినిరోధక, దేశద్రోహకర నమూనాయే. ప్రకృతి సంపదలు, వనరులన్నింటినీ సమస్త ప్రజల కోసం, దేశం కోసం కాకుండా సామ్రాజ్యవాదుల, దళారీ దోపిడీ పాలకవర్గాల కోసం వినియోగించే నమూనాయే. అందుకే ఈ అభివృద్ధి నమూనాను వ్యతిరేకించాల్సిన, సమైక్యంగా పోరాడి తిప్పికొట్టాల్సిన అవసరం వుంది. వనరుల సంరక్షణ, సంవర్ధన, పర్యావరణ పరిరక్షణ, ప్రజలందరి అవసరాల కోసం, దేశ అవసరాల కోసం వాటిని విచక్షణాయుతంగా ఉపయోగించుకోవడం, భావితరాల కోసం వాటిని భద్రపర్చడమే అసలైన అభివృద్ధి నమూనా అవుతుంది. సామ్రాజ్యవాదం, దళారీ దోపిడీ పాలకవర్గాల రాజ్యాధికారాన్ని కార్మికవర్గ పార్టీ నాయకత్వాన దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ద్వారా ధ్వంసం చేసి దాని స్థానంలో నిర్మాణమయ్యే ప్రజల నూతన ప్రజాస్వామిక రాజ్యాధికారం మాత్రమే సరైన అభివృద్ధి నమూనాను అమలు చేస్తుంది. అప్పుడే ప్రజల నిజమైన సర్వతోముఖాభివృద్ధిని సాధించగలం. అప్పుడు మాత్రమే వనరుల విచ్చలవిడి దోపిడీని అరికట్టగల్గుతాం, సంరక్షించగల్గుతాం. ఈ ప్రయత్నాలు ప్రాథమిక స్థాయిలో మా పోరాట ప్రాంతాల్లో పార్టీ నాయకత్వంలో ప్రజా రాజ్యాధికార అంగాలైన ఆర్‌పీసీల ఆధ్వర్యంలో ప్రారంభమై

కొనసాగుతున్నాయి.

**4 ప్ర. లెస్బియన్లు, గేస్, బైసెక్సువల్స్, ట్రాన్స్‌జెండర్లు (ఎల్‌జీబీటీ) వంటి విరుద్ధ లైంగికతలు గల (క్వీర్) సముదాయం పాత భారత రాజ్యం చేత పీడించబడుతున్నది. భారతదేశంలో ఎల్‌జీబీటీ హక్కుల కోసం జరుగుతున్న ఉద్యమం పట్ల, భారత ఫాసిస్టు రాజ్యం చేత ఎల్‌జీబీటీ ప్రజలు పీడించబడడం పట్ల సీపీఐ (మావోయిస్టు) వైఖరి ఏమిటి?**

**కామ్రేడ్ బసవరాజు:** అన్ని విషయాలను చూసినట్టే మా పార్టీ ఎల్‌జీబీటీ విషయాన్ని కూడా మార్క్సిస్టు (ఎంఎల్ఎం) దృక్పథంతోనే చూస్తుంది, విశ్లేషిస్తుంది. వర్గ పీడనను రూపుమాపడం ద్వారానే, ఎల్‌జీబీటీ సముదాయం పట్ల విశాల ప్రజల దృక్పథంలో మార్పు తీసుకురావడానికి నిరంతరాయ సైద్ధాంతిక, రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, వైద్యపర కృషి సల్పడం ద్వారానే లింగ పీడన, వివక్షతల నుండి ఎల్‌జీబీటీ సముదాయానికి నిజమైన విముక్తి లభిస్తుంది. అప్పుడే వారికి ఇతరులతో సమానంగా జీవించే పరిస్థితి ఏర్పడడంతో పాటు గౌరవ మర్యాదలు లభిస్తాయి.

పాత (రియాక్షనరీ) భారత రాజ్యం చేత దోపిడీ, పీడనలకు గురవుతున్న భారత దేశంలోని పీడిత వర్గాల, ప్రత్యేక సామాజిక సెక్షన్ల, పీడిత జాతుల ప్రజలందరి మానవ, పౌర హక్కులతో సహా అన్ని హక్కులను గుర్తిస్తున్నట్టే, హక్కుల కోసం జరుగుతున్న వారి పోరాటాలను బలపరుస్తున్నట్టే, అలాగే వారి పోరాటాలకు అండగా నిలుస్తున్నట్టే ఎల్‌జీబీటీ విషయంలోనూ మా పార్టీ వారి ప్రత్యేక సమస్యలను, వారి హక్కులను గుర్తిస్తుంది. వారి పట్ల సామాజిక వివక్షను వ్యతిరేకిస్తుంది. కొన్ని శారీరక ప్రత్యేకతలతోనూ, శారీరక, మానసిక ప్రత్యేక (జన్యు)లక్షణాలతోను పుట్టినప్పటికీ మొత్తం మానవాళిలో వారు ఒక భాగం. సామ్రాజ్యవాదులకు దళారులుగా వ్యవహరిస్తున్న పెట్టుబడిదారులకు, భూస్వాములకు ప్రాతినిధ్యం వహించే భారత రాజ్యం వారి పట్ల కొనసాగిస్తున్న పీడనను, వివక్షను వ్యతిరేకిస్తున్నది. భారత పౌరులుగా వారి జీవించే హక్కును, ఇతర పౌరులతో సమానంగా ప్రాథమిక హక్కులు, వారి నిర్దిష్ట సమస్యకు సంబంధించిన ప్రత్యేక/విశేష హక్కులతో సహా అన్ని హక్కులను పొందే, అనుభవించే హక్కును గౌరవిస్తున్నది.

విద్యా, వైద్యం, ఆవాసం, ఉద్యోగం, పాలన, రాజకీయ రంగాలన్నింటిలోనూ మేము స్థాపించబోయే భారత నూతన ప్రజాస్వామిక రాజ్యం వారికి భాగస్వామ్యం కల్పిస్తుంది. వారికి తగిన ఆర్థిక సామాజిక భద్రతను, ఆరోగ్యకరమైన సామాజిక సాంస్కృతిక వాతవరణాన్ని కల్పిస్తుంది. ఉచిత వైద్యాన్ని ఖాయం చేస్తూ, మంచి ఆరోగ్యాన్ని అందించగల ప్రజానుకూల వైద్య వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా స్వేచ్ఛాపూరితంగా వారికి అవసరమైన లేదా వారు కోరుకునే ఏదో ఒక గుర్తింపుతో జీవించడానికి అనుగుణంగా తమ లింగ నిర్ధారణ చేసుకొని అందుకవసరమైన మరియు అప్పటికీ అందుబాటులో వున్న శారీరక, మానసిక చికిత్సలు, ఉచిత వైద్యం ద్వారా ఆరోగ్యవంతమైన, గౌరవప్రదమైన, విజ్ఞానదాయకమైన జీవితాన్ని గడపడం కోసం అలాంటి వారందరికి అవకాశం కల్పిస్తుంది. అలాగే సమాజం వారిపట్ల సమాన మరియు గౌరవభావంతో వ్యవహరించేలా అవసరమైన శిక్షణ అందిస్తుంది.

ప్రస్తుత దశలో వారి హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమాలను సమర్థిస్తుంది. ఎల్‌జీబీటీ సముదాయంపై కొనసాగుతున్న లైంగిక హింస, దోపిడీ, పీడనలను, వివక్షను, లైంగిక అవకాశవాదాన్ని వ్యతిరేకిస్తుంది. ఎల్‌జీబీటీ సముదాయంలో భాగమయిన కారణంగా వారు ఏ అవకాశాలు కోల్పోరాదు. సమాజం కోసం తమ శక్తి సమర్థతలన్నింటిని వినియోగించేలా వారికి అవకాశాలు కల్పించాలి.

ప్రస్తుత దశలో భారత దేశంలో ఎల్‌జీబీటీ హక్కుల కోసం సాగుతున్న ఉద్యమం ప్రధానంగా వర్గ పోరాట సామాజిక వాస్తవికత నుండి వేరుపడిపోయిన వ్యక్తి కేంద్రిత, బూర్జువా, ఆధునికానంతరవాద భావజాల ప్రభావంలో వుంది. దీని నుండి ఆ ఉద్యమం బయటపడాలి. ఎల్‌జీబీటీ సముదాయమే కాదు దేశంలోని పీడిత వర్గాలన్నింటిపై ఫాసిస్టు అణచివేతను, క్రూరమైన దోపిడీని కొనసాగిస్తున్న భారత రాజ్యం అది ప్రాతినిథ్యం వహిస్తున్న అర్ధవలస-అర్ధభూస్వామ్య సామాజిక ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసే పోరాటంలో అన్ని ఉద్యమాలు తప్పనిసరి భాగమవ్వాలి. పీడిత ప్రజలందరితో పాటే ఎల్‌జీబీటీ సముదాయం కూడా సామ్రాజ్యవాదులు, భారత దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల చేత దోపిడీ, పీడనలకు, అణచివేతకు, వివక్షకు గురవుతున్నందున ఈ ముగ్గురు శత్రువులకు వ్యతిరేకంగా పీడిత వర్గాలన్నింటితో అది ఐక్యమవ్వాలి.

సామ్రాజ్యవాదం, పాలకవర్గాలు, వారి భారత రాజ్యం దన్నుతో పోర్న్ ఇండస్ట్రీ (నీలి చిత్రాల పరిశ్రమ) ఎల్‌జీబీటీ సముదాయం పట్ల గల వివక్షను, వారి పేదరికాన్ని, నిరుద్యోగాన్ని సొమ్ము చేసుకోవడంలో భాగంగా, అలాగే ప్రజలలో, ప్రత్యేకించి యువజనులలో లైంగిక విశృంఖలత్వాన్ని, వికృతులను పెంచి పోషిస్తూ సమాజాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా ఎల్‌జీబీటీ సముదాయాన్ని కూడా విచ్చలవిడిగా వాడుకుంటున్నాయి. మా పార్టీ దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. భారత నూతన ప్రజాస్వామిక రాజ్యం పోర్న్ ఇండస్ట్రీని నిషేధిస్తుంది.

ఎల్‌జీబీటీకి సంబంధించి ఒక్క విషయంలో మాత్రం-మహిళగానో, పురుషునిగానో లేదా వారు కోరుకున్న ఏ గుర్తింపు (థర్డ్ జెండర్)తోనైనా సాధారణ జీవితం గడుపుతూనే మరోవైపు అందుకు భిన్నంగా మరో రకమైన అసహజ సంబంధాన్ని, అరాచక బహుళ భాగస్వాములతో శారీరక సంబంధాలు కొనసాగించడాన్ని మా పార్టీ వ్యతిరేకిస్తుంది,

నిరుత్సాహపరుస్తుంది.

ప్రకృతి సహజంగా జరిగే జన్యు సంబంధమైన వైపరీత్యాల కారణంగా ఏర్పడే లింగ సంబంధమైన శారీరక ప్రత్యేకతల పట్ల సంబంధిత వ్యక్తులకు గానీ, ఇతరులకు గానీ సరైన, శాస్త్రీయ అవగాహన లేనప్పుడు ఇలాంటి విషయాల పట్ల, వ్యక్తులతో వ్యవహరించడం కూడా అసహజంగా, అనుమానాస్పదంగా, అగౌరవంగా, లజ్జాకరమైనదిగా వుండే అవకాశాలు మెండుగా వుంటాయి. అలాంటి పరిస్థితుల్లో సమాజం నుండే కాక కుటుంబాల నుండి, బంధువుల నుండి కూడా వివక్ష ఎదురవుతుంది. దాంతో అలాంటి వారు విడి సముదాయంగా జీవించే వైపు నెట్టబడుతారు. సోషలిస్టు రాజ్యం ఎల్‌జీబీటీ సముదాయం పట్ల సమాజంలో ప్రజలందరికీ శాస్త్రీయ అవగాహనను అందిస్తుంది. అలాంటి విషయాలను సహజంగా భావించే సాధారణ అవగాహనను పెంపొందిస్తుంది.

అలాగే పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం పెంచి పోషిస్తున్న వికృత సంస్కృతి సెక్స్ విశృంఖలత్వం బూతు సాహిత్యం, బూతు చిత్రాల ప్రభావం తదితరాల కారణంగానూ అసహజ శారీరక సంబంధాల వైపు ఒక సెక్షన్ ఆకర్షించబడుతున్నది. పెట్టుబడిదారీ సామ్రాజ్యవాదం కూల్చివేత, కాలం చెల్లిన కుళ్లు సంస్కృతి ధ్వంసం, ప్రజాస్వామిక, సోషలిస్టు సంస్కృతి వ్యాప్తి ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన పరస్పర గౌరవప్రదమైన మానవ జీవన సంబంధాలను నెలకొల్పడానికి సోషలిస్టు రాజ్యం కృషి చేస్తుంది.

**5 ప్ర. చివరిగా, భారతదేశంలో విప్లవ రాజకీయ ఖైదీల పరిస్థితి గురించి మిమ్మల్ని అడగాలను కుంటున్నాను. ఈ పరిస్థితి గురించి మన పాఠకులకు మరింత వివరంగా ఏమైనా చెబుతారా?**

**కామ్రేడ్ బసవరాజు:** భారత దేశంలో గతంలో కొనసాగిన ప్రజా ఉద్యమాలను, నేడు కొనసాగుతున్న విప్లవోద్యమాన్ని, విస్థాపన వ్యతిరేక ఉద్యమాలను, కార్మిక, రైతాంగ ఉద్యమాలను, విద్యార్థి యువజనుల, ప్రభుత్వ ఉద్యోగుల, పీడిత సామాజిక సెక్షన్ల, మత్స్యకారుల, నిరుద్యోగుల, ఆదివాసీ, మత మైనారిటీ ప్రజల మానవ హక్కుల, మహిళల, వికలాంగుల, పెన్షన్‌దారుల, ఖైదీల ఉద్యమాలను అణచివేసేందుకు రాజ్యం అనుసరిస్తున్న పద్ధతులు, మార్గాలు బహుముఖమైనవి. ఇందులో రెండు ప్రధానమైనవి. ఒకటి సాయుధ బలగాలనుపయోగించి వివిధ పాశవిక, ఫాసిస్టు పద్ధతుల్లో పోరాడే ప్రజల నాయకత్వాన్ని, కార్యకర్తలను నిర్మూలించడం. రెండోది అక్రమంగా నిర్బంధించి జైళ్ల పాలు చేయడం. కాలంచెల్లిన దోపిడీ పాలక వర్గాల అధికారాన్ని సుస్థిరంగా ఉంచడంలో, కాపాడడంలో, వారి దోపిడీ, పీడనలను, ప్రజా వ్యతిరేక విధానాలను నిరాటంకంగా కొనసాగించడంలో రాజ్య యంత్రాంగంలో సాయుధ బలగాలు, కోర్టులు, జైళ్లు, వీటికి పునాదిగా వుండే రాజ్యాంగం ప్రధానమైనవి, కీలకమైనవి. రాజ్యాన్ని ఎదిరించే వారిని సాయుధ బలగాల ద్వారా నిర్మూలించడం, అరెస్టులు చేసి జైళ్లలో నిర్బంధించడం, కోర్టుల ద్వారా శిక్షలు విధించడం, వారిని ప్రజా జీవితం నుండి వేరు చేసి, వాళ్ళ శక్తి సమర్థతలను నాశనం కావించడం వర్గ సమాజంలో సర్వసాధారణం.

భారతదేశంలో విప్లవ రాజకీయ ఖైదీల పరిస్థితి దినదినం దుర్భరంగా మారుతున్నది. భారత రాజ్యం గతం నుండి, ప్రత్యేకించి బ్రాహ్మణవాద హిందుత్వ ఫాసిస్టు భారతీయ జనతా పార్టీ పాలన మొదలయినప్పటి నుండి అన్ని ప్రజాస్వామిక ఉద్యమాల పట్ల, ఉద్యమ సంస్థల పట్లనే కాకుండా విప్లవ రాజకీయ ఖైదీల పట్ల అత్యంత అమానవీయంగా, మరింత పాశవికంగా వ్యవహరిస్తున్నది. ఒక్క విప్లవ రాజకీయ ఖైదీల పట్లనే కాదు, మతమైనారిటీల, దళితుల ఉద్యమాల కార్యకర్తలు, మానవ హక్కుల కార్యకర్తలు, విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామిక, లౌకిక వాదులైన విద్యార్థి-యువజనులు, ఉపాధ్యాయులు, దేశభక్తులు, మేధావులు, కవులు, కళాకారులు, రచయితలు, వకీళ్ళు, విలేకరులు, శాస్త్రవేత్తలు, వివిధ సామాజిక కార్యకర్తలు, కార్మిక రైతు సంఘాల కార్యకర్తలు, విస్థాపన వ్యతిరేక ఉద్యమాల కార్యకర్తలు, కశ్మీర్, నగా, మణిపుర్, అసోం, బోడో, తదితర జాతుల ఉద్యమాల కార్యకర్తల పట్ల రాజ్యం శతృపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నది. ఒక్కరేమిటీ అభివృద్ధినిరోధక దోపిడీ పాలక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, దేశ వ్యతిరేక, దేశ ద్రోహకర విధానాలను ప్రశ్నించే ప్రతి గొంతును శాశ్వతంగా నొక్కివేయడానికి, అలా సాధ్యం కానప్పుడు ఆ గొంతులను కటకటాల వెనుక బంధించి వుంచడానికి రాజ్యం అనేక అక్రమ పద్ధతులను అనుసరిస్తున్నది. తనే రాసుకున్న రాజ్యాంగాన్ని ఘోరంగా ఉల్లంఘిస్తున్నది, ఫాసిస్టీకరిస్తున్నది, కాషాయీకరిస్తున్నది. తప్పుడు కేసులు, కుట్ర కేసులు బనాయించి విచ్చలవిడిగా అరెస్టులు సాగిస్తున్నది. తమను రాజకీయ ఖైదీలుగా గుర్తించాలనే హక్కును పశ్చిమ బెంగాల్, కేరళ జైళ్లలో మావోయిస్టు ఖైదీలు పోరాడి సాధించుకున్నారు. కానీ దేశవ్యాప్తంగా జైళ్లలో మగ్గుతున్న రాజకీయ ఖైదీలకు ఆ గుర్తింపునీయకపోవడం భారత దళారీ పాలకవర్గం అణచివేత విధానాల ఫలితమే.

ప్రశ్నించే గొంతులను కటకటాల వెనుక బంధించడం, పాలకవర్గాలను ప్రశ్నించే, ఎదురించే వాళ్ళందరినీ జైళ్లలో నిర్బంధించడం పాత భారత రాజ్యానికి కొత్తేమి కాదు. అది బ్రిటీషు రాజ్యం నుండి ఈ వారసత్వాన్ని పునికిపుచ్చుకుంది. భారత రాజ్యానికి సామాజిక, ఆర్థిక, రాజకీయపరంగానే కాక రాజ్యాంగపరంగా కూడా ఉన్నత కుల, వర్గ, లింగ (పురుషాధిక్య) పక్షపాతం వుంది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నింటిలోనూ కొనసాగుతున్నది. ఇది రాజకీయ ఖైదీల పట్ల కూడా అమలు చేయబడుతుంది. ✫

**1967 మహత్తర నక్సల్బరీ తిరుగుబాటుతో భారత దేశంలో కమ్యూనిస్టు ఉద్యమచరిత్ర గుణాత్మక మలుపు తీసుకుంది.**

# పీ.ఎఫ్.ఐ.తో పాటు 8 అనుబంధ సంస్థలపై నిషేధాన్ని ఖండించండి.

మోదీ హిందుత్వ ప్రభుత్వం 'ఉగ్రవాద' చట్టం కింద పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీ.ఎఫ్.ఐ) తో పాటు 8 అనుబంధ సంస్థలపై విధించిన ఐదేళ్ళపాటు నిషేధాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది.

మన దేశంలో పీ.ఎఫ్.ఐ. తో పాటు దాని 8 అనుబంధ సంస్థలు దేశ సమగ్రత, సార్వభౌమాధి కారం, భద్రతకు విఘాతం కల్పించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని, ప్రజల శాంతికి, మత సామరస్యానికి భంగం కలిగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం ఇదేళ్ళపాటు ఊపా (యూ.ఏ.పీ.ఏ) చట్టం కింద వాటిని నిషేధించింది. కేంద్ర ప్రభుత్వం నిషేధించిన పీ.ఎఫ్.ఐ. అనుబంధ సంస్థలు 1. రిహాబ్ ఇండియా ఫౌండేషన్ (ఆర్.ఐ.ఎఫ్.), 2. క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (సీ.ఎఫ్.ఐ.), 3. ఆల్ ఇండియా ఇమామ్ కౌన్సిల్ (ఏ.ఐ.ఐ.సీ.), 4. నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ (ఎన్.సీ.హెచ్.ఆర్.సీ.), 5. నేషనల్ ఉమెన్స్ ఫ్రంట్ (ఎన్.డబ్ల్యు.ఎఫ్), 6. ఎందవర్ ఇండియా పౌండేషన్ (ఐ.ఎఫ్.), 7. రిహాబ్ ఇండియా ఫౌండేషన్ కేరళ (ఆర్.ఐ.ఎఫ్ కేరళ), 8. జూనియర్ ఫ్రంట్ (జే.ఎఫ్.) హిందుత్వ కన్నెర్రకు బలయ్యాయి.

సెప్టెంబర్ 22 నుండి 27 వరకు భారత ప్రభుత్వ హోమంత్రిత్వశాఖ పెద్ద ఎత్తున బలగాలను మొహరించి సమన్వయంతో ఒకేసారి 16 రాష్ట్రాలలో *'ఆపరేషన్ ఆక్టోపస్'* పేరుతో 100కు పైగా కార్యాలయాలపై మొదటి రోజున దాడులు చేసి 106 మంది ఫ్రంట్ నాయకులను అరెస్టు చేశారు. ఆపరేషన్ ఆక్టోపస్ రెండవ రౌండ్‌లో ఢిల్లీ సహా 8 రాష్ట్రాలలో 170 మందిని అరెస్టు చేశారు. కానీ, నిజానికి అరెస్టయిన వారి సంఖ్య ఇంతకన్నా ఎక్కువగానే వుంటుందనీ, దేశంలోని అన్ని ప్రాంతాలలో వున్న ముఖ్యంగా పీ.ఎఫ్.ఐ., ఎస్.డీ.పీ.ఐ.లకు చెందిన కేంద్ర, రాష్ట్ర నాయకులను, వారిలో ప్రొఫెసర్లు, వకీళ్లు, కమ్యూనిటీ స్థాయి ఆర్గనైజర్లు వున్నారనీ సంస్థ వెల్లడించింది. ఈ దాడి నిర్వహణలో కేంద్రానికి సంబంధించిన అతి కుఖ్యాత నిఘా సంస్థలు, సీ.ఆర్.పీ.ఎఫ్, స్టేట్ పోలీసులు ఇతర ఏజెన్సీలు సంయుక్తంగా పాల్గొన్నాయి. బ్రాహ్మణీయ హిందుత్వ శక్తులు తమ ప్రభుత్వాల అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ కక్ష సాధింపు ధోరణిలో భాగంగానే ముస్లిం సోదరుల ప్రజాస్వామిక, ప్రగతిశీల సంస్థను దాని అనుబంధ సంఘాలను నిషేధించడాన్ని దేశ, విదేశాలలోని అనేక ప్రజాస్వామిక, పౌర హక్కుల సంస్థలు తీవ్రంగా ఖండించాయి. విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామిక, హక్కుల సంఘాలను నిషేధించడానికి ఆపరేషన్ ఆక్టోపస్‌ను ముందుకు తెస్తే, వివిధ రాష్ట్రాలలోని ప్రతిపక్ష ప్రభుత్వాలను కూల్చడానికి *'ఆపరేషన్ లోటస్'* (కమల్)తో పావులు కదుపుతున్నది చూస్తున్నం.

సెప్టెంబర్ 22న ఎన్.ఐ.ఏ. తన వెబ్‌సైట్‌పై ఉంచిన ప్రెస్ నోట్‌లో 5 కేసులకు సంబంధించిన విషయంలో ఈ తనిఖీలు జరుపుతున్నామనీ పేర్కొంది. నిజానికి ఆ కేసులన్నీ కేవలం కల్పిత ఆరోపణలే! పీఎఫ్ఐ కి విదేశాల నుండి అక్రమంగా నిధులు చేరుతున్నాయనీ, పీఎఫ్ఐ దేశ, విదేశాలలోని టెర్రరిస్టులకు నిధులు సమకూరుస్తున్నదనీ, ఉగ్రవాదులకు సహకరిస్తున్నదనీ, వారికి సాయుధ శిక్షణను అందచేస్తున్నదనీ, దేశంలో అనేక చోట్ల దాడులకు వారిని పురిగొల్పుతున్నదనీ పేర్కొన్నారు. ఈ ఆరోపణలన్నీ లోకం కండ్లు కప్పడానికే తప్ప వీటిలో రవ్వంత కూడ నిజం లేదనీ చట్టబద్ధమైన ఆ సంస్థ కార్యకలాపాలు తెలిసిన వారికి, భీమా కోరేగాం తప్పుడు కేసుల గురించి అర్థమైన వారికి విడిగా చెప్పాల్సిన పనే లేదు. నిషేధ అస్త్రాన్ని ప్రయోగించి దాడులకు దిగే ముందు నిరంకుశ ప్రభుత్వాలు అనుసరించే భారీ కుట్రలలో భాగమే ఇవి.

సంస్థ కార్యాలయాలపై దాడులకు పూనుకున్న తీరు కూడ మోదీ ఉనికిలోకి తెచ్చిన సర్జికల్ స్ట్రైక్‌ను గుర్తు చేస్తుంది. దొంగ రాత్రి వేళ, వందల మంది సాయుధ పోలీసులు కార్యాలయ ప్రాంతాన్నంతా దిగ్బంధించి తెల్లవార్లు (ఒక్కో చోట రాత్రి 7 గంటల పాటు) సోదాలు జరిపారు. అధికంగా ముస్లిం సోదరులుండే వీధిలో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా 144వ సెక్షన్ విధించారు. పొరపాటున కూడ ఎవరూ బయటకు రాకుండా, సోదాలను ప్రశ్నించకుండా వుండడానికి అక్కడంతా ఒక భీతావహ వాతావరణాన్ని సృష్టించారు. ఈ వాతావరణం ఆ రోజుతో ముగియలేదు. శాహీన్‌బాగ్ ప్రజా పోరాట సెగలు తగిలిన దుష్ట శక్తులు ఢిల్లీ జామియా నగర్‌లో నవంబర్ మధ్య వరకు కూడా ఆ వాతావరణం కొనసాగింది. భారీ పోలీసు బందోబస్తుతో తాత్కాలికంగా నిరసనలు జరగకుండా ఆపగలిగారు. దేశంలో పెచ్చరిల్లిపోతున్న కరుడుకట్టిన హిందుత్వ శక్తుల దాడులతో ప్రధానంగా ముస్లిం మైనార్టీ సోదరులు తీవ్రమైన భయాందోళనలకు గురవుతూ పరమ అభద్రతాభావంతో మసలుకోక తప్పడం లేదనీ ఈ చర్యలు వెల్లడిచేస్తున్నవి.

మన దేశంలో ముస్లిం సోదరులు భయం గుప్పిట్లో బతుకక తప్పడం లేదు. వారు ఏ వృత్తి చేసుకున్నా, ఏ సంస్థను నడుపుకున్నా, చట్టబద్ధంగా ఏ చర్యకు పూనుకున్నా వారిని హిందుత్వ శక్తులు ఉపేక్షించడం లేదు. దేశంలో గత పదేళ్లుగా ముస్లింల పెరుగుతున్న దాడుల వివరాలు ఎన్‌సీఆర్‌బీ సహా అనేక ప్రభుత్వ సంస్థల నివేదికలలోనే వెల్లడవుతోన్నవి. ఇటీవల 2022 జులైలో ప్రధాని నరేంద్ర మోదీ బిహార్ రాష్ట్ర పర్యటన సందర్భంగా పట్నా జిల్లాలో ఫుల్వారీ షరీఫ్ ఏరియాలో ఏ దాపరికం లేకుండానే మార్షల్ ఆర్ట్స్ నేర్పే ఒక ముస్లిం యువకున్ని అరెస్టు చేశారు. అతను పీ.ఎఫ్.ఐ.

సభ్యుడు కావడం అగ్నికి గాలి తోడైన చందంగా అతడు ఉగ్రవాదులకు శిక్షణను అందజేస్తున్నాడనే అభియోగం సిద్ధమైంది. అక్కడే మరో ముస్లిం యువకుడు (మానసిక వైకల్యం ఉన్న వ్యక్తి అని కూడ ఎన్ఐఏ తెలివికి తోచదు!) భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వాట్సప్ గ్రూపును నడుపుతున్నాడని కేసు పెట్టారు. అక్కడితో ఆగకుండా ఆయన దగ్గర పీ.ఎఫ్.ఐ. రహస్య డాక్యుమెంటును స్వాధీనం చేసుకున్నట్టు అందులో 2047 నాటికి భారత దేశాన్ని ఇస్లామిక్ దేశంగా మారుస్తామని గడువు కూడ నిర్ణయించుకున్నట్టు నిఘా అధికారులు తమ భగీరథ ప్రయత్నంలో ఆ నిగూఢ రహస్యాన్ని ఛేదించినట్టు విర్రవీగారు. ఇటీవల 63 పేజీల మావోయిస్టుల రహస్య డాకుమెంటు ఒకటి వీరి చేతికి దొరికిందనీ కూడ ఓ కల్పిత కథనాన్ని సృష్టించారు.

బిహార్ రాష్ట్ర పీ.యూ.సీ.ఎల్. (పీపుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్) శాఖ వాళ్ళు అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే అక్కడ అటువంటి ఆయుధ శిక్షణగాని, ఉగ్రవాద కార్యకలాపాలు జరిపిన ఆనవాళ్ళు గాని ఏమీ కనబడలేదు. కాకపోతే గోదీ మీడియాలో ప్రధాన భాగమైన మీడియా టైకూన్ హిందీ దినపత్రిక 'దైనిక్ భాస్కర్' కావాలనీ పదే పదే ఫుల్వారీ షరీఫ్‌ను 'గార్డెన్ ఆఫ్ టెర్రర్'గా చేసిన కుటిల ప్రచారం తప్ప అదనంగా ఏమీ అగుపడలేదు. రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా అన్న చందంగా రాజ్యం పీ.ఎఫ్.పై విరుచుకుపడింది అని వారి నిజ నిర్ధారణల ద్వారా తెలుసుకోవచ్చు!

కేంద్రంలో హిందుత్వ శక్తులు అధికారాన్ని చేపట్టినప్పటి నుండి వారంతా "ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్" మంత్రాన్నే జపిస్తున్నారు. భారత రాజ్యాంగంలో ఫెడరల్ విధానాలు కూడ పొందుపర్చబడి వున్నాయన్న సోయే కేంద్రానికి లేకుండా పోయింది. దానికి రాజ్యాంగం ఏ లెక్కలోది కాకుండా పోతోంది. పైకి మాత్రం అపర దేశభక్తిని, రాజ్యాంగానికి కట్టుబడి వుంటామనే విధేయతను, గాంధీని, బాబా సాహెబ్‌ను పలవరించడం, ప్రజలను మభ్యపెట్టడం దాని కుతంత్రాలకు పరాకాష్ట. వాస్తవానికి శాంతి భద్రతలు రాష్ట్రాల జాబితాలోని విషయమైనప్పటికీ ఎన్ఐఏ సోదాల గుట్టు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి మాట వరుసకైనా చెప్పకుండానే కొనసాగించారు. ప్రతిపక్షాల పాలనలో వున్న తమిళనాడు పోలీసులకు ఈ జాయింట్ ఆపరేషన్ పూర్తయ్యే వరకు అంతా అయోమయంగానే నడిచింది. భారతదేశం ప్రపంచంలోనే అత పెద్ద ప్రజాస్వామిక దేశం అని గొప్పలు చెప్పుకుంటూ, బహుళ జాతులు, తెగలు, భిన్న మతాలు, అనేక భాషలు, వైవిధ్యభరితమైన సంస్కృతులు వున్న మన దేశంలో హిందుత్వ ఫాసిస్టు మోదీ ప్రభుత్వం ప్రధానంగా ముస్లింలను లక్ష్యంగా చేసుకుని వ్యవహరించడం కనబడుతున్నది. ఈ దేశంలోని దళితుల, మహిళలపై పెరుగుతున్న అత్యాచారాలు, దౌర్జన్యాలు జగమెరిగినవే. ఆదివాసుల అస్థిత్వానికే ఎసరు పెడుతున్న విధానాలు లోకవిదితమే!

నిజానికి పీ.ఎఫ్.ఐ. ఒక సామాజిక రాజకీయ సంస్థ. అది 2007లో ఏర్పడింది. భారత దేశంలో అత్యంత పేదరికంలో ఉన్న పీడితుల ముఖ్యంగా ముస్లింలకు చట్టబద్దంగా సహాయాన్ని అందించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ప్రకటించుకున్నది. అది ప్రారంభం అయిన నాటి నుండి ముస్లింల, షెడ్యూలు కులాల, పీడిత సెక్షన్ల ప్రజలను సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలలో ఉన్నతీకరించడానికి ప్రయత్నిస్తున్నది. పీ.ఎఫ్.ఐ. ముస్లింల సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం చురుకుగా పని చేస్తున్నది.

2011లో ఢిల్లీలో సోషల్ జస్టిస్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించి సచార్ కమిటీ, రంగనాథ్ మిశ్ర కమిషన్లు చేసిన సిఫార్సులను అమలు చేయాలని యూ.పీ.ఏ. ప్రభుత్వాన్ని అవి కోరాయి. ముస్లిం రిజర్వేషన్ల అమలుకోసం, సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అనేక చోట్ల క్యాంపెయిన్లు చేపట్టారు. అలాగే యూ.ఏ.పీ.ఏ. లాంటి నిర్బంధ చట్టాలకు వ్యతిరేకంగా, రాజకీయ ఖైదీల విడుదల కోసం పీఎఫ్ఐ హక్కుల సంఘాలతో కలసి పని చేస్తున్నది. త్రివేంద్రంలో హక్కుల కార్యకర్త ముకుందా మీనన్ ప్రారంభించిన సీ.హెచ్.ఆర్.ఓ.లో భాగంగా పని చేస్తున్న ఎన్.సీ.హెచ్.ఆర్.ఓ. ను కూడా ప్రభుత్వం నిషేధించింది. ఎన్.సీ.హెచ్.ఆర్.ఓ. దేశ వ్యాపితంగా విస్తరించిన సంస్థ. ఇందులో అనేక మంది ప్రజాహిత కార్యకర్తలతో కూడుకొని అనేక సంస్థలతో కలిసి పని చేస్తున్నది. రెండేళ్ళ క్రితం అరెస్టయి ఇటీవలే విడుదలైన పాత్రికేయుడు కప్పన్ (కేరళ) పీ.ఎఫ్.ఐ. సభ్యుడన్న కారణంతో యూ.ఏ.పీ.ఏ కింద అరెస్టు చేశారు. ఆయన అరెస్టును దేశంలోని హక్కుల సంస్థలు, ప్రజాస్వామిక సంస్థలు, శక్తులు ఖండించారు. ఆయన అరెస్టు వివరాలకు వస్తే:

ఉత్తర ప్రదేశ్‌లోని హత్రాస్‌లో 2020 సెప్టెంబర్ 14న 19 ఏళ్ళ దళిత బాలికపై అగ్రకులాల వారు అత్యంత దారుణంగా హత్యాచారం జరిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె ఆస్పత్రిలో చనిపోయింది. ఈ అత్యాచారం, హత్య కేసు దేశంలో సంచలనం కలిగించిన విషయం అందరికీ తెలిసినదే. ఆ కేసును అణగదొక్కడానికి హిందుత్వ రాజకీయ నాయకులు, పోలీసులు కుమ్మక్కై ఉన్నత స్థాయిలో చేసిన దుశ్చర్యలన్నీ చూశాం. ఆ దురాగతాన్ని ఆధారాలతో వెలికి తెచ్చిన వారిలో కప్పన్ (40 సంవత్సరాల) ఒకరు. అతనొక నిజాయితీగల పాత్రికేయుడు. అతనికి తీవ్ర వాద సంస్థ పీ.ఎఫ్.ఐ.తో సంబంధాలున్నాయన్న ఆరోపణతో "దేశద్రోహి" ముద్రవేసి డబుల్ ఇంజన్ సర్కార్ యూ.ఏ.పీ.ఏ. క్రింద నిర్బంధించింది. ఈ కేసులో ఎటువంటి ప్రాథమిక ఆధారాలు లేవని 2 సంవత్సరాల తర్వాత 2022 సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు తన తీర్పులో ప్రకటించింది. ఈ కేసు సందర్భంగా రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులకు పోలీసులు భంగం కలిగించినట్లు పేర్కొన్నది. ఈ ఉదంతం ఏం తెలియజేస్తున్నది? పీ.ఎఫ్.ఐ. సహ ముస్లిం సంస్థల పట్ల బీ.జే.పీ. ప్రభుత్వానికి ఎప్పటి నుండో కక్ష సాధింపు విధానమే ఉన్నదని స్పష్టమవుతున్నది. దేశంలో ప్రశ్నించే గొంతులను, ముస్లిం సోదరులను నిరాధారంగానే అరెస్టులు చేస్తూ కటకటాల వెనుక యేళ్ల తరబడి బందిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాల వైఖరి ఈరోజు కొత్త కాదు.

# బూటకపు ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని చాటి చెప్పిన మునుగోడు ఉప ఎన్నిక

భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశం అని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గొప్పదనం గురించి గొప్పలు చెప్పే వారందరూ మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా బయల్పడిన వాస్తవాలను నిజాయితీతో చూడగలిగితే తప్ప ఆ పెద్ద భ్రమల నుండి బయటపడలేరు.

మునుగోడులో ఉప ఎన్నిక ఎందుకు జరిగింది? 2018 ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల రెడ్డి తన పార్టీ అధికారంలో లేకపోవడం కారణంగా నియోజకవర్గంలో అభివృద్ధి జరగడం లేదనే కుంటిసాకుతో రాజీనామా చేశాడు. రాష్ట్ర అధికార టీ.ఆర్.ఎస్. పార్టీలో కాకుండా బీజేపీలో చేరడం వెనుక అనేక పీటముడి ఒప్పందాలున్నాయని ఆయన ప్రకటనలే తేటతెల్లం చేస్తున్నాయి. ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బి.జే.పీ. పార్టీలో చేరినందున తాను ఆశించిన విధంగానే 18 వేల కోట్ల రూపాయల విలువ చేసే కాంట్రాక్టు ఆయనకు దక్కినట్లు మీడియా బహిరంగం చేసింది. ఆ విధంగా ఆయన కోరుకున్న నియోజక వర్గ అభివృద్ధి జరిగిందన్నమాట! అక్కడితో కథ అయిపోలేదు. ఆ కాంట్రాక్టు ఇప్పించిన బీ.జే.పీ. పార్టీ కూడ తన 'అభివృద్ధి'ని కోరుకొనే కోమటిరెడ్డిని తన పక్షం తెచ్చుకుందనేది జగమెరిగిన రహస్యం. దేశంలో ప్రతిపక్షాల చేతులలోనున్న అనేక రాష్ట్రాల అధికారాలను కూలదోయడంలో కొత్త చరిత్రను సృష్టిస్తున్న ఆ పార్టీకి దక్షిణాది రాష్ట్రాలలో బలంగా కాలూనుకోవడం కావాలి. అందులో భాగంగా ఇపుడు తెలంగాణ రాష్ట్ర సత్తా దానికి కావాలి. అందుకు కోమటిరెడ్డి అనే పావును ఈ రకంగా పలు లోపాయికారి ఒప్పందాలతో ఓటరు మహాశయుల ముందుకు తెచ్చింది. తన *ఆపరేషన్ లోటస్* వ్యూహంలో భాగంగా ఉప ఎన్నికకు రంగం సిద్ధం చేసి లాంచనంగా కేంద్ర ఎన్నికల కమీషన్ ద్వార ఎన్నికల షెడ్యూల్ ప్రకటింప చేసింది. పర్యవసానం, కండువాలు, జెండాలు మారి దొల్ల ప్రజాస్వామ్యం వర్ధిల్లుతోంది.

ఇక మునుగోడు ఉప ఎన్నిక గురించి చెప్పుకోవడం అంటే వర్తమాన మీడియా ఫక్కీలో ఒక్క ఓటు ఖరీదెంత, సారా పంచిందెంత, అడ్డగోలు వాగ్దానాలేం చేశారనే దగ్గరే మొదలుపెట్టాలి. నీతిమాలిన ఒప్పందాలేం జరిగాయో చెప్పుకోవాలి. కానీ అవన్నీ దిన, వార, పక్ష పత్రికలు, టీ.వీ. చానళ్ళు, ఆకాశవాణి (మోదీ వాణి), సోషల్ మీడియాలో హోరెత్తాయి. బీ.జే.పీ. నాయకుల అతి ఖరీదైన విలాసవంత పర్యటనలు, కాసులపై ఆధారపడిన అన్ని పార్టీల బల ప్రదర్శనలు, ప్రచార ఆర్భాటం, అసభ్య పదప్రయోగాలతో పాటు బూతుల పురాణాలు నిండిన ప్రసంగాలు నాయకులంతా విన్పించారు. గెలుపుపై ప్రధాన పార్టీలన్నీ పరువు పందాలు కాచాయి. ఎప్పటిలాగే కుల, మతాలను వదలకుండా అన్ని పార్టీలు 'లౌకికవాదాన్ని' నిలువునా చీలుస్తూ ఓటర్ల మధ్య చిచ్చుపెట్టాయి. హిందుత్వ శక్తులు ఈ పాఖండుల అఖాడాలో పారంగతులే నన్నది తెలిసిందే.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై ఇంకనూ భ్రమలు తొలగనివారి కోసం కుటుంబ పాలన, ఫెడరల్ విధానాలకు చెల్లు, అవినీతి రాజ్యం, నిరుద్యోగ నిర్మూలన, అభివృద్ధికి సోపానం డబుల్ ఇంజన్ సర్కార్, హిందుత్వ ఫాసిజం లాంటి డైలాగులు మాత్రం పై నాయకులు మరవకుండా వినిపించారు. కానీ, నిజానికి ఇవేవీ ఏ రాజకీయ పార్టీలో వాస్తవ ఎజండాలే కావనీ ఈ ప్రజాస్వామ్యంలో తన పాత్రేమీ లేదనీ సాధారణ ఓటరు ఎప్పుడో గ్రహించి ఓటుకు రేటు పెంచడం నేర్చుకున్నాడు. వారికి దానిని నేర్పింది అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంటేంటో తెలియని అర్ధ వలసలలో వర్ధిల్లుతున్న ఎన్నికల స్వామ్యమే అనేది తిరుగులేని వాస్తవం!

టీ.ఆర్.ఎస్. నాయకులకు మునుగోడు ఉప ఎన్నిక పరువు ప్రతిష్టగా మారిందనడం కన్నా రాబోయె విధానసభ ఎన్నికలలో మరో విడుత సత్తా నిలుపుకునే పరీక్షకు పూర్వ రిహార్సల్‌గా మారిందనడంలోనే ఔచిత్యం వుంటుంది. కొత్తగా దేశ

---

కాకపోతే, గత 10 ఏళ్ల కాలంలో ఈ చర్యలు పెచ్చుమీరాయి. హిందుత్వ శక్తులు రాజ్యాధికార అండతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న ఫలితం ఇది. ఇటీవలే హైకోర్టు కొట్టివేసిన ప్రొ. సాయిబాబా సహ ఆరుగురు నిర్దోషులు ఇందుకు మరో ఉదాహరణ.

పీ.ఎఫ్.ఐ. ఒక సామాజిక రాజకీయ సంస్థ. అటువంటి పీ.ఎఫ్.ఐ.ని, దాని అనుబంధ సంస్థలను నిషేధించడం కాషాయ శక్తుల ద్విముఖ వ్యూహంలో భాగం. భిన్నత్వాన్ని సహించలేని వారి భావజాలానికి తోడు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీ.జే.పీ. ప్రభుత్వం ఈ నిషేధం విధించింది. సమాజాన్ని చీల్చి హిందుత్వ రాజ్యాన్ని నెలకొల్పడానికి బీ.జే.పీ. చేస్తున్న కుట్రలలో భాగంగానే దేశంలో నిషేధిత సంస్థల జాబితా పెరిగిపోతున్నది. ఎడతెరిపి లేకుండా ఎన్ఐఏ సోదాలు కొనసాగుతున్నవి. ప్రగతిశీల, ప్రజాస్వామిక, విప్లవ సంస్థలపై నిషేధాలు ఎత్తివేయాలని, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఫాసిస్టు హిందుత్వ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా విశాల ఐక్య సంఘటన నిర్మించి ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పోరాడాలి. అనేక సందర్భాలలో పోలీసుల గొంతుగా న్యాయస్థానాలు తీర్పులు వెలువరించడానికి వ్యతిరేకంగా ప్రజలను జాగరూకులను చేయాలి. ★

ఝార్ఖండ్

# బూఢా పహాడ్ స్వాధీనం పోలీసుల అసహన, ఓటమికి నిదర్శనం

సెప్టెంబర్ మధ్యలో ఝార్ఖండ్ రాష్ట్ర పోలీసులు కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో కలిసి ఝార్ఖండ్‌లోని బూఢా పహాడ్‌ను 32 యేళ్ల తర్వాత స్వాధీనం చేసుకోగలిగామనీ నిస్సిగ్గుగా ప్రకటిస్తూ అనేక కథనాలు మీడియాకు విడుదల చేశారు. ఆ చిన్న కొండపైన వందల సంఖ్యలో పోలీసులను మోహరించి పైనుండి హెలీకాప్టర్ల సహాయాన్ని తీసుకోవడం ఫోటోలతో సహ విడుదల చేసి తమ పరువు తీసుకున్నారు. వైశాల్యం రీత్యా ఒక చిన్న ప్రాంతాన్ని, 32 ఏళ్లుగా మావోయిస్టుల నియంత్రణ నుండి తీసుకోలేకపోయామనీ ప్రపంచ సైనికశక్తిలో నాల్గవ స్థానంలో నిలిచిన భారత సైన్యాలు నిస్సిగ్గుగా ప్రకటించుకోవడం హాస్యాస్పదంగా వుంది. బూఢా పహాడ్‌తో పాటు బిహార్‌కు చెందిన ఛక్కర్‌బంధా, భీం బాంధ్‌లలో నూతనంగా పోలీసు క్యాంపులను నెలకొల్పిన పిదప కేంద్ర గృహ మంత్రి అమిత్‌షా బిహార్‌లో నక్సలైట్లను అంతమొందించామనీ గాంభీర్యంగా ప్రకటించాడు. కానీ, కేంద్ర మంత్రి ప్రకటన వారి సమాధాన్ సైనిక కేంపెయిన్ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి తప్ప అందులో వాస్తవం అణువంతైనా లేదనీ బిహార్-ఝార్ఖండ్ స్పెషల్ ఏరియా కమిటీ సెప్టెంబర్ 30 నాడు వివరమైన పత్రికా ప్రకటన విడుదల చేసి ప్రజలకు స్పష్టం చేసింది.

ఝార్ఖండ్‌లో పోలీసులు గత 13 సంవత్సరాలుగా నిరంతరం తమ దాడులను ఏనాటికానాడు తీవ్రతరం చేస్తూ విప్లవోద్యమ ప్రాంతాలలో కొనసాగిస్తున్న అణచివేత చర్యలను స్పెషల్ ఏరియా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో భాగంగా అప్పటి కేంద్ర గృహ మంత్రి రాజనాథ్ సింగ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రారంభించిన ఆపరేషన్ అనకొండ నుండి ఆపరేషన్ సమాధాన్ వరకు అక్కడ చేపట్టి కొనసాగిస్తున్న అణచివేత కేంపెయిన్‌ల వివరాలను ఆ కమిటీ వివరంగా ప్రజలముందుంచింది. గతంలో పోలీసులు వారంలో మూడు నుండి ఐదు రోజుల అణచివేత కేంపెయిన్ చేపట్టేవారనీ, తరువాత గత కొద్ది సంవత్సరాలుగా వారంలో 7 రోజులు 24 గంటలు పోలీసుల గస్తీ, గాలింపు చర్యలు అడవులలో కొనసాగుతున్నాయనీ తెలిపారు. గతంలో సమాచారంపై దాడులకు దిగినపుడు మాత్రమే యూ.జీ.బీ.ఎల్ (అండర్ బ్యారల్ గ్రెనేడ్ లాంచర్), 51 యంయం మోర్టార్ షెల్‌లను వినియోగించేవారు కానీ, ఇపుడు పోలీసులు అంతకన్నా పెద్దవీ, ప్రమాదకరమైనవీ 81 యంయం మోర్టార్ షెల్స్‌ను రాకెట్ లాంచర్‌లతో పాటుగా వందలాది షెల్స్ శత్రు సైన్యాలపై ప్రయోగించిన చందంగా వినియోగిస్తున్నారు. అయినప్పటికీ

---

రాజకీయాల్లోకి బీ.ఆర్.ఎస్. పేరుతో ప్రవేశం పొందడానికి తహతహలాడుతున్న కేసీఆర్‌కు ఈ ఎన్నిక ఫలితాలు కీలకమైన తీర్పును ఇస్తాయనీ కూడ 'ఢిల్లీవే సవాల్'కు దమ్ములు పెంచుతుందనీ ఎన్నికల విశ్లేషకులు భావించారు. అందుకే, ఆయన తన మందీ మార్బలం, మంత్రిమండలితో అక్కడ తిష్ట వేయక తప్పలేదు. మునుగోడు మరో హుజురాబాదు కాకూడదనీ, అది ఆయన భవిష్యత్ రాజకీయ క్రీడతో ముడిపడిన విషయమనీ లెల్చుకొని అనేక కసరత్తులు చేసి లౌకికవాదం ముసుగులో వామపక్షాల ను కూడ తన పక్షం చేసుకొని ఎన్నికలకు ముందు కొత్త రంగు తెచ్చాడు. అధికార దుర్వినియోగానికి అవధులు లేకుండా పోయాయి. చెల్లని హామీల, హద్దులెరుగని వరాల జడివాన కురిసింది. ఈ నేపథ్యంలో అన్ని పార్టీల నైజాన్ని అంతకు మించి బూటకపు ప్రజాస్వామ్యపు డొల్లతనాన్ని నిశితంగా ఎండగడుతూ ఎన్నికల బహిష్కరణకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం గమనార్హం.

దాదాపు ఒక రెండు మాసాలు గల్లీ నుండి ఢిల్లీ వరకు నాయకుల గుండెదడకు విరామం పెడుతూ నవంబర్ 6నాడు ఓటర్ల తీర్పును ఎన్నికల కమీషన్ ప్రకటించి తదనంతర రాజకీయ కుస్తీలకు కొత్త తెరలేపింది. ఎన్నికల పందేరంలో అన్ని పార్టీలు ముంపుకు గురికాగా టీ.ఆర్.ఎస్. అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర రెడ్డి 'అదృష్టం' ఫలించి 10, 309 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. కోమటిరెడ్డికి కావలసిన భారీ కాంట్రాక్టు దక్కింది. బీజేపీకి మునుగోడులో గతంలో సాధించుకున్న 6 శాతం నుండి ఇపుడు దాదాపు 40 శాతం వరకు ఓట్ల పోలింగు పెరిగి కమలం వికసించింది. కాంగ్రెస్ ధరావత్తు కోల్పోయి మరింత చతికిలబడింది. భారత్ జోడో యాత్ర మునుగోడు జోలికి వెళ్లకుండా తన దారిన అది మౌనంగా సాగిపోయింది.

అయితే, ఈ ఉపఎన్నిక రాజకీయ మైదానంలో కొత్తగా ఒక మంచి మార్పునే తెచ్చింది. ప్రజాస్వామ్యం కాసుల స్వామ్యంగా మారడం, ప్రజల బాగు, అభివృద్ధి పేరుతో నియోజకవర్గం కళకళలాడడం దృష్టాంతంగా ప్రజల ముందుకు రావడంతో తెలంగాణలో చాలా చోట్ల అధికారంలో వున్న నియోజకవర్గ సభ్యులను రాజీనామాలు సమర్పించాలనీ ప్రజలు వత్తిడి పెంచుతూ ఒక కేంపెయిన్‌లా దండెత్తడం, రసమయి బాలకృష్ణ లాంటి కళను అమ్ముకునే కళాకారులకు పాదరక్షలతో బుద్ధిచెప్పడం మొదలైంది. దీనితో మావోయిస్టు పార్టీ ఎన్నికల బహిష్కరణ పిలుపు మునుగోడుకే పరిమితం కాకుండా అది మరోరూపంలో ఓటరు చైతన్యాన్ని పెంచి చిరుగుతున్న ప్రజాస్వామ్య ముసుగును మరింత చించివేసింది. ఈ చైతన్యం రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బహిష్కరణ పిలుపుకు తప్పకుండా ఊతం ఇస్తుంది. తమకు తెలియని అర్థవలసలలోని ప్రజాస్వామ్యం తమకే కీడు చేసే దశ దాపురించిందనీ దోపిడీ పాలకవర్గ పార్టీలు గుర్తించే రోజులు శరవేగంగా ముందుకు వస్తున్నాయి.

★

అసమాన త్యాగాలతో పీఎల్‌జీఏ గెరిల్లాలు, విప్లవ ప్రజలు సాహసిక ప్రతిఘటన పోరాటలు, సైనిక చర్యలతో విప్లవోద్యమాన్ని కాపాడుకుంటూ విస్తరింపచేస్తున్నారు. వారి ఐదేళ్ల కాలావధితో కూడిన 'సమాధాన్-ప్రహార్' సైనిక కేంపెయిన్ విఫలమైంది. దీన్ని కప్పిపుచ్చు కోవడానికి తమ ఫైరింగ్‌ల గురించి క్యాంపుల గురించి గొంతు చించుకొని అరుస్తూ మొత్తం ప్రాంతాన్ని, రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత ప్రాంతంగా, రాష్ట్రంగా చేశామని చెప్పుకోవడం సత్యదూరమైనదే కాకుండా అబద్దాలతో కూడిన దుష్ప్రచారం తప్ప మరేం కాదు.

ఇక మా దీర్ఘకాల ప్రజాయుద్ధ సైనిక పంథా గురించి పోలీసులకు ఎంత తెలుసో వారి తెలివిమాలిన ప్రకటనలే తెలుపుతున్నాయి. మేం బూఢా పహాడ్ సహా ఏ ప్రాంతాన్ని మా విముక్తి ప్రాంతంగా ప్రకటించిందే లేదు. అలాంటపుడు వారు స్వాధీనం చేసుకోవడమేంటి? ఇది వారి ఉత్త ప్రేలాపన తప్ప కించిత్తు కూడ నిజం కాదు.

అసలు వాస్తవమేమంటే ఝార్ఖండ్‌కు చెందిన బూఢా పహాడ్ కానీ బిహార్‌కు చెందిన చక్కర్ బంధా, భీం బాంధ్‌లలో కానీ వారు పోలీసు క్యాంపులు వేసింది అక్కడి నుండి మావోయిస్టులను తరిమివేయడానికి అనే పేరుతో (గెరిల్లాలకు స్థావర ప్రాంతాలే లేనపుడు తరమడమే వుండదు) స్థానిక ఆదివాసీ ప్రజలను ఆ అడవుల నుండి బేదఖల్ చేసి అక్కడి వనసంపదలను యధేచ్ఛగా కొల్లగొట్టుకపోవడానికి కార్పొరేటు శక్తులకు దారులు వేయడం, కాపలా కాయడానికేననేది వాస్తవం.

కేంద్ర గృహ మంత్రి, సీఆర్‌పీ డీజీలు పదే పదే 32 ఏండ్ల తరువాత స్వాధీనం అని చెపుతున్నదాంట్లో నిజమేమంటే మూడు దశాబ్దాల క్రితం మా పార్టీ నాయకత్వంలో అక్కడి సంఘటిత ప్రజలు దోపిడీ ప్రభుత్వ ఫారెస్ట్ అధికారులను, నేర ప్రపంచాన్ని, దోపిడీ కాంట్రాక్టర్లను తరిమి ఆ ప్రాంతాలను తమ స్వాధీనం చేసుకొని అక్కడ వారు తమ అధికారాన్ని (కేకేసీ) నెలకొల్పుకున్న మాట నిజం. వారు ఆ ప్రాంతాల రక్షణ కోసం, స్వావలంబన ఆర్థిక విధానాలను అమలు చేయడానికి తమ అధికారాన్ని అక్కడ నెలకొల్పుకున్న మాట వాస్తవం. అయితే ఇపుడు తిరిగి భారీ పోలీసు దాడులతో స్థానిక ప్రజలను అక్కడి నుండి బేదఖల్ చేసి తిరిగి ఆ ప్రాంతాన్ని దోపిడీదారులకు అప్పగించడానికి, కార్పొరేట్ శక్తుల దోపిడీకి 'స్వర్గసీమ' చేయడానికే పోలీసులు ఈ కసరత్తుకు దిగారు.

పోలీసులు గతంలో 2011లో ఝార్ఖండ్‌లోని సారండా అడవులలో 'ఆపరేషన్ అనకొండ', 'సారండా కార్య ప్రణాళిక'ను చేపట్టారు. ఆ సమయంలో అక్కడి ఆదివాసీలపై అభివృద్ధి పేరుతో చెప్పనలవికాని దాడులకు దిగారు. నెల రోజుల వారి స్వైర విహారంలో బలిబా గ్రామంలో జరిపిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో మంగల్ హొన్‌హాగాను హత్య చేశారు. థోల్‌కోబాద్‌లో 72 యేళ్ల వృద్ధుడు టుపా హొన్‌మాగాను నిర్ధాక్షిణ్యంగా చిత్రహింసల పాలు చేస్తే వెన్నుపూస విరిగి మృతి చెందాడు. నగర్‌కటాలో సోమా గుడియాను కూడ చిత్రహింసల పాలు చేసి చంపారు. ధర్నాదీరీలో కరమ్ సింగ్‌ను తుపాకితో కాల్చి చంపారు. మహిళలపై అత్యాచారాలకు లెక్కే లేదు. తిరిల్‌పోసీ గ్రామాన్ని అబుగరేబ్ చెఱసాలగా మార్చి ఆదివాసీలను దారుణంగా హింసించారు. సల సల కాగే ఇనుప కడ్డీలతో కాల్చారు. కాళ్లు పైకి వేలాడదీసి విపరీతంగా బాదేవారు. ఈ యాతనలకు తాలలేక గ్రామాలు వదలి పారిపోయిన రైతుల ఇండ్లు పోలీసులు గుల్ల చేశారు. (వివరాలకు హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదిక చూడవచ్చు) ఈ దుశ్చర్యలన్నీ అభివృద్ధి పేరుతోనే జరిగాయి సుమా!

చివరన ఆజాద్ తన ప్రకటనలో కేంద్ర రాష్ట్ర బ్రాహ్మణీయ హిందుత్వ శక్తుల పాలనలో ప్రజలపై తీవ్రమవుతున్న అన్ని రకాల దాడులకు వ్యతిరేకంగా, దండకారణ్యంలో జరుపుతున్న డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. హక్కుల సంఘాలు బూఢా పహాడ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడ జరిగిన వాస్తవాలను వెలుగులోకి తేవాలనీ కోరాడు.

2011లోనే మావోయిస్టుల నుండి విముక్తి చేసినట్టు పోలీసులు ప్రకటించిన సారండా అడవులను తిరిగి తమ దాడులకు లక్ష్యాలుగా చేసుకోనున్నట్టు, పారస్‌నాథ్ కొండలను కూడ వదలమన్నట్టు బూఢా పహాడ్ దాడుల తరువాత ప్రకటించారు. నిజానికి ఒక విప్లవ రహస్య పార్టీ గురించి, ప్రజా విప్లవ సైన్యం గురించి శత్రువుకు ఎప్పుడూ అభేద్యంగానే వుంటుందన్న వాస్తవాన్ని దోపిడీ పాలకులు ఎన్నటికీ అర్థం చేసుకోలేరు. కాబట్టి వారి బూర్జువా తెలివి తేటలతో, పరాయి సైన్యాలతో జరిపే యుద్ధ చర్యలతో విప్లవ కార్యకలాపాలను కొలవడం వారి తలకు వారే కొరివి పెట్టుకోవడం తప్ప మరేం కాదు. క్లియర్, హోల్డ్, బిల్డ్, డెవలప్ వ్యూహాలతో వారు చేసే కసరత్తులన్నీ కాస్తా ఆలస్యంగానే అయినప్పటికీ బ్యాక్‌ఫైర్ అవుతున్నాయి. ఇదే విప్లవగమనంలో శత్రువెరుగని సత్యం.

గత సంవత్సరం ఝార్ఖండ్‌లో కొన్ని తీవ్ర నష్టాలే జరిగినప్పటికీ, ఈ యేడు దీపక్ యాదవ్ (కారు యాదవ్)లాంటి సీనియర్ కామ్రేడ్స్ అరెస్టయినప్పటికీ, మావోయిస్టులను పట్టుకుంటే ఇచ్చే రివార్డులను గతం కంటే పెంచినప్పటికీ పోలీసుల కాల్పులలో కొద్దిమంది గెరిల్లా యోధులు అమరులైనప్పటికీ, గెరిల్లాల ప్రతిఘటన చర్యలు కొనసాగుతూ, ప్రజాపోరాటాలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవలే సెప్టెంబర్ 17నాడు ఛత్ర జిల్లా బిర్మటుకుం అడవిలో ప్రతాప్పుర్ పోలీసు స్టేషన్ పరిధిలో గెరిల్లాల దాడిలో ఒక పోలీసు జవాన్ గాయపడినాడు. కైమూర్ సంఘర్ష్ సమితి నాయకత్వంలో, ఇతర కార్మిక సంఘాల నాయకత్వంలో ప్రజాపోరాటాలు కొనసాగుతున్నాయి. కేంద్ర హోం మంత్రి నక్సల్ రహిత ఝార్ఖండ్ అంటుంటే, అక్కడి ముఖ్యమంత్రి అదనపు బలగాల కోసం అర్రులు చాస్తున్నాడు. పాలకుల ప్రకటనలలోని విరోధాభాసాన్ని ప్రజలే గ్రహించగలరు. ★

*మా యుద్ధం గెరిల్లా యుద్ధం. మేం వాటి నియమాలను అనుసరించే పోరాడుతాం. మేం గెలువలేమనుకున్నపుడు వెనక్కి జరుగుతాం*

# బహిరంగ, రహస్య పని గురించి చైనా కమ్యూనిస్టు పార్టీ

(లిషావ్-చీ 20 అక్టోబర్, 1939)

## రహస్య కార్యక్రమాలలో ఈ కింద నియమాలు పాటించాలి.

1. యావత్తు పార్టీ సభ్యులు, కేడర్‌లూ తెలుసుకునే అవకాశం ఉన్నవాటిని కాకుండా అవసరమైనవే తెలుసుకోవాలి. పార్టీ రహస్యాలు సంబంధంలేని కామ్రేడ్స్‌కు విచక్షణారహితంగా తెలుపకూడదు, లేదా తమకు అవసరం లేనివి తెలుసుకునేందుకు ప్రయత్నించకూడదు.

2. నిర్దిష్టమైన ఒక పార్టీ నిర్మాణానికి, లేదా సభ్యులకూ వారి పై, లేదా కింది నిర్మాణాలు, లేదా సభ్యులకూ మధ్య సంబంధం విషయంలో స్పష్టమైన నియమాలు ఉండాలి. అవసరం ఉన్నప్పుడు మినహా వాటి మధ్య ఎలాంటి హోరిజాంటల్ (అడ్డంగా ఉండే) సంబంధాలు ఉండరాదు.

3. వివిధ రహస్య కోడ్‌లు, పర్యాయ పదాలు, గుర్తులు, సమయం మొదలయిన టెక్నికల్ అంశాలలో నియమాలు ఉండాలి.

4. పార్టీ సమావేశాలలో పాల్గొన్నవాళ్లు అక్కడ చర్చించుకున్న విషయాలను చెప్పవలసిన వాళ్లకు తప్ప మరెవ్వరికీ చెప్పరాదు.

5. రాతపూర్వక రిపోర్ట్‌లు, డాక్యుమెంట్‌లలో ఎటువంటి వ్యక్తిగత, భౌగోళిక పేర్లు, సంఖ్యలూ ఉండరాదు. పార్టీ సభ్యుల, కేడర్‌ల లిస్టు ఉండరాదు. రికార్డ్స్ తయారు చేసినప్పుడు, పర్యాయ పదాలు వాడాలి.

6. రహస్య పార్టీ పనికి సంబంధించి ఒక నియమంగానే ఎటువంటి డాక్యుమెంట్‌లు ఉండాల్సిన అవసరం లేదు. ఒకవేళ అవసరం అనుకుంటే డాక్యుమెంట్‌లలో పార్టీ రహస్య కార్యక్రమాల గురించి నిర్దిష్ట వివరాలు వెల్లడి చేయరాదు. చదివిన తరువాత తక్షణం వాటిని కాలబెట్టాలి. పార్టీ ప్రచురణలలో, ప్రచారంలో పార్టీ రహస్యాలేవీ కూడా వెల్లడి చేయరాదు.

7. ఒక నియమంగానే, పార్టీ రహస్య నిర్మాణాలు చిన్నవిగా ఉండాలి. ఎక్కువ మందితో, సరైన నిర్మాణం లేకుండా ఉండరాదు. కామ్రేడ్స్ మధ్య అనవసరమైన సంబంధాలను నివారించాలి.

8. పార్టీ సభ్యులందరూ తమ వ్యక్తిగత లీగల్ హోదాను (చట్టబద్దత) నిలబెట్టుకోవడానికి శక్తి మేరకు కృషి చేయాలి. తాము పార్టీ సభ్యులమన్న విషయం సాధ్యమయినంత తక్కువ మందికి తెలియాలి. కుటుంబ, వ్యక్తిగత నేపథ్యం గురించిన వివరాలు కూడ ఇదే విధంగా రహస్యంగా ఉండాలి.

9. సాధారణంగా పార్టీ రహస్య కార్యక్రమాలకు సంబంధించిన నిర్దిష్ట పద్ధతులను పార్టీలో అందరికి తెలియపరచరాదు.

బహిరంగ, రహస్య కార్యక్రమాల మధ్య కచ్చితమైన తేడా ఉండాలి, వాటి మధ్యా కచ్చితమైన సంబంధాలను కొనసాగించాలి. రహస్య కార్యక్రమాల విషయంలో అన్ని రకాల నియమాలనూ కచ్చితంగా అమలు చేయాలి. పార్టీలో అంతర్గత నిఘాను అత్యున్నత స్థాయి వరకు పెంపొందించాలి. ఇలా చేస్తే శత్రు గూఢచారులు పార్టీలో పని చేయడం కష్టం అవుతుంది. పార్టీలో మోసం జరిగితే మొత్తం పార్టీపై ప్రభావం పడకుండా ఉంటుంది.

ప్రతిఘాతుక కాలంలో పార్టీని పరిరక్షించి, కన్సాలిడేట్ చేయడం, గూఢచారుల నుంచి, ప్రతీఘాతుక శక్తుల నుంచి మన విభాగాల కార్యాచరణను రక్షించడం, వివిధ విప్లవకర దాడులను విజయవంతం చేసేందుకు సన్నాహం చేయడం రహస్య కార్యక్రమాల లక్ష్యం.

## కార్యకర్తలకు సూచనలు

–చౌ ఎన్-లై

1. అవిశ్రాంతంగా అధ్యయనం చేయాలి. ముఖ్య విషయాలను గ్రహించాలి. అనేక విషయాలపై మిడిమిడి జ్ఞానం కాకుండా ఒక విషయంపై కేంద్రీకరించాలి.

2. ప్రణాళికతో, సరియైన పద్ధతిలో శక్తిని కేంద్రీకరించి కష్టించి పని చేయాలి.

3. అధ్యయనాన్ని పనితో మేళవించండి. సమయం, స్థలం, పరిస్థితులకు అనుగుణంగా, పని-అధ్యయనం రెండూ సమతూకంలో వుండేటట్టు చూసుకోవాలి. ఎప్పటికప్పుడు సమీక్ష చేసుకోవాలి. సృజనాత్మకమైన పద్ధతులను కనుగొనాలి.

4. ఇతరులలోని, అదే విధంగా నీలోని తప్పుడు సిద్ధాంతాలను దృఢంగా ఎదుర్కోవాలి.

5. సాధ్యమైనంతవరకు శక్తిని కేంద్రీకరించుకోవాలి. బలహీనతలను అధిగమించేందుకు నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి.

6. ప్రజా బాహుళ్యం నుండి ఒంటరి కావద్దు. వారి నుంచి నేర్చుకోవాలి. వారికి సహాయం చేయాలి. సమష్టి జీవనవిధానం అలవర్చుకోవాలి. చుట్టుపక్కల నుండి, ప్రజల విషయాలను గూర్చి పరిశోధించాలి. వారి సమస్యలను అధ్యయనం చేయాలి. క్రమశిక్షణా సూత్రాలకు కట్టుబడి వుండాలి.

7. ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ దృఢంగా వుండాలి. సామాన్యమైన సబబైన జీవితాన్ని గడపాలి. ఇదే స్వీయాభివృద్ధికి పునాది.

**రాజకీయ అర్హత, పని సామర్థ్యం కార్యకర్తలను ఎంపిక చేసుకునేప్పుడు గుర్తుంచుకోవలసిన ముఖ్యాంశాలు.**

# భూపరిశోధనా ఉద్యమంలో ప్రజల కృషి

జూన్ 1933

మావో సేటుంగ్

భూపరిశోధనా ఉద్యమం హింసాత్మకంగానూ, నిర్దాక్షిణ్యంగానూ సాగే వర్గ పోరాటం. మన ఈ పోరాటంలోకి విశాల ప్రాతిపదికపై ప్రజలను కదిలించనట్టయితే, దీనిని ఒక ప్రజా ఉద్యమంగా మలచనట్టయితే వర్గపంథాను సరిగ్గా అమలు చేయడం గానీ, భూస్వామ్య శక్తుల అవశేషాలను తుడిచిపెట్టే లక్ష్యాన్ని చేరుకోవడం గానీ సాధ్యం కాదు. మనల్ని ప్రజల నుండి వేరు చేసే పెత్తందారీ పని పద్ధతులన్నీ భూపరిశోధనా ఉద్యమ క్రమంలో ముఖ్యమైన శత్రువులవుతాయి. వర్గం గురించి చర్చ, వర్గ హోదాను ఆమోదించడం, (ఆస్తులను) స్వాధీనం చేసుకోవడం, పునః పంపిణీ చేయడం, కూలీల సంఘం పైనా పేద రైతుల సంఘం పైనా సరైన నాయకత్వం–ఇవన్నీ భూపరిశోధనా ఉద్యమంలో ప్రజా కృషికి కేంద్రంగా ఉంటాయి.

**1. వర్గం గురించి చర్చించడం (ప్రచారం చేయడం)**

ఏ) కూలీలను నాయకత్వ స్థానంలో ఉంచడం, పేద రైతులపై ఆధారపడడం, మధ్య రైతులతో సమైక్యం కావడం, ధనిక రైతులను బలహీనపర్చడం, భూస్వాములను తుడిచిపెట్టడం భూపరిశోధనా ఉద్యమంలో ఎత్తుగడలుగా ఉంటాయి.

బీ) ఈ ఎత్తుగడలను వివరించాలంటే భూస్వామి, ధనిక రైతు, మధ్య రైతు, పేద రైతు, కార్మికుడు వంటి పదాల అర్థాలను సరిగ్గా నిర్వచించడం అవసరం. ఈ వివరణ ద్వారా మనం భూస్వామి అంటే ఫ్యూడల్ దోపిడీదారు అనీ, ధనిక రైతు అంటే అర్ధ ఫ్యూడల్ దోపిడీదారు అనీ అర్థం చేయించాలి. ఆ తర్వాత భూస్వాముల్ని నిర్మూలిస్తూ, ధనిక రైతులను బలహీనపర్చే విధానాన్ని అనుసరించడం ద్వారానే మనం వ్యవసాయ విప్లవ ఫలాలు పూర్తిగా మధ్య రైతులకూ, పేద రైతులకూ, కార్మికులకూ దక్కేలా చేయగలం.

సీ) అయితే ధనిక రైతులకూ భూస్వాములకూ తేడా ఉంది. ధనిక రైతులు శ్రమలో పాల్గొంటారు. కానీ భూస్వాములు పాల్గొనరు. అందుకే మన విధానం భూస్వాములను నిర్మూలించడం కాగా, ధనిక రైతులను మాత్రం బలహీనపర్చడంగానే ఉంటుంది. కాబట్టి ధనిక రైతులను తుడిచిపెట్టే ధోరణి తప్పు. ధనిక రైతుల వర్గ హోదాను భూస్వాముల హోదాతో సమానం చేసి చూడగూడదు.

డీ) మధ్య రైతుల పట్ల ఎత్తుగడ – మధ్య రైతులతో ఐక్యం కావడం వ్యవసాయ విప్లవంలో అత్యంత కీలకమైన ఎత్తుగడ. వ్యవసాయ విప్లవం విజయాన్ని లేదా అపజయాన్ని పొందడమనేది దానిని మధ్య రైతులు సమర్థిస్తున్నారా లేక వ్యతిరేకిస్తున్నారా అనే విషయంపై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఈ ఎత్తుగడను ప్రజలకు పదే పదే వివరించడం తప్పనిసరి. మధ్య రైతుల ప్రయోజనాలకు భంగం వాటిల్లచేయడాన్ని ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించగూడదని స్పష్టం చేయాలి. మధ్య రైతులతో ఐక్యం కావడం కోసం, వాళ్ళ ప్రయోజనాలను ఉల్లంఘించ కుండా ఉండడం కోసం మనం "కలిగిన మధ్య రైతు" అనే పదాన్ని వాడాలి. ధని రైతుకూ, మధ్య రైతుకూ మధ్య తేడా గల అంశాల్ని తేటతెల్లంగా, బలంగా వివరించడం కోసం ఈ పదాన్ని వాడాలి. ఈ విధంగా కలిగిన మధ్య రైతుల్ని తిరిగి విశ్వాసంలోకి తేవాలి. ముఖ్యమైన విషయం ఏమిటంటే, భూస్వాములూ, ధనిక రైతులూ మధ్య రైతుల పట్ల అనుసరిస్తున్న మోసకారితనాన్ని ఎండగట్టాలి. ఈ విధంగా వాళ్లు భూస్వాముల, ధనిక రైతుల దుష్ప్రభావం నుండి బైటపడి పేద రైతులతో సమైక్యమై భూస్వాములకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటంలో కదిలేలా సహాయపడాలి.

ఈ) భూస్వాములూ ధనిక రైతులూ ఇచ్చే మోసకారి నినాదాలన్నిటినీ ప్రజల్లో విస్తృతంగా బట్టబయలు చేస్తూ వివరించాలి. భూస్వాములూ, ధనిక రైతులూ వెనుకబడిన స్థానికతత్వ తెగ భావనలను ఉపయోగిస్తూ మధ్య రైతుల్నీ, పేద రైతుల్నీ వంచించే, విచ్ఛిన్నం చేసే ప్రయత్నాల పట్ల మనం తప్పక అప్రమత్తతతో ఉండాలి.

ఎఫ్) భూపరిశోధనా ఉద్యమం శత్రు "చుట్టివేత అణచివేత"ను ఓడించే ఆయుధమనే విషయాన్ని తప్పక వివరించాలి. ఎందుకంటే ఒకసారి మిగిలిపోయిన భూస్వామ్య శక్తుల్ని తుడిచిపెట్టి, సోవియట్ ప్రాంతాల్లో దాక్కున్న శత్రు ఏజెంట్లను పెకిలించివేస్తే విశాల ప్రజల విప్లవోత్సాహం ఇనుమడిస్తుంది. అప్పుడిక ఎర్ర సైన్యాన్ని విస్తరించడం, ఆర్థిక నిర్మాణం వంటి పనుల్ని కొనసాగించడం మనకు చాలా తేలికవుతుంది.

జీ) ఒక ప్రత్యేక ప్రాంతంలోని వాస్తవ పరిస్థితులపై ఆధారపడి నిర్దిష్ట నినాదాలను తప్పక రూపొందించాలి. ఉదాహరణకు, ఒక వెనుకబడిన గ్రామంలో దాని వెనుకబాటుతనానికి కారణాన్ని మనం కనుగొని ప్రజానీకాన్ని మేలుకొల్పడానికి నిర్దిష్టమైన నినాదాన్ని ముందుకు తెచ్చి తీరాలి. ఒకానొక ప్రాంతంలో ఒక తిరోగమనవాద భూస్వామి ప్రజల్ని భయపెడుతూ ఉన్నాడనుకోండి. అప్పుడు వాళ్ళు పోరాటంలో క్రియాశీలంగా నిలబడ సాహసించరు. ఇలాంటి కేసులో ఈ భూస్వామిని పట్టుకోవాలనే నినాదాన్ని మనం తప్పక ముందుకు తేవాలి. అట్లాగే, ఇంకో ప్రాంతంలో స్థానిక ప్రభుత్వ సిబ్బంది ప్రజల నుండి వేరుపడి పోయి ఒక తీవ్రమైన తప్పు చేసినందువల్ల ప్రజల్లో అసంతృప్తి ఏర్పడిందనుకోండి. ఇలాంటి కేసులో, ప్రజల్ని పోరాటంలోకి దించడానికి గాను అలాంటి వాళ్ల

తప్పుల్ని బైటపెడుతూ ప్రచారాన్ని నిర్వహించి తీరాలి.

హెచ్) పైన పేర్కొన్నది ప్రచారపు సారం. ఇప్పుడు ప్రచారపు పద్ధతిని గురించి చెప్పుకుందాం. భూపరిశోధన గురించిన ప్రచారాన్ని బస్తీ (టౌన్‌షిప్) స్థాయి కేడర్లందరి వరకూ (బస్తీ సోవియట్ ప్రతినిధులూ, అన్ని ప్రజా సంఘాల నాయకులూ) తీసుకెళ్లి ముందుగా వాళ్లు అర్థం చేసుకునేలా చేయాలి. తర్వాత వాళ్ల ద్వారా ప్రజల్లో ప్రచారం చేయాలి. రెండోది, కూలీ సంఘ, పేద రైతు సంఘ సభ్యులందరికీ ఈ విషయం గురించి స్పష్టంగా వివరించాలి. మూడోది, ప్రజలందరూ కూడా దీన్ని అర్థం చేసుకోగల్గేలా గ్రామంలో ఒక సభ ఏర్పాటు చేసి ఒక ఉపన్యాసం ద్వారా దీని గురించి వివరించాలి.

ఐ) ప్రచారకుల్ని ముఖ్యంగా బస్తీ స్థాయిలో క్రియాశీల కేడర్లలోంచి ఎన్నుకోవాలి. వాళ్లు ప్రజా సభలలో హాజరై ఉపన్యాసాలు ఇవ్వడం కోసం తగిన ఏర్పాటు చేసుకోవాలి. దీనితో పాటు ప్రచార బృందాల్ని ఆర్గనైజ్ చేయడం కూడా అవసరం. శిక్షణ తర్వాత వాళ్లను ప్రచారం కోసం ప్రజల వద్దకు పంపించవచ్చు.

జే) ప్రచార పద్ధతులు: (1) ఉపన్యాసాలు ఇవ్వడం, (2) నోటీసులు అంటించడం, (3) నినాదాలు రాయడం, (4) కరపత్రాలు పంచడం, (5) కొత్త నాటకాలు ప్రదర్శించడం, (6) గోడ పత్రికలపై వ్యాసాలు రాయడం వగైరా.

**2. వర్గాల్ని పరిశోధించడం**

ఏ) భూపరిశోధనా ఉద్యమమనేది వాస్తవానికి వర్గాల పరిశోధనే తప్ప భూమిని మౌ వెనుక మౌ (ఎకరానికి మూడు మౌలు – అను) లెక్కన పరిశోధించడం కాదు. భూమిని మౌ వెనుక మౌగా పరిశోధించడమనే పద్ధతి ప్రజల్లో తప్పనిసరిగా భయాందోళనలు కలుగజేస్తుంది. ఇది పూర్తిగా తప్పు.

బీ) వర్గ పరివోధన అంటే భూస్వామ్య, ధనిక రైతు వర్గాల్ని పరిశోధించడమనీ, దోపిడీదార్లను పరిశోధించడమనీ అర్థం. వాస్తవానికి రైతులు కానప్పటికీ రైతులుగా నటిస్తూ దాక్కొని ఉన్న వాళ్లను పరిశోధించడం. పరిశోధించాల్సింది, ఈ కొద్ది మందినే తప్ప మధ్య రైతుల్నీ, పేద రైతుల్నీ, కూలీల్నీ కాదు. కాబట్టి మనం మన పరిశోధనను ఒక ఇంటి తర్వాత మరో ఇల్లుగా చేయగూడదు. ఇలాంటి పద్ధతి ప్రజల్లో భయాందోళనను కలిగిస్తుంది, ఇది పూర్తిగా తప్పు.

సీ) వర్గ పరిశోధనను ప్రారంభించే ముందు వర్గం గురించిన భావనను చర్చించే ఒక ప్రచార దశను తప్పక అనుసరించాలి. వర్గం గురించి బహాటంగానూ, విస్తృతంగానూ చర్చించకుండా పరిశోధనను ప్రారంభించడం ద్వారా ప్రజల్లో భయాందోళనలు వ్యాపిస్తాయి. ఇది పూర్తిగా తప్పు.

డీ) కూలీ సంఘం, పేద రైతు సంఘాల సభ్యులనూ, అట్లాగే ఇతర ప్రజల్లోని అత్యధికులనూ వర్గ పరిశోధనలో పాల్గొని తమ పరిశోధనా ఫలితాలను పేద రైతు సంఘానికీ, భూపరిశోధనా కమిటీకి యదాతథంగా రిపోర్టు చేయాలని తప్పనిసరిగా కోరాలి. పరిశోధనలో కొద్ది మందే పాల్గొనాలని చెప్పడం సరైంది కాదు, ఎందుకంటే కొద్ది మందే పరిశోధనను నిర్వహించడం ద్వారా ప్రజల్లో భయాందోళనలు వ్యాపిస్తాయి. ఇది పూర్తిగా తప్పు.

ఈ) ఒక స్పష్టమైన ఫలితం వచ్చే దాకా వర్గ పరిశోధనను కొనసాగించాలి. ఒక భూస్వామిని గానీ, ధనిక రైతును గానీ పరిశోధించేటప్పుడు గతంలో అతడి దోపిడీ గురించీ, వ్యక్తిగత జీవితం గురించీ వివరాలన్నిటినీ స్పష్టంగా వెల్లడించాలి. అప్పుడే అతడితో తప్పులు ఒప్పించ గలుగుతాం, ప్రజలు కూడా సంతృప్తి చెందుతారు. పరిశోధనను అసమగ్రంగా నిర్వహించి తొందరపాటుతో నిర్ధారణలు చేసిన పక్షంలో మనం తప్పులు చేయడానికి చాలా అవకాశాలు ఉంటాయి. అనుమానితుడు తన తప్పుల్ని ఒప్పుకోడు. ప్రజలు సంతృప్తి చెందరు. దీని మూలంగా భూపరిశోధనా ఉద్యమానికి ఆటంకం కలుగుతుంది. ముఖ్యంగా మధ్య రైతుల వర్గ హోదాను పరిశోధించేటప్పుడు మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఏ ఒక్క మధ్య రైతునూ ధనిక రైతుగా గానీ, భూస్వామిగా గానీ నిర్ధారణ చేయకుండా జాగ్రత్త పడాలి.

ఎఫ్) ఒక కుటుంబపు వర్గ పరిశోధన ద్వారా వెల్లడైన వివరాలన్నీ "వర్గ హోదా పరిశోధనా పత్రం" కాపీపై రాసుకోవాలి. ఉంచాలి. దాన్ని భవిష్యత్తులో పరీక్షించడానికి వీలుగా భద్రపర్చాలి. ఫలితాన్ని మౌఖికంగా చెప్పడం, మనసులోనే గుర్తు పెట్టుకోవడం, నోట్‌బుక్‌లో ఓ రెండు లైన్లలో రాసుకోవడం – ఇవేవీ సరైన పద్ధతులు కావు. ఎందుకంటే ఇవి సులభంగా రూపుమాసిపోగలవు.

**3. వర్గ హోదాను ఆమోదించడం**

ఏ) వర్గ హోదాను ఆమోదించడమంటే వర్గ హోదాను నిర్ధారించడం. ఇది ఒక వ్యక్తికి సంబంధించి జీవన్మరణ నిర్ణయం కాబట్టి ఈ విషయంలో మనం చాలా చాలా జాగ్రత్తగా ఉండాలి. ఆమోదం కోసం ప్రవేశపెట్టే ముందు ప్రతీ కేసునూ క్షుణ్ణంగా పరిశోధించాలి.

బీ) ఆమోదించే ప్రక్రియ మొదటి దశలో పేద రైతు సంఘం ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తుంది. ఒక సాధారణ చర్చ నిర్వహించాక అత్యధికులు చేతుల్ని పైకెత్తడం ద్వారా ఓట్లు వేసిన తర్వాతనే పేద రైతు సంఘం ఆమోదించినట్టు అవుతుంది. అప్పటికీ ఏమైనా అసమ్మతి ఉంటే ఈ విషయాన్ని వాయిదా వేసి మరుసటి సమావేశంలో చర్చించాలే తప్ప మొట్టమొదటి సమావేశంలోనే ఆమోదించకూడదు.

సీ) రెండో దశను బస్తీ భూరిశోధనా కమిటీ నిర్వహించాలి. అది పేద రైతు సంఘం అభిప్రాయాల్ని విధిగా పరీక్షించిన తర్వాతనే అది సరిగా ఉంటే ఆమోదించాలి, తప్పుగా ఉంటే సవరించాలి. అప్పటికీ కమిటీకి ఇంకా ఏవైనా అనుమానాలు ఉంటే అది విధిగా మరోసారి పరిశోధన నిర్వహించాలి.

డీ) మూడో దశలో జిల్లా భూమి విభాగం పాల్గొంటుంది.

ఒకవేళ ఈ విభాగం ఒక నిర్ణయానికి రాలేకపోతే అది దీన్ని జిల్లా భూపరిశోధనా కమిటీ ముందుకు తీసుకుపోతుంది. ఆ కమిటీ కూడా నిర్ణయానికి రాలేకపోతే ఆ విషయాన్ని అది క్సియాన్ భూమి విభాగానికి నివేదిస్తుంది.

ఈ) నాల్గో దశలో గ్రామంలో ఒక బహిరంగ సభను నిర్వహించాలి. సంబంధిత వ్యక్తి ఊళ్లోనే ఆ సభ జరగాలి. అక్కడ ప్రజలందరికీ అతడి దోపిడీ గురించీ, జీవితాన్ని గురించీ వివరంగా తెలపాలి. అప్పుడు ప్రజలు అంగీకరిస్తున్నారా లేదా అని కచ్చితంగా నిర్ధారణ చేసుకోవాలి. ప్రజలు ఒప్పుకుంటే ఆ ప్రతిపాదనను ఆమోదించినట్టు ప్రజలు ఒప్పుకోకపోతే ఆ కేసును మళ్లీ పరిశోధించాలి. అయితే ప్రజలను బలవంత పెట్టి ఆమోదాన్ని పొందకూడదు. అలా చేస్తే ప్రజలు అసంతృప్తి చెందతారు. అది అధికారతత్వం (కమాండిజం) అవుతుంది. దాన్ని కచ్చితంగా వ్యతిరేకించాలి.

ఎఫ్) పైన పేర్కొన్న నాలుగు దశలలో దేన్నీ కూడా వదిలివేయకూడదు. ప్రత్యేకించి బహిరంగసభలో ఆమోదం పొందే దశను తప్పక అనుసరించాలి. ఇది చాలా ముఖ్యమైంది. చాలా ప్రాంతాల్లో నిర్ణయాన్ని ప్రజలింకా ఆమోదించకముందే స్వాధీనం మొదలవుతుంది. ఇది తప్పు.

జీ) ఒకవేళ గతంలో ఒక మధ్య రైతును ధనిక రైతుగా గుర్తిస్తూ, లేదా ఒక ధనిక రైతును భూస్వామిగా గుర్తిస్తూ, లేదా ఒక భూస్వామిని ధనిక రైతుగా గుర్తిస్తూ తప్పుడు నిర్ణయం జరిగినట్టయితే ఆ మొదటి నిర్ణయాన్ని తప్పక మార్చాలి. బహిరంగ సభలో మొదటి తప్పు గురించీ, దాన్ని సరిదిద్దాల్సిన కారణాల గురించీ ప్రజలు సంతృప్తి చెందే వరకూ వివరించి చెప్పాలి.

హెచ్) ఒక తప్పుడు నిర్ణయాన్ని మార్చి వేస్తున్నప్పుడు, సంబంధిత వ్యక్తి మధ్య రైతు అయినట్టయితే, అతని నుండి తీసుకున్న భూమికీ, ఆస్తులకూ నష్టపరిహారాన్ని తప్పక చెల్లించాలి. ఒకవేళ భూమిని ఇతరులకు పంచినప్పటికీ కూడా దాన్ని అతనికి తిరిగి అప్పజెప్పాలి. ఒకవేళ సంబంధిత వ్యక్తి ధనిక రైతు అయినట్టయితే అప్పుడు మన దగ్గర ఉన్నవాటిని తిరిగి ఇచ్చేయాలి. ఒకవేళ అప్పటికప్పుడు అతనికి ఇవ్వడానికి మన వద్ద ఏమీ లేనట్టయితే అతనికి కలిగిన నష్టాన్ని పూడ్చడానికి భవిష్యత్తులో మార్గం వెదకాలి. ప్రజల్ని గెల్చుకోవడానికి ఇలాంటి నష్టపరిహార విధానం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. తప్పును సరిదిద్దకుండా, సరిదిద్దడానికి ఎలాంటి ప్రయత్నం చేయకుండా అలాగే వదిలేయడమనేది చాలా తీవ్రమైన తప్పు.

**4. స్వాధీనం పంపిణీ**

ఏ) ప్రత్యేకించి గమనించాల్సిన విషయం ఏమిటంటే, గ్రామంలో బహిరంగ సభ నిర్వహించి ప్రజల ఆమోదం పొందిన తర్వాతనే భూస్వాముల నుండి భూమినీ, ఆస్తినీ, ధనిక రైతుల నుండి భూమినీ, అదనంగా ఉన్న బరువులు మోసే పశువుల్నీ, వ్యవసాయ పరికరాల్నీ, ఇళ్లనూ స్వాధీనం చేసుకోవాలి. అలాంటి ఆమోదం లేకుండా స్వాధీనం చేసుకోవడం లేదా రాత్రి పూట స్వాధీనాన్ని కొనసాగించడం పూర్తిగా నిషిద్ధం.

బీ) భూస్వాముల నుండి స్వాధీనపర్చుకున్న ఆస్తులన్నిటినీ ప్రజలకు పంచాలి. అయితే నగదునూ, విలువైన వస్తువుల్నీ మాత్రం ప్రభుత్వ ఆర్థిక విభాగానికి అప్పజెప్పాలి. పోరాటంలో ప్రజల ఉత్సాహాన్ని పెంపొందింపజేయడానికి ఇదొక మంచి పద్ధతి.

సీ) వర్గ హోదాను ఆమోదించడం కోసం గ్రామంలో ఏర్పాటు చేసే బహిరంగ సభ సందర్భాన్ని ఉపయోగించుకొని ఒక తాత్కాలిక స్వాధీన, పంపిణీ కమిటీని కూడా ఎన్నుకోవాలి. స్వాధీనం వెంటనే పంపిణి నిర్వహించాలి. పంపిణీ అక్కడికక్కడే చేయాలి. స్వాధీనంలోనూ, పంపిణీలోనూ ఎలాంటి ఆలస్యం ఉండకూడదు. వస్తువుల్ని మొదట ప్రభుత్వం దగ్గర పోగు చేసి ఆ తర్వాత పంపిణీ గురించి చర్చించే పద్ధతిని అనుమతించగూడదు.

డీ) ఒక గ్రామంలో స్వాధీనం చేసుకున్న వస్తువుల్ని అదే గ్రామంలో పంపిణీ చేయాలి. బస్తీ అంతటికీ వాటిని సమానంగా పంపిణీ చేయగూడదు (పెద్ద భూస్వాములు ఇందుకు మినహాయింపు).

ఈ) వస్తువుల్ని మొట్టమొదట ఎర్ర సైనికుల సంబంధీకులకూ, వ్యవసాయ కూలీలకూ, కార్మికులకూ, కడు పేదరికంలో ఉన్న ఇతర ప్రజలకూ పంచాలి. సామాజిక ప్రాతిపదికను పట్టించుకోకుండా వస్తువుల్ని సమానంగా పంపిణీ చేయగూడదు.

ఎఫ్) స్వాధీనపర్చుకున్న పందుల్నీ, కోళ్లనూ బహిరంగ సభ దగ్గరే వండి అందరికీ వడ్డించాలి. కొంత మంది ప్రభుత్వాధికారులు మాత్రమే తినడాన్ని అనుమతించగూడదు.

జీ) ప్రభుత్వాధికారులు తమకు వస్తువుల్ని పంచాలనీ కోరుకోకుండా ఉండి ఆదర్శాన్ని నెలకొల్పాలి. ఎవరికైనా, ఏదైనా వస్తువు నిజంగా అక్కర పడితే అతడు బహిరంగ సభలో ప్రజల ఆమోదాన్ని తప్పక పొందాలి. ప్రభుత్వాధికార్లు తమ ఇష్టం వచ్చినట్టుగా వస్తువుల్ని తీసుకోకుండా నిరోధించాలి.

హెచ్) స్వాధీనం ద్వారా వచ్చిన బరువులు మోసే పశువుల్నీ, పెద్ద వ్యవసాయ పనిముట్లనూ ప్రజల ఆమోదంతో భూమి పొందిన వాళ్ల అదుపులో ఉంచవచ్చు. వాళ్లు వ్యవసాయ పశువుల సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి పశువుల్నీ, పనిముట్లనూ వంతుల వారీగా ఉపయోగించు కుంటారు.

ఐ) భూమిని స్వాధీనం చేసుకున్న తర్వాత దాన్ని పంచడంలో అలస్యం చేయడం తప్పు. భూమిలో కొంత భాగాన్ని ఎర్ర సైన్యం కోసం, సామాజిక సంక్షేమం కోసం ప్రభుత్వ (పబ్లిక్) భూమిగా పక్కకు తీసిన వెంటనే మిగిలిన భూమినంతా పంచాలి. మొట్టమొదట, గతంలో తగినంత భూమిని పొందని లేదా ఎలాంటి భూమినీ పొందని వాళ్లకు పంచాలి. ఆ తర్వాత ఏమైనా మిగిలితే గ్రామంలో అందరికీ సమానంగా పంచాలి. గుట్టల్నీ, అడవుల్నీ, చేపల చెరువుల్నీ, ఇళ్లనూ, మరుగుదొడ్లనూ కూడా ప్రజలకు వెంటనే పంచి ఇవ్వాలి.

# విప్లవ ప్రజల స్వావలంబన ఆర్థిక విధానాలలో భాగం

# భూమి సమతలీకరణ కేంపెయిన్ – పదేళ్ల సమీక్ష

దండకారణ్య విప్లవోద్యమంలో గత పుష్కర కాలంగా భూమి సమతలీకరణ – మళ్ల నిర్మాణం, సాగునీటి వ్యవస్థ రూపకల్పన కేంపెయిన్ కొనసాగుతోంది. దండకారణ్య విప్లవ ప్రజల వ్యవసాయ సాగు విధానాలలో మౌలికమైన మార్పులో భాగంగా ఈ కేంపెయిన్ చేపట్టడమైంది. ఆదివాసీ ప్రజల వ్యవసాయ సాగు పద్ధతులలో కాలానుగుణంగా మార్పులు లేకుండా కాలం తీరిన సాగు పద్ధతులలోనే సేద్యం కొనసాగుతూ ఉత్పాదకతలో అభివృద్ధి కరువైంది. వారు ప్రధానంగా అటవీ ఉత్పత్తుల సేకరణతో పాటు వేటపై ఆధారపడుతూ వ్యవసాయ ఫలసాయంలో ప్రగతిని సాధించలేకపోయారు. విప్లవోద్యమం తొలినుండి ఈ పరిస్థితులను అధ్యయనం చేస్తూ ఉద్యమ అభివృద్ధితో పాటు వ్యవసాయ సాగు పద్ధతులలో సంస్కరణలను ప్రోత్సహిస్తూ వచ్చింది.

విప్లవోద్యమ పురోగమన క్రమంలో ఉనికిలోకి వచ్చిన ప్రత్యామ్నాయ విప్లవ ప్రజా రాజ్యాధికార సంస్థలు వ్యవసాయ విప్లవంలో భాగంగా విప్లవ భూ సంస్కరణలకు వాటి ప్రాధాన్యతా క్రమంలో తొలి స్థానాన్నిచ్చి వాటిపై కేంద్రకరిస్తున్నాయి. ఆదివాసీ ప్రజల వ్యవసాయాన్ని దోపిడీ పాలక వర్గాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేయడంతో ఎదుగు బొదుగు లేని విధంగా వ్యవసాయ సాగు పద్ధతులు తయారై ఉత్పాదకతలో ప్రగతి లేకుండాపోయి వారి జీవన ప్రమాణాలలో మెరుగుదల వెలుగుచూడలేదు. ఈ నేపథ్యంలో వ్యవసాయ సంస్కరణలలో భాగంగా ముందుగా భూముల సమతలీకరణ ప్రాధాన్యతను గుర్తించిన జనతన సర్కార్లు 2011 నుండి దానిని ప్రారంభించింది. భూముల సమతలీకరణతో పాటుగా మళ్ల నిర్మాణం, ఆ తరువాతి క్రమంలో సాగునీటి వ్యవస్థ ఏర్పాట్లకు పథకం రూపొందించింది. ఈ పనులు ప్రతియేటా జనతన సర్కార్ల స్థాపనా దినానికి ముందు అంటే భూంకాల్ దినానికి ముందు (ఫిబ్రవరి 10) చేపట్టి పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారు. తమ పనుల సమీక్షను భూంకాల్ దినం సందర్భంగా పూర్తి చేసుకోవడం పరిపాటైంది.

2011 నుండి 2020 వరకు గడచిన దశాబ్దకాలంలో భూ సమతలీకరణ కేంపెయిన్‌లో ఎంతో ప్రగతి చోటుచేసుకుంది. దీనిని ప్రజలు తమ వాడుక భాషలో భూమి మరమ్మత్తు కేంపెయిన్‌గా వ్యవహరిస్తున్నారు. తొలి సంవత్సరాలలో ఈ కేంపెయిన్ దండకారణ్య వ్యాపితంగా వందలాది గ్రామాలలో వేలాది ప్రజల భాగస్వామ్యంతో కొనసాగింది. ఈ కేంపెయిన్‌లో ప్రజలు వారాల తరబడి స్వచ్ఛందంగా పాల్గొని సామూహిక శ్రమ ద్వార వర్గ ప్రాతిపదికన రైతుల భూములలో సమతలీకరణ పనులు చేసేవారు. ఇప్పటికీ ఇదే ప్రాతిపదికన పనులు నడుస్తున్నాయి. ఈ ప్రాధాన్యతా క్రమంలో భాగంగానే పీఎల్‌జీఏ గెరిల్లాల కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి పనులు చేసి పెట్టడం, ఉద్యమంలో భాగంగా జైలుపాలైన వారి కుటుంబాలకు, ఊళ్లో ఏ దిక్కూ లేకుండా వున్న వారికి ముఖ్యంగా మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జనతన సర్కార్ల ప్రాధాన్యతా క్రమంలో వుంటుంది.

వేలాది గ్రామీణులు ఒక అద్భుతమైన రీతిలో కమ్యూన్‌లను

---

జె) వస్తువుల్ని పంచే సందర్భంగా, ప్రజల్లో పోరాటం పట్ల ఉత్సాహం అత్యున్నతంగా నెలకొనే ప్రతి సమయంలోనూ మనం దాన్ని వినియోగించుకుంటూ ఎర్ర సైన్య విస్తరణ, సహకార సంఘాల్ని అభివృద్ధి చేయడం వంటి నినాదాల్ని ముందుకు తేవాలి. ప్రజలు ఉత్సాహంతో విప్లవ యుద్ధంలోనూ, సోవియట్ల నిర్మాణంలోనూ చేరేలా పాటుపడాలి.

**5. కూలీ సంఘం, పేద రైతు సంఘం**

ఏ) వర్గాలపై చర్చ, వర్గాల్ని పరిశోధించడం, వర్గ హోదాను ఆమోదించడం, స్వాధీనం, పంపిణీ వంటి మన ప్రధాన కర్తవ్యాలన్నీ కూలీ సంఘాన్నీ, పేద రైతు సంఘాన్నీ సమీకరించడం ద్వారానే బ్రహ్మాండమైన విజయంతో పరిపూర్తి చెందుతాయి. గ్రామీణ ప్రాంతంలో వర్గ పోరాటం లో కూలీ సంఘమే నాయకత్వ స్థానంలో ఉంటుంది. అదే సమయంలో పేద రైతు సంఘం ఆ పోరాటానికి స్తంభంగా ఉంటుంది.

బీ) కూలీ సంఘంపై ఆధారపడుతూ భూపరిశోధనా ఉద్యమాన్ని సరిగా అభివృద్ధి చేయాలి. దాని సభ్యులు పేద రైతు సంఘంలో చేరి, దాంట్లో ఉంటూ ఒక సానుకూల పాత్రను పోషించేలా చూడాలి

సీ) పేద రైతు సంఘాన్ని విస్తరింపజేయడం, దాన్ని పేద రైతుల్లోని విశాల జన బాహుళ్యం ఇష్టంతో చేరే సంఘంగా మల్చడం చాలా అవసరం.

డీ) పేద రైతు సంఘంలో దాక్కొని ఉన్న దుర్మార్గులను తప్పక తొలగించాలి.

ఈ) భూపరిశోధనా ఉద్యమం సందర్భంగా పేద రైతు సంఘం బాధ్యతగా సభల్ని నిర్వహించాలి. అది ఈ ఉద్యమాన్ని తన కేంద్ర కర్తవ్యంగా స్వీకరించి పూర్తి శ్రద్ధ వహించాలి.

ఎఫ్) పేద రైతు సంఘం చుట్టూ మధ్య రైతుల్ని సమీకరించాలి. సంఘం సమావేశాలకు వాళ్లను ఆహ్వానించాలి.

జీ) భూపరిశోధనా ఉద్యమ క్రమంలో పైన పేర్కొన్న సూత్రాల్ని కూలీ సంఘం గానీ, పేద రైతు సంఘం గానీ ఉల్లంఘించకూడదు.

☆

మైమరిపించే తరహాలో పనులు చేయడం ద్వార వారిలో సమైక్యత, సంఘటిత శక్తి పెంపొంది అది విప్లవోద్యమంలోని అన్ని పనులలో ప్రతిబింబించసాగింది. వ్యవసాయ సంస్కరణలతో పాటుగా గ్రామంలో ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వడం, వ్యవసాయేతర పనులలో పాలు పంచుకోవడం కూడ జరిగింది. అన్ని పనులలో ముఖ్యంగా కేంపెయిన్ సమయంలో పార్టీ కార్యకర్తలు, గెరిల్లా యోధులు కూడ సామూహిక శ్రమలో ఉత్సాహంగా పాల్గొంటూ రక్షణ విధులు కూడ ప్రజా మిలీషియాను కలుపుకొని నిర్వర్తించేవారు. ఈ సామూహిక పని స్థలాల వద్ద వైద్య విభాగం, సాంస్కృతిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు సహ జనతన సర్కార్ల అన్ని విభాగాలు సమన్వయంతో ఈ కేంపెయిన్‌ను జయప్రదం చేయడం కొనసాగుతోంది.

సామూహిక వ్యవసాయ పనుల కేంపెయిన్ నిర్వహణకు ముందు ఏరియా జనతన సర్కార్లు సాధారణంగా జనవరి నెలలో వర్క్‌షాప్‌లను నిర్వహించి ప్రతి గ్రామంలో సామూహిక పనుల ఆవశ్యకత వున్న కుటుంబాల జాబితాను అందరి ఆమోదంతో తయారు చేసి దాని ప్రకారమే పనులను పూర్తి చేసేవి. మొదట పనులలో పాల్గొన్నవారు తమ తమ ఇండ్లనుండి తిండి దినుసులు, కూర గాయలు, నూనె, పప్పులు వెంట తెచ్చుకొని పని సాధనాలతో పాటు వచ్చి సామూహిక శ్రమలో పాల్గొనేవారు. వాటికి అదనంగా ప్రతియేటా జిల్లా జనతన సర్కార్ కమిటీలు, ఏరియా జనతన సర్కార్ కమిటీలు తగిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేసేవి. ఇప్పటి వరకు ప్రధానంగా ఈ పద్ధతే అమలవుతోంది. కాకపోతే, స్థల కాల పరిస్థితులను బట్టి తరతమ తేడాలతో పనులు కొనసాగుతున్నవి. ఈ పనులలో గత నాలుగేళ్లుగా గ్రామీణ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. వేలాది గ్రామీణులు ఈ సామూహిక శ్రమలో పాల్గొని తమకు అవసరమైన రోడ్లను నిర్మించుకుంటున్నారు. ఇది మొదట దక్షిణ సబ్ జోన్‌లో ప్రారంభమైనప్పటికీ మిగితా డివిజన్‌లకు కూడ క్రమంగా విస్తరిస్తున్నది.

జనతన సర్కార్ల ప్రతి పనిని దోపిడీ ప్రభుత్వాలు వివిధ రూపాలలో అడ్డుకుంటున్నాయి. జనతన సర్కార్లు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనుల ప్రాధాన్యతను గుర్తించి వాటినే స్వచ్ఛందంగా కొనసాగిస్తుండడంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం కూడ మన్‌రేగా పనులలో వ్యవసాయ పనులను చేర్చింది. అయితే దోపిడీ ప్రభుత్వాలకు చిత్తశుద్ధి వుండని ఫలితంగా ఆ పనులలో అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతోంది. మరోవైపు జనతన సర్కార్‌ల నాయకత్వంలో ప్రజలను ఎంతగానో చైతన్యవంతం చేస్తూ వారిలో సమష్టి భావనను పెంపొందిస్తున్న పనులంటేనే పోలీసులకు గిట్టదు కాబట్టి 2013-14 నుండి ప్రతి యేటా మరమ్మత్తు కేంపెయిన్ పనులను అడ్డుకోవడం, దొరికిన వారిని అరెస్టు చేయడం, ముఖ్యులను బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్య చేయడం నేటికీ కొనసాగుతోంది. యేటేటా పోలీసుల దాడులు పెరుగుతుండడంతో గ్రామీణ ప్రజలు వారి జనతన సర్కార్ల, విప్లవ ప్రజా సంఘాల నాయకత్వంలో పోలీసుల కళ్లు కప్పి కేంపెయిన్ పనులను నిష్ఠాపూర్వకంగా కొనసాగిస్తున్నారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్, ఆపరేషన్ సమాధాన్ కాలాలలో కూడ ఈ పనులు జరిగాయి. జరుగుతున్నాయి. కాకపోతే, ఎవరి భూమిలో, ఎంతమందితో ఎవరి నాయకత్వంలో పని జరుగుతుందనేది పోలీసులకు తెలువకుండా చాలా వరకు జాగ్రత్త పడక తప్పడం లేదు. దానితో, ప్రజలలో తమ వ్యవసాయ పనులకు సైతం పోలీసులు అడ్డురావడం ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ఈరోజు పోలీసులలో వున్నవారి కుటుంబాలకు సైతం సాగు భూములు దక్కాయంటే అది విప్లవోద్యమ ఫలితమేననే సోయైనా లేకుండా ప్రజల నిర్మాణాత్మక పనులను అడ్డుకోవడం తెలివిమాలిన చర్య అని పోలీసు నిర్బంధాన్ని ఖండిస్తున్నారు.

విప్లవోద్యమం కొన్ని ప్రాంతాలలో చాలా బలహీనపడి విప్లవ పార్టీ కార్యకర్తలు, గెరిల్లాలు రెగులర్‌గా పోలేకపోతున్న ప్రాంతాలలోని ప్రజలు పరిమితంగానైనా ఈ విప్లవ సాంప్రదాయాన్ని కొనసాగించడం వారిలో సమష్టితత్వానికి, విప్లవోద్యమం పట్ల నిబద్ధతకు గీటురాయిగా వుంది. ఇటీవలే దండకారణ్య జోన్ జనతన సర్కార్ సమన్వయ కమిటీ సమావేశమై గత పదేళ్ల మరమ్మత్తు పనులను సమీక్షించి క్రాంతి పత్రికకు అందించిన నివేదికపై ఆధారపడి దిగువ వివరాలు అందిస్తున్నాం.

1. గత పదేళ్ల కాలంలో (2011-2020) దండకారణ్య వ్యాపితంగా 32 వేల 157 కుటుంబాలకు మరమ్మతు పనుల సహాయం అందింది.

2. దండకారణ్య వ్యాపితంగా 25 వేల 816 ఎకరాల భూమిని మరమ్మతు పనులలో భాగంగా సమతలం చేసుకున్నారు.

3. సాగునీటి వ్యవస్థ రూపకల్పనలో భాగంగా నూతన చెరువులు, కుంటల నిర్మాణంతో పాటు పాతవాటి మరమ్మతులు, బావులు తవ్వడం మున్నగునవి కలుపుకొని 35 వేల 782 నిర్మాణాలు జరిగాయి.

4. ఈ కార్యక్రమాలలో 9 వేల 187 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

5. ఈ మరమ్మతు పనుల కేంపెయిన్ ఖర్చులు రూ. 16,23,85,939

పై గణాంకాల ద్వార మరమ్మతు వివరాలను సులువుగా అర్థం చేసుకోవచ్చు. అయితే, ప్రజలలో గణాంకాలకు పెద్దగా ప్రాధాన్యత లేనందున చాలా వరకు వివరాలు రికార్డు కాలేదు. పోతే, ఇక్కడ ఈ కేంపెయిన్ తీసుకురాగలగిన రాజకీయ, నిర్మాణాత్మక విప్లవకర మార్పులను అర్థం చేసుకోవడం ముఖ్యం.

1. గ్రామాలలో గతంలో తెగ పెద్దలకు రోజుల తరబడి ఉచితంగా లేద ఓపూట భోజనానికో పని చేసి పెట్టే సంప్రదాయ శ్రమ దోపిడి చాలా వరకు కనుమరుగైంది.

2. దోపిడీ ప్రభుత్వాలు విదిల్చే నిధులతో పని లేకుండా ప్రజలు

### గాంధీ జయంతి రోజు

# అహింసా పుజారిని ఇంక్విలాబ్ జిందాబాద్ రణ నినాదాలతో అలరించిన ఆదివాసీ ప్రజలు

మన దేశంలోని ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాలలో గత కొద్ది సంవత్సరాలుగా పెసాను అమలు చేయాలనీ సమరశీల ప్రజా పుద్యమాలు పెల్లుబుకుతున్నాయి. పెసా ప్రకారం ఆదివాసీ గ్రామాలలో గ్రామాలలో గ్రామసభలు ఏర్పడుతాయి. ఆ గ్రామసభలు స్వయంపాలనా సంస్థలుగా పని చేసే అధికారాలను పెసా కల్పించింది. పెసాలో అడవులపైన, లఘు అటవీ ఉత్పత్తులపైన ఆదివాసీలకే అధికారాలనీ స్పష్టంగా రాశారు. దానితో జల్, జంగల్, జమీన్‌పై అధికారం మాదేననే ఒక నూతన చైతన్యం 5వ షెడ్యూల్డ్ ప్రాంతాల ఆదివాసీ ప్రజలలో పెంపొందడానికి పెసా చట్టం ద్వార అవకాశాన్నిచ్చింది. పెసాను రూపొందించినపుడు పాలకులు గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం భావనకు ఆచరణ రూపం లభించిందనీ చెప్పారు. పెసా 1996 డిసెంబర్ 24 నాడు ఉనికిలోకి వచ్చింది.

మన దేశంలోని ఝార్ఖండ్ ఆదివాసుల చరిత్రలో డిసెంబర్ 24కు చాలా ప్రాధాన్యత వుంది. ఆ రోజు దాదాపు ఒక 123 ఏళ్ల క్రితం ఝార్ఖండ్‌లోని సంతాల్ తెగకు చెందిన ఆదివాసీ యువకుడు బిర్సా ముండా ఉల్‌గులాన్‌కై పిలుపిచ్చిన రోజు అది. ఆయన దాదాపు 6 వేల మంది స్త్రీ, పురుషులతో ఆదివాసీ సైన్యం గయా ముండా నాయకత్వంలో ఏర్పర్చుకొని అడవుల మీద అధికారం కోసం పోరాడిండు. ఆయన *"అబుఅ రాజ్ ఎటేజానా, మహారాణీ రాజ్ టుండు"* (ముండా రాజ్యం మొదలైంది, మహారాణి రాజ్యం ముగిసింది) అని ప్రకటించాడు. అంటే ఆయన చాలా స్పష్టంగా ముండా రాజ్య స్థాపనకై తుదివరకు పోరాడి పరాయిపాలనలో కటకటాల మధ్య కుట్రతో హతుడయ్యాడు. అంటే డిసెంబర్ 24 ఒక పోరాటదినంగా చరిత్రలో లిపిబద్ధమైంది. దాదాపు ఆ సమయంలోనే ఆయన సమకాలీనులు ఆదివాసీ పోరాటయోధులంతా అడవిపై అధికారం కోసం పోరాడినవారే! దండకారణ్యంలో 1910 ఫిబ్రవరి 10 భూంకాల్ దివన్ మాడియారాజ్ స్థాపనా దినంగా చరిత్రపుటలలో నమోదైంది. ఈ రకంగా దేశవ్యాపితంగా ఆదివాసీలు తమ స్వయంపాలన కోసం ప్రాణత్యాగం చేసిన వీర యోధులే!

కానీ, భారత ప్రభుత్వం తాను రూపొందించిన పెసాను ఇప్పటికీ 26 సంవత్సరాలు దాటుతున్నా చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు. మరోపక్క అడవులపై తమ యాజమాన్యానికి పెసా ద్వార ముప్పు కలుగుతోందనీ భావించిన కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు ఆ చట్టాన్ని నీరుగార్చడానికి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ సరికొత్త చట్టాలను, అటవీ నియమాలను రూపొందిస్తున్నవి. పెసా రూపొందిన తరువాత దశాబ్దకాలానికి నూతన అటవీ హక్కుల గుర్తింపు చట్టం - 2006 రూపొందింది. ఈ రెండు చట్టాలతో ఆదివాసుల ప్రయోజనాలు నెరవేరుతాయనీ ప్రభుత్వాలు ఊదరగొడితే, రాజ్యాంగ భక్తులు ఆ చట్టాలను ఆకాశానికి ఎత్తి ప్రజలను భ్రమలలో ముంచారు. కానీ, నిజానికి ఆ రెండు చట్టాలను దేశంలో నిజాయితీగా అమలు చేయడమే లేదు. వాటి అమలు కోసం ప్రజలు పోరాడుతుంటే వారిని దేశద్రోహులుగా ముద్రవేసి 124 (ఏ) ప్రకారం పోలీసులు అరెస్టు చేసి కటకటాలలోకి తోస్తున్నారు. అయినప్పటికీ ఆదివాసీలు పోరాడుతునే వున్నారు. తమ హక్కుల సాధనలో వారు అనేక త్యాగాలు చేస్తున్నారు. అడవుల కోసం పోరాడుతున్న వారి పోరాటాలలో యావత్ దేశ ప్రయోజనాలు ఇమిడి వున్నాయనేది మనం గుర్తుపెట్టుకోవాలి.

ఒకవైపు వారు పెసా అమలు కోసం పోరాడుతుంటే దానిని నిర్వీర్యం చేస్తూ కేంద్రప్రభుత్వం 1927లో పరాయి పాలకులు బ్రిటిష్‌వారు రూపొందించిన అటవీ సంరక్షణ చట్టాన్ని అధికార మార్పిడి తరువాత మన దేశ పాలకులు తొలిసారి 1980లో దానిని మరింత కట్టుదిట్టం చేశారు. అయితే, మన దేశంలో గాంధీ 1927

---

స్వచ్ఛందంగా తమ పనులు తాము సామూహిక శ్రమ ద్వారా పూర్తి చేసుకోవడమనే విప్లవ చైతన్యం వెల్లివిరిసింది.

3. ప్రజలలో సమష్టి భావన పెంపొంది సంఘటితీకరణ అవశ్యకతను గుర్తించారు. వర్గపంథా, ప్రజా పంథాను ఆచరణయుక్తంగా అర్థం చేసుకున్నారు.

4. శ్రమలో స్త్రీ - పురుషుల మధ్య వివక్షకు తావులేకుండా జెండర్ వివక్షతను దూరం చేయడానికి సమష్టి శ్రమ తోడ్పడింది.

5. ప్రజల స్వావలంబన విధానాలు ప్రజల ప్రజాస్వామిక చైతన్యంపై ఆధారపడి ఏవిధంగా ప్రగతికి బాటలు వేస్తాయో తెలుసుకోవడానికి ఈ పనులు ఒక నమూనాగా నిలిచాయి.

6. తమ వ్యవసాయపనులను కూడ అడ్డుకునే ప్రభుత్వాలు తమవి కావని ప్రత్యేకించి ప్రజలకు వివరించాల్సిన అవసరం లేకుండా పోలీసులు తమ చర్యల ద్వారా తామే బట్టబయలు అయ్యారు.

2011 నుండి ఇప్పటివరకు పుష్కర కాలంగా (12 యేళ్లు) భూమి మరమ్మతు పనులలో పాల్గొంటున్న విప్లవ ప్రజలకు క్రాంతి విప్లవ జేజేలు తెలుపుతోంది. ఈ గొప్ప ప్రజా కేంపెయిన్‌లో పాల్గొని పోలీసుల చిత్రహింసలతో, బూటకపు ఎన్‌కౌంటర్లతో అసువులు బాసిన వీరయోధులందరికి వినమ్రంగా తలవంచి విప్లవ జోహార్లు అర్పిస్తోంది. ☆

చట్టాన్ని ఉపసంహరించుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ 1930లో జంగల్ సత్యాగ్రహానికి పూనుకున్నాడన్న విషయాన్ని గుర్తు చేసుకుంటే, దానికన్నా నిరంకుశమైన 1980 చట్టాన్ని రూపొందించిన పాలకులు ప్రభువును మించిన ప్రభుభక్తిని చాటుకుంటూ తమ సామ్రాజ్యవాద సేవాతత్పరతను చాటుకున్నారు. ఆ చట్టాన్ని ఆధారం చేసుకొని ఆదివాసీ ప్రజల సంక్షేమం పేరుతో వర్తమాన ప్రభుత్వం 2022 జూన్ 28 నాడు కొన్ని నియమాలను రూపొందించింది. ఆ నియమాలను నిశితంగా పరిశీలిస్తే అవి ఈ దేశంలో ఆదివాసుల అభివృద్ధి కాదు కానీ, కార్పొరేట్ల అభివృద్ధికి సోపానాలనీ బోధపడుతుంది. ఈ నియమాలు అడవుల కార్పొరేటీకరణ చక్కని రహదారులను పరుస్తున్నవి. కాబట్టి దేశవ్యాపిత ఆదివాసులు, దేశభక్తులు, ప్రజాస్వామికవాదులు ఈ నియమాలను నిర్ద్వంద్వంగా వ్యతిరేకిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆదివాసీ ప్రజా వ్యతిరేక వైఖరి పైన పేర్కొన్న విధంగా వుండగా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రభుత్వాల వైఖరులు అందుకు ఎంతమాత్రం భిన్నంగా లేవు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం 2022 ఆగస్టు 8 నాడు తనదైన పెసాకు చట్టరూపం ఇచ్చింది. నిజానికి కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పెసాను అధ్యయనం చేసిన వారికి ఒక విషయం సుస్పష్టం అవుతుంది. అదేమంటే, రాష్ట్రాలలో 1996నాటికి వున్న ఆదివాసీ ప్రజల చట్టాలన్నిటినీ కేంద్ర పెసాకు అనుగుణంగా మార్చుకోవాలనీ ఆదేశించినది. కానీ, గడచిన మూడు దశాబ్దాలుగా మన దేశంలో అమలవుతున్న ఉదారవాద ఆర్థిక విధానాల మార్గదర్శకత్వంలో దేశంలోని వనరులను నిలువునా దోచుకోవడానికి, సరళ వ్యాపార నిర్వహణకు అడ్డంకిగా వున్న అనేక చట్టాలను ప్రభుత్వాలు నిరంకుశంగా మార్చివేస్తున్నవి. అందులో భాగంగానే రాష్ట్రాలు తమవైన శైలీలో పెసాలను ముందుకు తెస్తున్నాయి. కానీ, వీటిని దేశవ్యాప్త మూలవాసీ ప్రజలు గట్టిగా వ్యతిరేకిస్తున్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన చట్టాలను ఉపసంహరించుకోవాలనీ, ఆ చట్టాలు గాంధీ ప్రవచించిన గ్రామ స్వరాజ్ అవగాహనకు భిన్నంగా వున్నాయనీ పేర్కొంటూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ఆదివాసులు గాంధీ జయంతి రోజు రాయపుర్ తరలి వెళ్లారు. గాంధీ పేరు చెప్పి గాంధీకి నామం పెట్టడం, రాజ్యాంగం అంటూ రాజ్యాంగ దినాలు పాటించాలంటూ రాజ్యాంగానికి ఎసరు పెట్టడంలో ఆరితేరిన హిందుత్వ శక్తుల మోసాన్ని బయటపెట్టడానికి వారంతా రాయపుర్‌లో గాంధీ విగ్రహం ముందు గ్రామ స్వరాజ్య బండారాన్ని ఎండగట్టారు. అహింసా పూజారి గాంధీగారి కలలను నిజం చేయాలంటే ఇంక్విలాబ్ తప్ప మరే మార్గం లేదనీ వక్తలు సందేశాలు వినిపించారు. రాష్ట్రం నలుమూలల నుండి ఆదివాసులు రాయపుర్‌కు చేరుకోవడంతో అనేక ఎన్‌జీఓలకు చెందినవారు, ఓట్ బ్యాంక్ రాజకీయాలు చేసేవారు గద్దల్లా వాలారు. ఏకతా పరిషత్‌కు చెందినవారితో పాటు, పెసా అంబసీడర్ విజయ్ భయ్యా ఈ భారీ జన సమూహం ముందు ప్రత్యక్షమై వారి భావాలతో దానిని హైజాక్ చేయాలనీ చాలా ప్రయత్నాలు చేశారు. కానీ, గత 'అమృత' కాలమంతా ఇలాంటి సంస్కరణవాద శక్తుల ప్రయోగాలన్నీ చూసి చూసి విసిగి వేసారిపోయి వున్న ఆదివాసీ ప్రజలు తమ ముందస్తు పథకం ప్రకారం పాలకుల ప్రజా వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను క్షుణ్ణంగా ఎండగట్టారు. కార్పొరేటు వర్గాల ప్రయోజనాల కోసం కార్పెట్ సెక్యూరిటీని విస్తరిస్తూ పటిష్టం చేస్తూ అడవులను సైన్యకరణ చేస్తున్నారంటూ వక్తలు సోదహారణంగా పేర్కొన్నారు. తమ బాగు కోసం అంటూ రూపొందించిన పెసాను నిర్వీర్యం చేస్తున్నారనీ, అంతిమంగా దానిని రద్దు చేసే దిశలోనే పాలకుల కుట్రలున్నాయనీ, వాటిని భగ్నం చేయాలనీ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామనీ, హిందుత్వను వ్యతిరేకించకుండా అది సాధ్యం కాదనీ (సేవ్ డెమోక్రసీ, రిసిస్ట్ హిందుత్వ) నేడు మన దేశ భవితకు అదే ప్రధాన ప్రమాదంగా పరిణమించిందనీ సందేశాల సారాన్ని గ్రహించిన సమరశీల భావాలు కల ప్రజలు మరోవిడుత "ఇంక్విలాబ్ జిందాబాద్" అని నినదించారు. వారు బిర్సాముండా జయంతి రోజు రాష్ట్ర వ్యాపితంగా చెక్కాజాం (రోడ్ బ్లాక్) చేయాలనీ నిర్ణయం తీసుకొని విడిపోయారు.

**బిర్సాముండా పోరాట స్మృతిలో చెక్కాజాం చేసిన ఆదివాసులు:**

నవంబర్ 15, బిర్సా ముండా జయంతి. గత సంవత్సరం నుండి మోదీ ఆదివాసులను లోబర్చుకోవడానికి వశీకరణ మంత్రంలా ఆ రోజును గౌరవదినంగా పాటించాలనీ ప్రకటించాడు. 2015 నుండి మోదీ ప్రభుత్వం నవంబర్ 26ను రాజ్యాంగ దినంగా పాటిస్తున్నది. గాంధీ, అంబేడ్కర్‌లనైతే కలలోసైతం మోదీ పలవరిస్తాడు. అయితే, ఆయన ఆచరణంతా తానెత్తుకున్న పేర్లను అంతిమంగా నామరూపాలు లేకుండా చేసే బ్రాహ్మణీయ కుట్రలో భాగమే అని తెలుసుకోకుంటే మోసపోతామనే ఎరుకతోనే అతగాడి విధానాలతో వ్యవహరించాలి. ఇపుడు తమ చాణక్యనీతిలో భాగంగానే భగవాన్ బిర్సాముండా అనడం అందుకు ఒక పెద్ద ఉదాహరణ. బిర్సా ముండాను భగవంతుడిగా మార్చడం అంటేనే సర్వాంతర్యామి కానీ రూపం లేని వాడుగా చెప్పడమే వారి ఆంతర్యం!

ఆదివాసులను హత్య చేస్తూ, బిర్సా ముండా *ఉల్‌గులాన్* (తిరుగుబాటు) నినాదాన్నెత్తుకొని పోరాడుతున్న వారసులను జైలుపాలు చేస్తూ, పోరాట మహిళలను కక్షగట్టి అత్యాచారాలకు, హత్యలకు గురిచేస్తూ అడవులన్నీ ఖాకీలమయం చేస్తూ తుపాకుల నీడలలో ప్రజల బతుకులను బుగ్గిపాలు చేస్తూ వారి మనుగడకే పెను ముప్పును కొని తెస్తూ గౌరవదినం అని మొసలికన్నీరు కార్చే మోదీ విధానాలను ఎండగట్టి బిర్సా ముండా వారసులుగా పోరాడడమే శరణ్యమనీ నవంబర్ 15నాడు ఛత్తీస్‌గఢ్ వ్యాపితంగా ఆదివాసులు వేల సంఖ్యలో కదిలి చెక్కాజాంలు చేశారు. ఏ ప్రాంతాల వారు ఆ ప్రాంతంలోని రాష్ట్ర, జాతీయ రహదారులపై బైఠాయించారు. వారు తమ మూలవాసులకు 32 శాతం రిజర్వేషన్‌లు ఇవ్వాలనీ, వాటిని 20 శాతానికి తగ్గిస్తే సహించేది లేదనీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గాంధీ జయంతి రోజు ఛాతీ

విరుచుకుతిరిగి తెగ ఉపన్యాసాలు ఇచ్చిన ఏకతా పరిషత్ నేతలు కానీ, ఆదివాసీల పేరు చెప్పుకొని పబ్బం గడుపుకునే విజయ్ భయ్యా కానీ చెక్కాజాం కార్యక్రమాలలో కనుమరుగైనారు. ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ తమ డిమాండ్లను అంగీకరించని పక్షంలో తమ ఆందోళనను మరింత తీవ్రం చేస్తామనీ స్పష్టం చేసి విడిపోయారు.

**నిరవధిక ప్రజా ధర్నాల విస్తరణ:** దండకారణ్య విప్లవోద్యమ చరిత్రలో నూతన పరంపరకు ప్రాణం పోసిన రోజుగా మే 12 నమోదైంది. ఆ గౌరవం సిలింగేర్ ప్రజలది, ఆ ప్రజలకు అండగా నిలిచిన యావత్ విప్లవ ప్రజానీకానిది. 2021 మే 12 నుండి ఇప్పటివరకు అపూర్వ స్థాయిలో నిరవధిక ప్రజాధర్నా కొనసాగుతునే వుంది. ఈ యేణ్ణర్ధకాలంలో వారు అనేక అనుభవాలు సంపాదించారు. వారు పొరుగు ప్రాంతాల పోరాట ప్రజలకు మార్గదర్శకులు అవుతున్నారు. పెసాకు భిన్నంగా పోలీసులు తమ గ్రామంలో క్యాంపు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ సిలింగేర్ ప్రజలు చట్టబద్ధంగా గత 18 మాసాలుగా సర్కార్‌తో లఢాయి చేస్తున్నారు. ప్రజలు తమ సమస్యల సాధనకు పోరాడడమే సరైన మార్గమనే సందేశాన్ని వారు ఆదర్శం చేశారు. ఫలితంగా ప్రభుత్వ ప్రతి వైఫల్యాన్ని జనం పోరాటం ద్వారానే ఎదుర్కొంటున్నారు. అచ్చమైన శాంతి పద్ధతిలో, అహింస జోలికి వెళ్లకుండా వారు పోరాడుతున్నారు.

సిలింగేర్ ప్రజాధర్నాను అనుసరించి అనేక చోట్ల ప్రజలు తమ సమస్యలపై ధర్నాలు కొనసాగిస్తున్నారు. కాంకేర్ జిల్లాలోని వెచ్ఛఘాట్ ప్రజాధర్నా త్వరలో డిసెంబర్ 7నాడు వార్షిక వేడుకలు జరుపుకోబోతోంది. ఇపుడు మొత్తం దండకారణ్యంలో దాదాపు డజన్‌కు పైగా గ్రామాలలో ప్రజాధర్నాలు జరుగుతున్నవి. ఈ ధర్నాలో ఎక్కడికక్కడే ప్రజలు తమ ప్రాంతవాసులను సమీకరించుకోవడం, సంఘటితంగా ధర్నా కూచోవడం, తమ గ్రామాల నుండే తిండి దినుసులు తీసుకెళ్లడం, ధర్నా స్థలాలలో ప్రజల సౌకర్యార్థం వివిధ విభాగాల వారు (ప్రభుత్వ, జనతన సర్కార్) అక్కడికి చేరుకొని తమ సేవలందించడం ఒక సాధారణ పోరాట రూపంగా కొనసాగుతోంది. ప్రజలు ఎక్కడ ధర్నా ప్రారంభించిన ఘరానా మీడియా శక్తులు ఆ వార్తలకు ఏమాత్రం ప్రాముఖ్యత ఇవ్వడం లేదు కానీ, సోషల్ మీడియాలో, స్థానిక మీడియా మిత్రులు వెంటనే రెక్కలు కట్టుకొని అక్కడ వాలుతున్నారు. వారి ఉద్దేశ్యం ఏమైననప్పటికీ ప్రజా ధర్నాల గురించి ప్రచారం చేయడంలో వారు చెప్పుకోతగిన పాత్ర పోషిస్తున్నారు.

ప్రజా ధర్నాలు కొత్తగా మాడ్ కొండలను చేరాయి. అక్టోబర్ 15 నుండి మాడ్ నడిబొడ్డున గల ఇరక్‌బట్టిలో ప్రజా ధర్నా ప్రారంభమైంది. ఆ తరువాత 15 రోజులకు ప్రత్యేక ఛత్తీస్‌గఢ్ 22వ వార్షికోత్సవాల వేళ లోతట్టు ఆదివాసీ కుగ్రామం బెరహవేడలో ప్రజా ధర్నా ప్రారంభమైంది. ఆ వరుసనే కుస్నూర్‌మెట్టలో ప్రారంభమైంది. ఈ ప్రజాధర్నాలన్నీ ఆయా ప్రాంతాలలో నూతనంగా నెలకొల్పనున్న పోలీసు క్యాంపులకు వ్యతిరేకంగా చేపట్టినవే. ప్రజలు నిర్ద్వంద్వంగా తమ గ్రామాలలో పోలీసు క్యాంపులను వ్యతిరేకిస్తున్నారు. ఏ ఒక్క గ్రామసభ తమ గ్రామంలో పోలీసు క్యాంపు కావాలనీ కోరుకోవడం లేదు. ఊళ్లో పోలీసు క్యాంపు వుంటే ఎదురయ్యే కష్టాలు, వేదింపులు, అత్యాచారాలు, తుదకు హత్యలతో వారి జీవితాలు ఛిద్రమవుతున్నాయి. వారి సంస్కృతి పరాయికరణ చెందుతోంది. వారి అడవులు నాశనం అవుతున్నాయి. అడవులలోని అత్యంత విలువైన సంపదలు కార్పొరేట్ల పాలవుతున్నాయి. పర్యావరణం ధ్వంసం అవుతోంది. తమ ఆదివాసీ ప్రజల మధ్య చీలికలు ఉత్పన్నం అవుతున్నాయి. ఇన్ని అనర్థాలకు హేతువు కానున్న పోలీసు క్యాంపులు (సైన్యకరణ) మాకు అవసరం లేదనే సందేశాన్ని ప్రజాధర్నాలు వినిపిస్తున్నాయి. దండకారణ్య అడవులలో ప్రజాధర్నా ప్రారంభమైందంటే అక్కడ ప్రజా వ్యతిరేక ప్రభుత్వ చర్యలేవో మొదలవుతున్నాయనే ఒక సాధారణ అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈ ప్రజా చైతన్యం మరింత పెరిగి ప్రభుత్వ చర్యలను తెగించి అడ్డుకునే దిశలో పెంపొందాల్సిన ఆవశ్యకత పెరిగింది.

ఒకవైపు నిరవధిక ధర్నాలు కొనసాగుతుండగానే పోలీసులు వాటిని లెక్క చేయకుండా తమ క్యాంపుల విస్తరణ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఒకవైపు ధర్నా, మరో వైపు క్యాంపు నిర్మాణ పనులు కొనసాగడం ఎక్కువ రోజులు సాగవు. ప్రజల సహనానికి పాలకులు పరీక్ష పెట్టకూడదనే హెచ్చరికలు కూడ ధర్నా స్థలాలు చేస్తున్నాయి. ఆ ప్రజా ధర్నాలకు సలాం చేద్దాం. వాటి పోరాటాలను షేర్ చేసుకుందాం అంటూ కొత్త కొత్త ప్రాంతాల ప్రజలు ముందుకు వస్తున్నారు. ఈ పోరాట వరవడిని కాపాడుకుందాం. దానిని నీరుగార్చడానికి సకల ప్రయత్నాలు చేస్తున్న సంస్కరణవాదుల నుండి వాటిని కాపాడుకుందాం. వాటి పోరాట పటిమను పెంచుదాం. దేశ వ్యాపిత మూలవాసీ ప్రజా పోరాటాలతో, పీడిత ప్రజా వుద్యమాలతో మమేకమవుదాం. ★

## ధిన్కియాతో మేమున్నాం

గతంలో ఉత్తర కొరియాకు చెందిన పోస్కోను తన్ని తరిమిన ఒడిశా ప్రాంతానికి తిరిగి జిందల్‌ను నవీన్ ప్రభుత్వం ఎర్రతివాచీ పరచి స్వాగతిస్తున్నది. కానీ, ప్రజలు జిందల్-పోస్కో ప్రతిఘటన కమిటీ నాయకత్వంలో ఎప్పటిలాగే ఎదిరిస్తున్నారు. వారిపై ప్రభుత్వ భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. అరెస్టులు, జైలు, చిత్రహింసలు, అత్యాచారాలు పెరుగుతున్నాయి. ఆ పోరాటానికి రచయితలు, కళాకారులు, హక్కుల కార్యకర్తలు, విద్యావేత్తలు, సంస్థలు, ప్రజాహిత బుద్ధిజీవులు అండగా నిలిచి వారిపై కొనసాగుతున్న దాడులను ఉపసంహరించుకోవాలనీ, జిందల్‌కు భూమి కేటాయించకూడదనీ డిమాండ్ చేస్తున్నారు. ఆ పోరాటానికి మనమూ అండగా నిలబడుదాం. ధిన్కియాతో మేమున్నాం అంటూ గొంతెత్తి నినదిద్దాం.

**ఫిలిప్పీన్స్ సందేశం**

# 18వ పార్టీ ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా సీపీఐ (మావోయిస్టు)కు సంఘీభావ సందేశం

**సెప్టెంబర్ 26, 2022**

ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ (సీపీపీ) కేంద్రకమిటీ, నూతన ప్రజాసైన్యం భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) 18వ ఆవిర్భావ వార్షికోత్సవాల సందర్భంగా సౌహార్ద అభినందనలతో విప్లవ సంఘీభావ సందేశాన్ని అందచేస్తున్నది.

భారత నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం గత సంవత్సరకాలంలో మృతిచెందిన సీపీఐ (మావోయిస్టు) కేంద్రకమిటీ సభ్యులు, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం యోధులు సహ 124 మంది వీరులను, అమరులను సీపీపీ గౌరవిస్తున్నది. వారి మరణాలపై, అంతకన్నా ఎక్కువ ముఖ్యమైనది, సమస్త పీడిత వర్గాల, ప్రజల విముక్తి కోసం నిస్వార్థ త్యాగాన్ని ఒక నమూనాగా తీసుకుంటూ ప్రేరణను పొందుతుంది.

కామ్రేడ్ ఓరిస్, నూతన ప్రజా సైన్య పూర్వ అధికార ప్రతినిధి, అలాగే ప్రపంచ వ్యాపిత కమ్యూనిస్టు, విప్లవకారులకు సీపీఐ (మావోయిస్టు) అంతర్జాతీయ సంఘీభావ సూచకంగా శ్రద్ధాంజలి అర్పించడాన్ని సీపీపీ గొప్పగా శ్లాఘిస్తోంది.

ఫాసిస్టు, విప్లవ ప్రతిఘాతుక బ్రాహ్మణీయ హిందుత్వ నరేంద్రమోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యేకించి విప్లవశక్తులు, ప్రజలపై చేపడుతున్న చర్యల తీవ్ర వైఫల్యంతో సోకాల్డ్ "సమాధాన్"-ప్రహార్ వ్యూహాత్మక పథకం పేరుతో సర్వం విధ్వంసకర సైనిక దాడులకు పాల్పడడానికి వ్యతిరేకంగా సీపీఐ (మావోయిస్టు) ప్రతిఘటనకు నాయకత్వం వహించడాన్ని సీపీపీ సమర్థిస్తున్నది. ప్రజల ప్రజాస్వామిక విప్లవాన్ని అంతమొందించి భారతదేశ వనరులను, శ్రామికులను, ప్రజలను దోచుకోవడానికి సామ్రాజ్యవాదులకు దారులు పర్చడానికై కొనసాగిస్తున్న ఎడతెరిపిలేని ఫాసిస్టు దాడులను సీపీఐ (మావోయిస్టు) దృఢ సంకల్పంతో ప్రతిఘటించడం మాకు ప్రేరణనిస్తున్నది.

సీపీఐ (మావోయిస్టు) తన సభ్యత్వాన్ని విస్తరించుకోవడానికి, కాపాడుకోవడానికి, కేంద్రీకృత ప్రజాస్వామ్యాన్ని పైనుండి దాని శాఖల వరకు సుదృఢం చేయడానికి చేస్తున్న కృషి మాకు సంతోషాన్నిచ్చింది. ప్రపంచ వ్యాపితంగా వున్న ప్రతి కమ్యూనిస్టు మీరు మీ దీర్ఘకాల, స్వల్పకాల లక్ష్యాల సాధనకై మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని అధ్యయనం చేసి అన్వయించడాన్ని ప్రశంసిస్తారు. వాస్తవంగా, ఫాసిస్టు పాలకుల హింసాత్మక దాడులను జయించడంలో భారత శ్రామికులను, ప్రజలను సమైక్యపరిచిన సీపీఐ (మావోయిస్టు) ఐక్యతా శక్తి కీలకమైనది.

శత్రు దాడులను ధైర్యంగా తిప్పికొడుతున్న పీఎల్‌జీఏ దృఢ సంకల్పానికి సీపీపీ, ఎన్‌పీఏ సెల్యూట్ చేస్తున్నది. తాత్కాలిక సెట్‌బ్యాక్‌లో వున్నప్పటికీ సాయుధ పోరాట రంగంలో పీఎల్‌జీఏ సాధిస్తున్న విజయాలు మమ్మల్ని చాలా ఉత్తేజపరిచాయి. ఈ విజయాలు, భారత ప్రజలలో వారి పీడకులకు, దోపిడీదారులకు వ్యతిరేకంగా పెరుగుతున్న పట్టుదలను ఫిలిప్పీనో ప్రజలలో, విప్లవకారులలో విప్లవకర ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.

ప్రజావ్యతిరేక, శ్రామిక వ్యతిరేక, రైతు వ్యతిరేక మోదీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ (మావోయిస్టు) ఐక్య సంఘటనతో పాటు భారత ప్రజల విశాల ప్రజల పోరాటాలను నిర్మిస్తూ, విస్తరిస్తూ, బలోపేతం చేయడంలో సలుపుతున్న కృషి కూడ మాకు సంతోషంగా వుంది. విశాల ప్రజారాసులను క్రియాశీలం చేయడానికి, సంఘటితం చేస్తూ సమీకరించడానికి పార్టీ నాయకత్వం చేస్తున్న ప్రయత్నాలు భారత ప్రజలలోని విశాల ప్రజారాసులలో పెద్ద సంఖ్యలో విశాల ప్రజాస్వామిక ప్రతిఘటనను ఇటీవలి రైతు వెల్లువలా, విశాల కార్మిక సమ్మె ఉద్యమంలా తప్పకుండా పెంచుతుంది.

అంతర్జాతీయ పెట్టుబడిదారీ విధానం, దాని అధికోత్పత్తి అపరిష్కృత సంక్షోభం కొనసాగుతూ సమస్త ప్రజల ఆర్థిక జీవనంలో, దేశాల ఆర్థిక వ్యవస్థలలో విపరీతమైన ఆర్థిక సంక్షోభానికి కారణమవుతోంది. దాని లాభాలను మరింతగా పెంచుకోవడానికి చేస్తున్న నిష్ఫల ప్రయత్నాలలో భాగంగా సామ్రాజ్యవాదులు యుద్ధాలకు తలపడుతూ ఉత్పత్తి శక్తుల విస్తృత విధ్వంసానికి కారకులవుతున్నారు. స్థానిక ప్రతిఘాత శక్తులతో కుమ్మక్కవుతూ వారు అర్ధవలసలలో వనరులను, ప్రపంచ వ్యాపితంగా రైతుల, శ్రామికుల దోపిడీని తీవ్రతరం చేస్తున్నారు. యావత్ ప్రపంచం ఇపుడు మాంద్యం, సంక్షోభ ప్రమాదాన్ని ఎదుర్కొంటుండడం ద్వారా కోట్లాది ప్రజలు పెరుగుతున్న ద్రవ్యోల్బనంతో ముఖ్యంగా ఆహార, ఇంధన ధరల పెరుగుదల, నిరుద్యోగం, మొత్తంపై ఆర్థిక కార్యక్రమాలు మందగించి సతమతమవుతున్నారు.

సంక్షోభం ప్రపంచవ్యాపితంగా ప్రతిఘటనకు పరిస్థితులను సృష్టిస్తున్నది. యావత్ ప్రపంచం లో యాదృశ్చికంగా ప్రజలు అధిక వేతనాల కోసం, ధరల తగ్గుదల, సామాజిక భద్రతకై ఉద్యమిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల మధ్య విశాల ప్రజారాసుల విప్లవ ప్రతిఘటనను పెంచే దిశలో కార్మికవర్గం తన నాయకత్వ పాత్రను పోషించేలా అన్ని దేశాల కమ్యూనిస్టులు రెట్టింపు కృషి చేయాలి. ప్రజల దైనందిన పోరాటాలను తమ దీర్ఘకాల లక్ష్యాలైన

సామ్రాజ్యవాద అణచి వేతను అంతం చేసి ప్రజల జాతీయ స్వాతంత్ర్య ఆకాంక్షల సాధన, ప్రజాస్వామ్యం, సోషలిజంతో కమ్యూనిస్టులు అనుసంధానం చేయాలి.

సామ్రాజ్యవాదం, సమస్త ప్రతిఘాతకులకు వ్యతిరేకంగా విప్లవోద్యమాన్ని పురోగమింప చేయడంలో సీపీపీ, ఫిలిప్పీన్స్‌లోని సమస్త విప్లవ శక్తులు సీపీఐ (మావోయిస్టు)తో, దాని విప్లవ శక్తులతో నిలుస్తాయి. మనం సంయుక్తంగా అధికాధికంగా విజయాలను సొమ్ము చేసుకుంటూ పరస్పర విజయాల వేడుకలను పంచుకుందాం.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి.

ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ వర్ధిల్లాలి.

భారత, ఫిలిప్పీన్స్ విప్లవ గెరిల్లా యోధులు వర్ధిల్లాలి.

భారత, ఫిలిప్పీన్స్ శ్రామికులు, రైతులు వర్ధిల్లాలి.

మార్క్సిజం-లెనినిజం-మావోయిజం ఎత్తిపడదాం..

ప్రపంచ వ్యాపితంగా ప్రజాస్వామిక, సోషలిస్టు విప్లవాలను పురోగమింపచేద్దాం. ☆

---

**13వ పేజీ తరువాయి**

తర్వాత హిజాబ్‌ను కర్ణాటకలోని హిందుత్వ శక్తుల ప్రభుత్వం నిషేధించింది. "సెక్యూలర్ దేశం"లో హిజాబ్‌ను అనుమతించలేం. ఇస్లాం ప్రకారం ముస్లిం బాలికలు హిజాబ్ ధరించడం తప్పనిసరి కాదు అంటూ హైకోర్టు అలౌకికవాదనను సమర్థిస్తూ మార్చి 15న తీర్పు ఇచ్చింది. ప్రభుత్వ జీ.ఓ.ను సమర్థించింది. ఆ విధంగా కర్నాటక ప్రభుత్వం, న్యాయస్థానం రెండూ ముస్లిం బాలికల హిజాబ్ ధారణకు వ్యతిరేకంగా ఉండడంతో దానిపై సుప్రీంకోర్టుకు వెళ్ళారు.

సుప్రీంకోర్టు (ద్విసభ్య కమీషన్) భిన్న తీర్పులు ఇచ్చింది. జస్టిస్ హేమంత్ గుప్తా కర్నాటక హై కోర్టు తీర్పు-హిజాబ్‌పై నిషేధంను సమర్థిస్తే, జస్టిస్ సుధాంసు ధూలియా మాత్రం హై కోర్టు తీర్పును తప్పు పట్టారు. హిజాబ్ ధారణ విద్యార్థినుల ఎంపిక. అది వారికున్న హక్కు, హిజాబ్ ధరించాలా, లేద అనేది స్వేచ్ఛగా వారే నిర్ణయించుకుంటారు అన్నారు. భిన్న తీర్పుల నేపథ్యంలో కేసు విచారణకు విస్తృత రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయల్సి ఉంది.

ముస్లిం మత విశ్వాసాలతో ఇరాన్‌లో ఆంక్షలు విధించడం, హిందూ మత విశ్వాసాలతో ముస్లింల మత విశ్వాసాలను కించపరుస్తూ "సెక్యూలర్" మాటున ఇండియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టడం రెండూ తప్పే! ప్రపంచ మంతా ముస్లిం మహిళల ప్రజాస్వామిక వాంఛల పక్షం నిలిచింది.

ఇరాన్‌లో ముస్లిం మత చాంధసవాదులు హిజాబ్‌ను తప్పనిసరి చేసి మహిళల స్వేచ్ఛను అడ్డు కుంటున్నారు. భారత దేశంలో అదే తరహ హిందూ మత చాందసవాదులు హిజాబ్‌ను నిషేధించాలని మహిళల స్వేచ్ఛపై ఆంక్షలు విధిస్తున్నారు. మతం మత్తు మందులాంటిదనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించేలా లౌకిక ప్రజాస్వామికవాదులు కృషి చేయాలి. మతం పాలకవర్గాల ప్రయోజనాలను ఈడేరుస్తుందనేది ముందు అర్థం కావాలి. అపుడే వాటికి వ్యతిరేకంగా పోరాడుతూ మతాల ఆవశ్యకత వుండని సమాజం నెలకొని మనుషులు మత విశ్వాసాలకు దూరమవుతారు.

---

**51వ పేజీ తరువాయి**

నవంబర్ 7 నాటికి ఎస్.సీ. తీర్పు ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ.లకు రిజర్వేషన్లు అమలు చేయడం అర్థం లేనిదిగాను, ప్రభావ రహితంగాను మార్చి వేస్తుంది. సామాజికంగా వెనక బడిన సమూహాలకు నేడున్ను రిజర్వేషన్ విధానం ప్రస్తుత పరిస్థితులలో జనాభా కనుగుణంగా దరిదాపుగాగాని, ఆమోద యోగ్యంగా గాని సరిపోవడంలేదు. ఎస్.సీ.లలో 4.6 శాతం తక్కువగాను ఎస్.టీ.లలో 1.5 శాతం కన్నా తక్కువగాను ఓ.బీ.సీ.లలో 53 నుండి 54 శాతం గాను ప్రాతినిధ్యం ఉంది.

ఈ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్ విధానంతో ప్రభుత్వ ఉద్యోగాలలో, విద్యా సంస్థలలో ప్రభావం పడి వెనుకబడిన సమూహాలు మరింత కిందికి దిగజారతాయి. రిజర్వేషన్ విధానం అమలు చేయడంలో సారంలోనే ఎన్నో అవకతవకలున్నాయి. డాక్టర్ అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయం, సామాజిక సమానత్వం భావనకు ఈ తీర్పు పూర్తి వ్యతిరేకం.

ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలసీలన్నింటిని తెచ్చి దేశాన్ని స్మశానంగా మారుస్తున్నది. ఇప్పుడు ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన సెక్షన్ల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నది. ఆర్థికంగా ఉద్ధరించడానికి ఎన్నో పాలసీలు, కార్యక్రమాలు ఉన్నప్పటికి వాటిని ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేయడం లేదన్నది బహిరంగ వాస్తవమే.

రిజర్వేషన్ విధానాన్ని బ్రాహ్మణీకరించడాన్ని, ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ.లపై అమలవుతున్న సామాజిక వివక్షత నుండి రక్షణ కల్పించే అనుకూలాలతను విధ్వంసం చేయడాన్ని సీ.పీ.ఐ.(మావోయిస్టు) బలంగా వ్యతిరేకిస్తున్నది.

అన్ని అభ్యుదయ, ప్రజాస్వామిక సంస్థలు, ఆదివాసులు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, బీ.సీ. సంఘాలు, అంబేద్కర్ సంఘాలు ప్రజా ఉద్యమంగా కదిలి అంబేద్కర్ వ్యతిరేక, దళిత వ్యతిరేక, ఆదివాసీ వ్యతిరేక, బీ.సీ. వ్యతిరేక ఫాసిస్టు ప్రభుత్వం సామాజికంగా వెనుక బడిన సమూహాల రిజర్వేషన్లను నీరుగార్చే నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడాలని సీ.పీ.ఐ.(మావోయిస్టు), కేంద్ర కమిటీ పిలుపునిస్తున్నది.

**తేదీ: 14 నవంబర్, 2022**

**విప్లవాభివందనాలతో**
**అభయ్,**
**అధికార ప్రతినిధి,**
**సీ.పీ.ఐ. (మావోయిస్టు).**

# ఆ ఆరుగురూ నిర్దోషులే

మహారాష్ట్రలోని గడ్‌చిరోలీ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సూర్యకాంత్ ఎస్. షిండే 2017 మార్చ్ 5న వినిపించిన అన్యాయమైన తీర్పుతో గత ఐదేళ్లుగా నాగపుర్ జైలులో మగ్గుతున్న ఆరుగురు ఖైదీలు కామ్రేడ్స్ జీ. ఎన్. సాయిబాబా, ప్రశాంత్ రాహీ, హేం మిశ్రా, విజయ్ తిర్కీ, మహేశ్ తిర్కీ, పాండు నరోటీలు నిర్దోషులనీ నాగపుర్ బెంచ్ న్యాయమూర్తులు అనిల్ ఎల్. పన్సారే, రోహిత్ బీ. దేవ్‌లు తమ 101 పేజీల తీర్పులో అక్టోబర్ 14నాడు వినిపించారు. ఆరుగురిలో విజయ్ తిర్కీకి పదేళ్ల కారాగారవాస శిక్ష కాగా మిగితా వారందరికి యావజ్జీవ శిక్షలు విధించారు. ఆ




శిక్షలు విధిస్తున్న సందర్భంగా (అ)న్యాయమూర్తి సూర్యకాంత్ 'ఆరో నిందితుడు జీ.ఎన్. సాయిబాబాకు యావజ్జీవ శిక్ష కూడ తగినంత శిక్ష కాదనీ, కాని చట్టం యావజ్జీవ శిక్షే గరిష్ట శిక్ష అని తన చేతులు తానే కట్టేసిందనీ, 'విజ్ఞులైన' సెషన్స్ జడ్జీ తన తీర్పులో రాశాడు. 'విజ్ఞులైన సెషన్స్ జడ్జీ చేసిన ఈ అనవసరమైన వ్యాఖ్యలను మేం అంగీకరించడం లేదు. 827 పేజీల తీర్పు రచనలో న్యాయమూర్తి వస్తుగత నిష్పాక్షికత పాటించలేదని ఆరోపించే అనుద్దేశపూరిత పర్యవసానానికి ఈ వ్యాఖ్యలు ఆస్కారం ఇస్తున్నాయి' అని నాగపుర్ న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. అంతే కాదు, హైకోర్టు బెంచీ న్యాయమూర్తులు ఆ గడ్‌చిరోలీ న్యాయస్థానాన్ని అర్హతలున్న న్యాయస్థానంగానే గుర్తించడానికి వీల్లేదని కూడ అన్నారు.

నాగపుర్ హైకోర్టు బెంచీ న్యాయమూర్తులు తమ 101 పేజీల తీర్పులో అంతిమంగా చేసిన 7 నిర్ధారణలలో 5 ప్రధానమైనవని పేర్కొన్నారు. 1. మా పరిశీలన ప్రకారం యూఏపీఏ చట్టంలోని సెక్షన్ 45 (1) ప్రకారం తప్పనిసరి తీసుకొని వుండవలసిన అధికారిక అనుమతులు తీసుకోని కారణంగా సెషన్స్ కోర్టు విచారణ చెల్లదు. దానికి అర్థం లేదు. 2. ఈ అప్పీల్ విచారణ జరుగుతుండగానే రెండవ నిందితుడు పాండు నొరోటీ మరణవార్త మా దృష్టికి వచ్చింది. కాబట్టి ఆయన తరపున అప్పీల్ అవసరం లేదు. 3. ఈ తీర్పు అనుమతి కారణం మీదనే ఆధారపడేట్టయితే, ఇప్పుడు అనుమతి తీసుకోవడానికి అనుమతించాలని ప్రాసిక్యూషన్ కోరింది. ఆ అభ్యర్థనను మేం అంగీకరించడం లేదు. 4. ఐదో నిందితుడు విజయ్ తిర్కీ బెయిల్ మీద వున్నాడు. కావున ఆయన బెయిల్ బాండ్‌ను రద్దు చేస్తున్నాం. 5. ఒకటో నిందితుడు మహేష్ తిర్కీ, మూడో నిందితుడు హేమ్ మిశ్రా, నాలుగో నిందితుడు ప్రశాంత్ రాహీ, ఆరో నిందితుడు జీ. ఎన్. సాయిబాబాల మీద ఇతర కేసులు ఏమీ లేకపోతే తక్షణమే విడుదల చేయాలి.

పై తీర్పుపై దేశ విదేశాలలోని అనేక ప్రజాహిత, ప్రజాస్వామిక, సామ్రాజ్యవాద వ్యతిరేక, దేశభక్త మేధావుల నుండి వెల్లడైన ప్రతిక్రియలు పాఠకుల కోసం అందిస్తున్నాం.

*బీభత్సం, బీభత్సం, బీభత్సం! నాలుక గానీ, హృదయం గానీ*

*నిను అర్థం చేసుకోలేవు. నిన్ను పలకలేవు!.....*

*గందరగోళమే కళాఖండాన్ని తయారుచేసింది!*

*జీ.ఎన్. సాయిబాబాను డిశ్చార్జ్ చేస్తూ ముంబాయి హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు సస్పెండ్ చేసింది. అంటే, హైకోర్టు చట్టవ్యతిరేకం అని నిర్ధారించిన ఆయన నిర్బంధాన్ని కొనసాగించిందని వినగానే నాకు షేక్స్పియర్ రాసిన మాక్బెత్‌లోని ఆ వాక్యాలు గుర్తువచ్చాయి. ఆ ఆలోచన రావడానికి ఉన్న చాలా కారణాలలో ఒకటి డిశ్చార్జ్ ఉత్తర్వులను సుప్రీంకోర్టు తాత్కాలికంగా పక్కనపెట్టడం నాకు తెలిసినంతవరకు కనీ వినీ ఎరుగనిది. ఇప్పటివరకూ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన ఉత్తర్వు ఏదీ దాన్ని సమర్థించదు. కొత్త అసాధారణమే మామూలైపోవడం మొదలవుతుందా?* – సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి మదన్ బీ. లోకుర్.

*"ఏడేళ్లుగా కటకటాల వెనుక వుంటున్న సాయిబాబా మరియు ఇతరుల కేసులో అంతిమంగా ముంబాయి హైకోర్టు న్యాయమైన తీర్పును వినిపించింది. ఆగమేఘాల మీద ఆ తీర్పును తలకిందులు చేయడం భారతదేశంలోని న్యాయ విధానాన్ని ప్రతిబింబిస్తుంది......దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆయన విషయంలో ముంబాయి హైకోర్టు వినిపించిన తీర్పును పరిగణనలోకి తీసుకొని పరిశీలించి సమీక్షించాలనీ, సాయిబాబా సహ అందరినీ విడుదల చేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాం. తద్వార మన దేశ న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలపగలుగుతారు.*

# జతిన్‌దాస్ సంస్మరణ రోజు పాత్రికేయులు రూపేశ్ నిరహార దీక్ష

ఝార్ఖండ్‌కు చెందిన పాత్రికేయులు, రచయిత కామ్రేడ్ రూపేశ్‌ను పోలీసులు మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న తప్పుడు ఆరోపణలపై 17 జూలైనాడు అరెస్టు చేశారు. కామ్రేడ్ రూపేశ్ తానున్న సరయికేలా జిల్లాలోని ఖర్సావా జైలు జాతీయ విప్లవకారుడు కామ్రేడ్ జతీన్‌దాస్ సంస్మరణ రోజు సెప్టెంబర్ 13నాడు అనేక జైలు సమస్యలపై నిరహారదీక్ష పూని భారత రాష్ట్రపతికి లేఖ రాశాడు. ఆయన తన లేఖలో "ఇటీవలి సంవత్సరాల భారత చరిత్రను లిఖిస్తే చాలా విస్మయానికి గుర్తు చేస్తుందనీ, కొద్ది సంవత్సరాలుగా జైళ్లన్నీ సామాజిక కార్యకర్తలు, వకీళ్లు, ఉపాధ్యాయులు, ప్రజాహిత పాత్రికేయులు, గాయకులు, నిర్మాతలు సహ న్యాయాన్ని వాంచించే శక్తులు జైలు పాలవుతున్నారు".

"జైలులో మాన్యువల్ ప్రకారం భోజనం మాట దేవుడెరుగు, అధ్వాన్నంగా ఇస్తున్న అన్నం తింటూ ఖైదీలు మౌనంగా వుంటున్నారు. ఉదయం అల్పాహారంలో వారానికి మూడు రోజులు వరిపేలాలు-ఉల్లిపాయ, మూడురోజులు శనిగలు-ఉల్లిపాయ, ఒకరోజు అటుకులు-బెల్లం ఇస్తున్నారు. మధ్యాహ్నం ప్రతిరోజు అన్నం, పప్పు, కూరగాయలు, రాత్రి రొట్టే, పప్పు ఇస్తున్నారు. (వాటి రుచి, నాణ్యత అంటారా, అడుగకుంటేనే మంచిది). 15 రోజులకు ఒకసారి రెండు కోడి మాంసం ముక్కలు ఇస్తారు. మంచి భోజనం కావాలనుకుంటే దొడ్డి దారి వెతుక్కోవలసిందే. జైళ్లలో కెపాసిటీని మించి ఖైదీలను కుక్కుతున్నారు. ఇక ములాకత్‌ల విషయానికి వస్తే 15 రోజులకు ఒకసారి అదీ, అతి తక్కువ సమయం 10 నిముషాలే మాత్రమే అనుమతిస్తున్నారు. ఇక కలవడానికి వెళ్లిన చోట కనీసం అవతలివారు ముఖం కనపడదు, మాట వినపడదు లేదంటే మాట్లాడే విషయాలు రికార్డు చేస్తుంటారు. మన దేశంలోని జైళ్లను సంస్కార కేంద్రాలు అంటారు కానీ, నిజంగా అవి చిత్రహింసల గృహాలు.

మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలయ్యాయంటున్నారు. అమృత్ మహోత్సవ్‌లు జరుపుతున్నారు. కానీ జైళ్ల స్థితిగతులు మాత్రం దౌర్భాగ్యంగానే వున్నాయి. జైళ్లలో తగినంత మంది సిపాయిలు కూడ కరువే. వాళ్లు ప్రతిరోజు 10-11 గంటలు పని చేయాల్సివస్తున్నది. భారత

**తరువాయి 47వ పేజీలో**

---

- ప్రొ. హరగోపాల్, అధ్యక్షులు, సాయిబాబా రక్షణ మరియు విడుదల కమిటీ.

భారత రాజకీయ ఖైదీలకు సంబంధించిన వ్యక్తులు అనేక మంది ఏథెన్స్‌లోని బుక్‌స్టోర్-కేఫ్ 'ఎక్బాస్ టన్ టైకాన్' వద్ద సమావేశమయ్యారు. బ్రాహ్మణీయ పాలనలో భారత రాజకీయ పరిదృశ్యంపై కొనసాగుతున్న అణచివేత చర్యలను వక్తలు వివరించారు. ఆపరేషన్ గ్రీన్‌హంట్, 'ఉగ్రవాద వ్యతిరేక' చట్టం ఊపా, అంగ వికలుడైన సాయిబాబా అరెస్టు నేపథ్యం, అర్బన్ నక్సల్స్ పేరుతో కొనసాగుతున్న ప్రజాస్వామిక శక్తుల అణచివేత మున్నగు విషయాలను పంచుకున్నారు. భారత సమాజంలో వైరుధ్యాలు, ప్రజా ఉద్యమాలు, నక్సలైట్ ఉద్యమం మున్నగు విషయాలపై వక్తలు మాట్లాడారు.

పైన పేర్కొన్నలాంటి వేదికలు దృఢమైన అంతర్జాతీయ సంఘీభావాన్ని వ్యక్తం చేస్తాయి. విదేశాలలో జరిగే ముమ్మరమైన పోరాటాలు, రాయబార కార్యాలయాల వద్ద ప్రదర్శనలు భారత ప్రభుత్వంపై చాలా ముఖ్యమైన రాజకీయ వత్తిడిని కలగిస్తాయి. కాబట్టి మేం సోదర రాజకీయ సంస్థలను, శక్తులను మరింత బిగ్గరగా అప్రజాస్వామిక విచారణలకు వ్యతిరేకంగా నినదించాలనీ కోరుతున్నాం అని వారు సందేశాలిచ్చారు.

*"నిషేధిత రహస్య భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) నాయకత్వంతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఆంగ్లం బోధించే వీల్‌చైర్ ఉపాధ్యాయుడిని మహారాష్ట్ర పోలీసులు మే 2014లో అరెస్టు చేశారు. 2017లో ఆయనకు విధించిన శిక్షపై ఆయన అప్పీల్ చేయగా శుక్రవారం ముంబాయి హై కోర్టు తీర్పు వెలువరించింది. మిగితా ఐదుగురి అప్పీలును కూడ కోర్టు పరిగణనలోనికి తీసుకొని వారందరినీ నిర్దోషులుగా తీర్పునిచ్చింది. వాళ్లందరినీ తక్షణమే విడుదల చేయాలనీ కోర్టు ఆదేశించింది".* - మావోయిస్టు రోడ్

*'ఆయన నిర్దోషి. ఆయనపై మోపిన కేసులన్నీ కొట్టివేయబడుతాయనీ మాకు నమ్మకం వుంది'* - సాయిబాబా సహచరి ఏ. వసంతకుమారి.

*"అనారోగ్య కారణాల వల్ల సాయిబాబా పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, విడుదల చేయాలని, కనీసం బెయిల్ మీద విడుదల చేయాలని భారతదేశంలో మాత్రమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు, భారత ప్రభుత్వానికీ, మహారాష్ట్ర ప్రభుత్వానికీ విజ్ఞప్తులూ వెల్లువెత్తాయి. ఈ ఐదు సంవత్సరాలలో ప్రభుత్వాలు మౌనంగా వుండిపోయినా, చిట్టచివరికి ఇప్పుడు కింది న్యాయస్థానం చేసిన తప్పును, ఒక అబద్ధపు కేసులో ఇచ్చిన అన్యాయమైన తీర్పును ఒక ఉన్నత న్యాయస్థానం సరిదిద్దింది'* - వీక్షణం సంపాదకుడు వేణుగోపాల్

*"మావోయిస్టులతో సంబంధాలున్నాయన్న ఆరోపణలతో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఢిల్లీ విశ్వవిద్యాలయ మాజీ ప్రొఫెసర్*

**మిగతాది 15వ పేజీలో**

ఐసీఎస్‌పీడబ్ల్యుఐ నివేదిక

# సెప్టెంబర్ 13 నుండి 19 వరకు భారత దేశంలో రాజకీయ ఖైదీల విడుదలను కోరుతూ ప్రపంచ వ్యాపిత నిరసన వారం కార్యక్రమాలు

భారత రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని, గ్రామీణ ప్రజానీకంపై భారత ప్రభుత్వం డ్రోన్ దాడులు చేయడాన్ని నిలిపి వేయాలని కోరుతూ సెప్టెంబర్ 13 నుండి 19 వరకు చేపట్టిన ప్రపంచవ్యాపిత ఆక్షన్ వారం విజయవంతం అయ్యింది. అది సంఘీభావోద్యమానికి మరింత మెరుగైన పరిస్థితులను సృష్టించి భారత ప్రజాయుద్ధానికి మద్దతును పెంచగలిగింది. అది మోదీ ప్రభుత్వాన్ని, దాని ఫాసిస్టు హంతక నరసంహారక చర్యలను ఒక కుదుపు కుదిపింది.

అదే సమయంలో అది మూడో ప్రపంచ యుద్ధానికి పరుగులు పెడుతున్న సామ్రాజ్యవాదానికి, అన్ని సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు, ముఖ్యంగా అమెరికాకు వ్యతిరేకంగా ప్రపంచ కార్మిక వర్గం చేపట్టిన కార్యక్రమంగా కూడ కొనసాగింది.

భారత ప్రజాయుద్ధానికి మద్దతు తెలిపే అంతర్జాతీయ కమిటీ (ఐ.సీ.ఎస్.పీ.డబ్ల్యు.ఐ), భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)తో కలిసి, దాని సంబంధంలో ఇచ్చిన పిలుపు, కమిటీ నిర్మాణాలు ఉనికిలో వున్న పలు దేశాలను ప్రభావితం చేసి, కొత్తగా కొన్ని దేశాలలో కమిటీలు ఏర్పడడానికి దోహదపడడమే కాకుండా ఇతర సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు భారత దేశ కామ్రేడ్స్ పంపిన ఆహ్వానాన్ని అంగీకరించి క్యాంపెయిన్‌లో చేరడానికి ప్రోత్సహించి ఆక్షన్‌ను జయప్రదం చేసింది.

సంఘీభావ నిర్మాణ కమిటీలు వున్నచోట అనేక పార్టీలు, సంస్థలు, విప్లవకర, అంతర్జాతీయ శక్తులు, కార్మికవర్గ పోరాట సంస్థలు, సంఘాలు క్యాంపెయిన్ నిర్వహణలో చాలా దోహదపడ్డాయి.

ఈ ముఖ్యమైన వారంలో చేపట్టిన ఆక్షన్స్, కార్యక్రమాల గురించి సమాచారాన్ని సేకరించి పొందుపర్చడంలో వివిధ దేశాలలో నెలకొని వున్న భిన్న పరిస్థితులు, సమస్యల మూలంగా కొంత కష్టమైంది.

క్యాంపెయిన్‌కు సంబంధించిన సమాచారం, ఆయా దేశాలలో వున్న సంఘీభావ కమిటీలు, సీ.పీ.ఐ (మావోయిస్టు) అందచేసిన సమాచారం ఆక్షన్ వారంకు సంబంధించి 4 ఖండాలలోని దేశాలకు చేరింది.

***యూరప్:*** ఇటలీ, గెలీషియా, స్పెయిన్, జర్మనీ, ఆస్ట్రియా, ఫ్రాన్స్, హాలెండ్, గ్రేట్ బ్రిటన్, ఐర్లాండ్, ఫిన్‌లాండ్, డెన్‌మార్క్‌లలో కేంపెయిన్ సాగింది.

***ఆఫ్రికా:*** టునీషియా కేంద్రంగా ఇతర 7 దేశాలలో కార్యక్రమాలు సాగాయి.

టర్కీ కామ్రేడ్స్ రాజకీయ ఖైదీలకు సంబంధించి వివిధ సంఘాలతో, సంస్థలతో ఉత్తర కుర్దిస్థాన్/కొబానే వరకు క్యాంపెయిన్‌ను బాగానే నిర్వహించారు.

***లాటిన్ అమెరికా:*** బ్రెజిల్, కొలంబియా, ఉరుగ్వే వరకు ఇతర దేశాలు,,

***ఆసియా:*** పిలిప్పైన్స్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్‌లలో క్యాంపెయిన్ జరిగింది. రాజకీయ ఖైదీల విడుదల పోరాటానికి అలాగే భారత, నేపాల్‌లలోని ప్రజా యుద్ధాలకు ఏ రకంగా సంఘీభావాన్ని అందించాలనే విషయంలో ఎమ్.ఎల్.ఎమ్. పార్టీలు, సంస్థలు మధ్య డిబేట్ జరగడం గొప్ప విషయం.

ప్రపంచ వ్యాపిత ప్రజా యుద్ధాలకు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు సీ.పీ.ఐ. (మావోయిస్టు) ఒక నిర్ణాయక భాగంగా ఈ వారంలో చోటుచేసుకున్న కార్యక్రమాల ద్వారా భారత దేశంలో ప్రజా యుద్ధానికి ప్రపంచ వ్యాపితంగా మద్దతునివ్వాల్సిన ప్రాధాన్యత విషయంలో అవగాహన పెంపొందింది. అలాగే, నిజమైన అంతర్జాతీయతత్వంతో అంటే తమ సామ్రాజ్యవాద ప్రభుత్వాలకు, వ్యవస్థలకు, అదే విధంగా సామ్రాజ్యవాదంతో ముడిపడిన పీడిత దేశాల ప్రభుత్వాలకు, వ్యవస్థలకు వ్యతిరేకంగా చేసే పోరాటాలను భారత ప్రజా యుద్ధానికి అందచేసే మద్దతుతో అనుసంధానించడం అనేది విడదీయలేని సమైక్యతను కలిగి వున్నదనే అవగాహన కూడ పెంపొందింది.

సామ్రాజ్యవాదంచే అణచివేయబడుతున్న ఇతర అనేక దేశాలలో లాగే భారతదేశంలో ఫాసిస్టు పాలన పెరుగుతోంది. శ్రామిక వర్గానికి, ప్రజలకు వ్యతిరేకంగా యుద్ధం చేస్తూ, హత్యలు, విధ్వంసాన్ని సృష్టిస్తూ, జైళ్ళు నింపుతూ, శ్రామికులను దెబ్బతీస్తూ, విశాల ప్రజారాసులను, మేధావులను, కళాకారులను, ప్రజాస్వామిక స్వేచ్ఛను, మానవహక్కులను హరించివేస్తోంది.

భారత దేశంలోను, ప్రపంచవ్యాప్తంగానూ ప్రజల మీద జరుగుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా, అంతర్జాతీయంగా ఐక్యతను బలోపేతం చేస్తూ, సామ్రాజ్యవాద వ్యతిరేక వేదిక నిరాణానికి కృషి చేయడం, నిరంతరం దుఃఖానికి, యుద్ధానికి, అణచివేతకు అలాగే పీడత జాతుల, ప్రజల స్వయం నిర్ణయాధికారం మీద దాడిచేసే సామ్రాజ్యవాదం నుండి విముక్తి కోసం వ్యూహాత్మక యుద్ధం చేసే పోరాటాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకతను మరింత లోతుగా గుర్తించడానికి ఈ వారం తోడ్పడింది.

# విశ్వ కార్యకలాపాల నివేదిక-ఐ.సీ.ఎస్.పీ.డబ్ల్యు.ఐ.

# భారత రాజకీయ ఖైదీల విడుదలకై ప్రపంచ వ్యాపిత నిరసనలు

## ఇటలీ-రోమ్

భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుపై, దానితో సన్నిహిత సంబంధంలో భారత ప్రజాయుద్ధ సంఘీభావ అంతర్జాతీయ కమిటీ ప్రారంభించిన విశ్వ వ్యాప్త కార్యక్రమాల వారంలో ఇటలీలో సామ్రాజ్యవాద వ్యతిరేక, అంతర్జాతీయ శ్రామిక వర్గ మద్దతును కూడగట్టడంలో ఒక ముఖ్యమైన గుణాత్మక గెంతు సాధించింది. అన్ని కార్యకలాపాలకు రోమ్ కేంద్రమైంది.

భారత రాయబార కార్యాలయం ముందు ఉదయం ప్రదర్శన నిర్వహించాల్సింది. కానీ, సామ్రాజ్యవాద ఇటలీ ప్రభుత్వం, రోమ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ రోమన్ స్క్వేర్‌ను కానీ దగ్గరగా వున్న ఇతర కూడళ్లను కానీ ఎన్నికలున్నాయన్న నెపంతో ప్రదర్శనను నిషేధించి దౌత్య కార్యాలయానికి దూరంగా ఉన్న ఒక కూడలి వద్ద అనుమతించింది.

కమిటీకి చెందిన అన్ని విభాగాలు చట్టబద్ధ, చట్ట వ్యతిరేక పద్ధతులలో ఆంక్షలు విధించిన స్క్వేర్‌లోనే మొదట చొరవతో ప్రదర్శనను ప్రారంభించాయి. వివిధ ప్రజాసంఘాలు సమర్థించిన 'ప్రజలపై డ్రోన్ దాడులను నిలిపి వేయాలి, నరసంహారాన్ని, నిర్బంధాన్ని నిలిపివేయాలి. రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలి' అనే బ్యానర్‌ను ప్రదర్శించారు. మధ్యలో "బెల్లా సియావో" అనే సమర్థిత సంస్థ వినిపించిన ప్రకటన మారుమోగింది.

ఈలోపు జండాలు, గుర్తులూ ఏం లేకుండా కామ్రేడ్స్ అందరూ గుంపుగా దౌత్య కార్యాలయం వద్దకు ఆశ్చర్యపోయేలా దూసుకువెళ్ళారు. ఈ హఠాత్పరిణామాన్ని ఊహించని పోలీసులు తేరుకునేసరికి ప్రతినిధి బృందం దౌత్య కార్యాలయం ముందుకు వచ్చి నిలిచింది. పోలీసులు అడ్డుకున్నప్పటికీ, నిరసనకారులు ఆగలేదు, వాళ్లు బ్యానర్‌ను ఎత్తిపట్టి నినాదాలతో దౌత్య కార్యాలయం ముందుకు వెళ్లారు. దీనితో పోలీసులు వారిని

---

భారత ప్రజాయుద్ధానికి, సీ.పీ.ఐ. (మావోయిస్టు)కు, ఈ క్యాంపెయిన్‌కు, అంతర్జాతీయ కమిటీ (ఐ.సీ.ఎస్.పీ.డబ్ల్యు.ఐ) కి ఈ క్యాంపెయిన్‌లో సౌహార్ద సహాయతను అందించడంలో నిబద్ధతతో కూడిన శక్తిమంతమైన పాత్ర పోషించిన ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ (సీ.పీ.పీ.), దాని అనుబంధ ప్రజా సంఘాలకు సెల్యూట్ చేస్తున్నాం.

భారత, ప్రపంచ వ్యాపిత రాజకీయ ఖైదీల విడుదల క్యాంపెయిన్‌లలో ప్రజా యుద్ధాన్ని నిర్వహించే ఎమ్.ఎల్.ఎమ్. కమ్యూనిస్టు పార్టీల అంతర్జాతీయత్వ ఐక్యత దృఢమైన ప్రయోక్తగా నిర్దేశిత బిందువుగా పని చేసింది.

ఈ క్యాంపెయిన్‌లో, కొన్ని దేశాలలో భారత రాయబార కార్యాలయాల ముందుకు ప్రజలను కదిలించడం పెరిగింది ముఖ్యంగా ఈ సందర్భంగా ఇటలీలో నిషేధాలు విధించినప్పటికి ఈ కృషిని ఆపలేకపోయాయి. ఈ ఆక్షన్ వారం కార్యక్రమాలలో పాల్గొన్న సామ్రాజ్యవాద దేశాలలోనున్న వివిధ జాతులకు చెందిన భారత శ్రామికులలో మోదీ పాలనలో ముస్లింలు, కశ్మీరీలు, ఇతరులు ఏ విధంగా ప్రభావితులవుతున్నారో చెప్పగలగడం ఒక ముఖ్యమైన మార్పు.

భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సూచించిన విధంగా, ఈ క్యాంపెయిన్ ఇప్పుడు సామ్రాజ్యవాదానికి, యుద్ధానికి వ్యతిరేకంగా జరిగే శ్రామికవర్గ, విస్తృత ప్రజా పోరాటాలు, ప్రదర్శనలతో కలిసి తప్పనిసరిగా కొనసాగాలి, విస్తరించాలి.

"ప్రపంచ స్థాయిలో భారత దేశంతో సహా ఫిలిప్పైన్స్, టర్కీ, పెరూ, గెలీషియా, ఆఫ్ఘనిస్తాన్ మున్నగు అన్ని దేశాలలో రాజకీయ ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మిలిటెంట్ ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. రాజకీయ, సామాజిక ఉద్యమాల్లో అరెస్టై, జైళ్ళల్లో ఉన్న వారందరినీ రాజకీయ ఖైదీలుగా గుర్తించాలి. ఖైదీల మీద ప్రత్యేకంగా మహిళా ఖైదీల మీద అత్యాచారాలను, హత్యలను నిలిపివేయాలి. జైళ్లలో వారి హక్కులకు రక్షణ కల్పించాలి. ఈ డైరెక్షన్‌లో అంతర్జాతీయ కమిటీ కృషి ఉండాలని - సీ.పీ.ఐ. మావోయిస్టు భావిస్తున్నట్టుగా- భారత దేశంలోనూ ఈ విధంగానే ఉండాలనీ తద్వారా ఈ ఉద్యమం క్రమంగా అంతకంతకు అభివృద్ధి చెందుతుందనీ బలంగా నమ్ముతున్నాం".

జులై 1న జరిగిన అంతర్జాతీయ కమిటీ సమవేశంలో అది ప్రతి దేశంలో కమిటీలను ఏర్పాటు చేయాలనీ విజ్ఞప్తి చేసింది. ఈ రోజు అంతర్జాతీయ ఫోరమ్ కోసం కృషి సల్పాలనీ కోరుతోంది. సమర్థనను, సంఘీభావాన్ని ప్రకటించే సమస్త శక్తులు రాబోయే సంవత్సరంలో దీనిని సాధారణ ప్రజలు, విశాల ప్రజారాసులు అర్థం చేసుకుంటారనే విశ్వాసంతో వేదిక నిర్మాణానికి సమైక్యం అవుతారని ఆశిద్దాం.

★

అడ్డుకోవడం ఆపి త్వరగా కార్యక్రమాన్ని ముగించాలని ఒత్తిడి చేశారు.

దౌత్య కార్యాలయం ముందుకు చేరిన ప్రదర్శకులు బ్యానర్‌ను ముందే అనుకున్నట్టు తమ వెనుక రోడ్డుపై వెళ్లేవారందరికి అగుపడే విధంగా తిప్పి పట్టుకుని తమకు కేటాయించిన కూడలి వద్దకు వెళ్ళారు. పోలీసులు మరోసారి వచ్చి ప్రదర్శన అనుకున్నదానికి భిన్నంగా సాగుతున్నదనీ, ప్రజలకు అంతగా కనపడకూడదనీ షరతులు విధించారు. కానీ, ప్రదర్శకులలో అధిక సంఖ్యలో ఉన్న మహిళా కామ్రేడ్స్ పోలీసుల చర్యను గట్టిగా ప్రతిఘటించారు. ప్రదర్శనలోని రెండవ భాగం చాలా సేపు కొనసాగింది. ఐ.సీ.ఎస్.పీ.డబ్ల్యు.ఐ. విడుదల చేసిన ప్రకటన, సీ.పీ.ఐ. (మావోయిస్టు) పిలుపుతో పాటు భారత రాజకీయ ఖైదీలపై విప్లవ శ్రామిక మహిళోద్యమం వెలువరించిన ప్రచురణలను విస్తృతంగా పంచారు.

రాజకీయ ఖైదీల విడుదల మరియు భారత ప్రజలపై జరుగుతున్న డ్రోన్ దాడులు, నరసంహారాలనువ్యతిరేకిస్తున్న బ్యానర్లతో పాటు భారత ప్రజా యుద్ధాన్ని సమర్థిస్తూ ఒక పెద్ద బ్యానరును వేలాడదీశారు. భాగస్వామ్య విభాగాల ప్రతినిధులంతా వేదికను అలంకరించడం, ఉపన్యసించడం దారిన వెళ్లేవారిని బాగా ఆకర్షించింది. వారు ఆగి విషయం తెలుసుకొని వెళ్లేవారు. వారు '*స్త్రై కోబాస్*'( విప్లవ శ్రామిక మహిళా వుద్యమం) కార్యకర్తలు చెప్పింది బాగా విన్నారు.

అంతర్జాతీయ నెట్‌వర్క్‌లో భాగమై ప్రస్తుతం అనేక దేశాలలో పని చేస్తున్న 'ఇంటర్నేషనల్ రెడ్‌రెస్క్యూ' ఇది ప్రధానంగా ఇటలీలోని *రెడ్‌బ్రిగేడ్స్* రాజకీయ ఖైదీల రక్షణ కోసం పనిచేస్తున్న సంస్థ కూడ ప్రదర్శనలో పాల్గొంది. వీళ్లు, టర్కీ, ఉత్తర కుర్దిస్తాన్‌లకు చెందిన రాజకీయ ఖైదీల కోసం పని చేస్తున్న ఒక పెద్ద ప్రతినిధి బృందాన్ని, ఒక మాజీ మిలిటెంట్ రాజకీయ ఖైదీని వేదిక ముందుకు తెచ్చి పరిచయం చేయడంతో పాటుగా ఖైదీల వివరాల పట్టికను తీసుకుని వచ్చారు. వీళ్ల కార్యక్రమాలు చాలా సేపు నడిచాయి.

ఉత్తర ఇటలీలోని పరిశ్రమలలో, ఇతర స్థలాలలో పని చేసే వందలాది భారత కార్మికుల తరపున 6గురు కామ్రేడ్స్ తమను దౌత్య కార్యాలయం ముందు కానీ, కూడలి వద్ద కానీ గుర్తుపట్టడంతో మోదీ ప్రభుత్వానికి చెందిన భారత విదేశాంగ శాఖ నుండి భారత దౌత్య కార్యాలయానికి, యూరప్ ప్రభుత్వాలకు ప్రత్యేకించి ఇటలీ ప్రభుత్వానికి వచ్చే వత్తిళ్లతో, తమకు ఎదురయ్యే తొలగింపు బెదిరింపులకు వెరవకుండా ప్రతినిధులుగా వచ్చి ప్రదర్శనలో పాల్గొనడం దానికి ఎంతో వన్నె తెచ్చింది. తరువాత సుదీర్ఘ, ఉత్సాహభరితమైన సమావేశం ముగిసింది.

ఆ రోజు జరిగిన క్యాంపెయిన్‌లో భాగంగా జాతీయ, అంతర్జాతీయ ప్రెస్‌కు సాయిబాబా, వరవరరావులతో పాటు, భారత కామ్రేడ్స్ అందచేసిన దేశంలో పని చేస్తున్న వివిధ సంస్థలకు చెందిన ఖైదీల జాబితాను, అందులో పేర్కొన్న వారి విడుదల విషయం, వారికి అందుతున్న న్యాయ సహాయం, కటకటాల వెనుక వారు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యల గురించి ప్రకటన విడుదల చేశారు.

భారత సంతతికి చెందిన కొంత మంది పౌరులు సహ కూడలి గుండా వెలుతున్న వారు, వారిలో ఒక పెద్ద బాలికల గుంపు, ఈ కేంపెయిన్ పట్ల ఎంతో ఆసక్తి వున్నవారు సంఘీభావ సంస్థతో ముఖ్యంగా విప్లవ శ్రామిక మహిళా వుద్యమంతో కొత్తగా సంబంధాలు ఏర్పరచుకొన్నారు. ప్రదర్శన సమయంలో 'రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి', 'ప్రజాయుద్ధం వర్ధిల్లాలి', 'శ్రామిక వర్గ అంతర్జాతీయత వర్ధిల్లాలి', ప్రజాయుద్ధాల పురోగమనమే సామ్రాజ్యవాద యుద్ధానికి అడ్డుకట్ట వేయగలుగుతుంది' అనే నినాదాలు మారుమోగాయి.

రోమ్‌లో కమిటీ లేకుండా, ఎలాంటి సంఘీభావ నిర్మాణాలు లేకుండా మొదటిసారి ఈ క్యాంపెయిన్ జరుగడం విశేషం.

ఇంతటితో కార్యక్రమాలు ముగియలేదు.

రాజధాని రోమ్‌లోని ఒక కర్మాగారాన్ని (ఫ్యాక్టరీని) స్వాధీన పరచుకుని వందలాది మంది ప్రవాసులు, రోమ్ ప్రజలు కలిసి దానిని ఇండ్ల కోసం ఉద్యమిస్తున్న 'మెట్రోపాలిటన్ బ్లాక్' నాయకత్వంలో సాంస్కృతిక కళా ప్రదర్శన వేదికగా మార్చారు. కమ్యూనిస్టు శ్రామికులు అతి ముఖ్యమైన పెట్టుబడిదారి వ్యతిరేక శ్రామిక వర్గ సమావేశాన్ని నిర్వహించారు. అందులో కార్మిక సంఘాల నాయకత్వానికి చెందినవారు, వివిధ పోరాట సంస్థల వారు, నిర్బంధ వ్యతిరేక కమిటీతో పాటు ఇటలీలోని అనేక నగరాల ఉద్యమ సంస్థలకు చెందినవారు, ఇటలీలోని ప్రధాన విశ్వ విద్యాలయలలోని మార్క్సిస్టు మేధావులు, సామ్రాజ్యవాద యుద్ధానికి వ్యతిరేకంగా, శ్రామికుల సామాజిక పోరాటాలలో వున్న వలస శ్రామికులకు చెందిన 70 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో భారతీయ రాజకీయ ఖైదీలపట్ల, ప్రజాయుద్ధం పట్ల స్పష్టమైన సంఘీభావం వ్యక్తమైంది. ఆరోజు పంచిన సాహిత్యంతో హాజరైన వాదందరికి కావలసిన సమాచారం దొరికింది. ప్రదర్శనలో పాల్గొన్న కొద్ది మంది భారతీయులు ముఖ్యంగా బెర్గామోలోని భారత కార్మిక ప్రతినిధులు సమావేశంలో వేదికపై పాలుపంచుకున్నారు.

ఇటీవలి కాలంలో యూరప్‌లో, సామ్రాజ్యవాద దేశాలలో ప్రత్యేకించి ఇటలీలో మావోయిస్టు కమ్యూనిస్టు పార్టీ (పీ.సీ.ఎమ్.) నాయకత్వంలో నిర్వహించబడిన సుదీర్ఘ కేంపెయిన్ ముగిసింది. మొత్తంపైన బలమైన, స్పష్టమైన అన్నింటికన్నా మించి భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా ఒక నూతన ప్రజా వుద్యమం ఆ రోజంతా జరిగిన కార్యకలాపాలతో మొదలైంది.

22 సెప్టెంబర్, 2022.

★

# సమస్త రాజకీయ ఖైదీల విడుదలకై పోరాడండి

## ఆఫ్ఘనిస్తాన్

(ఆఫ్ఘనిస్తాన్ లోని భారత ప్రజాయుద్ధ సంఘీభావ కమిటీ సెప్టెంబర్ 13-19 మధ్య భారత రాజకీయ ఖైదీల విడుదలకై కేంపెయిన్ చేపట్టాలనీ ప్రకటించింది. ఆ ప్రకటన సారాంశాన్ని క్రాంతి పాఠకుల కోసం సంక్షిప్తంగా అందిస్తున్నాం)

ఆగస్టు 25, 2022నాడు ఫాసిస్టు మోదీ ప్రభుత్వ జైలులో 33 సంవత్సరాల పాండు నొరోటీ హత్యను ఆఫ్ఘనిస్తాన్ కమ్యూనిస్టు మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.

గత సంవత్సరం ఆదివాసీ హక్కుల కార్యకర్త కామ్రేడ్ ఫాదర్ స్టాన్ స్వామి ఫాసిస్టు మోదీ పాలనలోని జైలులో అనారోగ్యంతో చనిపోయాడు.

మావోయిస్టు రాజకీయ ఖైదీల, భారత విప్లవ ప్రజాస్వామిక శక్తుల అపరాధం ఏమంటే వారు ఈ భూమండలంపై కోట్లాది దీన ప్రజల దోపిడీ, అణచివేత, తిరస్కారం, రక్తాన్ని పీల్చుకుతాగే విధ్వంసకర, ప్రతిఘాతుక వ్యవస్థకు వ్యతిరేకంగా తమ ప్రాణాలను ధారపోస్తూ అలుపెరుగని పోరాటాలను కొనసాగిస్తున్నారు. వర్గాలకు, జెండర్‌కు, దేశ, సామ్రాజ్యవాద అణచివేతకు వ్యతిరేకంగా వారు తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. వారు రోజూ 6 వేల మంది పిల్లల మరణానికి ప్రత్యక్ష కారణమైన వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ తమ ప్రాణాలు ధారపోస్తున్నారు. పిల్లలు ఆకలితో, పేదరికంతో, అతి సాధారణ జబ్బులతో చనిపోతున్నారు. బహుళ జాతుల కార్పొరేషన్‌ల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కోట్లాది ప్రజలను తమ ఆవాసాల నుండి ఖాళీ చేయిస్తూ వారి జీవికను నాశనం చేస్తూ విస్థాపితులను చేస్తున్నది.

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామిక దేశమని దబాయించే ఆ దేశం నిజంగా విషతుల్యమైన పరాన్నజీవులు భారత దళారీల, భూస్వాముల ఆధిపత్యం కోసం హింసా, అణచివేతలను కొనసాగించే రాజకీయ యంత్రం తప్ప మరేం కాదు. సమస్త నేరాలకు బాధ్యత పడకుండా ఆ ప్రతిఘాతుక ప్రభుత్వాన్ని మనం వదలకూడదు. భారత-ఆఫ్ఘనిస్తాన్ ప్రజాయుద్ధ సంఘీభావ కమిటీ సమస్త విప్లవ శక్తులకు, సంస్థలకు, రాజకీయ కార్యకర్తలకు, సామాజిక న్యాయాన్ని ఆశించేవారికి, విప్లవ ప్రజలకు భారత ప్రతిఘాతుక ప్రభుత్వ నేరాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు చేపట్టాలనీ; భారత ఫాసిస్టు ప్రభుత్వంచే జైలుపాలైన సమస్త మావోయిస్టు రాజకీయ ఖైదీలు మరియు భారత విప్లవ ప్రజాస్వామిక శక్తుల రక్షణకై, వారికి ఆరోగ్య వసతులు కల్పించాలనీ, వారిని విడుదల చేయాలనీ భారత ప్రభుత్వంపై వత్తిడి పెంచే పోరాటాల ద్వార డిమాండ్ చేయాలి. సంఘీభావ వుద్యమానికి ఎలాంటి విఘాతం కలుగనీయకూడదు.

భారత ఫాసిస్టు ప్రభుత్వ జైళ్లలోని రాజకీయ ఖైదీల విడుదలకై అంతర్జాతీయంగా ఇచ్చిన పిలుపులో వేం భాగం పంచుకుంటున్నాం. రాజకీయ ఖైదీల విడుదల, డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా జరిగే కేంపెయిన్‌ను మేం పూర్తిగా సమర్థిస్తున్నాం.

**భారత విప్లవ ప్రజాయుద్ధం వర్ధిల్లాలి.**

**భారత విప్లవ ప్రజలు వర్ధిల్లాలి.**

**జైలు పాలైన సాహసిక కామ్రేడ్స్ వర్ధిల్లాలి.**

**భారత ప్రతిఘాతుక ప్రభుత్వం నశించాలి. మోదీ ఫాసిస్టు ప్రభుత్వం నశించాలి.**

సెప్టెంబర్ 10, 2022

☆

---

### జైళ్లలో ఏ ఒక్క రాజకీయ ఖైదీ వుండకూడదు

### భారత రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

## ఫిలిప్పీన్స్

శ్రామిక వర్గం, రైతాంగం, సమస్త భారత పీడిత తాడిత ప్రజల పక్షాన నిలిచిన ఆదివాసీ కామ్రేడ్ పాండు నొరోటీ అకాల మృత్యువుపై ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ (సీపీపీ) భారత ప్రజలకు, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నది. మేం మూరెవేడలోని ఆయన కుటుంబానికి, మిత్రులకు, మహారాష్ట్రలోని పేద ఆదివాసీ సమూహానికి సహనుభూతిని తెలియజేస్తున్నాం. జైల్లో ఆయన హక్కులకు భంగం కలిగించిన మోదీ ప్రభుత్వాన్నే మేం ఈ చర్యకు బాధ్యులుగా భావిస్తున్నాం. ఫాసిస్టు మోదీ హయాంలో ఈ హత్య మొదటిది కాదు. యేడాది క్రితం 82 యేళ్ల ఆదివాసీ హక్కుల కార్యకర్త ఫాదర్ స్టాన్ స్వామి జైల్లో అనారోగ్యంతో కన్ను మూశాడు. ప్రభుత్వ తప్పుడు ఆరోపణలపై భారత జైళ్ల పాలవుతున్న కార్యకర్తలు,

# "భారత రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి"

## వియన్నా

భారత ప్రజాయుద్ధానికి, కమ్యూనిస్టు ఖైదీలకు సంఘీభావంగా భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ ఆక్షన్ వారాన్ని పాటించాలనీ ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని ఈ రోజు వియన్నాలో ఆస్ట్రియా మావోయిస్టు పార్టీ కార్యకర్తలు భారత రాజకీయ ఖైదీల విడుదలను డిమాండ్ చేస్తూ వియన్నాలో కార్యక్రమాలను చేపట్టారు.

సీపీఐ (మావోయిస్టు) నాయకత్వంలోని ప్రజాయుద్ధాన్ని సమర్థించడం, ఫాసిస్టు భారత ప్రభుత్వం ఖైదీల పట్ల ముఖ్యంగా మావోయిస్టు ఖైదీల పట్ల అనుసరిస్తున్న అణచివేతకు వ్యతిరేకంగా సంఘీభావాన్ని వ్యక్తం చేయడం, గెరిల్లా జోన్‌లలో నేరుగా ప్రజలనే లక్ష్యంగా చేసుకొని డ్రోన్ దాడులకు పాల్పడడానికి వ్యతిరేకంగా నిలబడడం, జైళ్లలో వున్న వారి విషయంలో బూర్జువా చట్టాన్ని సైతం ఉల్లంఘిస్తున్నారు. భారతదేశ జైళ్లలో మగ్గుతున్న మావోయిస్టు సహా సమస్త రాజకీయ ఖైదీలు వారు ముసలివారైనప్పటికీ, అనారోగ్య పీడితులైనప్పటికీ ఎలాంటి మినహాయింపు లేకుండా జైలులో నిర్బంధించడానికి వ్యతిరేకంగా వారి విడుదలను కోరుతూ సెప్టెంబర్ 13 నుండి 19 వరకు జరుపతలపెట్టిన సంఘీభావ వారంలో భాగంగా ఈ రోజు వియన్నాలో ప్రదర్శన జరుగుతోంది.

★

## విదేశీ పాత్రికేయులు:

రాజకీయ ఖైదీ ప్రొ. జీ.ఎన్. సాయిబాబా గురించి నేను చాలా విన్నాను. ఆయన విడుదల కానున్నాడనీ తెలిసింది. కానీ సుప్రీంకోర్టు ఆయన్ని జైలులోనే వుంచాలనీ క్రూరంగా నిర్ణయించింది. మనం రాజకీయ ఖైదీల విడుదల కోసం కేంపెయిన్ చేపట్టాల్సిన అవసరం ఎంతో వుంది.

*అల్ఫ్ బ్రెనన్*

---

# భారత జైళ్లలో మానవ హక్కుల హననం

## భారత ప్రభుత్వ విద్వేష భావంతో కశ్మీర్ నాయకుడు అల్తాఫ్ అహ్మద్ షాహ హత్య

మూత్ర పిండాలకు సంబంధించిన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న కశ్మీర్ నాయకుడు అల్తాఫ్ అహ్మద్ షాహ్‌ను మెరుగైన వైద్యం కోసం ఆర్ఎంఎల్ నుండి ఏఐఎంఎస్‌కు మార్చాలనీ సుప్రీంకోర్టు ఆదేశించినప్పటికీ ప్రభుత్వం కావాలనే జాప్యం చేసి ఆయనకు వైద్యం అందకుండా చేసి అక్టోబర్ 10 నాడు హత మార్చింది. ఆయన కుటుంబం మానవీయ సంవేదనతో అత్యవసర చికిత్సను అందింపచేయాలనీ ప్రధాన మంత్రిని, ఇతర అత్యున్నత అధికారులను కలసినప్పటికీ ఫలితం లేకపోయింది. రాజకీయ ఖైదీల విషయంలో చట్టం సైతం చట్టబండలవుతోందనీ, వారిని ప్రభుత్వాలు అంతమొందిస్తున్నాయనీ షాహ హత్య మరోమారు వెల్లడి చేసింది. షాహ హత్యను "పాకిస్తాన్ ఇండియా శాంతి మరియు ప్రజాస్వామ్య ప్రజావేదిక" తీవ్రంగా ఖండిస్తూ, అది కశ్మీర్ శాంతి ప్రక్రియకు తీరని విఘాతాన్ని కలగిస్తుందనీ తెలిపింది. భారతీయ సమాజం, అంతర్జాతీయ సంస్థలు ఈ చట్టాతీతమైన హత్యను ఖండించాలనీ కోరింది. స్టాన్ సామి తరువాత అల్తాఫ్ షాహ్ హత్య భారత జైళ్లలో మానవ హక్కుల హననాన్ని, ఖైదీల పట్ల ద్వేష భావనను చాటుతోందనీ సంస్థ విమర్శించింది. దేశంలోని సమస్త రాజకీయ ఖైదీలను ముఖ్యంగా అనేక వ్యాధులతో బాధపడుతున్నవారిని తక్షణమే విడుదల చేయాలనీ డిమాండ్ చేసింది. రాజకీయ ఖైదీలను హత్య చేయడమనే బర్బరత్వాన్ని ఒక సాధారణ నడవడికగా మారనివ్వకూడదనీ, భారత రాజ్యాంగాన్ని, చట్టపాలనను అంతమొందించనీయ కూడదనీ అది కోరింది. 9 ఏప్రిల్ నాడు ముంబాయిలోని హాస్పైస్ సెంటర్‌లో కామ్రేడ్ నర్మద, నాగపూర్ జైలులో ఆగస్టు 25 నాడు పాండు నరోటీలకు జైలు అధికారులు, పోలీసులు, న్యాయ వ్యవస్థ అంతా కుమ్మక్కై తగిన చికిత్స అందించకుండా హత్య చేసిన విషయం విదితమే.

★

---

ప్రగతిశీలురు, వకీళ్లు ఇంకా ఇలాంటి మరణాల పాలు కావచ్చు. ఫాసిస్టు హిందుత్వ ప్రభుత్వ జైళ్ల నుండి సమస్త రాజకీయ ఖైదీల విడుదలకై ఇచ్చిన పిలుపులో మేం చేరుతున్నాం. దానిని మేం సమర్థిస్తున్నాం.

మార్కో ఎల్. వల్‌బునా, సమాచార అధికారి,
ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ.
2 సెప్టెంబర్, 2022

★

# జైలు గోడలు బద్దలుగొట్టి
# ఉద్యమ పొత్తిళ్లలోకి వచ్చి చేరిన యువతకు లాల్‌సలాం

గత రెండేళ్ల కాలంలో దండకారణ్యంలోని దక్షిణ బస్తర్, పశ్చిం బస్తర్, దర్భా డివిజన్‌లలోని పలు గ్రామాలకు చెందిన విప్లవ ప్రజాసంఘాల, ప్రజా మిలీషియా కార్యకర్తలు తమ అక్రమ అరెస్టులను ఖండిస్తూ తమను బందీఖానాలో బందీలుగా చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ జైలు గోడలు బద్దలుకొట్టి బయటపడినారు. వారు దంతెవాడ జైలు నుండి అడవిలోని ఉద్యమ పొత్తిళ్లలోకి చేరడానికి అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. పదుల కొద్ది పోలీసు క్యాంపులతో పటిష్టమవుతున్న కార్పెట్ సెక్యూరిటీని, వేలాది పోలీసు బలగాలను, ఏరియా డామినేషన్ ఆపరేషన్‌లను, పోలీసుల నిరంతర గస్తీని, ఇన్ఫార్మర్లను, స్పాటర్లను, ఆకాశం నుండి పరిశీలించే డ్రోన్ నిఘా నేత్రాలను చిత్తు చేసి స్వేచ్ఛగా తమ గమ్యం చేరుకున్నారు. దారిలో ఆకలి దప్పుల బాధ, పదుల కొద్ది మైళ్ల దూరాన్ని ప్రమాదాల బారీన పడకుండా నడవడం, తెలియని దారులు, పరిచయం లేని మనుషులు అయినప్పటికీ వారు దృఢ సంకల్పంతో మనసుంటే మార్గముంటుందన్న చందంగా గమ్యాన్ని చేరారు. కామ్రేడ్స్ మడ్కం సన్నూ, హేమ్లా రాజు, కోవాసీ గంగాల్, సోడి కోసాల్, మాడ్వి ఇడ్మా, మడ్కం పంకజ్, పూనెం సోనార్‌లకు విప్లవాభివందనాలు. వారు ఆరోగ్యరీత్యా ముందు కుదుటపడి తిరిగి త్వరలోనే యథావిధిగా తమ పోరాట సంస్థలలో చేరి తమ విధులు నిర్వర్తిస్తారనీ ఆశిద్దాం. ★

# పాలస్తీనా ఖైదీల సంఘీభావ పోరాటానికి జేజేలు

ఇజ్రాయిల్ ఆక్రమణలోని వెస్ట్ బ్యాంక్ రమల్లా సమీపంలో గల ఆఫర్ జైలులోని 30 మంది ఖైదీలు తమ అక్రమ నిర్బంధానికి, ఎలాంటి విచారణ లేకుండా మగ్గడానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 25 నుండి నిరహారదీక్ష జరుపుతున్నారు. వారంతా పాలస్తీనా విముక్తి ప్రజా సంస్థ (పాపులర్ ఫ్రంట్ ఫర్ ద లిబరేషన్ ఆఫ్ పాలస్తీనా – పీఎల్ఎఫ్‌పీ)కు చెందిన వారే. ఇజ్రాయిల్‌లో ఎలాంటి విచారణ లేకుండానే అధికారికంగా ఎవరినైనా 6 మాసాలు జైలులో పెట్టవచ్చు. ఆ సమయాన్ని ఎంతైనా పొడగించవచ్చు. ఇజ్రాయిల్ జైళ్లలో ఇప్పటికే ఎలాంటి విచారణకు నోచుకోని 780 మంది సహా 4,650 మంది పాలస్తీనా బందీలున్నారు. ఆఫర్ జైలులోని వారి డిమాండ్‌కు మద్దతుగా 900 మంది అక్టోబర్ 6, గురువారం నాడు ఫాసిస్టు ఆక్రమిత ఇజ్రాయిల్ విధానాలకు వ్యతిరేకంగా నిరహారదీక్ష జరిపారు. పాలస్తీనా ప్రజల విముక్తి పోరాటం వర్ధిల్లాలని వారంతా నినదించారు. ★

# 17మంది టర్కీ గెరిల్లాల హత్యలను ఖండించండి

**ఫాసిస్టు టర్కీ ప్రభుత్వం మేడియా డిఫెన్స్ ఏరియాలో రసాయినిక, విషపూరిత వాయువుల ద్వార దాడులు చేసి 17 మంది గెరిల్లాలను హత్య చేసింది. దీనికి వ్యతిరేకంగా స్విట్జర్లాండు లోని అనేక నగరాలలో విప్లవ, ప్రజాస్వామిక, దేశభక్త ఉద్యమాల కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు జరిపారు. బెరిటాన్ మహిళా కౌన్సిల్, సీడీకే ఇచ్చిన పిలుపుపై అనేక చోట్ల ప్రదర్శనలు జరిగాయి. అమరుల స్మృతిలో ఒక నిముషం మౌనం పాటించి కుర్ద్, జర్మన్ భాషలలో ఈ ఫాసిస్టు చర్యను ఖండిస్తూ జ్యూరిచ్ రైల్వే స్టేషన్‌లో ప్రకటనను విడుదల చేశారు. యూరోప్ దేశాల సమర్థనతో, నాటో అండతో టర్కీ జరుపుతున్న అన్ని రకాల చర్యలను, నరసంహారాన్ని కుర్ద్ గెరిల్లాలు వీరోచితంగా తిప్పికొడుతారనీ ప్రకటించింది. ఈ చర్యను సీపీఐ (మావోయిస్టు) సైతం ఖండిస్తున్నది.** ★

---

**41వ పేజీ తరువాయి.**

లేబర్ చట్టం ప్రకారం 8 గంటల పని దినం ఇక్కడ నడువదు. వాళ్లకు వారాంతపు సెలవులూ దొరకవు. కుష్టు, ఎయిడ్స్ రోగులను ఆస్పత్రిలో కాకుండా సెల్‌లలో బంధిస్తున్నారు. ఇది వారి హక్కుల ఉల్లంఘన కాదంటారా! జైలు నుండి కుటుంబాలకు ఫోన్ చేయాలంటే నిముషానికి 2.50 చెల్లించుకోవాలి". ఆయన చాలా వివరంగానే ఖైదీల అతి ప్రాథమిక అవసరాలపైనే ద్రౌపది ముర్ముకు లేఖ రాశాడు. కామ్రేడ్ రూపేశ్ గతంలో దాదాపు 2 ఏళ్లు కటకటాల వెనుక మగ్గినపుడు ఖైదికానే కా అయినా అనే పుస్తకాన్ని ఖైదీల సమస్యలపై రాసి ప్రపంచానికి అందించాడు. కామ్రేడ్ రూపేశ్‌పై మోపిన తప్పుడు ఆరోపణలను తక్షణం ఉపసంహరించుకొని ఆయనను విడుదల చేయాలనీ అనేక సెక్షన్ల ప్రజలు ముఖ్యంగా పాత్రికేయులు, ప్రజాస్వామికవాదులు డిమాండ్ చేస్తున్నారు.

(ఇలికా ప్రియ్ రిపోర్టు ఆధారంగా) ★

# విప్లవ ప్రతిఘాతుక వ్యూహాత్మక 'సమాధాన్-ప్రహార్'లో భాగంగా నేడు ఏఓబిలో కొనసాగుతున్న శతృదాడి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నేతృత్వంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)ని నిర్మూలించి, పోరాడే ప్రజలకు నాయకత్వం లేకుండా చేసే లక్ష్యంతో వ్యూహాత్మక 'సమాధాన్' ఆపరేషన్ బహుముఖ దాడిని 2017 ఫిబ్రవరి నుండి ప్రారంభించి కొనసాగిస్తున్నాయి. 2020 అక్టోబర్ నుండి 10 ఎత్తుగడలతో కూడిన నిర్ణయాత్మక దాడి పథకాన్ని రూపొందించి, అప్పటినుండి ఈ దాడి నిర్దిష్టంగా ఆయా రాష్ట్రాలలోని ఉద్యమ బలాబలాలమీద ఆధారపడి అమలు చేస్తున్నాయి. ఉద్యమం బలహీనంగా ఉన్న ప్రాంతాలలో వీలైనంత తొందరగా పార్టీనీ, పీఎల్‌జీఏ బలగాలను నిర్మూలించచూస్తున్నాయి. గతంతో పోల్చితే అనేక రెట్ల తీవ్రతతో ఈ దాడిని కొనసాగిస్తున్నాయి. కేంద్ర నాయకత్వంలో ఆంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సమన్వయంతో అర్ధసైనిక, కమాండో బలగాలను కలిపి యూనిఫైడ్ కమాండ్‌ని ఏర్పరిచి ఈ దాడిని కొనసాగిస్తున్నాయి. నిర్దిష్టంగా ఏఓబీ ప్రాంతంలో ఈ దాడి కింది పద్ధతులను అనుసరిస్తూ కొనసాగుతున్నది.

1. మన సమాచారం అందగానే విశాల ప్రాంతంలో పెద్దఎత్తున పోలీసు బలగాలను మోహరించి చుట్టుముట్టి దాడులు చేయడం

2. ప్రజా పనిని అడ్డుకోవడంలో భాగంగా నిరంతరం కూంబింగ్‌లు కొనసాగిస్తూ, గెరిల్లాలను మానసిక ఒత్తిడికి గురిచేసి, అలసిపోయేలా చేయడం, వీలైతే దాడి చేయడం

3. కార్పెట్ సెక్యూరిటీని నిరంతరం విస్తరింపజేయడం, ఉద్యమ ప్రాంతాలను కుదించడం, పార్టీ కమిటీల, జోన్‌ల మధ్య సమన్వయాన్ని దెబ్బతీయడం

మన వ్యూహాత్మక ప్రాంతాలలోకి పోలీసు బలగాలు వేగంగా చొచ్చుకొని వచ్చి దూకుడుగా దాడులు చేయడానికి అతితక్కువ సమయంలో రోడ్లు, బ్రిడ్జీలను సాయుధ బలగాల రక్షణలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నాడు. ప్రత్యేకంగా ఉద్యమ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పార్టీ సమాచార సేకరణ కోసం సెల్‌టవర్స్‌ను నిర్మిస్తున్నాడు. 4జీ ఇంటర్నెట్ కనెక్షన్ నెలకొల్పుతున్నాడు. ఇన్‌ఫార్మర్లకు సెల్‌ఫోన్‌లను పంపిణీ చేస్తున్నాడు. డ్రోన్లద్వారా పార్టీ సంచరించే ప్రాంతాలలో సర్వేలు నిర్వహిస్తున్నాడు. వీటన్నింటికన్నా ముఖ్యంగా 'హూమెన్ ఇంటలిజెన్స్'పై ఆధారపడుతున్నాడు. ప్రజానిర్మాణాలలోకి చొరబడి రాజకీయంగా బలహీనపడినవారిని నయాన, బయాన లంగదీసుకొని శతృవుకు నమ్మిన బంట్లుగా, కోవర్టులుగా తయారు చేసుకుంటున్నాడు. గ్రామాలలోని నిరుద్యోగ యువతనూ, లంపెన్ సెక్షన్‌నూ, ప్రజావ్యతిరేకులనూ, వర్గశతృవులనూ, లొంగిపోయిన మాజీలను ఉపయోగించుకుంటూ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేస్తున్నాడు. పార్టీ తెప్పించుకునే ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌లో జీపీఎస్ ట్రాకర్స్‌ను అమర్చి వాని ఆధారంగా దాడులకు పాల్పడుతున్నాడు. అరెస్టుయిన వాళ్ళలో కూడా ఎక్కువ మందిని కోర్టుకు హాజరుపర్చకుండా, వారిని రాజకీయంగా బలహీనపరిచి లొంగదీసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాడు. అలా లొంగిపోయినవారి ద్వారా ఎప్పటికప్పుడు పార్టీ సమాచారాన్ని సేకరించుకొని దాడులకు పథకాలు రూపొందిస్తున్నాడు.

సాయుధంగా శతృవు విప్లవోద్యమాన్ని అణచివేసే చర్యలతోపాటు, పార్టీపై చేస్తున్న దుష్ప్రచార దాడి కూడా ప్రముఖపాత్ర వహిస్తున్నది. పార్టీ ప్రజలకిచ్చే ప్రతి కార్యక్రమానికి వ్యతిరేకంగా స్టేట్‌మెంట్స్ ఇస్తున్నాడు, పోస్టర్స్ వేయిస్తున్నాడు. పార్టీకి వ్యతిరేకంగా ప్రజా వ్యతిరేకులను కూడగట్టుకొని ఊరేగింపులు చేయిస్తున్నాడు.ఈ మానసిక యుద్ధంలో భాగంగా విప్లవోద్యమం బలహీనపడిందనీ, సంఖ్యలు తగ్గిపోయాయనీ, అనలు మావోయిస్టులకు ప్రజల మద్దతే లేదని అసత్య ప్రచారానికి పూనుకుంటున్నాడు. పోలీసు సంస్కరణలలో భాగంగా జనసంపర్క్ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాడు. ఉద్యమ ప్రభావిత గ్రామాలలో ముఖ్యంగా యువతను ఆకట్టుకోవడానికి క్రీడా సామాగ్రి పేరుతో వాలీబాల్ కిట్లు, క్రికెట్ కిట్లు పంపిణీని ముమ్మరంగా కొనసాగిస్తున్నాడు. ఆరోగ్యం పేరిట మెడికల్ క్యాంపులను నిర్వహించడంతోపాటు, మందుల పంపిణీ చేస్తున్నాడు. అంతేకాక మైత్రీ సదస్సులు, గ్రామ సందర్శన కార్యక్రమాలు, రైతులకు ఉచిత విత్తనాల పంపిణీ, మహిళలకు 'ఉచిత నర్సింగ్ శిక్షణ' ...ఇలా అనేక రకాల పేర్లతో ప్రజలను మభ్యపెడుతున్నాడు.

ఒడిశా రాష్ట్రంలో కార్పెట్ సెక్యూరిటీని విస్తరింపజేయడంలో భాగంగా కటాఫ్ ప్రాంతంలో నూతనంగా గొనబెద, జంత్రి

గ్రామాలలో పోలీసు క్యాంపులు నెలకొల్పాడు. ఏరియాలలో పార్టీ, దళాల కదలికలు లేకపోయినప్పటికీ, ప్రజా నిర్మాణాలపై, ప్రజలపై ఒత్తిడి పెంచడానికి నిరంతరం కూంబింగ్ ఆపరేషన్స్‌ను కొనసాగిస్తున్నాడు. 1+2 టీంలను దెబ్బతీయడానికి ఇన్‌ఫార్మర్లు, కోవర్టుల సాయంతో దాడులకు దిగుతున్నాడు. గ్రామాలలోని పార్టీ, ప్రజాసంఘాల, మిలీషియా నాయకులను అరెస్టు చేసి, ప్రజలకు నాయకత్వం లేకుండా చేసి, ప్రజల్ని లొంగదీసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. ఇందులో భాగంగా పార్టీ నిర్మాణాలలో పనిచేస్తూ, రాజకీయంగా బలహీనపడిన సంఘకార్యకర్తలను కొద్దిమందిని ద్రోహులుగా తయారు చేసుకొని వారు ఇచ్చిన సమాచారం ద్వారా గాలికొండ ఏరియా కమిటీ సభ్యురాలు కామ్రేడ్ రామె, దళ సభ్యురాలు కామ్రేడ్ సంగీత, పూర్తికాల కార్యకర్త దేవెలను సప్పర్ల సమీపంలోని దారిలో ఆంబుష్ పెట్టి నిరాయుధంగా ఉన్న ఈ ముగ్గురిని అరెస్టు చేసి, వారాల తరబడి చిత్రహింసలకు గురిచేసి, తప్పుడు కేసులు బనాయించి జైళ్ళో పెట్టారు.

పై సంఘటన జరిగిన కొద్ది రోజులకే పెదబయలాకోరుకొండ ఏరియాలో ఇన్‌ఫార్మర్ ఇచ్చిన సమాచారంతో ఏరియా కమిటీ సభ్యుడు కామ్రేడ్ సుందర్‌రావును అరెస్ట్ చేసి, నెలరోజులకుపైగా కస్టడీలో ఉంచుకొని, చిత్రహింసలకు గురిచేసి, పదుల సంఖ్యలో కేసులు పెట్టి జైళ్ళో పెట్టారు.

2022 ఏప్రిల్ 9న పెదబయలు ప్రాంతంలోని ఆంధ్రా-ఒడిశా సరిహద్దు నిమ్మతోం గ్రామంలో రాత్రి విశ్రాంతి తీసుకుంటుండగా ఒక ప్రజాద్రోహి ఇచ్చిన సమాచారంతో సీనియర్ ఏరియా కమిటీ సభ్యుడు నాగేశ్వర్‌రావును గ్రామాన్ని చుట్టుముట్టి పట్టుకొని జైలుకు పంపారు.

విశాఖ జిల్లా, పెదబయలు ఏరియా, ఇంజెరి పంచాయితీ, కోంద్రు గ్రామాన్ని చుట్టుముట్టి గతంలో పోలీసులు అనేకసార్లు సంఘనాయకులను పట్టుకోవడానికి ప్రయత్నం చేసారు. అయినప్పటికీ సంఘనాయకులు తప్పించుకున్నారు. పకడ్బందీగా మరోసారి ప్లాన్ చేసుకొని..... రాత్రికిరాత్రే గ్రామాన్ని చుట్టుముట్టి తెల్లవారురఝామున కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పులలో గాయపడ్డ సంఘకార్యకర్త సన్యాసిరావును పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్ళారు.

దీర్ఘకాలంగా శత్రువు ముఖ్య టార్గెట్‌గా ఉన్న కోంద్రు గ్రామానికి చెందిన అశోక్‌ను శత్రుఏజెంట్ల ద్వారా మోసగించి ఒక పథకం ప్రకారం పక్కా సమాచారంతో 2022 జూన్‌లో అరెస్టు చేసి, 120కి పైగా వివిధ కేసులు పెట్టి జైలుకు పంపారు. ఆ తర్వాత కోంద్రు గ్రామంతోపాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలను సైతం బెదిరించి, భయభ్రాంతులకు గురి చేసి, ప్రజానిర్మాణాలలో పని చేస్తున్న సుమారు 60 మందికి పైగా కార్యకర్తలను సరెండర్ చేయించుకున్నాడు. ఈ అరెస్టు, సరెండర్ల సందర్భంగా పార్టీకి సంబంధించిన లక్షలాది రూపాయలనూ, పేలుడు పదార్థాలను కూడా శత్రువు స్వాధీనం చేసుకున్నాడు.

ఎమ్‌కేబీ డివిజన్, జోడాంబ పంచాయితీ, జాంపుర్ల గ్రామానికి చెందిన సంఘ నాయకుడు మిశ్రోను అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టి మల్కనగిరి జైళ్ళో పెట్టారు.

ఒండ్రపల్లి పంచాయితీ, ఒరపొదూర్ గ్రామానికి చెందిన సంఘ నాయకుడు కామ్రేడ్ బగొను అరెస్టు చేసి, చిత్రహింసలకు గురిచేసి, అనేక తప్పుడు కేసులు బనాయించి జైళ్ళో పెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తల ఇళ్ళపైనా ఎన్ఐఏ దాడులు చేసి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి, సోదాలు నిర్వహిస్తూ, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు, సాహిత్యం స్వాధీనం చేసుకుంది. కొందరిపై కుట్రకేసులు మోపి, అక్రమంగా జైళ్ళలో నిర్బంధించి, వారికి బెయిళ్ళు కూడా నిరాకరించి, వారిని శారీరకంగా, మానసికంగా కృంగదీయాలని చూస్తున్నారు.

ఆంధ్రఒడిశా సరిహద్దులోని కొండలు, గుట్టలతో కూడిన వెనకబడిన ప్రాంతాలలో వ్యవసాయం నేటికీ వర్షధారంపై ఆధారపడి కొనసాగుతున్నది. దానికితోడు భారీ డ్యాంల నిర్మాణం మూలంగా వందలాది గ్రామాలు ముంపుకుగురై, వేలాది మంది ప్రజలు నిర్వాసితులు గావించబడ్డారు. ప్రభుత్వం ఈ ప్రాంత వ్యవసాయం, ప్రజల సంక్షేమంపట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వహించడంతో ఉపాధిలేక ప్రతి సంవత్సరం వేలాది మంది యువతీ, యువకులు పక్క రాష్ట్రాలకు వలసకూలీలుగా వెలుతున్నారు. ప్రత్యామ్నాయంగా కొద్దిమంది ప్రజలు కొంతకాలం నుండి జీవనోపాధి కోసం గంజాయిసాగును చేపట్టారు. దీనిని మాన్పించడానికి పార్టీ ప్రత్యామ్నాయ మార్గాలను చూపిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తూ గంజాయి సాగును నియంత్రించడానికి కృషి చేస్తూ వచ్చింది. ఆ సమయంలో పోలీసు ఉన్నతాధికారులు గంజాయి వ్యాపారుల నుండి పెద్ద ఎత్తున మాములు వసూలు చేసుకొని గంజాయి సాగును ప్రోత్సహించారు. అందులో నుండి కొంతమంది లంపెన్‌లను ఇన్‌ఫార్మర్లుగా కూడా మలుచుకున్నారు. గంజాయిసాగు ద్వారా రైతులకన్నా దళారీలు, పోలీసు ఉన్నతాధికారులే ఎక్కువగా లాభపడ్డారు. ప్రభుత్వం ఈ ప్రాంతంలో వ్యవసాయ అభివృద్ధికి కృషి చేయకుండా, ప్రజలకు ఉపాధి కల్పించకుండా ఉన్నట్టుండి ఈ మధ్య పోలీసు బలగాలను పంపి గంజాయిసాగు చేస్తున్న రైతులపై, వారి పంటపొలాలపై దాడులకు పూనుకున్నది. దీనికి 'పరివర్తనా కార్యక్రమం' అని ముద్దుపేరు తగిలించింది. ఈ పేరుతో

చేస్తున్న పోలీసు దాడులలో సాధారణ ప్రజలు సైతం వేధింపులకూ, దాడులకు గురయ్యారు. ప్రజల ఆస్తులు ధ్వంసం చేయబడ్డాయి. ఈ దాడుల అసలు లక్ష్యం ఈ ప్రాంతంలో కొనసాగుతున్న విప్లవోద్యమంలో ప్రజలు క్రియాశీలకంగా పాల్గొంటూ, ప్రభుత్వ విధానాలనూ, పోలీసు దాడులను ప్రతిఘటిస్తున్నారనే కక్షసాధింపులో భాగమే అనేది ప్రజలు గ్రహించలేనిది కాదు.

మల్కనగిరి జిల్లా చిత్రకొండ బ్లాక్‌లోని బలిమెల రిజర్వాయర్‌పై గురుప్రియ బ్రిడ్జి నిర్మాణం చేయడం ద్వారా కటాఫ్ ఏరియా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వం, పోలీసులు చేసిన ప్రచారాన్ని ప్రజలు వ్యతిరేకించినా, లెక్క చేయకుండా సాయుధ పోలీసు బలగాల రక్షణలో గురుప్రియ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసారు. నిర్మాణం పూర్తయి మూడు సంవత్సరాలు గడిచింది. అయితే ఈ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి అంటే కార్పెట్ సెక్యూరిటీలో భాగంగా కొత్తగా 5 పోలీసు క్యాంపులు నిర్మాణం చేసి ఇక్కడ జరుగుతున్న సాయుధ రైతాంగ పోరాటాన్ని అణచివేసి, అనేక మందిని అరెస్టులు చేసి, జైళ్ళపాలు చేసి, గతంలో ప్రజలకు లొంగిపోయిన భూస్వాములకూ, ప్రజావ్యతిరేకులకు మాత్రం రక్షణ కల్పించడం జరిగింది తప్ప, ప్రజలు సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న మౌలిక సమస్యలతోపాటు, ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు, విద్య, వైద్యం లాంటి సమస్యలు కూడా నేటికీ పరిష్కారం కాలేదు. దానితో ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్నీ, పోలీసులను ఈ ప్రాంత అభివృద్ధి గురించి మీరు చెప్పిన కల్లబొల్లి మాటలు ఏమయ్యాయని నిలదీస్తూ ఆందోళన బాట పట్టారు.

చిత్రకొండ బ్లాక్‌లోని అనేక గ్రామాలపై నిరంతరం పోలీసులు కొనసాగిస్తున్న దాడులు, అక్రమ అరెస్టులు, జైళ్ళు నిర్బంధాలతో ప్రజల ప్రశాంత జీవనానికి అడుగడుగున ఆటంకాలు, అవరోధాలు కల్పిస్తూ భయాందోళనకు గురిచేసి ప్రజలను లొంగదీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఒక రకంగా ఈ ప్రాంతమంతా అర్ధసైనిక బలగాలతో నింపివేసి, తుపాకుల నీడలో ప్రజల బ్రతుకులను బంధించారు. దానితో ప్రజలు తమ పోరాట విజయాలను కోల్పోవడం, ప్రభుత్వం పాత భూస్వామ్య, తెగ ఆధిపత్యాన్ని ముందుకు తేవడంతో దానికి లొంగి ఉండటానికి సిద్ధంగా లేని ప్రజలు ప్రభుత్వంపై, పోలీసులపై తీవ్రమైన వర్గకసిని పెంచుకున్నారు. ఇందులో భాగంగానే జూన్ 20న చిత్రకొండ బ్లాక్‌లోని అనేక గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు పోలీసుల దాడులను నిరసిస్తూ, చిత్రకొండ బ్లాక్‌కు భారీ ఊరేగింపుగా వెళ్ళారు. ఈ ఊరేగింపును పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా, కోపోద్రిక్తులైన ప్రజలు సాంప్రదాయక ఆయుధాలతో చిత్రకొండ పోలీసు స్టేషన్‌పై దాడి చేయగా, స్టేషన్‌లో ఉన్న పోలీసులు కాలికి బుద్ధిచెప్పి పారిపోయారు. దానితో పోలీసుస్టేషన్‌లోని వాహనాలనూ, ఫర్నీచర్‌నూ, పోలీసు రికార్డులను ధ్వంసం చేసి తమ నిరసనను తెలియజేసారు.

మల్కనగిరి, కొరాపుట్, సరిహద్దులోని మట్టికల్ గ్రామంపై అర్ధరాత్రి మల్కనగిరికి చెందిన సాయుధ పోలీసులు దాడి చేసి, ఇళ్ళల్లో సోదాల పేరుతో ప్రజల డబ్బులు, విలువైన సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. అడ్డుకున్న మహిళలపై దాడికి దిగారు. ఆ సమయంలో గ్రామంలో పురుషులెవరూ లేరు. మహిళలే పోలీసులను ప్రతిఘటించారు. అర్ధరాత్రి గ్రామంలో మహిళలు చేస్తున్న అరుపులు విని ఆ సమయంలో జీడిమామిడి తోటకు కాపలా ఉన్న పురుషులు సాంప్రదాయక ఆయుధాలతో పరుగెత్తుకొని వచ్చి, పోలీసులపై దాడి చేయడంతో ప్రజలపై విచ్చలవిడిగా కాల్పులు జరుపుతూ పారిపోయారు. ఆ సమయంలో ప్రజలు ఒక పోలీసును పట్టుకొని గ్రామంలో బంధించారు. తెల్లవారి మాఛ్‌ఖండ్ పోలీసులు గ్రామానికి వచ్చి దారితప్పి మా మల్కనగిరి పోలీసులు మీ గ్రామానికి వచ్చారనీ, మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటామని క్షమాపన చెప్పి ప్రజలచేతిలో బంధీగా ఉన్న పోలీసును విడిపించుకొని వెళ్ళిపోయారు. ఇలా ప్రజలపై, గ్రామాలపై పోలీసులు దాడులు చేసిన అనేక సందర్భాలలో ప్రజలు వివిధ రూపాలలో ప్రతిఘతిస్తూనే ఉన్నారు.

నేడు ఏఓబీలో కొనసాగుతున్న వ్యూహాత్మక 'సమాధాన్-ప్రహార్' సరికొత్త రూపాలలో నిర్ణయాత్మక దాడిగా కొనసాగుతూ, తాత్కాలికంగా ఏఓబీ విప్లవోద్యమానికి కొన్ని నష్టాలను కలుగజేసినప్పటికీ, ఈ ప్రాంత పీడిత ప్రజలకు నాలుగు దశాబ్దాల వర్గపోరాట అనుభవంతోపాటు, దాని వెన్నంటి అమలు జరిగిన శత్రువు క్రూరమైన దాడులను ఓడించిన అనుభవం కూడా కలిగి ఉన్నారు. ప్రస్తుత ఈ దాడిని ప్రతిఘటించి ఓడించడానికి పార్టీ, పీఎల్‌జీఏ నాయకత్వంలో తమ శక్తిమేరకు వివిధ రూపాలలో ఎదుర్కొని ప్రతిఘటించి తీరతారు. తిరిగి తాత్కాలికంగా దెబ్బతిన్న విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోతారు. ★

**ప్రజలే చరిత్ర నిర్మాతలు-అంతిమ విజయం ప్రజలదే నన్న చారిత్రక సత్యాన్ని మేం విశ్వసిస్తున్నాం**
**మేం మా సిద్ధాంతంపై, ప్రజలపై, భవిష్యత్‌పై పూర్తి విశ్వాసంతో వర్గపోరాటం-ప్రజాయుద్ధం కొనసాగిస్తున్నాం**

# సీ.పీ.ఐ. (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ
# పత్రికా ప్రకటన

## ఈ.డబ్ల్యు.ఎస్.కు 10% రిజర్వేషన్లు సమర్థిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకించండి.

**ఆర్థికంగా బలహీన సెక్షన్ల (ఈ.డబ్ల్యు.ఎస్.)కు రిజర్వేషన్లు ఆమోదిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన బ్రాహ్మణవాద తీర్పును వ్యతిరేకించండి.**
**ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ. సమహాలకు రిజర్వేషన్ విధానాన్ని తొలగించే బ్రామ్మణీయ హిందుత్వ ఫాసిస్టుల కుట్రకు వ్యతిరేకంగా పోరాడండి.**

ఆర్థికంగా బలహీన సెక్షన్స్‌కు రిజర్వేషన్ కల్పిస్తూ 2019లో రాజ్యాంగానికి చేసిన 103వ సవరణను సమర్థిస్తూ, రాజ్యాంగ సమ్మతమే నంటూ 5గురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీ.పీ.ఐ.(మావోయిస్టు) కేంద్ర కమిటీ బలంగా వ్యతిరేకిస్తున్నది.

ఆర్థికంగా బలహీన సెక్షన్లకు రిజర్వేషన్లు ఆమోదిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన నవంబర్ 7 నాటి తీర్పు ఈ.డబ్ల్యు.ఎస్.లకు రిజర్వేషన్లు పేరుతో ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ.లకు రద్దు చేసే మార్గంలో బలమైన చర్య ఈ.డబ్ల్యు.ఎస్.ల అభివృద్ధికి అనేక ప్రత్యామ్నాయ మార్గాలుండగా ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ.ల సామాజిక సమానత్వాన్ని రద్దు చేసే ఉద్దేశంతోనే బీ.జే.పీ. ప్రభుత్వం వారికి 10 శాతం రిజర్వేన్లు కల్పించింది.

ఆర్.ఎస్.ఎస్.–బీ.జే.పీ.ల 'నూతన భారత దేశం'–హిందూ దేశం అనేదే తప్ప మరొకటికాదు–నిర్మాణ కార్యక్రమాలలో ఇది ఒకటి 2019లో బీ.జే.పీ. ప్రభుత్వం ఈ.డబ్ల్యు.ఎస్.కు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తెచ్చిన 103వ రాజ్యంగ సవరణను సవాల్ చేస్తూ వేసిన 40 పీటిషన్లు విచారించడానికి ఆనాటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యు. లలిత్ నాయకత్వంలో 5గురు సభ్యుల ధర్మాసనాన్ని సుప్రీం కోర్టు ఏర్పాటు చేసింది. ఆ ధర్మాసనం నవంబర్ 7న ఇచ్చిన తీర్పులో (3;2 తీర్పు) 103వ రాజ్యాంగ సవరణకు రాజ్యాంగ బద్ధత ఉందని సమర్థించింది. అలాగే ఈ.డబ్ల్యు.ఎస్.కు 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం రాజ్యంగ మౌలిక సూత్రాలకు వ్యతిరేకం కాదని స్పష్ట పరిచింది. వాస్తవం ఒక విధంగా ఉంటే ప్రధాన స్రవంతికి చెందిన మీడియా మొత్తం తీర్పులో విభేదం ఉన్నట్లు ప్రచారం చేసింది.

జస్టిస్ యు. లలిత్, జస్టిస్ ఎస్.రవీంద్ర బట్ లది నిజానికి వ్యతిరేకత కానేకాదు. సూత్ర రీతా వాళ్ళిద్దరూ 103వ సవరణ చట్టానికి వ్యతిరేకం కాదు ఎస్.సీ., ఎస్.టీ., ఓ.బీ.సీ.లను కూడా ఈ.డబ్ల్యు.ఎస్.కలవడంలో ఆచట్టం విఫలమయింది అనే విషయంలో వారి విభేదం ఉన్నది.

ఈ తీర్పు ద్వారా భవిష్యత్‌లో సామాజిక వెనుక బాటు తనంపై ఆధారపడి తీసుకునే చర్యలు స్తబ్దతలోకి నెట్టి వేయబడతాయి. బ్రాహ్మణీయ సమాజం ద్వారా దీర్ఘకాలంగా సామాజికంగా వెనకబడిన కులాలు, సమూహాలపై కొనసాగిన వివక్షతను తొలగించే ఉద్దేశంతో ఒక అవసరంగా వెనుకబాటుతనంపై ఆధారపడిన రిజర్వేషన్లు కల్పించారు.

రిజర్వేషన్ల గురించి గతంలో సుప్రీం కోర్టు ఏమి చెప్పిందో దానికి భిన్నంగా సామాజిక వెనుకబాటు తనం అనే రిజర్వేషన్ల విధానసారాన్ని మార్చివేసి, ప్రకృతిలో భాగంగా అనువంశికంగా క్రమానుగతంగా వచ్చే విషయాన్ని తొలగించి పూర్తి ఆర్థికాంశానికే ప్రధాన్యత నిస్తూ ఇచ్చిన రిజర్వేషన్లుగా ఈ తీర్పు ఉన్నది.

రాజ్యాంగంలోని 15 (4), 16 (4) ఆర్టికల్స్‌లో సామాజికంగా, విద్యారంగంలో వెనుకబడిన కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఉంది. కానీ ఆర్థికంగా రిజర్వేషన్లు కల్పించాలని ఎక్కడా లేదు. 2019లో పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించి దానిలో 15 (6), 16 (6) అధికరణలను కొత్తగా చేర్చింది. దీని ప్రకారం ఎస్.సీ., ఈ.డబ్ల్యు.ఎస్.లకు ఇచ్చే 10% రిజర్వేషన్‌లలో ఎస్.టీ., ఓ.బీ.సీ.లను అనుమతించరు.

1992 ఇందిరా సాహ్ని కేసులో 9 మంది జడ్జిలతో కూడిన ధర్మాసనం ఈ.డబ్ల్యు.ఎస్.కు 10 శాతం రిజర్వేషన్లు రాజ్యంగ వ్యతిరేకం అని, రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదని స్పష్టంగా తీర్పు చెప్పింది.

మిగతాది 32వ పేజీలో

సంతాప ప్రకటనలు

# సీ.పీ.ఐ. (మావోయిస్టు)
# కేంద్ర కమిటీ

## గ్రీసు ప్రజా నాయకుడు
## సీ.పీ.జీ. (ఎమ్.-ఎల్) సీ.సీ. ప్రధాన కార్యదర్శి
## కామ్రేడ్ ఆండ్రియాస్ వోగియాట్జోగ్లోకు జోహార్లు

సీ.పీ.జీ. (ఎమ్.-ఎల్) కేంద్ర కమిటి ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆండ్రియాస్‌వోగియాట్జోగ్లో అమరత్వ వార్త విని మేం చాలా తీవ్ర మనోవేదన చెందాం. సీ.పీ.జీ. (ఎమ్.-ఎల్) కేంద్ర కమిటీ, పార్టీ కేడర్, జీవిత సహచరి కామ్రేడ్ రేనా, కుమార్తె డిమిత్రాలకు సీ.పీ.ఐ. (మావోయిస్టు) కేంద్ర కమిటీ ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది.

పెట్టుబడి దారీ విధానం స్తబ్దతకు గురై ప్రపంచ కార్మికవర్గం ఉధృతంగా ఉద్యమిస్తున్న తరుణంలో కామ్రేడ్ ఆండ్రియాస్ మనలను విడిచి వెళ్ళారు. ప్రపంచంలో అనేక చోట్ల కార్మికవర్గ పోరాటాలు వెల్లువెత్తుతున్నాయి, కమ్యూనిస్టు పార్టీలన్నీ అంతర్జాతీయ వేదికను ఏర్పరచేందుకు దగ్గరవుతున్నాయి. మార్క్సిజం లెనినిజం మావోయిజం సిద్ధాంతం పట్ల లోతైన అవగాహన, విస్తృతమైన ఆచరణానుభవంగల కామ్రేడ్ ఆండ్రియాస్ బతికి ఉన్నట్లైతే ఈబృహత్ కార్యక్రమంలో కీలకమైన భూమికను నిర్వహించి ఉండేవారు.

సీ.పీ.జీ. (ఎమ్-ఎల్) ప్రకటన ద్వారా ఆయన జీవితం గురించి తెలుసుకోగలిగాం. నడుస్తున్న నేటి విప్లవోద్యమ కేడర్‌కు ఆయన ఒక ఆదర్శ విప్లవకారుడు. ఆయన ధైర్య సాహసాలు, అవగహనా శక్తి విప్లవ మార్గాన్ని ఎల్ల వేళలా తేజోవంతం చేస్తూ కేడర్‌ను ఉత్తేజపరుస్తాయి.

పార్టీ కేంద్ర కమిటీ చెప్పిన విధంగానే, ఉన్నతమైన ఆయన విప్లవోద్యమ కృషిని ఒకే ఒక ప్రకటనలో విరించలేమన్నది నిజం. మేం ఆయన జీవితం గురించి వివరంగా తెలుసుకోవడానికి ఆత్రుతతో ఎదురు చూస్తున్నాం.

అంతర్జాతీయ కార్మిక వర్గ సంఘీ భావాన్ని ఎత్తిపడదాం.

ప్రపంచ కార్మికోద్యమాన్ని పటిష్టపరిచేందుకు కృషి చేద్దాం.

27 అక్టోబర్, 2022

విప్లవాభివందనాలతో
అభయ్,
అధికార ప్రతినిధి,
కేంద్ర కమిటీ.

---

## ఆఫ్ఘనిస్తాన్ ప్రజా నాయకుడు

# కామ్రేడ్ సలీమ్ అమరత్వం పట్ల సీ(ఎం)పీఏ కు సంతాపం!

కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్ కేంద్ర కమిటీ ముఖ్య సభ్యుడు కామ్రేడ్ సలీమ్ అమరత్వం పట్ల ఆ పార్టీ కేంద్ర కమిటీకి, క్యాడర్‌లకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) కేంద్ర కమిటీ గాఢ సంతాపం తెలియజేస్తున్నది. ఆయన బంధుమిత్రుల దుఃఖాన్ని పంచుకుంటున్నది.

కామ్రేడ్ సలీమ్ అమరత్వం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి మరో నష్టం. గడచిన కాల నూతన ప్రజాస్వామిక ఉద్యమాలకు, 'ఫైటింగ్ ఆర్గనైజేషన్ ఫర్ ది రెస్క్యూ ఆఫ్ ఆఫ్ఘనిస్తాన్'కు ఒక నాయకుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న కామ్రేడ్ సలీమ్ సీ(ఎం)పీఏ ఏర్పాటుకు కృషి చేశారు. తీవ్ర అనారోగ్యంతోనే, ఆఫ్ఘనిస్తాన్ కమ్యూనిస్టు (మావోయిస్టు) ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు, మార్క్సిజం-లెనినిజం-మావోయిజాన్ని ఎత్తిపట్టేందుకూ తన యావత్తు శక్తినీ ఒడ్డారు. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల సమన్వయానికి దోహదం చేశారు.

కామ్రేడ్ సలీమ్ ఆశయాలను కొనసాగిస్తామని, అంతర్జాతీయ సంఘీభావాన్ని బలోపేతం చేస్తామని ఆయన స్మృతిలో శపథం చేద్దాం. ఈ భూమిపై సామ్రాజ్యవాదాన్ని తుదముట్టించి, ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని నెలకొల్పేందుకు కృషి చేద్దాం.

31 అక్టోబర్, 2022

విప్లవాభివందనాలతో
అభయ్,
అధికార ప్రతినిధి,
కేంద్ర కమిటీ.

# యువ గెరిల్లా యోధుల అసమాన త్యాగాలకు లాల్‌సలాం

ఉత్తర్ బస్తర్ విప్లవోద్యమ చరిత్రలో అక్టోబర్ 30 ఒక విషాదకర దినంగా ఆ డివిజన్ ఉద్యమ చరిత్ర పుటలలో నిలుస్తుంది. ఆ రోజు ఒక ప్రత్యేక పనిపై పౌర దుస్తులలో వెళ్లిన పీఎల్‌జీఏ వీరగెరిల్లాలు, నవ యువకులు కామ్రేడ్స్ దర్శన్ పద్దా, జాగేష్ హల్లామీలను ప్రతాప్‌పూర్ ఏరియాలోని కడిమె గ్రామం పరిసరాలలో వున్న బెంగాళీ క్యాంపు పీ.వీ - 15 (పఖాంజూర్ విలేజ్ - 15) దగ్గరి శివాలయం సమీపంలో పోలీసులు అరెస్టు చేశారు. ఆ ఇద్దరితో పాటు గ్రామీణ యువకులు మన్నా నొరోటీ, దసురు హూపొండీలను కూడ పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ఆ నలుగురిలో ప్రజా గెరిల్లా యోధులైన కామ్రేడ్స్ దర్శన్, జాగేష్‌లను తెల్లవార్లు చెప్పనలవి కాని రీతిలో అత్యంత పాశవికంగా హింసించి వారి నుండి ఏ రహస్యాలను రాబట్టలేకపోవడమే కాకుండా వారాశించిన లొంగుబాటుకూ వారు సిద్ధం కాకపోవడంతో గంగవెర్రులెత్తిన పోలీసులు వారిని తెల్లవారుఝామున (అక్టోబర్ 31) 4 గంటల సమయంలో కాల్చి చంపి బూటకపు ఎన్‌కౌంటర్ కథ అల్లారు. బూటకపు ఎన్‌కౌంటర్‌లో అసువులు బాసిన వీరయోధులకు విప్లవ జోహార్లర్పిద్దాం.



నమ్మిన విప్లవాశయాల సాధనకై చిత్రహింసలకు చలించక, తుపాకీ కాల్పులకు గుండె చెదరక రక్తపు మడుగులైన దేహాలతో మీరింకేం చేస్తారంటూ పోలీసులకు సవాల్ విసరుతూ చిరునవ్వులతో యువ కిశోరాలు తమ ప్రాణాలను త్యాగం చేశారు. కామ్రేడ్ జాగేష్ శరీరంపై అమానుషంగా బండలతో బాది చంపిన గుర్తులుంటే, దర్శన్ దేహాన్ని ఛిద్రం చేస్తూ దూసుకువెళ్లిన తూటాల గుర్తులున్నాయి. వారు సివిల్‌లో ప్రత్యేక పనికి వెళ్లిన నిజాలు ప్రపంచం ముందున్నాయి. అయినప్పటికీ, పోలీసులు నక్సలైట్లతో ఎన్‌కౌంటర్ జరిగిందనీ, వారి వద్ద ఆయుధాలు దొరికాయనీ దబాయిస్తూ మీడియాతో తాము చెప్పిందే రాయించగలిగారు, వినిపించగలిగారు, చూపించారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌ను ఖండిస్తూ ప్రజలు పోలీసుల ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉత్తర్ బస్తర్ డివిజన్ (కాంకేర్, నారాయణ్‌పూర్, కొండగాం జిల్లాల సరిహద్దు ప్రాంతం) బందును పాటించారు. స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని తమ ప్రాణప్రదమైన వీరగెరిల్లాల అసమాన త్యాగాలను స్మరించుకున్న సమస్త ప్రజలకు ఉత్తర బస్తర్ డివిజనల్ కమిటీ కృతజ్ఞతలు తెలుపుకుంది.

ప్రజా గెరిల్లాలతో పాటుగా నిర్బంధంలోకి తీసుకున్న గ్రామీణులను పోలీసులు మాయం చేయ ప్రయత్నించగా వెంటనే ఉత్తర్ బస్తర్ డివిజనల్ కమిటీ స్థానిక ప్రజలకు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా సంఘాలకు, హక్కుల కార్యకర్తలకు, ఆదివాసీ పోరాట సంస్థలకు యువకుల ప్రాణాలను రక్షించాల్సిందిగా కోరుతూ విజ్ఞప్తి చేసింది. ఫలితంగా, వారి చెఱ నుండి యువకులను రక్షించడానికి వారంతా పూనుకోగా, పోలీసులు విధిలేక వారిని జుడిషియల్ కస్టడీ (జైలు) కి పంపినట్టు 2 నవంబర్ నాడు తెలిపారు. గ్రామీణ యువకుల ప్రాణాలను కాపాడడానికై నడుం బిగించిన వారందరికీ డీవీసీ ధన్యవాదాలు తెలియచేసింది.

బూటకపు ఎన్‌కౌంటర్‌లో అసువులు బాసిన ప్రజా గెరిల్లాల పార్థివ శరీరాలను వారి కుటుంబాలు తీసుకెళ్లి విప్లవ సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు జరిపాయి. అంత్యక్రియలకు హాజరైన స్థానిక, ఏరియా జనతన సర్కార్ కార్యకర్తలకు, నాయకులకు, విప్లవ ప్రజా సంఘాల కార్యకర్తలకు – నాయకులకు, ప్రజా మిలీషియా కార్యకర్తలకు – కమాండర్లకు, ఆదివాసీ పోరాట సంఘాల వారికి, అమరుల బంధు-మిత్రులకు డివిజనల్ కమిటీ కృతజ్ఞతలతో లాల్‌సలాం తెలియచేసింది. ఇలాంటి

బూటకపు ఎన్‌కౌంటర్లను నివారించడానికి మరింత సమరశీల పోరాటాలు జరువక తప్పదనీ, ఆదివాసీ ప్రాంతాలలో ప్రజాభిప్రాయానికి భిన్నంగా దౌర్జన్యంగా, అధికార బలంతో రాజ్యం శరవేగంగా పోలీసు క్యాంపులు నిలుపుతూ, అడవులను ఖాకీమయం చేయడానికి వ్యతిరేకంగా తెగించి పోరాడాలనీ, అమరుల ఆశయాల సాధన అందులో భాగమేననీ తెలిపింది.

మూడు పదులు నిండిన కామ్రేడ్ దర్శన్ విప్లవ రాజకీయాలలోనే పుట్టి పెరిగాడు. ఆయన చిన్నతనం నుండే విప్లవ కార్యకలాపాలలో పాలు పంచుకుంటూ, ప్రజా రాజకీయాలతోనే జనతన సర్కార్ పాఠశాలలో చేరి విద్యాబుద్ధులు నేర్చుకున్నాడు. ఆమకల్ గ్రామంలో ఉన్న తమ ఏకైక కుటుంబం విప్లవ రాజకీయాలతో సంఘటితమై విప్లవోద్యమానికి అంకితమైంది. ఆ కుటుంబం నుండి వచ్చిన కామ్రేడ్ దర్శన్ పెరుగుతున్న వయసుతో పాటు క్రమంగా ఎదుగుతూ తన నవయవ్వన ప్రాయంలో సాయుధమయ్యాడు. ఆయన తమ ప్రాంతంలోని విప్లవ గెరిల్లాలతో పని చేస్తూ మొదట విప్లవ నిర్మాణాలలో ప్రజల సంఘటితీకరణ, రాజకీకరణ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ అంచెలంచెలుగా ఎదిగి 2018 నాటికి డివిజనల్ కమిటీ సభ్యుడయ్యాడు. తమ ప్రాంతంలోని విప్లవోద్యమంలో భాగంగా పుట్టి పెరిగిన దర్శన్ ఆ ప్రాంత వుద్యమానికి నాయకుడు కావడం ఆ భూమి పుత్రుని గొప్పతనాన్ని చాటుతుంది.

కామ్రేడ్ దర్శన్ తన ప్రాంత ప్రజల హృదయాలలో తన విప్లవ సేవల ద్వార చెరగని ముద్ర వేశాడు. ప్రజలలోనున్న తన బంధు మిత్రులను విప్లవోద్యమ సేవలలో అద్భుతంగా ఉపయోగిస్తూ అనేక పార్టీ, ఉద్యమ అవసరాలు తీర్చేవాడు. ప్రతి ఒక్కరినీ పార్టీ కేంద్రకర్తవ్య లక్ష్య సాధనలో భాగం చేయాలనీ పరితపించేవాడు. స్థానిక మూలవాసీ ప్రజలు తమ జల్, జంగల్, జమీన్ కోసం; అస్థిత్వం, ఆత్మ గౌరవం, అధికారం కోసం గత సంవత్సరకాలంగా కొనసాగిస్తున్న ప్రజాధర్నాను సమర్థిస్తూ తమ డిమాండ్లు సాధించుకునే వరకు పోరాడాలనీ ప్రజలను నిరంతరం ప్రోత్సహించేవాడు. పోరాడకుండా ప్రజలు ఏమీ సాధించుకోలేరనీ, దోపిడీ ప్రభుత్వాల విధానాలు మూలవాసీ ప్రజల అస్థిత్వానికే పెను ప్రమాదకరంగా తయారయ్యాయనీ వారికి విప్లవ రాజకీయాల ద్వారా విడమరిచి చెప్పేవాడు. ప్రజా నిర్మాణాలను పటిష్టపరచడం, వాటిని రాజకీయంగా తీర్చి దిద్దడం, పోరాటాలలో వాటిని తర్ఫీదు చేయడం మున్నగు పనులలో మంచి ప్రావీణ్యతను (ఆర్గనైజేషనల్ స్కిల్స్) సంపాదించాడు.

ప్రజాయుద్ధంలో భాగమైన వారికి పార్టీ ఉద్యమ అవసరాల రీత్యా ఏ బాధ్యతలు ఇచ్చినప్పటికీ వారంతా ముందుగా గెరిల్లా యుద్ధ ఎత్తుగడలను, నియమాలను అర్థం చేసుకొని యుద్ధ చర్యలలో అనుభవం సంపాదించకుండా ఏ రంగంలోనూ సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వర్తించలేరనే నేటి వాస్తవికతను కామ్రేడ్ దర్శన్ బాగా అర్థం చేసుకున్నాడు. ఆయన మాస్ వర్క్‌లో రాణించడంతో పాటు యుద్ధ చర్యలలో పాలు పంచుకుంటూ టీసీవోసీలలో అనుభవం గడించసాగాడు. ఆ క్రమంలో వుత్తర్ బస్తర్‌లో 2021 మార్చ్‌లో డివిజనల్ కమాండర్ ఇన్ చీఫ్ ప్రమాదవశాత్తు దుర్ఘటనలో అసువులు బాయగా కామ్రేడ్ దర్శన్ ఆ బాధ్యతలను చేపట్టి డివిజన్‌లో సైనిక రంగానికి నాయకత్వం వహించసాగాడు.

కామ్రేడ్ దర్శన్ వివిధ సైనిక చర్యలను జయప్రదం చేస్తూ పీఎల్‌జీఏ నిర్మాణాలను పటిష్టం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాడు. ఆయన ఇటీవలి కాలంలో అక్కడ ప్రజా వుద్యమానికి అడ్డు నిలిచిన విప్లవ ద్రోహులను కొందరిని శిక్షించి ప్రజా వుద్యమానికి అడ్డునిలిచిన వారెవరైనా ప్రజల చేతులలో శిక్షించబడుతారనే సందేశాన్ని అందించాడు. ఉత్తర్ బస్తర్‌లో జరిగిన రాజకీయ తరగతులలో చురుగ్గా పాల్గొని పార్టీ దస్తావేజులపై మంచి అవగాహనను పెంచుకున్నాడు. ఉత్తర్ బస్తర్ డీవీసీ చేపట్టిన పార్టీ సంఘటితీకరణ కేంపెయిన్‌లో చురుగ్గా పాల్గొని హిందుత్వ ఫాసిజం విప్లవోద్యమ నిర్మూలనకు వేగిరపడుతున్న పరిస్థితులలో పార్టీ శత్రువుకు అభేద్యంగా, భూమిలో విత్తనంలా, నీళ్లలో చేపలా అజేయమైన పార్టీగా నిలువాలనీ ప్రతి పార్టీ నిర్మాణం బోల్షెవిక్ దృఢ దీక్షతో పని చేయాలనీ ఉద్యమం ఎదుర్కొంటున్న ఆటు పరిస్థితులను అధిగమించడానికి అలుపెరుగని కృషి చేయాలనీ కోరుతూ కేంపెయిన్ నిర్వహణలో చాలా శ్రద్ధాసక్తులతో పాలు పంచుకున్నాడు. కామ్రేడ్ దర్శన్ అమరత్వం వర్తమాన విప్లవోద్యమ పరిస్థితులలో పెను నష్టాన్ని కలిగించేదే కానీ ఆయన కృషి కచ్చితంగా వేనవేల వారసులకు హామీగా మనముందుంది. ఆయన సాగుచేసిన రాజకీయ క్షేత్రం నుండి తగిన ఫలాలను పొందడానికి చురుగ్గా పనిచేసి విజయాలు సాధించడమే అమరులకు నిజమైన నివాళి అవుతుంది.

**కామ్రేడ్ జాగేష్ హల్లామీ** తన యవ్వన ప్రాయంలోనే విప్లవాశయాల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించి తన అమరత్వంతో ఒక నమూనాగా నిలిచాడు. ఆయన ఉత్తర బస్తర్ డివిజన్ వుద్యమంలో ఒక కీలకమైన పాత్ర పోషించే కిస్‌కొడ్డో ప్రాంతంలోని కామ్తా గ్రామానికి చెందినవాడు. ఆయన పార్టీ అప్పగించిన పీఎల్‌జీఏ ఆక్షన్ టీంలో సభ్యుడిగా, బాధ్యుడిగా సైనిక చర్యలలో చాలా ఉత్సాహంగా పాల్గొంటూ ప్రజల రక్షణలో పాలుపంచుకోసాగాడు. ఆ కామ్రేడ్ అమరత్వం తో ఒక యువ గెరిల్లాను పార్టీ కోల్పోయింది. కిస్‌కొడ్డో ప్రాంతం నుండి విప్లవోద్యమంలో భాగమై చురుగ్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న కామ్రేడ్స్‌లలో ఇటీవలి కాలంలో అమరులైన వారి నిజమైన వారసుడిగా కామ్రేడ్ జాగేష్ ఎంతో క్రమశిక్షణతో, పట్టుదలతో తనకు అప్పగించిన పనిలో సఫలతలు సాధించడానికి విరామమెరుగని కృషి చేస్తూ వచ్చాడు. కానీ, చివరకు తన నాయకునితో పాటు జాగేష్ శత్రువు చేత చిక్కి వీరమరణం పొందాడు. ఆ యువ గెరిల్లా ఆదర్శాలను, ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి మనమంతా పాటుపడుదాం.

**కామ్రేడ్ ఉంగీ** జీవితం, కార్యాచరణ నిజంగానే ప్రతి గెరిల్లాకు ముఖ్యంగా మహిళలకు ఒక ఆదర్శంగా వుంటుంది.

# విప్లవ పట్టుదల, క్రమశిక్షణకు పర్యాయపదం కుహడం నందే

కామ్రేడ్ నందే 24 సంవత్సరాల క్రితం దక్షిణబస్తర్ డివిజన్ జగర్‌గుండా ఏరియా రాయిగూడెం గ్రామంలో కుహడం వారి ఇంట జన్మించింది. ఆమె బాల్యం ఆదివాసీ సమాజంలోని అందరాడపిల్లల్లాగే అటవీ ఉత్పత్తుల సేకరణ, వ్యవసాయ పనులు, పశువులు కాయడంతోనే సాగింది. ఆదివాసీ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల విద్య అంటే ఉపాధ్యాయులు కరువై ఎలాంటి సౌకర్యాలూ లేని దుస్థితి వుంటుంది. దానితో ఆడపిల్ల కావడంతో బాల్యంలో బయటి స్కూల్‌కు వెళ్లే అవకాశం చిక్కలేదు. చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో తల్లికి అన్ని పనులలో చేదోడు వాదోడుగా వుండేది. అది ఉద్యమ ప్రాంతం కావడంతో పాటు ఆ ప్రాంతంలో బాలల సంఘం సహ వివిధ విప్లవ ప్రజాసంఘాలు వుండడంతో మెజార్టీ పిల్లలు బాలల సంఘంలో తమ పేరును నమోదు చేయించుకున్నట్టే నందే కూడ బాలల సంఘంలో చేరింది. తన అన్న గెరిల్లా దళంలో చేరడంతో, నందే తన స్థాయిలో తాను గ్రామంలో వుంటూ దళం అప్పగించిన పనులు చేస్తూ విశ్వాసం చూరగొంది. ఆ ప్రాంతంలో జరుగుతున్న భూస్వామ్య వ్యతిరేక వర్గ పోరాటం, పితృస్వామ్య వ్యతిరేక పోరాటాల ప్రభావం కామ్రేడ్ నందేపై బలంగా ఉంది.

పీఎల్‌జీఏలోకి భర్తీ కేంపెయిన్ చేపట్టిన సందర్భంగా ముమ్మరమైన ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడుల మధ్య 2014లో కామ్రేడ్ నందే తాను ఒక గెరిల్లా కావాలనే కోరిక, పట్టుదలతో భర్తీ జాబితాలో తన పేరు రాయించుకొని పీఎల్‌జీఏలో చేరింది. ఆ ప్రాంతంలోని ఆదివాసీ ప్రజల సాధారణ పోలికల ప్రతినిధి అన్న చందంగా నందే పొడవుగా, బక్క పలుచగా, కోలముఖంతో, చామన ఛాయ రంగును కలిగి చలాకిగా ఉండేది. పీఎల్‌జీఏలో చేరిన నందే ప్రజల కోసం అంకితమైంది. తన అన్న ఉద్యమంలోకి పూర్తికాలం విప్లవకారుడిగా వెళ్ళినపుడు సంతోషించిన నందే అన్న, వదిన ఇద్దరూ ఉద్యమం వీడి వచ్చినపుడు తీవ్రంగా వ్యతిరేకించింది.



---

కామ్రేడ్ ఉంగీ మడావీ దక్షిణ బస్తర్ ఉద్యమంలో వికసించిన అగ్ని పుష్పం. ఆమె దేశ పాలకవర్గాలకు, భద్రతా బలగాలకు సవాళ్లు విసురుతున్న ప్రజాయుద్ధ ప్రతిఘటనల గడ్డ జగర్‌గుండా ఏరియాలోని జగ్గం భూమి పుత్రిక. ఆమెకు తల్లి తండ్రులు ఛోటీ అని పేరు పెట్టుకున్నారు. ఆ ఛోటీ పిన్న వయసులోనే విప్లవోద్యమంతో మమేకమై యుక్త వయసులో పూర్తికాలం గెరిల్లాగా పీఎల్‌జీఏలో చేరిపోయింది. పార్టీ అప్పగించిన బాధ్యతలను ఎలాంటి ఊగిసలాట లేకుండా స్వీకరించి దక్షిణం నుండి ఉత్తరానికి పయనమై కిస్‌కొడ్డో చేరింది. అక్కడ ఆమె తన గెరిల్లా విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో అక్కడి కామ్రేడ్ అనిల్‌తో సహజీవనానికి మనస్ఫూర్తిగా సిద్ధపడి 2022 జనవరిలో వివాహమాడింది. కానీ, దురదృష్టవశాత్తు ఆ కామ్రేడ్ ఇటీవలే జూలై 12నాడు మేండ్కీ నది ప్రవాహంలో ఈదుతూ దరి చేరలేక మునిగి అసువులు బాసాడు.

కామ్రేడ్ ఉంగీ తన జీవిత సహచరున్ని కోల్పోయి తీరని వేదనను అనుభవించినప్పటికీ ఆమె ఉద్యమ బాధ్యతలను మరువలేదు. విప్లవోద్యమంలో త్యాగాలుంటాయనీ, అపజయాలూ వుంటాయనీ వీరుల త్యాగాలను వృధా కానియకుండా విజయాల దారిలో ముందుకుపోవాలనీ కామ్రేడ్ ఉంగీ తన సహచరుని అమర జ్ఞాపకాలతో తన బాధ్యతలు నిర్వర్తించసాగింది. కానీ, ఆమె అతి కొద్ది మాసాలలోనే అక్టోబర్ 17నాడు పోలీసు కాల్పులకు గురై తీవ్రంగా గాయపడి తన 26వ యేట ఆశయ సాధనలో అసువులు బాసింది. ఆమె శరీరాన్ని సోదర గెరిల్లాలు శత్రువుకు దొరుకనీయకుండా వెంటతెచ్చుకొని విప్లవ ప్రజల కన్నీళ్ల మధ్య అంత్యక్రియలు జరుపుకున్నారు. తీవ్రతరమవుతున్న ఫాసిస్టు దాడుల మధ్య అసమాన ధైర్య సాహసాలతో పోరాడుతూ వివిధ ప్రాంతాలలో ప్రాణత్యాగం చేస్తున్న తమ బిడ్డల త్యాగాలు ఆ ప్రాంతాల ముఖ్యంగా ఈనాడు దక్షిణ బస్తర్, పశ్చిం బస్తర్, దర్భా తదితర డివిజన్‌ల వీర ప్రజల అంకితభావాన్ని ప్రపంచానికి చాటుతుంది. తమ ప్రాంతమనే కాకుండా, తమ యాస, భాష అనే కాకుండా, తమ ఆచార వ్యవహారాలు సంస్కృతే అని కాకుండా దోపిడీపై యుద్ధం చేయడానికి ఏ సరిహద్దులుండవనీ చాటిచెపుతూ యవ్వనంలోనే అసమాన త్యాగాలతో ప్రజాయుద్ధానికి వన్నె తెస్తున్న వీరయోధలంతా చిరస్మరణీయులే.

☆

కామ్రేడ్ నందే పార్టీ అప్పగించిన బాధ్యతలలో భాగంగా భర్తీ అయిన వెంటనే సీసీ స్టాఫ్‌లోని నాయకత్వ కామ్రేడ్స్‌కు రక్షణ బాధ్యతల నిర్వహణలోకి వెళ్లింది. అక్కడ ఆమె విప్లవోద్యమంలో ఒక గెరిల్లాగా తాను చేయాల్సిన అన్ని విధులతో పాటుగానే చదువు నేర్చుకుంది. ఆమె బదిలీపై విద్యా విషయాలకు బాధ్యత వహించే యునిట్ కామ్రేడ్స్ వద్దకు వెళ్లడంతో ఆమె తొందరగానే చదువు నేర్చుకోగలగడంతో పాటు మాస్, మోపాస్ క్లాసులలో పాల్గొనే అవకాశం దొరకడమే కాకుండా బీ.సీ.టీ.ఎస్. (బేసిక్ కమ్యూనిస్టు ట్రేనింగ్ స్కూల్) కు వెళ్ళి 4 మాసాలు చక్కగా విప్లవ రాజకీయాలు నేర్చుకుంది. పార్టీ అవసరాల రీత్యా టైపింగ్ కూడా నేర్చుకోవడానికి ప్రయత్నించింది. రీపోస్ (రీజినల్ పొలిటికల్ స్కూల్) స్టాఫ్‌లో సభ్యురాలుగా చేరిన నందే తదనంతర కాలంలో పార్టీ సభ్యురాలుగా, పీపీసీఎంగా ఎదిగి ఆ యూనిట్‌కు కొన్నాళ్ళు కమాండర్‌గా పనిచేసి అందరి ప్రేమను, విశ్వాసాన్ని చూరగొంది. తమ యునిట్‌లో వున్న సీనియర్ నాయకత్వ కామ్రేడ్స్ అవసరాలను అర్థం చేసుకొని, వారి రక్షణకు పూర్తి బాధ్యత పడుతూ పనులు తాను చేయడంలో, తోటివారికి చెప్పి చేయించడంలో, నాయకత్వం వహించి నడపడంలో చొరవతో ఉండేది. కామ్రేడ్ నందే స్వభావరీత్యానే తను నమ్మిన దానిని నిర్మోహమాటంగా సూటిగా, బలంగా వాదించేది.

రాజకీయ శిక్షణా తరగతులతో పాటు నందే మిలటరీ క్యాంపులకు ముఖ్యంగా ప్రత్యేక మహిళా మిలటరీ క్యాంపులకు వెళ్ళి గెరిల్లా శిక్షణ పొందింది. వివిధ సందర్భాలలో సోదర గెరిల్లాలతో కలసి తక్కువే అయినప్పటికీ ప్రతిఘటనా చర్యల్లో పాల్గొన్నది. ఏడేళ్లు తమ వద్ద వుంటూ వుద్యమంలో భాగంగా అభివృద్ధి చెందుతున్న కామ్రేడ్ నందే ఎదుగుదలను మరింత ప్రోత్సహించడానికి విద్యా బోధన యునిట్ నుండి నిత్య జీవితంలో పూర్తిగా ప్రజలతో వుంటూ అనేక విషయాలను ఎంతగానో నేర్చుకోవడానికి అవకాశం వున్న ప్రాంతాలకు పంపడం అవసరం అని భావించి కామ్రేడ్ నందేను పార్టీ బదిలీ చేసింది. ఆమె ముందు గడ్‌చిరోలీ వెళ్లాలనే ప్రాతిపదనను పెట్టగా ఆమె సంతోషంగా స్వీకరించి ప్రతికూలతలను సవాల్‌గా స్వీకరించి పని చేసే తనలోని విప్లవ స్వభావాన్ని చాటుకుంది.

గడ్‌చిరోలీలో 2017 చివరి నుండి వరుసగా ఎదురవుతున్న భారీ నష్టాల మధ్య తిరిగి అక్కడి వుద్యమాన్ని నిలబెట్టి బలోపేతం చేయడానికి పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని అర్థం చేసుకున్న నందే ఏమాత్రం వెనుకాడకుండా అక్కడికి వెళ్లింది. తన ఇంటి వద్ద కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలను పార్టీ పరిష్కరిస్తుందనే చైతన్యాన్ని ప్రదర్శించి కామ్రేడ్ నందే 2022 ఫిబ్రవరిలో ఆశ పేరుతో గడ్‌చిరోలీ డివిజన్‌లోని అహెరీ కార్యక్షేత్రానికి వెళ్లింది. ఆమె అక్కడ పనిచేసిన అతి కొద్ది సమయంలోనే గ్రామాలతో, ప్రజలతో తాదాత్మ్యం చెందడానికి తీవ్రంగా కృషి చేసి సోదర కామ్రేడ్స్ అభిమానాన్ని చూరగొంది. తన పని తాను చేస్తునే సోదర కామ్రేడ్స్‌కు వారి పనులలో తోడ్పడడం ఆమె నుండి నేర్చుకోవలసిందే. అదే చైతన్యంతో, ఆమె ఎదుటివారిలోని తప్పులను సరిదిద్దడానికి బాధ్యతాయుతంగా వ్యవహరించేది.

సెప్టెంబర్ చివరి వారంలో అహెరీ దళం తన కార్యక్షేత్రంలో భాగంగా కపెవంచ గ్రామానికి వెళ్లింది. అక్కడి ప్రజానిర్మాణాలతో సమావేశాలు పూర్తి చేసుకొని వెళ్లడానికి సిద్ధమవుతున్న సమయంలోనే నమ్మక ద్రోహంతో పోలీసుల వలయంలో చిక్కుకుంది. పరిస్థితులను అర్థం చేసుకున్న కమాండర్ తన దళాన్ని సురక్షితంగా ఆ వలయం నుండి బయట పడేయడానికి ప్రయత్నిస్తుండగానే కాల్పులు ప్రారంభమయ్యాయి. మొదటి వలయాన్ని ఛేదించుకొని సురక్షితంగా బయట పడగలిగినప్పటికీ రెండవ వలయంలో పోలీసులు భారీ కాల్పులకు పాల్పడగా కామ్రేడ్ నందే తీవ్రంగా గాయపడింది. తూటా గాయంతో తీవ్ర రక్త స్రావం జరిగి ఇక తాను రాలేనని మిగిలిన కామ్రేడ్స్ క్షేమంగా రిట్రీట్ కావాలని చెయ్యెత్తి చివరి వీడ్కోలు చెప్పి అక్కడే అమరురాలైంది.


కుటుంబ సభ్యులు నందే శవాన్ని తమ గ్రామం తీసుకువెళ్ళి విప్లవ ప్రజల మధ్య విప్లవ సంప్రదాయాలతో జనతన సర్కార్ నాయకత్వంలో అంతిమయాత్ర, దహన సంస్కారం చేశారు. కామ్రేడ్ కుహడం నందే విప్లవ జీవితం నుండి మనం శత్రువు విసిరే సవాళ్లను ఏటికి ఎదురీదుతూ స్వీకరించే విప్లవ కమ్యూనిస్టు లక్షణాన్ని అలవర్చుకోవాలి. ఆమెలోని క్రమశిక్షణ అనుసరణీయం.పట్టుదలగా పనిచేయడం, విశ్వాసం చూరగొనడం, చొరవ కలిగి వుండడం, అంకితభావంతో త్యాగానికి వెనుకాడని ఉన్నత ఆదర్శాలను నేర్చుకుందాం.

జోహార్ కామ్రేడ్ కుహడం నందే! ఆశ విప్లవాశయాలను పరిపూర్తి చేద్దాం.

★


చదవండి! చదివించండి!!

ఆంధ్రప్రదేశ్ విప్లవోద్యమంతో జననాట్య మండలి 50 వసంతాల పయనం. నక్సల్బరీ, శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాటాల ప్రేరణతో ఏర్పడి భారత విప్లవోద్యమంలో, ప్రధానంగా సాంస్కృతిక క్షేత్రంలో అపారమైన సేవలు అందించిన ఆంధ్రప్రదేశ్ జననాట్యమండలి 2022 జులై నాటికి యాభై వసంతాలు పూర్తి చేసుకుంటున్నది. మునుపటి పీపుల్స్‌వార్ పార్టీ రాజకీయాలకు గొంతుగా తన కళా, సాహితీ రూపాల ద్వారా ప్రజలలో సుత్తీ కొడవలి






గుర్తుగా ఉన్న ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తిపట్టిన జననాట్యమండలి చరిత్ర వెలువడింది.

సంస్మరణ

# రక్తబంధంతో వర్గానుబంధాన్ని పెంచుకున్న వీరమాత మధురమ్మకు విప్లవ జోహార్లు

వీరమాత మల్లోజల మధురమ్మ నవంబర్ 1, 2022 సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తన స్వగృహం పెద్దపల్లిలో వృద్ధాప్యంలో గుండెపోటుతో అసువులు బాసింది. ఆమె గత కొంత కాలంగా అస్వస్థతతో హైదరాబాదు జీడిమెట్ల ఆస్పత్రిలో వైద్యం



చేయించుకుంటున్నది. కానీ ఆమె శరీరం మందులకు స్పందించని పరిస్థితులలో ఆమె చివరి కోరిక ప్రకారం వెంటిలెటర్ పై ఆమెను ఇంటికి తరలించారు. ఆమె తన ఇంటికి చేరి కన్ను మూసింది. కామ్రేడ్ మధురమ్మ విప్లవ సేవలను గుర్తు చేసుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీతో పాటు వివిధ పార్టీ కమిటీలు, విప్లవ ప్రజాసంఘాలు, సోదర విప్లవ సంస్థలు విప్లవ నివాళులు అర్పించాయి. ఆమె పార్థివ శరీరంపై ఎర్రగుడ్డను కప్పి అనేక మంది ప్రజా సంఘాల కార్యకర్తలు, విప్లవ సానుభూతిపరులు, అమరుల బంధు మిత్రుల కమిటీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున అంత్య క్రియలలో పాల్గొన్నారు. ఆ వీరమాతకు *'క్రాంతి'* విప్లవ జోహార్లర్పిస్తున్నది.

కామ్రేడ్ మధురమ్మకు అతి పిన్న వయసులోనే కుల, మతాచారాల ప్రకారం పెళ్లి కాగా కలిగిన సంతానంలో ఇద్దరు కుమారులను భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)కు అంకితం చేసింది. వాళ్లది దిగువ మధ్య తరగతి కుటుంబం. ఆమె భర్త మల్లోజల వెంకటయ్య కాంగ్రెస్ పార్టీ రాజకీయాలతో స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. కానీ, 1960ల నాటికి అది క్రమ క్రమంగా అవినీతిమయం, బంధుప్రీతి, విలువల పతనం అవుతోందని గ్రహించి ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నాడు. ఆయనవి కాంగ్రెస్ రాజకీయాలే అయినప్పటికీ హేతుబద్ధంగా వుండేవాడు. ఆయనకు అన్ని రకాల కమ్యూనిస్టులతో మంచి స్నేహం వుండేది. నిజాం వ్యతిరేక పోరాటంలో వారికి తన ఇంట్లో ఆశ్రయం ఇచ్చేవాడు.

కామ్రేడ్ మధురమ్మ ఇంటి పనులు చేస్తూ కష్టపడి తన పిల్లలను చదివించడానికి భర్తతో పాటు ఎంతో కృషి చేసింది. నక్సల్బరీ రాజకీయాలతో ప్రభావితులవుతున్న తమ కొడుకుల విప్లవ రాజకీయాలను ఆ తల్లి తండ్రులు ఎన్నడూ వ్యతిరేకించలేదు. ఇంట్లో ఎప్పుడూ కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీల రాజకీయ చర్చలు జరుగుతూ రాజకీయ వాతావరణం వుండేది. వెంకటయ్య చదివే అభ్యుదయ సాహిత్యం తన పిల్లలను కూడ చదవమని ప్రోత్సహిస్తూ వాటి సారాన్ని కొడుకులకు చెప్పేవాడు. తరువాతి క్రమంలో ఇంట్లోకి రష్యా, చైనా సాహిత్యాలు రావడం మొదలు కాగా, ఆయన వాటిని చదివేవాడు. మధురమ్మ కూడ తనకు బాల్యంలో చదువురాకపోయినా, స్వంతంగానే అక్షరాభ్యాసం చేసి ప్రగతిశీల పుస్తకాలతో పాటు విప్లవ సాహిత్యాన్ని చదవడానికి ఇష్టపడేది. అక్షరం అక్షరం కూడబలుక్కుంటూ కాసేపు తీరిక దొరికే మధ్యాహ్న వేళ మూడు మాసాలు చదివి అమ్మ నవల పూర్తి చేసింది. ఆమె పావెల్‌లో తన కొడుకులను చూసుకుంటే, కొడుకులు తమ అమ్మను 'అమ్మ'లా కావాలనీ కోరుకునేవారు. ఆ ఇంటి వాతావరణం సౌహార్ద్రపూర్వకంగా వుండేది.

ఎమర్జన్సీ కాలంలో తమ కొడుకు కోటేశ్వర్లు రహస్య జీవితానికి వెళ్లగా, ఇంటిపై పోలీసుల నిఘా మొదలైంది. కొడుకు జాడ చెప్పమనీ వేదింపులు ప్రారంభమైనాయి. ఎమర్జన్సీ ఎత్తివేసిన తరువాతి నుండి 1980ల ప్రారంభం వరకు ఇల్లు విప్లవపార్టీ కార్యకర్తలతో ఎంతో సందడిగా వుండేది. కోటేశ్వర్లుతో పాటు చిన్న కొడుకు కూడ విప్లవ రాజకీయాల ప్రభావంలోకి వెళ్లగా ఇద్దరు కొడుకులు తనకు దూరమవుతున్నారనీ ఆ తల్లి గుండె విలవిలలాడేది. కానీ, వారి విప్లవ కార్యక్రమాలకు మాత్రం ఆమె ఎన్నడూ అడ్డుచెప్పలేదు. సరికదా, ఇంటికి వచ్చే తన పిల్లల సహచరులను తన పిల్లలలాగే చూసుకునేది. వెంకటయ్య తన ఇంటికి ఎవరు వచ్చినా కుళ్లిపోతున్న కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు, సామాజిక పరిస్థితులు చాలా తీవ్రంగా చర్చించేవాడు. హింస,

# పీడిత ప్రజల పక్షాన నిలిచి విప్లవాన్ని ఆకాంక్షించిన శ్రీ పాక చంద్రయ్య కు జోహార్లు

నల్గొండ జిల్లా, చండూరు మండలం, పుల్లెం గ్రామ నివాసి శ్రీ పాక చంద్రయ్య (90 సంవత్సరాలు) నవంబర్ 7న అర్థ రాత్రి వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. భార్య ఎట్టమ్మ వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నది వారి పెద్ద కుమారుడు పాక హనుమంతు 1980 సంవత్సరంలో పీపుల్‌వార్ పార్టీలో చేరి పని చేస్తూ ఇవాళ ఆ పార్టీ సీ.పీ.ఐ. (మావోయిస్టు) కేంద్ర కమిటి సభ్యుడుగా ఉన్నత నాయకత్వ స్థానంలో బాధ్యతలు నిర్వహిస్తున్నడు. అతనిని చూడాలని తల్లి తండ్రులు ఆశగా ఎదురు చూసినా రాజ్య నిర్బంధం కారణంగా చూడలేక పోయారు అని పత్రికలో వచ్చింది.



విప్లవోద్యమంలో తమ బిడ్డలు నిర్వహిస్తున్న కృషిని, పీడిత ప్రజల్లో వారిపట్ల పెరుగుతున్న విశ్వాసాలను దూరం నుండి విని ఆనందపడే తల్లితండ్రులు త్యాగాలు గొప్పవి. తమ పరోక్షంలో ఉన్న వాళ్ళు ఈ సమాజానికి మేలు చేస్తున్నారన్న తృప్తి ఆ తల్లి, తండ్రుల్ని చివరి రోజుల్లో కూడా కష్టాలను, అధిగమించేలా చేయగలుగుతుంది అటువంటి త్యాగధనులకు 'క్రాంతి' పత్రిక వినమ్రంగా జోహార్లర్పిస్తుంది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నది.

విప్లవం త్యాగాలను కోరుతుంది. పీడిత ప్రజల పక్షాన నిలిచి పోరాడే వీరులతో పాటు, ఆ వీరులను కనిపెంచి పెద్దచేసి విద్యాబుద్ధులు నేర్పి తీర్చిదిద్దిన తల్లితండ్రుల శ్రమ, వారందించిన సామాజిక చైతన్యం విప్లవకారుల కార్యాచరణలో సదా మార్గదర్శకంగా ఉంటుంది. ముందు తరాల పోరాట సాంప్రదాయం, త్యాగాలు లేకుండా భవిష్యత్తరాల పురోగమనం, విజయాలు సాధ్యం కాదు.

---

అహింసల ప్రస్తావన లేకుండా తన కొడుకుల రాజకీయాలను సమర్థించేవాడు.

1980ల మధ్య వరకే ఉత్తర తెలంగాణ జిల్లాలలో పోలీసులు విప్లవకారుల కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి ఇళ్లపై దాడులను తీవ్రతరం చేశారు. సాధారణ ప్రజలను చెప్పనలవికాని హింస, వేదింపులకు గురి చేస్తూ రైతులతో జైళ్ల నింపారు. విప్లవకారుల కుటుంబీకులను అరెస్టు చేసి జైలు పాలు చేయడం, వారిని చిత్ర హింసలకు గురిచేయడంతో పాటు వారి ఇండ్లు కూల్చడం తెలంగాణ వ్యాప్తంగా ఒక కేంపెయిన్‌లాగానే కొనసాగించారు. అలాంటి దాడులకు వెంకటయ్య కుటుంబం కూడ గురికాక తప్పలేదు. వాళ్ల పిల్లలను లొంగదీసుకోవడానికి వాళ్ల ఇంటిని రెండు సార్లు పోలీసులు కూల్చారు. వారు తాటి కమ్మల గుడిసెలో వుంటూనే తమ బిడ్డల కార్యక్రమాల పట్ల సానుభూతితో వుండేవారు. వెంకటయ్య స్వాతంత్ర్య సమరయోధుడే అయినప్పటికీ, ఆయనను ప్రభుత్వం తామ్రపత్రంతో సత్కరించినప్పటికీ పోలీసులు మాత్రం అర్ధరాత్రి వేళ ఇంటిపై దాడి చేసి నిద్దురలేపి బయటికి తీసుకువెళ్లి అత్యంత అవమానకరంగా దూషించి నక్సలైట్ కొడుకులను కన్నావంటూ ఆయనను ఎంతో కించపరిచేవారు. వారు ఎన్ని రకాలుగా వేదించినా ఆ తల్లి తండ్రులు వారి దూషణలకు, ఛీత్కారాలకు, కౌన్సిలింగులకు ఎన్నడూ లొంగలేదు. తమ బిడ్డలను లొంగిపోవాలనీ కోరలేదు. 1997 డిసెంబర్‌లో వెంకటయ్య కన్నుమూశాడు.

మధురమ్మ జీవితాంతం తన కొడుకుల కోసం నిరీక్షిస్తూనే గడిపింది. కడసారి చూపైనా దక్కుతుందేమోనన్న ఆశ ఆమె ఎన్నడూ వదలుకోలేదు. తద్భిన్నంగా 2011లో ఆమె నడిపి కొడుకు కోటేశ్వర్లును (కిషన్‌జీ, భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు) పశ్చిం బెంగాల్‌లో బూటకపు ఎన్‌కౌంటర్‌లో పోలీసులు కాల్చి చంపారు. ఆయన శవాన్ని ఇంటికి తీసుకువెళ్లడంతో, విగతజీవిగా వచ్చిన కొడుకును చూసి కన్నతల్లి గుండె తట్టుకోలేక పోయింది. గత 20 ఏళ్లకు పైగా పెద్దపల్లికి కానీ, జిల్లాకు కానీ, కొత్తగా పోలీసు అధికారులు కలెక్టర్లు ఎవరు వచ్చినా మధురమ్మతో కౌన్సిలింగ్ చేయకుండా వదలలేదు. చివరికి కమిషనర్ ఆఫ్ పోలీసు సత్యనారాయణ 2021లో కొరోనా కాలంలో ఆమెను కౌన్సిలింగు చేసి మిగిలిన కొడుకును పిలిపించాలనీ కోరాడు. బహుశ, ఇక అదే ఆమె జీవితంలో అధికారుల నుండి ఎదుర్కొన్న చివరి కౌన్సిలింగ్ అయి వుంటుంది. ఏ అధికారి తన వద్దకు వెళ్లినా ఆమె నిర్ద్వంద్వంగానే తన కొడుకుల కార్యకలాపాలను సమర్థిస్తూ మాట్లాడేది. వారిని తానుగా ఎన్నడూ లొంగిపోవాలనీ కోరలేదు. ఆమె వారి తీపి మాటలకే కానీ, సత్కారాలకే కానీ, రకరకాల పన్నాగాలకు ఎన్నడూ లొంగలేదు. ఆమె చివరి వరకూ తన కొడుకుల పక్షం నిలిచి మిగిలిన తన కొడుకు తన ఆశయాల సాధనలో చివరి వరకూ నిలువాలనీ, గెలువాలనీ కోరుకున్న ధీశాలి మధురమ్మ. ఆమె నిండా నూరేళ్ల వయసులో 'పెద్దపల్లి పెద్దవ్వ' గా ప్రజల మన్ననలందుకొని కన్ను మూసింది. విప్లవోద్యమం అలాంటి తల్లుల విప్లవ సేవలకు సదా ఋణపడి వుంటుంది. ★

# తెలంగాణ వుద్యమ తొలితరం రైతు నేత
# కోడి రామస్వామి అమర్ రహే

**"మన ఊళ్లో నాన్న నాయకత్వంలో భూస్వాముల దోపిడీకి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినందువలన, భూస్వాముల పేద ప్రజలకు పంచినందున, భూస్వాములు వారి రాజ్యం కలసికట్టుగా మనపై నిర్బంధాన్ని ప్రయోగించారు. దీంతో మన కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా, భౌతికంగా చాలా సమస్యలు ఎదుర్కొంది. అరెస్టులు, జైలు, దెబ్బలు మన కుటుంబానికి సాధారణమయ్యాయి.....సమాజంలో డబ్బుల కోసం ఏదైనా చేయడానికి సిద్ధపడే ఈ రోజులలో విలువల కోసం కష్టాలను ఆహ్వానించి ఆచరించిన మీ జీవిత ఆచరణ ఆదర్శప్రాయమైనది".** తన తండ్రి మరణవార్త విన్న కూతురు డివిజనల్ కమిటీ మెంబర్ కామ్రేడ్ నిర్మల రాసిన ఉత్తరం నుండి ఉటంకింపు.



తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా (ప్రస్తుతం సూర్యాపేట జిల్లా) ఎర్రబాడు గ్రామంపై రజాకార్లు దాడి చేయడంతో కోడి రామస్వామి తాతా కుటుంబం అక్కడి నుండి నర్సంపేట అటవీ ప్రాంతానికి తరలివచ్చి బుధరావుపేట ఊరును పొందుపరచుకోక తప్పలేదు. కోడి రామస్వామి అక్కడే పెరిగి పెద్దయ్యాడు. 1980లో నర్సంపేట తాలుకాలో పాత పీపుల్స్‌వార్ పార్టీ నాయకత్వంలో విప్లవోద్యమ కార్యక్రమాలు ప్రారంభం కావడంతో అమరులు వెంకటరమణ, సోమన్నల నాయకత్వంలో కోడి రామస్వామి విప్లవ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాడు. ఆ ప్రాంతంలోని కరుడుగట్టిన భూస్వాములకు వ్యతిరేకంగా, గూండా రాజకీయాలలో ఆరితేరిన యంసీపీఐకి ఓంకార్ అరాచకాలకు వ్యతిరేకంగా నిలిచి పోరాడాడు. ఆ క్రమంలో ఆయన పార్టీ సభ్యుడిగా ఎదిగాడు. గ్రామంలో రైతు కూలీ సంఘ నిర్మాణానికై అహర్నిషలు కృషి చేశాడు. గ్రామ పార్టీ సెల్ కార్యదర్శిగా ఆ ఊళ్లో వుండి పని చేస్తూ తుదకు పోలీసుల రోజువారి చిత్రహింసలు భరించలేక మరో ఊరికి వలస పోయాడు.

కామ్రేడ్ కోడి రామస్వామి తాను పార్టీకి ఎంత నిబద్ధతతో పని చేశాడో, తన కుటుంబాన్ని, బంధు మిత్రులను విప్లవ రాజకీయాలలోకి తేవడంలో అలుపెరుగని కృషి చేశాడు. ఆయన పెద్ద సోదరుడు కామ్రేడ్ కోడి సోమయ్య పోలీసుల చిత్రహింసలకు తాళలేక అమరుడయ్యాడు. ఆయన బావ మరిది కామ్రేడ్ మురళీని పోలీసు దర్బార్ నిర్వహించి గ్రామబహిష్కరణ చేశారు. కామ్రేడ్ రామస్వామి మరో సోదరుడు కామ్రేడ్ కోడి ఎర్రసోమన్నను పోలీసులు లొంగదీసు కోవడానికి విశ్వ ప్రయత్నాలు చేయగా తుదకు ఆయన ఆత్మహత్యకైనా సిద్ధపడి అంతిమంగా ఊరు వదలి వెళ్లిపోయాడు. కానీ పార్టీకి ద్రోహం చేయలేదు. రామస్వామి దగ్గరి బంధువు కామ్రేడ్ బోరా వెంకన్న పోలీసుల థర్డ్ డిగ్రీ చిత్రహింసలను భరించి పార్టీకి ద్రోహం చేయలేక ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా కామ్రేడ్ కోడి రామస్వామి నిస్వార్థంగా తన కుటుంబాన్ని, బంధు మిత్రులను విప్లవ కార్యక్రమాలలో క్రియాశీల కార్యకర్తలుగా మలిచాడు.

కోడి రామస్వామి వందలాది ఎకరాల భూమిని పేద రైతు కూలీలకు ముందుండి పంచాడు. ఆయనపై పోలీసులు 100కు పైగా తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టి 8 సార్లైనా జైలుకు పంపి వుంటారు. అయినా ఆయన అదరలేదు, బెదరలేదు. నమ్మిన విప్లవ పార్టీ రాజకీయాల కోసం తుది శ్వాస విడిచేవరకు నిజాయితీగా నిలబడిన రైతు యోధుడు కామ్రేడ్ కోడి రామస్వామి. ఆయన తన కూతురు విప్లవ కార్యక్రమాలలో పాల్గొనడాన్ని హృదయపూర్వకంగా సమర్థించాడు. ఆమె పూర్తికాలం విప్లవోద్యమంలో పని చేయడానికి సిద్ధపడినపుడు ఎంతో సంతోషించి సాగనంపాడు. కోడి రామస్వామిని విప్లవ రాజకీయాలకు దూరం చేయాలనీ పోలీసులు అనేక రకాలుగా ప్రయత్నించారు. ఆయన ఇల్లును కూల్చారు. తిండి గింజలను పనికిరాకుండా చేశారు. 1990లలో పార్టీకి జరిగిన భారీ నష్టాలతో రామస్వామి చలించిపోయాడు. వాటిని ఎందుకు అరికట్టలేకపోతున్నారనీ బాధపడేవాడు. ఆయన తుదివరకు పార్టీ క్షేమాన్ని, వికాసాన్ని, విస్తరణను కోరుకొని భారత నూతన ప్రజాతంత్ర విప్లవ సాధనకై నిజాయితీగా పని చేశాడు. తుదివరకు ఆయన నమ్మిన ఆశయాల కోసం ముదిమి వయసును లెక్క చేయకుండా పని చేస్తూ అసువులు బాసిన తొలితరం రైతు యోధుడు కామ్రేడ్ కోడి రామస్వామి. ఆయన మరణం పట్ల *క్రాంతి* సంతాపం తెలుపుతూ వారి ఆశయాలు ఫలించి తీరుతాయనీ హామీనిస్తున్నది.

**"నా తమ్ముడు, నా కొడుకు ద్రోహానికి గురై అమరులైనారు. నా కోడలు శతృవుతో పోరాడుతూ అమరురాలైంది. రేపు నీవు యుద్ధంలో శతృవు బలగాలలో ఒక్కడినైనా నేలకూల్చకుండా నీ నెత్తురు చిందించకూడదు"**– కామ్రేడ్ కోడి రామస్వామి గెరిల్లాగా మారిన తన కూతురుతోఅన్న మాటలు. ☆

## చివరి పేజీ నుండి

బిహార్, ఝార్ఖండ్ రాష్ట్రాలతో పాటు దేశంలోని ఉద్యమ ప్రాంతాల్లో జల్-జంగల్-జమీన్‌పై ఆదివాసుల, పీడిత ప్రజల అధికారం కోసం, ఆదివాసీ ప్రాంతాల్లో 5వ షెడ్యూల్‌ను, 6వ షెడ్యూల్‌ను అమలు చేయాలని అంటే గ్రామసభలకు అధికారాలు కల్పించాలని, ఆదివాసీ ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని పోరాటాలు సాగుతున్నాయి, నూతన అటవీ చట్టం/నియమావళి జూన్, 2022కు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలు కొనసాగుతూ విస్తృతమవుతున్నాయి.

వ్యవసాయ రంగాన్ని, అడవులను కార్పొరేట్లకు అప్పగించడానికి వ్యతిరేకంగా, ఉద్యమ ప్రాంతాలను సైనికీకరించడానికి వ్యతిరేకంగా ఉద్యమ ప్రాంతాల్లో, బయట ప్రజా ఆందోళనలు కొనసాగుతున్నాయి. దండకారణ్యంలో డ్రోను దాడులను నిరసిస్తూ దేశీయంగా, అంతర్జాతీయంగా ప్రజా పోరాటాలు జరుగుతున్నాయి.

భీమా కోరేగావ్ తదితర కుట్ర కేసుల్లో బంధించబడిన రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని 'ఉపా' తదితర ఫాసిస్టు చట్టాలను రద్దు చేయాలని ప్రజా పోరాటాలు కొనసాగుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ (ఐసీఎస్‌పీడబ్ల్యుఐ) నాయకత్వంలో మన పార్టీపై, విప్లవోద్యమంపై దళారీ పాలకవర్గాల ఫాసిస్టు దాడికి వ్యతిరేకంగా, రాజకీయ ఖైదీల విడుదల కోసమూ, భారత ప్రజాయుద్ధానికి మద్దతుగా దాదాపు 30 దేశాలలో సంఘీభావ ఉద్యమాలు పెరుగుతున్నాయి.

పార్టీ 18వ వార్షికోత్సవం సందర్భంగా రానున్న రోజుల్లో అమలు చేయాల్సిన 5 కర్తవ్యాలను కేంద్రకమిటీ యావత్తు పార్టీ ముందుంచింది. వీటి వెలుగులో దృఢసంకల్పంతో మన రాజకీయ, నిర్మాణ, సైనిక కృషి కొనసాగించాలి.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

అంతర్జాతీయంగా 2008 నుండి కొనసాగుతున్న ఆర్థిక సంక్షోభంలో స్వల్ప వెసులుబాట్లు వున్నప్పటికీ సామ్రాజ్యవాద ద్రవ్య, ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతూనే వుంది. దీంతో ఈ దేశాలు ప్రపంచీకరణ విధానాలతో వెనకబడిన దేశాల్లో పలుకుబడి ప్రాంతాల కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుండడంతో పాటు అక్కడి ప్రజానీకంపై దోపిడీని తీవ్రతరం చేయడంతో పాటు ప్రపంచ పునర్విభజన కోసం యుద్ధాలను ఆశ్రయిస్తున్నాయి.

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి కూరుకుపోతున్నదని ప్రపంచ బ్యాంకు (డబ్ల్యుబీ), అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎమ్ఎఫ్) సంస్థలే ప్రకటిస్తున్నాయి. ఈ మాంద్యానికి తక్షణ కారణాలుగా కోవిడ్ విపత్తు, ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కనిపిస్తున్నప్పటికీ గత మూడు దశాబ్దాలుగా ఆయా దేశాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలే ప్రధాన కారణం. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల అమలుతో సామ్రాజ్యవాదానికీ పీడిత జాతులకు, ప్రజలకు మధ్య వైరుధ్యం రోజురోజుకు తీవ్రతరమవుతూ వస్తోంది. ఈ విధానాల అమలులో భాగంగా సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలు లాభాలు అర్జించి, తరలించేందుకు వీలుగా అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి వెనకబడిన దేశాల దళారీ పాలకులు ఆంక్షలు లేని అనుమతులు ఇచ్చిన ఫలితంగా వెనకబడిన దేశాల్లో సామ్రాజ్యవాద దోపిడీతోపాటు ఆయా దేశాల్లో వాటి దళారులయిన దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల దోపిడీ పీడనలు పెరిగిపోయాయి. ఈ దేశాలన్నింటా కాలంచెల్లిన అర్ధభూస్వామ్య దోపిడి కొనసాగుతూనే వుంది. దీంతో ప్రస్తుతం పనామా, టునీషియా, ఈక్వెడార్, కెన్యా, ఇథియోపియా, ఎల్‌సాల్వడార్, అర్జెంటీనా, అఫ్ఘానిస్తాన్, పెరూ, ఘనా, నేపాల్, పాకిస్తాన్, భూటాన్, బంగ్లాదేశ్, ఈజిప్ట్, ఫిలిప్పీన్స్, భారతదేశం వగైరా దేశాలన్నీ ద్రవ్య లోటు, వాణిజ్య లోటు, విదేశీ మారక ద్రవ్య కొరతలు ఎదుర్కొంటున్నాయి. అన్ని దేశాలు అధిక ధరలు, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం, రుణభారంలో చిక్కుకున్నాయి. వీటన్నింటితో ఆయా దేశాల ప్రజల బతుకులు దుర్భరంగా మారుతున్నాయి.

శ్రీలంక, పాకిస్తాన్, నేపాల్ తదితర దేశాల్లో ఆహార, ఆర్థిక సంక్షోభం ఫలితంగా రాజకీయ సంక్షోభాలు తలెత్తుతున్నాయి. పాలకవర్గ ముఠాల మధ్య వైరుధ్యాలు తీవ్రతరమవుతున్నాయి. దీంతో ప్రజలు సమరశీల పోరాటాల్లో కదులుతున్నారు.

ఈ స్థితిలో రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రపంచంలో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యుద్ధం వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలలో ప్రజలు వీధుల్లోకి వచ్చి పోరాటాలకు దిగుతున్నారు. ఈ స్థితిలో 'యుద్ధం వద్దు-శాంతి కావాలి', 'యుద్ధాన్ని వెంటనే నిలిపి వేయాల'నే డిమాండ్‌తో ప్రపంచ కార్మికవర్గం పోరాడడంతో పాటు ఈ యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రతరమవుతున్న ఆర్థిక సంక్షోభాన్ని ఉపయోగించుకుని అన్ని దేశాల్లో దోపిడీ పాలకవర్గాలకు వ్యతిరేకంగా వర్గ పోరాటాలను-గెరిల్లాయుద్ధం కొనసాగే దేశాలలో వర్గ పోరాటాలను, గెరిల్లాయుద్ధాన్ని తీవ్రతరం చేయాలి.

ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమవుతుంటే మరోవైపు అమెరికా చైనాను రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటోంది. తైవాన్ తమ దేశంలో అంతర్భాగం కాబట్టి తైవాన్‌లో అమెరికా ప్రతినిధులు తమ ఆమోదం లేకుండా పర్యటించకూడదని చైనా చేసిన హెచ్చరికను బేఖాతరు చేస్తూ ఆగస్టు 3న అమెరికా ప్రతినిధుల సభ స్పీకరు నాన్సీ పెలోసీ తైవాన్ పర్యటన చేసింది. ఈ పర్యటన సందర్భంగా తైవాన్ అధ్యక్షురాలు త్సాయ్ ఇంగ్‌వెన్‌తో సమావేశ అనంతరం పెలోసీ విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో, తైవాన్‌ను తాము ఒంటరిగా వదిలేయబోమని, ఈ దేశానికి అమెరికా మద్దతు అత్యంత కీలకమని, తైవాన్ స్వయం పరిపాలనకు తాము మద్దతుగా వుంటామని స్పష్టం చేసింది. ఇది ఐక్యరాజ్యసమితి ఆమోదించిన, అమెరికా, చైనాలు సంయుక్తంగా ఆమోదించిన 'ఒకే చైనా' విధానానికి వ్యతిరేకం. దీంతో చైనా, అమెరికా దేశాల మధ్య

ఘర్షణకు తైవాన్ కేంద్ర బిందువుగా మారింది.

తైవాన్‌ను చైనా నుండి విడదీసి పూర్తిగా తన పక్షాన నిలబెట్టుకోవడానికి, ప్రపంచంలో అన్ని రంగాల్లో ఎదుగుతూ తనకు బలమైన పోటీదారుగా నిలుస్తున్న చైనాను కట్టడి చేయడానికి, చుట్టుముట్టడానికి తన ఆసియా-పసిఫిక్ భౌగోళిక-రాజకీయ వ్యూహంలో తైవాన్‌ను భాగం చేయడానికి అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు తైవాన్‌ను తమ దేశంలో తిరిగి కలుపుకునే చైనా ఏకీకరణను శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యతను ఇవ్వకుండా చైనా మిలిటరీ బల ప్రయోగానికి సన్నద్ధమవున్నది. ఈ స్థితిలో చైనా వ్యతిరేక అమెరికా యుద్ధోన్మాద చర్యలు ప్రపంచాన్ని యుద్ధం అంచుల్లోకి నెడుతున్నాయి. ప్రపంచ పీడిత ప్రజలు అమెరికా యుద్ధోన్మాదాన్ని, చైనా మిలిటరీజాన్ని ఖండించాలి. చైనాకు వ్యతిరేకంగా, చైనా సముద్రంతో పాటు ఆసియా-పసిఫిక్ సముద్ర ప్రాంత దేశాల సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను దెబ్బతీసి పెత్తనం చెలాయించడానికి అమెరికా నాయకత్వాన ఏర్పడిన వివిధ కూటములను వ్యతిరేకించాలి. చైనా దేశ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యాన్ని ఖండించాలి. తైవాన్‌ను దేశంలో కలుపుకునే దేశ ఏకీకరణను శాంతియుతంగా, సామరస్యంగా పరిష్కరించుకోవడానికి ప్రాధాన్యతను ఇవ్వకుండా మిలిటరీ బల ప్రయోగానికి సన్నద్ధమవుతున్న సామ్రాజ్యవాద చైనా దూకుడును ఖండించాలి. ప్రపంచ శాంతి కోసం పోరాడాలి.

అమెరికా అగ్రరాజ్య హోదాను కోల్పోయి 'బహుధృవ ప్రపంచం' ఉనికిలోకి రావడంతో అమెరికా దాన్ని సవాల్ చేస్తూ తన ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యర్థి సామ్రాజ్యవాద దేశాలయిన రష్యా, చైనాలతో తీవ్రమైన ఘర్షణ పడుతున్న ఫలితమే ఉక్రెయిన్-రష్యా యుద్ధం. ఈ యుద్ధం అమెరికా నాయకత్వంలోని నాటో దేశాలకు రష్యాకు మధ్య సాగుతున్న పరోక్ష యుద్ధమే (ప్రాక్సీవార్). మరోవైపు అమెరికా తైవాన్‌ను ఎగదోస్తూ చైనాను రెచ్చగొడుతోంది. దీంతో మూడవ ప్రపంచ యుద్ధ ప్రమాదం పెరుగుతూ, ప్రపంచ శాంతికి పెనుముప్పు ఏర్పడుతోంది. ఈ స్థితిలో ప్రపంచ శాంతిని నెలకొల్పాలంటే పెట్టుబడిదారీ-సామ్రాజ్యవాద వ్యవస్థను నిర్మూలించి సోషలిస్టు-కమ్యూనిస్టు వ్యవస్థను నెలకొల్పడమే మార్గం. అందుకు ప్రపంచ దేశాల కార్మికవర్గం, కార్మికవర్గ పార్టీలు తమ తమ దేశాల్లో వర్గ పోరాటాల్ని తీవ్రతరం చేస్తూ, విప్లవం కోసం చురుకైన సన్నాహాలు చేస్తూ సంఘటితపడి అంతర్జాతీయ వేదికల ద్వారా తమ కృషిని తీవ్రతరం చేయాల్సిన అవసరం వుంది. .

దోపిడీ వర్గ కులాల్లోని ఆర్థికంగా వెనుకబడినవారికి విద్యా సంస్థలలో, ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సరైందేననే సుప్రీంకోర్టు నవంబర్ 7 తీర్పుతో బీసీ, ఎస్‌సీ, ఎస్‌టీల రిజర్వేషన్లకు ముప్పు ఏర్పడింది. ఇది రాజ్యాంగ విరుద్ధమైన తీర్పు. బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో కూడిన 130వ రాజ్యాంగ సవరణకు వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా విశాల పీడిత సామాజిక సెక్షన్లను, వారికి మద్దతుగా విశాల ప్రజానీకాన్ని కదిలించి పోరాడాల్సిన అవసరం ఉంది.

మోదీ ప్రభుత్వం గత 8 సంవత్సరాల్లో అమలుచేసిన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల్లో భాగంగా పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ, కోవిడ్ లాక్‌డౌన్లతో, పలు రైతు, కార్మిక, చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారుల, ఆదివాసీ, మత మైనారిటీ వ్యతిరేక చట్టాలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినిపోయింది. దీంతో చిన్నపెట్టుబడిదార్లు చితికిపోయారు. మధ్యతరగతి, కార్మికులు, రైతాంగం మొత్తంగా దేశ ప్రజానీకపు ఆర్థిక స్థితి ఘోరంగా దెబ్బతినిపోయింది. వీటికితోడు రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్త ఆహార, చమురు సంక్షోభపు తాకిడికి భారత ఆర్థిక వ్యవస్థ మాంద్యంలో కూరుకుపోయి రానున్న రోజుల్లో ఆర్థిక సంక్షోభం, ఆకలి సంక్షోభాలు తలెత్తనున్నాయి.

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

గత సంవత్సర కాలంలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ ప్రజాయుద్ధంలో సాధించిన విజయాలను పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాల సందర్భంగా ఎత్తిపడదాం. ఆ విజయాలతో అటవీ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో ప్రజానీకాన్ని ఉత్తేజపరుచుదాం. 'సమాధాన్' విప్లవ ప్రతిఘాతక దాడిని ఎదిరించి నిలిచిన విప్లవోద్యమపు అజేయతను ఎలుగెత్తి చాటుదాం. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితికి తగిన రూపాలను ఎంచుకుని పీఎల్‌జీఏ వార్షికోత్సవాలను జరుపుకుందాం. యువతి-యువకులను పెద్దఎత్తున పీఎల్‌జీఏలోకి భర్తీ (రిక్రూట్) చేసుకుందాం. ఆయా ప్రాంతాల పరిస్థితులపై ఆధారపడి ప్రతిఘటనా కార్యక్రమాన్ని చేపట్టుదాం.

అంతర్జాతీయంగా, దేశీయంగా ప్రధాన, ప్రముఖ వైరుధ్యాలు పదునెక్కుతున్న ఫలితంగా విప్లవానుకూల పరిస్థితులు పెరుగుతున్నాయి. వీటి ఫలితంగా రానున్న రోజుల్లో ప్రపంచంలో, దేశంలో ప్రజాపోరాటాల వెల్లువతో పాటు ప్రపంచవ్యాప్తంగా మూడవ వరుస విప్లవాల వెల్లువ తలెత్తనుంది. ఆ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవడానికి మన పార్టీని, ప్రజావిముక్తి గెరిల్లా సైన్యాన్ని (పీఎల్‌జీఏ), ఐక్యసంఘటనను సంఘటితం చేసుకుని బలోపేతం చేసుకోవాలి.విప్లవ పార్టీ, ప్రజాసైన్యం, ఐక్యసంఘటన లేకుండా విప్లవాలు విజయవంతం కావనే మార్క్సిస్టు సార్వజనీన నియమాలు రూపొందాయి. అందుకోసం ఈ ప్రజాపోరాటాల వెల్లువను ఉపయోగించుకుని మన ప్రజాపునాదిని, స్వీయాత్మక శక్తులను, పార్టీని, పీఎల్‌జీఏను, ఐక్యసంఘటనను బలోపేతం చేసుకుందాం, ఉద్యమ ప్రాంతాలను పెంచుకుందాం. ఈ కర్తవ్య సాధన కోసం మాస్‌వర్క్-మిలిటరీ వర్క్‌ను విస్తృతం-తీవ్రతరం చేద్దాం. దీని ఆధారంగా వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేస్తూ శత్రు విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని ఓడిద్దాం, విప్లవోద్యమాన్ని పురోగమింపజేద్దాం. అంతిమ విజయం మనదే.

సెంట్రల్ మిలిటరీ కమిషన్,
నవంబర్ 7, 2022. సీ.పీ.ఐ. (మావోయిస్టు)

# దేశవ్యాప్తంగా వర్గ పోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేద్దాం!
# ప్రజా పునాదిని బలోపేతం చేసుకుందాం!
# విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని ఓడిద్దాం!
# ప్రజాయుద్ధాన్ని పురోగమింపచేద్దాం!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

త్వరలో డిసెంబర్ 2 రాబోతుంది. ఈ డిసెంబర్ 2తో మన వీర ప్రజావిముక్తి గెరిల్లా సైన్యానికి (పీఎల్‌జీఏ) 22 ఏళ్లు నిండుతాయి. ఈ సందర్భంగా డిసెంబర్ 2 నుండి 8 వరకు పీఎల్‌జీఏ 22వ వార్షికోత్సవాలను దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో, దృఢ సంకల్పంతో, ఘనంగా జరపాల్సిందిగా యావత్తు పార్టీ శ్రేణులకు, పీఎల్‌జీఏ యూనిట్లకు, విప్లవ ప్రజా ప్రభుత్వాలకు, ప్రజాసంఘాలకు, విప్లవ ప్రజానీకానికి సీఎమ్‌సీ పిలుపునిస్తోంది. దేశవ్యాప్తంగా ప్రజాయుద్ధ నిర్మూలనకు శత్రువు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్' దాడిని తిప్పికొట్టాల్సిందిగా వర్గపోరాటాన్ని-గెరిల్లాయుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేస్తూ ప్రజాపునాదిని పెంచుకుంటూ, గెరిల్లా సైనిక శక్తిని పెంచుకుంటూ ప్రజాయుద్ధాన్ని పురోగమింపజేయాల్సిందిగా పిలుపునిస్తోంది.

భారత నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేసే లక్ష్యంతో, 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడించడానికి పోరాడుతూ గత 11 నెలల కాలంలో (2021 డిసెంబర్ నుండి 2022 నవంబర్ వరకు) దేశవ్యాప్తంగా 132 మంది కామ్రేడ్స్ అమరులయ్యారు. సెంట్రల్ రీజనల్ బలగాలలో ఒకరు, దండకారణ్యంలో 89 మంది, బిహార్-ఝార్ఖండ్‌లో 17 మంది, పశ్చిమ బంగ్‌లో ఒకరు, తెలంగాణలో 15 మంది, ఆంధ్రప్రదేశ్‌లో ఒకరు, ఒడిశాలో ముగ్గురు, పశ్చిమ కనుమల్లో ఒకరు, ఎమ్ఎమ్‌సీలో ముగ్గురు కామ్రేడ్స్ అమరులయ్యారు. వీరిలో 36 మంది మహిళా కామ్రేడ్స్ వున్నారు.

ఈ అమరులలో డీకే ఎస్‌జడ్‌సీ సెక్రటేరియట్ సభ్యురాలు కామ్రేడ్ నర్మద (ఉప్పుగంటి నిర్మల), బీజే సాక్ సెక్రటేరియట్ సభ్యుడు కామ్రేడ్ రూపేష్ (సందీప్ యాదవ్), పశ్చిమ బంగ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ప్రకాష్ (పింటూ మహాతో), ఐదుగురు జెడ్‌సీ/డీవీసీ/డీసీ సభ్యులు కామ్రేడ్ డప్పు రమేష్ (ఆంధ్రప్రదేశ్), శంకర్‌రావు (డీకే), ప్రవీణ్ (బీజే), నాగేష్ (ఎంఎంసీ), దర్శన్ (డీకే), 14 మంది ఏసీ/పీపీసీ సభ్యులు, 22 మంది పార్టీ/పీఎల్‌జీఏ సభ్యులు, 51 మంది ప్రజానిర్మాణాల కార్యకర్తలు, సుదీర్ఘకాలం పాటు మన పార్టీకి, విప్లవోద్యమానికి దృఢమైన మద్దతునిచ్చిన కామ్రేడ్ మల్లోజుల మధురమ్మ సహా ఐదుగురు సానుభూతిపరులు, ముగ్గురు మాజీ కార్యకర్తలు, ఒక గ్రామస్థుడు ఉన్నారు. 28 మంది కామ్రేడ్స్ వివరాలు అందవలసి ఉంది. వీరితో పాటు దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలలో పనిచేసే పలువురు విప్లవ, ప్రగతిశీల, ప్రజాస్వామిక ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, మేధావులు, విప్లవ సానుభూతిపరులు, మిత్రులు కన్నుమూసారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సీపీజీ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి ఆండ్రియాస్ వోగియాట్జోగ్లో, ఆఫ్ఘనిస్తాన్ (సీ.ఎం.పీ.ఏ.) కేంద్ర కమిటీ ముఖ్య సభ్యుడు కామ్రేడ్ సలీమ్ తదితర కామ్రేడ్స్ అమరులయ్యారు. ఈ అమరులందరికీ సీఎమ్‌సీ విప్లవ జోహార్లు అర్పిస్తోంది.

అమరులు ఆచరించిన కమ్యూనిస్టు జీవన విలువలను, శత్రువుకు తలవంచని వారి ధీరోదాత్తతను, చావుకు వెరవని, అలుపెరగని పోరాటశైలిని, ప్రజలపట్ల వారి అంకితభావాన్ని, సేవాభావాన్ని, త్యాగనిరతిని ఆదర్శాలుగా తీసుకుని ఆచరిద్దాం, వారి త్యాగాలను ఎత్తిపడదాం. వారి ఆశయ సాధన కోసం చివరిశ్వాస వరకు పోరాడుదామని శపథం చేద్దాం.

డిసెంబర్ 2021 నుండి నవంబర్ 2022 వరకు గడిచిన 11 నెలల కాలంలో మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ దేశవ్యాప్తంగా వివిధ గెరిల్లా జోన్లలో, ఎర్ర ప్రతిఘటనా ప్రాంతాల్లో దాదాపుగా 200 గెరిల్లాయుద్ధ చర్యలు నిర్వహించింది. ఈ చర్యల ద్వారా శత్రు పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలకు చెందిన 31 మందిని నిర్మూలించి, 154 మందిని గాయపరిచింది. వారి నుండి 7 ఆధునిక ఆయుధాల్ని, వందలాది తూటాల్ని, ఇతర యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకుంది. 69 మంది పోలీసు ఇన్‌ఫార్మర్లను, 7 గురు దోపిడీ రాజకీయ నాయకులను, ఆరుగురు ప్రజా శత్రువులను, ఆరుగురు ద్రోహులను నిర్మూలించింది. అనేక చోట్ల ప్రభుత్వ ఆస్తులను, దళారీ నిరంకుశ పెట్టుబడిదార్ల దోపిడి ఆస్తులను ధ్వంసం చేసింది. దాదాపు 100 ఎన్‌కౌంటర్లలో పోలీసు, పారామిలిటరీ, కమాండో బలగాలను పీఎల్‌జీఏ బలగాలు ప్రతిఘటించాయి.

మొత్తంగా చూస్తే ఈ 11 నెలల కాలంలో విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్'-ప్రహార్ దాడిని ఓడించేందుకై మన పీఎల్‌జీఏ బలగాలు శత్రు సాయుధ బలగాలపై డెలిబరేట్ ఆంబుష్‌లు, అపార్చునిటీ ఆంబుష్‌లు, స్నైపర్ చర్యలు, బూబీట్రాపు, రిమోట్ చర్యలు, సాబొటేజ్ చర్యలు, శత్రు సప్లయిల స్వాధీనం, ఇన్‌ఫార్మర్ల నిర్మూలన, విప్లవ ప్రతిఘాతకుల నిర్మూలన, ప్రజా శత్రువుల నిర్మూలన, పోలీసు క్యాంపులపై ఇంప్రూవైజ్‌డ్ ఆర్టిలరీతో షెల్లింగ్ చేయడం, స్పైక్ హోల్స్ తవ్వి అందులో కొయ్యలు/రాడ్లు పాతడం వగైరా ఎత్తుగడలను ఉపయోగించి టీసీఓసీలను, ప్రతిఘటన చర్యలను కొనసాగించాయి.

గత రెండు సంవత్సరాలుగా దండకారణ్యంలో పోలీసు క్యాంపులకు, గనులకు, రోడ్లు-వంతెనలకు, డ్యాములకు వ్యతిరేకంగా, పోలీసు హత్యాకాండలకు, నరసంహారాలకు వ్యతిరేకంగా, మొత్తంగా చూస్తే సామ్రాజ్యవాద కంపెనీలకు, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ కంపెనీలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా, స్థానికంగా వాటి దళారీలకు వ్యతిరేకంగా, కార్పొరేటీకరణ-సైనికీకరణకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు పెద్దఎత్తున కొనసాగుతున్నాయి. ఈ పోరాటాల్లో వేలాది సంఖ్యలో ప్రజలు కదులుతున్నారు. ప్రత్యేకించి సిలింగేర్‌లో పోలీసు క్యాంపులకు, అత్యాచారాలకు, హత్యాకాండకు వ్యతిరేకంగా సంవత్సరంన్నర కాలంగా మిలిటెంట్ పోరాటం కొనసాగుతోంది. ఈ పోరాటానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో, దేశంలో, అంతర్జాతీయంగా విస్తృతమైన మద్దతు లభిస్తున్నది. ఈ పోరాటంతో పాటు దండకారణ్యంలో కొనసాగుతున్న పోలీసు క్యాంపుల వ్యతిరేక పోరాటాలన్నింటికి తరతమ మోతాదులో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో విశాల ప్రజారాశుల మద్దతు సమకూరుతున్నది. పోడుభూముల పరిరక్షణ కోసం తెలంగాణలో ఆదివాసులు పోరాడుతున్నారు.

మిగతాది 60వ పేజీలో